ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, ఫిబ్రవరి 11, 2009

ఏడవ సమావేశము, సంపుటము I నంబరు 6

సర్వధారినామ సంవత్సర మాఘ బ. 2 .

**WEDNESDAY, THE 11th FEBRUARY, 2009**

**SEVENTH SESSION, VOLUME I, NO.6**

**22 MAGH, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## బుధ వారం, ఫిబ్రవరి 11, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
విషయం: వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. ప్రకటన :
విషయం: తేనీటి విరామంలో జరుగు ఫోటో సెషన్ గురించి.

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమధానాలు (కొనసాగింపు) :

5. ప్రకటన :
విషయం: 10.2.2009 న ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన బిల్లుల గురించి.

6. నక్షత్రపు గుర్తుగలప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు) :

7. సంతాప ప్రతిపాదన :
విషయం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ పెంటకోట వెంకటరమణగారి మృతిపట్ల సంతాపతీర్మానము.

8. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు :

9. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు :
విషయం: i) శ్రీ బి. మోహన్ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన నోటీసుకు సమధానంగా జాక్టో ఒప్పందం అమలు, ఎయిడెడ్ పాఠశాలలలో ఖాళీ పదవుల భర్తీ గురించి.
ii) శ్రీ దాడి వీరభద్రరావు మరియు ఇతరులు ఇచ్చిన నోటీసుకు సమాధానంగా తమకు కేటాయించిన భూములను విక్రయించుటకు మాజీ సైనికోద్యోగులకు, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన అనుమతిని గురించి.

10. 2009-2010 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (ఓట్ ఆన్ అకౌంట్) :
మూడవ, చివరిరోజు సాధారణ చర్చ.

11. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం :

12. ప్రభుత్వ బిల్లులు :

విషయం: i) 2009 ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల సహావాటా చెల్లింపు పింఛను బిల్లు. (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా).

ii) 2009 ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు. (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా).

iii) 2009 ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు (సవరణ) బిల్లు (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా).

13. 2009 - 2010 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (ఓట్ ఆన్ అకౌంట్) :

(కొనసాగింపు)

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఫిబ్రవరి 11 వ తేది, బుధ వారము**

ఏడవ సమావేశపు ఆరవ రోజు

**(గౌరవ ఛైర్మన్‌గారు అధ్యక్ష స్థానం వహించారు. ఉదయం 10.00 గంటలకు సభ సమావేశమైంది)**

## సభాకార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు(అసెంబ్లీ):- అధ్యక్షా, అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం.

మిస్టర్ ఛైర్మన్:- అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు కాని ఇవ్వాళ చాలా అజెండా ఉంది. మీరు కో-ఆపరేట్ చేస్తే హౌజ్ నడుస్తుంది. వీరభద్రరావుగారు మీరు కూడా ఒక అడ్జర్న్‌మెంటు మోషన్ సర్పంచ్ అసోషియేషన్ గురించి ఇచ్చారు.

శ్రీ వై.వి.బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణాజిల్లా) :- అధ్యక్షా, నాలుగు రోజులుగా సర్పంచులు ఇందిరా పార్కు దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారు చాలా ధారుణమైన పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయంలో మంత్రిగారు ఏ మాత్రం స్పందించడం లేదు. దయచేసి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు వెంటనే సమస్యను పరిష్కారం చేయడానికి తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా ప్రార్థించుకుంటున్నాం.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

## శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లురు జిల్లాలో విషజ్వరం వల్ల మరణాలు

Q.No. 41 (2255)

MR.CHAIRMAN:- Question No.1 withdrawn by Sri Kamalaker Rao.

## జాతీయ రహదారులపై ప్రమాదాలలో మరణాలు

ప్రశ్న నెం . 42 (2202)
సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచింరెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలోని జాతీయ రహదారులపై అనేక ప్రమాదాలు జరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే , ఈ ప్రమాదాలలో ఎంత మంది చనిపోయారు, ఈ విషయంలో తీసుకొనే చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):

అ) అవునండీ

గత నాలుగు సంవత్సరాలలో జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్యను ఈ క్రింద సమర్పించడమయింది.

| వరుస సంఖ్య | సంవత్సరం | కేసులు | మరణాలు |
|---|---|---|---|
| 01. | 2005 | 10498 | 3622 |
| 02. | 2006 | 13006 | 4319 |
| 03. | 2007 | 13674 | 4633 |
| 04. | 2008 | 12909 | 4705 |

ఆ) 2005 నుండి 2008 వరకు జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాలలో 17,279 మంది చనిపోయారు.

జాతీయ రహదారులలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తూ, అన్ని చర్యలూ చేపడుతున్నది. ఈ విషయంలో తీసుకున్న చర్యలను సభా సమక్షంలో వుంచడమయింది.

<u>రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ క్రింది చర్యలు తీసుకోవడమవుతున్నది</u>

1. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాన్ని పాటిస్తున్నది.
2. సంబంధిత పోలీసు సూపరింటెండెంటు అధ్యక్షతన రవాణా, మునిసిపలు అధికారులు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి, ఆర్ అండ్ బి, వైద్య, ఆరోగ్య శాఖ, రెవిన్యూ శాఖలకు చెందిన అధికారులతో రెగ్యులరు ప్రాతిపదికపై జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలను నిర్వహించడమయింది.
3. విద్యార్థులు, ఆటో/లారీ డ్రైవర్లు, ఇతర రోడ్డు వినియోగదారుల కోసం తరచుగా అవగాహన శిబిరాలను నిర్వహించడమవుతున్నది.
4. డ్రైవర్లను తనిఖీ చేసి, త్రాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే వారిపై కేసులు పెట్టేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు 'బ్రీత్ ఎనలైజర్ల' ను జారీ చేయడమయింది.
5. అధిక వేగం కలిగిన, అధిక బరువును తీసుకు వెళుతున్న వాహనాలను, అనధీకృత పార్కింగు, యోగ్యతా ధృవపత్రాలు లేకుండా నడుస్తున్న వాహనాలను, హానికరమైన సరకులను తీసుకువెళుతున్న వాహనాలను తనిఖీ చేయడమవుతున్నది.

6. జిల్లా కలెక్టర్లు ఛైర్మనుగానూ, పోలీసు సూపరింటెండెంటు వైస్-ఛైర్మనుగానూ జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతా కమిటీని ఖర్పాటు చేయడమయింది.

7. అధిక వేగాన్ని తనిఖీ చేసేందుకు అన్ని రోడ్లపై స్పీడు గవర్నర్లను ఏర్పాటు చేయడమయింది.

8. మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలను తనిఖీ చేసేందుకు పోలీసు-సబ్-ఇన్స్పెక్టరుకు అధికారం ఇవ్వడమయింది.

9. ప్రమాదాలకు కారణమైనట్టి డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండు చేయడమవుతున్నది.

10. సరకు రవాణా వావానాలపైన, రోడ్డు డివైడర్ల పైన రిఫ్లెక్టర్లను ఏర్పాటు చేయడమవుతున్నది.

11. రవాణా శాఖ సర్వైలెన్సు కెమేరాలను, స్పీడ్ లేజర్ గన్నులను సేకరించి, అధిక వేగాన్ని నియంత్రించేందుకు వీటిని ఉపయోగించడమవుతున్నది.

12. రవాణా శాఖ 5 మోబైల్ ఇంటర్‌సెప్టర్లను సేకరించి, వీటిని విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో ఏర్పాటు చేయడమయింది.

13. మోటారు వాహనదారులు హెల్మెట్లు ధరించేటట్లుగానూ, మోటారు కారు ప్రయాణీకులు సీటు బెల్టులు పెట్టుకునేటట్లుగానూ చూడడమవుతున్నది.

14. ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కలిగేందుకు స్థానిక పోలీసు శాఖ, స్థానిక టెలివిజన్ చానళ్లు, ఎఫ్. ఎం . రేడియో, సినిమా థియోటర్ల సహాయం తీసుకుంటున్నది.

15. ముఖ్యమైన అన్ని జంక్షన్లు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సిగ్నల్సు, రోడ్డు మార్కింగును ఏర్పాటు చేయడం, రేడియం పెయింట్లను ఉపయోగించడం వంటి చర్యలు చేపట్టడమయింది.

16. గాయపడిన వారిని సత్వర చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేందుకు జాతీయ రహదారి గస్తీ వాహనాలను, ఇఎంఆర్ఐ - 108 వాహనాలను ఉపయోగించడమవుతున్నది.

17. ట్రాఫిక్ అడ్డంకులను తొలగించడంలో సహకరించేందుకు వివిధ జిల్లాలలోనూ, జాతీయ రహదారులపై వెహికల్ క్రేన్లను లభ్యంగా ఉంచడమయింది.

18. వాహనం నడుపుతూ సెల్‌ఫోను ఉపయోగిస్తున్న డ్రైవర్లపై కేసులు నమోదు చేయడమవుతున్నది.

19. కరపత్రాలను పంచడం ద్వారా రోడ్డు యూజర్లకు అవగాహన కల్పించేందుకు ఎన్‌హెచ్ఏ (జాతీయ రహదారి అధికార వర్గం) నుండి సహాయం తీసుకోవడమవుతున్నది.

ఇవన్నీ సభా సమక్షంలో ఉంచడం జరిగింది. ఇన్ని రకాలైన చర్యలు తీసుకున్నా ఎందుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉన్నదనే అంశము కూడా సభ్యుల ఆలోచనలో ఉంటుంది. దానికి కారణం రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్య, పెరుగుతున్న జనాభా మొదలైన వాటన్నింటి దృష్ట్యా ఈ రకమైన ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్నది. ఇంకా చాలా వరకు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవడం మూలంగానే కొంత వరకు కంట్రోల్‌లో ఉన్నది కాని లేకపోతే ఇంకా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉండేది అనే విషయాన్ని కూడా గమనించాలి. ఏది ఏమైనా మీ ఆందోళన సహేతుకమైనది. ఈ విషయంలో ఇంకా రోడ్లను వెడల్పు చేయడానికి ఆ తర్వాత ఫోర్‌లేన్ చేయడానికి, ఆ తర్వాత వివిధ ఇతర చర్యలను తీసుకొని రోడ్డు ప్రమాదంలో జరిగే మరణాల సంఖ్య, ఆక్సిడెంట్ల సంఖ్యను తగ్గించడానికి కృషి చేస్తున్నాం అధ్యక్షా.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, సైన్సు, టెక్నాలజీ పెరుగుతుంటే దానితోపాటు రోడ్డు ప్రమాదాలు కూడా మరింత పెరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు ఏటేటా ఇంకా ఎక్కువ అవుతున్నాయి, మీరు ఈ

రకమైన రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు, తీసుకునేటటువంటి చర్యలు సరిపోవడం లేదనే విషయం అర్థమవుతుంది. అధునాతనమైన సర్వే ఏదైనా చేసి ఫోర్‌లేన్ రోడ్ను వీలైనంత ఎక్కువ పెంచడానికి ప్రయత్నం చేస్తే కొంత వరకు ప్రమాదాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఈ స్పీడు, కర్వ్స్ అన్నీ ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయి. జాతీయ రహదారుల మీద రోజూ రక్తపాతమే. ఒక్కొక్కసారి ఒక్క యాక్సిడెంటు జరిగితే కుటుంబం కుటుంబమే చనిపోవడం జరుగుతుంది. అయ్యప్ప స్వామి భక్తులు కూడా స్వామి వారి మొక్కు తీర్చుకోవడానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. అందుకని ఇది ఆందోళన కొద్దీ వేసేటటువంటి ప్రశ్నగా భావించి ప్రమాదాలు తగ్గించడానికి ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకోవాలి. అయితే ప్రభుత్వం వారు మేం స్పీడ్ బ్రేకర్స్ పెట్టాం లేకపోతే ఇంకేదో పెట్టాం అని చెప్పడం olden days లో చెప్పేటటువంటి మాట. మీరు చర్యలు తీసుకున్న తర్వాత కూడా ప్రమాదాలు పెరుగుతూనే ఉన్నాయి. అందుకని ఇంకా ఏమైనా స్టడీ చేసి దీని మీద సమగ్రమైనటువంటి నివేదిక ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నం చేస్తే మంచిది అధ్యక్షా. ఈ రకమైన ప్రమాదాలు అరికట్టడానికి ఇప్పుడు తీసుకునేటటువంటి చర్యలు సరిపోవడం లేదు, ప్రభుత్వం కొత్త రకమైనటువంటి చర్యలు స్టడీ చేయడానికి ఏమి ఆలోచన చేస్తున్నారు అనేది దయచేసి చెప్పమని కోరుతున్నాను.

ఉ. 10.10

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, యముడి దగ్గరకు వెళ్లి దర్శనం చేసుకోవాలంటే పూర్వం హస్పిటల్‌కు గాని, లేదా వేరే ఎక్కడికైనా వెళ్లమనేవారు. హస్పిటల్స్, డాక్టర్లు సక్రమంగా విధులు, బాధ్యతలు నిర్వర్తించడం లేదు. మేమున్నాం రండి అని చెప్పేవే ఈ రొడ్డు ప్రమాదాలు. నేను ఇంక అంతకంటే ఎక్కువగా చెప్పదలచుకోలేదు.

శ్రీ సింగం బసవపున్నయ్య: బొమ్మిడి నారాయణ రావు గారు ఒక పద్యం చెప్పండి.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: నేను పద్యం చెప్పదలచుకోలేదు. అధ్యక్షుల వారు పద్యం చెప్పమంటే నేను చెప్పడానికి సిద్ధమే. ప్రమాదాల కోసం మనం మాట్లాడుకుంటున్నాం కాబట్టి పద్యం అంతకంటే ప్రమాదం కాకుండా చూసుకోవాలి.

అధ్యక్షా, రోడ్ల మీద అధునాతనమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నా అభిప్రాయమేమంటే రహదారి రోడ్లకు ఇరువైపుల, చుట్టుప్రక్కల బ్రాందీ షాపులకు ప్రభుత్వం అనుమతిస్తుంది. బ్రాందీ షాపులు చాలా సంఖ్యలో వున్నాయి. వాటినేమైన తొలగించేందుకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా? ఎందుకంటే త్రాగుడుకు, డ్రైవర్స్‌కు, యాక్సిడెంట్‌కు చాలా సన్నిహిత సంబంధాలున్నాయి కాబట్టి వాటిని నివారించే ఉద్దేశం ప్రభుత్వానికేమైనా వున్నదా లేదా అని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, మొదటిది జాతీయ రహదారుల మీద హై వేస్ పెట్రోలింగ్ ఎన్ని కిలో మీటర్లకు ఒకటి చొప్పున వున్నది? రెండవది అలాగే స్టేట్ హై వేస్ మీద పెట్రోలింగ్ ఏమైనా వున్నదా? ఇక మూడవది కర్వ్స్ (మలుపులు) వున్న దగ్గర నేషనల్ హై వేస్‌పై అక్కడక్కడ గార్డ్స్ వున్నాయి కానీ, స్టేట్ హై వేస్ మీద డివైడర్స్ ఏర్పాటు చేసి, కనీసం కర్వ్స్ వున్న దగ్గర కానీ, లేదా విలేజస్ వున్న దగ్గరనైనా డివైడర్స్‌ను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టడానికి ఏమైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

మిస్టర్ ఛైర్మన్: అన్ని విషయాలు అడిగితే ఆయన సమాధానం చెప్పాలి కదా? అయినా ఆయన ఏకసంథాగ్రాహి.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి: అధ్యక్షా, వారు మంత్రి గారు కాబట్టి అన్ని విషయాలు వారికి తెలిసిందే, వారు సమాధానం చెప్పగలరు. చివరిగా నాలుగవ అంశం ఏమిటంటే, నైట్ టైమింగ్స్‌లో ప్రత్యేకించి అసలు డిప్పర్స్ వేసే వాళ్లు వేయడం లేదు. నేషనల్ హై వేస్‌పై నైట్ పెట్రోలింగ్ లేకపోవడం మూలాన డిప్పర్ అప్పర్ వేయకుండా, డ్రైవర్స్ డ్రైవింగ్ చేయడం వలన ఎదురు ఎదురుగా వచ్చే వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటి నివారణకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు గైకొంటున్నదని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి. చంగళ్‌రాయుడు (అసెంబ్లీ): అధ్యక్షా, రోడ్ సేఫ్టీ మెజర్స్ కనుక మనం తీసుకోగల్గితే కొంత మేరకైనా మనం రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి వీలుంటుంది. నైట్ పెట్రోలింగ్ వాహనాలు విధులను జాతీయ రహదారులపై సరిగ్గా నిర్వర్తించడం లేదు. నైట్ పన్నెండు గంటల నుండి తెల్లవారుజాము మూడు గంటల సమయం మధ్యలో ట్రాఫిక్ జాతీయ రహదారులపై ఎక్కువగా వుండని కారణంగా డ్రైవర్స్ స్పీడుగా వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రోడ్డు పైన వాహనం చెడిపోయి నిలబడి వున్న కారణాన, వెనుకవైపు నుంచో, ముందు వైపు నుంచో మరో వాహనం వచ్చి నిల్చున్న వాహనాన్ని ఢీ కొనడం వలన కూడా ప్రమాదాలు జరుగుతూ వున్నాయి. కాబట్టి వాటి నివారణకై చర్యలు తీసుకోవాల్సి వుంది. ఇక రెండవదేమిటంటే ప్రమాదం జరిగి మనుషులు చనిపోయినట్లైతే, ఆ శవానికి పోస్ట్ మార్టమ్ చేసి శవాన్ని వారి సంబంధీకులకు గానీ, బంధువులకు అప్పగించే విషయంలో కొంత కాలయాపన జరుగుతున్నది. యాక్సిడెంట్ అని తెలిసిన తరువాత కూడా శవానికి పోస్ట్ మార్టమ్ అనేది లేకుండా చూడాల్సి వుంది. అవసరమైతే ఆ విషయంలో అవసరమైతే చట్ట సవరణను తేవాలి. ఒకవేళ ఆదివారం వచ్చినట్లైతే,శవాన్ని పోస్ట్‌మార్టమ్ నిర్వహించిన తరువాత వారి సంబంధీకులకు అప్పగించాలంటే సోమవారం మధ్యాహ్నం దాక పడుతోంది. రెండు రోజుల సమయం కూడ పడుతోంది. The relationship between a Doctor and Patients. పేషంట్ బ్రతికి వుంటేనే డాక్టర్‌తో పని. చనిపోయిన తరువాత, శవానికి డాక్టర్‌తో పని కల్పించి, రెండు రోజులుగా శవాన్ని అక్కడ కుంగ పెడుతున్నారు. యాక్సిడెంట్ కేసుల విషయంలో పోస్ట్ మార్టమ్ అవసరం లేదని చెప్పే చట్ట సవరణను తీసుకురావలిసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మెడికో లీగల్ కేసెస్.

శ్రీ బి. చంగళ్‌రాయుడు: అవును, There are several Medico Legal Cases. ఆ విషయంలో డాక్టర్లకు కూడా పెద్ద బరువుగా వుంటోంది. మెడికల్ కాలేజీ నిండ శవాలు చేరుకుని, శవాల్ని పోస్ట్ మార్టమ్ చేసి త్వరగా సంబంధీకులకు డాక్టర్లు అప్పగించలేనటువంటి పరిస్థితి ఏర్పడుతోంది.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ పెట్రోలింగ్ వెహికల్స్ యాభై కిలో మీటర్లకు ఒకటి చొప్పున జాతీయ రహదారుల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తరువాత అవసరమైన చోట్ల సిగ్నల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం. అదే విధంగా రాష్ట్ర రోడ్ల పైన, హైవేస్ పై ఏ విధంగా చేస్తున్నారనే దానిపై సభ్యులు అడుగుతున్నారు. తరువాత రోడ్లపై జరుగుతున్న యాక్సిడెంట్ల గురించి, యాక్సిడెంట్ కేసుల గురించి

మాత్రమే ప్రశ్నను సభ్యులు వేశారు. తరువాత కర్వ్స్ మరియు ఇతరత్ర విషయాలను రహదారులు మరియు భవనాల శాఖ పర్యవేక్షిస్తుంది. అయినప్పటికీ, ఈ యాక్సిడెంట్ విషయమై రోడ్ సేఫ్టీ మెజర్స్‌ను రహదారులు మరియు భవనాల శాఖ, మునిసిపల్ పరిపాలన శాఖ, రవాణా శాఖ మరియు పోలీస్ శాఖ, ఈ నాలుగు శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాల్సిన విషయాన్ని గురించి పలు దఫాలు చర్చించుకున్నాం, వీటిపైన సమాలోచనలు కూడా చేశాం. పువ్వాడ నాగేశ్వర రావు గారు అడిగినట్టుగా వీటిపైన కొన్ని విజయాలున్నాయి, అదే విధంగా ఆలోచనలున్నాయి. కానీ కొంత ఆర్థిక కొరత, ఇతర అంశాలు ఇమిడి వున్నాయి. మీరు కోరినట్టుగా రహదారుల పైన ఇంజనీరింగ్ డిఫెక్ట్స్ అయిన కర్వ్స్ వద్ద సిగ్నల్స్, లైట్స్ మొదలగునవన్నీ ఏర్పాటు చేసే విషయాన్ని, మా ఆలోచనలన్నింటిని, రహదారులు మరియు భవనాల శాఖ వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అదే విధంగా సిగ్నల్స్‌తో పాటుగా, రోడ్డు వెడల్పు గురించి, ఆ తరువాత వున్న వాటిని డబల్ లైన్స్, ఫోర్ లైన్స్, సిక్స్ లైన్స్ చేయడం, ఇది జాతీయ రహదారికి సంబంధించినది కాబట్టి. అలాగే విజయవాడ రోడ్డును సిక్స్ లైన్స్‌గా చేస్తున్న విషయం మీకందరికి తెలుసు. వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రతి 20, 30 కిలోమీటర్లకు లేకపోతే 50 కిలోమీటర్లకు రోడ్డు ప్రక్కన లారీలు, ఇతర వాహనాలను ఆపుకోవడానికి స్థలం సేకరించినట్లైతే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నాం. దానిపైన అధ్యయనం చేస్తున్నాం. అటువంటి ప్రతిపాదన విషయమై ప్రభుత్వానికి ఇదివరకే పంపడం జరిగింది. దీనితో పాటు, ముఖ్యంగా యాక్సిడెంట్ జరిగిన తరువాత శవాన్ని పోస్టు మార్టమ్ చేసే ప్రక్రియలో ఆలస్యం జరుగుతున్నదని గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయం మీకు తెలిసిందే. శవానికి పోస్ట్ మార్టమ్ జరగకుంటే వారికి ఇన్సూరెన్స్ రాదు. అయినా యాక్సిడెంట్ అయిన తరువాత మరణించిన శవాన్ని పోస్ట్ మార్టమ్ చేయించి త్వరగానే సంబంధీకులకు అప్పజెప్పే విషయంలో మార్గాన్ని సుగమం చేస్తామని, అందులో అన్వేషణ జరిపి దానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. పోస్ట్‌మార్టమ్ అనేది జరగకుంటే దానిపై పలు సమస్యలు ఉత్పన్నమౌతాయి. ఉదాహరణకు బాధితులకు ఇన్సూరెన్స్ విషయం, కోర్టుల్లో ఏమైనా కేసులు పెండింగ్‌లో వున్నట్లైతే ఇంకా ఏ విధంగా చనిపోయిన విషయంలో రేపు అభియోగాలు వచ్చే అవకాశాలున్నాయి. వీటన్నింటికి పోస్ట్ మార్టమే సమాధానంగా వుంటుంది. అందుకని, సభ్యులు వెలిబుచ్చినటువంటి అంశాలపై ఆలోచించడం జరుగుతుంది. ఏది ఏమైనా, యాక్సిడెంట్ మరణాల విషయంలో నాలుగు శాఖలు సమన్వయంతో పనిచేయాలి. రోడ్లను వెడల్పు చేసే చర్యలు గాని, రోడ్ సేఫ్టీ మెజర్స్ గాని తీసుకోవాలి. అలాగే మోటార్ వెహికల్ యాక్ట్ ఇతర పోలీస్ యాక్ట్‌ను ఇంకా కఠినతరం చేయాల్సి వుంది. ఇంకొక ప్రధానమైనటువంటి విషయం మీకందరికి తెలుసు. ఏమిటంటే, మానసిక ఉల్లాసం. అందులో డ్రంకన్ డ్రైవింగ్, యంగ్‌స్టర్స్ ర్యాష్ డ్రైవింగ్, లేకపోతే సరదా డ్రైవింగ్ ప్రధానమైనవి. వాటిపైన మా శాఖ సర్‌ప్రైజ్ విజిట్ చేస్తుంది, పెనాల్టీ వేస్తుంది, కానీ రోడ్డు బాగుండడంతో వాళ్లు తనిఖీల్లో ఓవర్ టేక్ చేయడం జరుగుతోంది. అటువంటి వారి కోసమే మొత్తంగా జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో డ్రైవర్స్‌కు మరియు ఇతరులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసే నిమిత్తమై రెండున్నర కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని కూడ నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఒక్క మనవి, ఏమిటంటే, సార్, ప్రతి సమావేశాల్లో ప్రమాదాలకు గురించిన చర్చ జరుగుతూనే వున్నది. జరిగినప్పుడల్లా మంత్రి గారు ఇప్పుడు చెప్పినటువంటి సమాధానమే గతంలో కూడా చెప్పడం జరిగింది. నేను తమరి ద్వారా తెలియజేసేదేమిటంటే, గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పినప్పుడల్లా, మేము చర్యలు తీసుకుంటున్నామనో, నివారణ కొరకు ప్రయత్నాలు చేస్తున్నామనో చెబుతున్నారు. కానీ వారు ఇప్పుడు ఇచ్చిన సమాధానంలో 2005వ సంవత్సరం నుండి 2008వ

సంవత్సరం వరకు రోడ్డు ప్రమాదాలపై వారు లెక్కలు తెలిపారు. అవి క్రమేణ పెరుగుతున్నాయి. కేసులు పెరుగుతున్నాయి, అలాగే మరణాలు కూడా పెరుగుతున్నాయి. అది రాను, రాను ఎక్కడి దాక వచ్చిందంటే, నెలకు సగటున 480 మంది రాష్ట్రంలో చనిపోతున్నారు.

(అంతరాయం)

దాన్ని సభ్యులు సమర్థించుకుంటే చేసేది ఏమి లేదు. యాక్సిడెంట్లు అలాగే జరగనీయండి, మరణాలు అలాగే జరగనీయండి. జనాభా పెరుగుతుంది కాబట్టే మన పాపాలు పెరుగుతున్నాయి. మన ప్రభుత్వానికి బాధ్యత లేదు. ప్రభుత్వానికి బాధ్యత లేకుంటే మనమెందుకు ఇక ఇక్కడ ఉండేది ?

(అంతరాయం)

బాధాకరమైన విషయం కాబట్టే నేను చెబుతున్నాను. దాన్ని వారు సమర్థించుకుంటే ఎట్లా సార్? దానికి మంత్రి గారు సమాధానం చెప్పాల్సి వుంటుంది. యాక్సిడెంట్లు జరిగి మరణించిన వారి సంఖ్య విషయానికొస్తే, 2005వ సంవత్సరంలో 3,622, 2006వ సంవత్సరంలో 4,319, 2007వ సంవత్సరంలో 4,633, 2008వ సంవత్సరంలో 4,705. నెలకు సగటున 480 ప్రకారం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి నివారణ చర్యలు ఫలితాలివ్వడం లేదు. ఎందుకు ప్రమాదాలను ప్రభుత్వం నివారించలేకపోతోంది? ఎందుకు కో ఆర్డినేషన్ చేయలేకపోతున్నారు. ఇది సీరియస్ ఇష్యూ. జాతీయ రహదారి పైన చూసినట్లైతే, ప్రమాదాలకు గురై చాలా శవాలు అక్కడే పడి వుంటున్నాయి. నాన్ సీరియస్‌తో సమాధానాలు ఆ విషయంలో చెప్పి, విషయం దాటవేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం అధికంగా జరుగుతుంది. అందువలన దానిపై స్ట్రింజెంట్ యాక్షన్‌తీసుకుని రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ) :- అధ్యక్షా, నాకు ఒక వివరం కావాలి.

మిస్టర్ ఛైర్మన్ :- హౌస్ అవర్ చాలా ఇంపార్టెంట్. చాలా ప్రశ్నలున్నాయి. దయచేసి సభ్యులు సహకరించండి.

శ్రీ జల్లి విల్సన్ :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, దాదాపు 50,000 కేసులు ఇందులో రిజిస్టర్ అయి వచ్చినాయి. ఈ 50,000 కేసుల్లో ఏమాత్రం లైసెన్స్ లేకుండా నడిపే వాటిమీద ఎన్ని కేసులు వచ్చాయి? ద్విచక్రవాహనాలపై ఎన్ని కేసులు? ఆటోల మీద ఎన్ని? అలాగే లారీలు, బస్సులు, వీటన్నింటికి విడివిడిగా సమాధానాలు ఇస్తే, అసలు ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు జరుగుతున్నాయో తెలుస్తుంది. వీటిని ఏ విధంగా నివారించవచ్చో తెలుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ :- మీరు లింక్ ప్రశ్నలు అడుగుతున్నారా? లేక సంఖ్య అడుగుతున్నారా?

శ్రీ జల్లి విల్సన్ :- అధ్యక్షా, నేను అడిగినదానిలో లైసెన్సులు, ఆటోలు ఇవన్నీ ఉన్నాయి.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) :- అధ్యక్షా, మెజర్స్ స్టేట్‌మెంట్‌లో మూడవ పాయింట్ - విద్యార్థులు, ఆటో/లారీ డ్రైవర్లు, ఇతర రోడ్డు వినియోగదారుల కోసం తరచుగా అవగాహనా శిబిరాలను నిర్వహించడమవుతున్నది. అంటే విద్యార్థులకు మాత్రమేనా? ఆటో డ్రైవర్లకు శిక్షణా శిబిరాలు ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడానికి ఏమైనా అవకాశం ఉంటుందా?

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏ కేసులు ఏ విధంగా జరిగినాయి, అని అడిగారు. లైసెన్సులు లేకుండా ఎన్ని, ఆటోల ద్వారా ఎన్ని, లారీల ద్వారా ఎన్ని, టూ వీలర్స్ ద్వారా ఎన్ని, ఈ సమాచారం అంతా ఇందులో లేదు, అందుకని అనుబంధంలో ఉంచలేదు. గౌరవ సభ్యులకు తరువాత అందచేయడానికి ప్రయత్నిస్తాను. సభ్యులు సీతారాములు గారు అన్నట్లు అడిగే వాళ్ళకే ఆందోళనకరంగా ఉంది, నిర్వహించేవాళ్ళకు ఆందోళనకరంగా లేదు అన్నది సత్యం కాదు. ఇంతమంది ప్రజలు విశ్వసించిన ఈ ప్రభుత్వం వారి శాంతిభద్రతలు కాపాడేటటువంటి దానిలో, లేక వాళ్ళ ఇబ్బందులు తొలగించే దానిలో ప్రధాన పాత్ర వహించాల్సి ఉంది. అందుకు ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తుండడం వలనే ఈ కంట్రోల్. ఈ రాష్ట్రంలో పెరుగుతున్న వివిధ రకాల వాహనాల సంఖ్య 90 లక్షలకు పైగా ఉన్నాయి. పెరుగుతున్న జనాభా, రోడ్ల పరిస్థితి, దానికి అనుబంధంగా ఆర్థిక పరిస్థితులుంటాయి. వీటన్నింటి వలన మనం పెరగకుండా, నిరోధించగలగడమే దాని సంఖ్య తగ్గించడమే ఒక సంకేతమని మీకు తెలియజేస్తూ ఒక ఉదాహరణ ఇస్తున్నాం. ఎప్పటినుంచో జరుగుతున్న పరిస్థితులలో కూడా, 1993 - 94 సంవత్సరంలో 754 అయినది. 1995 - 96 సంవత్సరంలో - 1,000 అయినది. తరువాత రెండు సంవత్సరాలు నిలకడగా ఉండగా, 1996 - 1997 కు ఆరు వందలు పెరిగాయి. 1998 - 1999 కి 500 పెరిగాయి. 1999 - 2000 కి 700 పెరిగాయి. అలాగే 2001-2002 లో 1,300 పెరిగాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- ఈ 5 సంవత్సరాల కాలంలో పెరిగాయా? తరిగాయా?

శ్రీ కె. జానారెడ్డి :- గౌరవ సభ్యులకు చెప్పేదేమంటే పెరిగిన విషయం చెప్పినాము, తగ్గిన విషయం చెప్పినాము, సంఖ్య ఇచ్చినాము, అవి చూసే మీరు మాట్లాడారు. మొత్తం పరిస్థితి ఏమి ఉన్నది? మేము చేసే కృషిని కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని గురించి చెప్పడానికి మేం ప్రయత్నం చేస్తున్నాం. మీరు అడిగారు - మేం చెప్పాము. మీరు కథలు అడగడానికి, మేం కథలు చెప్పడానికి ఉన్నామా అనేటటువంటిది అర్థం చేసుకోవాలి. సభ్యులు గమనించాలి ఇవన్నీ ఇరు పక్షాలకి వర్తిస్తాయి. నేను చెప్పే ట్రెండ్ ఏమిటంటే సంవత్సరానికి - సంవత్సరానికి 300లో, 500లో, 700లో గత 15 సంవత్సరాల నుంచి పెరుగుతూ వచ్చింది, గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా 700, 800, 1000 పెరుగుతూ పోయింది - ఇది వాస్తవం. గత 15 సంవత్సరాల నుంచి కూడా అదే ట్రెండ్‌ని ఆగబట్టుతున్నామంటే, కొంత పనిచేస్తున్నందుకే ఇది ఆగుతున్నదనే విషయాన్ని గమనించమని మనవి. ఇంకా ఇది కూడా తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ చర్యలు తీసుకోవడం వలన గత నాలుగు సంవత్సరాలలో జంటనగరాలలో సంఖ్య తగ్గిన విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, కథలు చెప్పడానికి, కథలు వినడానికి మేం సిద్ధంగా లేము. జానారెడ్డి గారు తక్కువ అంచనా వేసి మాట్లాడవద్దు. సెవెన్ సీటర్ ఆటోలలో ఓవర్ లోడింగ్ అని పేరు పెట్టారు. 15 - 20 మంది పిల్లలుగానీ, కూలీలు గానీ ఎక్కుతున్నారు. ఈ సెవెన్ సీటర్లకి, పెద్ద పెద్ద ఆటోలకి లైసెన్స్‌లు

ఇవ్వడం తగ్గిస్తే బాగుంటుంది. కొంత మూకుమ్మడి ప్రమాదం జరిగితే, మరణాలు సంభవిస్తున్నాయి. వాటిని ఆపడానికి ఏమైనా పరిశీలిస్తారా? మీరు హైవేలో వెడుతుంటే అర్థం అవుతుంది. పెద్ద పెద్ద కంటైనర్ లారీలు దాదాపు 100 అడుగులు ఉండి, 40, 50 టన్నులు, 30 చక్రాలు ఉన్నటువంటి వాటిని ప్రవేశించేట్లు చేస్తున్నారు. నేను అనుకునేదేమంటే ఈ రోడ్లకి పనికిరావని, ఒక వేళ పనికొచ్చేట్లుగా మీరు స్టడీ చేయిస్తారా? ఈ పెద్ద పెద్ద కంటైనర్లని రోడ్డుమీదకు ఎక్కించే ప్రయత్నం చేయడం వల్ల, వాటిని ఓవర్ టేక్ చేయడానికి కూడా చాలా సమయం పడుతోంది. ఈ కంటైనర్ లారీలను వీలైనంతవరకూ రెస్ట్రిక్ట్ చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా? మూకుమ్మడి మరణాల సంఖ్యని తగ్గించడానికి సెవెన్ సీటర్ల ఆటోలని కంట్రోల్ చేయడానికి లైసెన్స్‌లు ఇచ్చే విధానంలో ఏమైనా మార్పులు చేస్తారా, పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, ఎక్కువ మందిని ఎక్కించుకుని తీసుకువెడుతున్న వాటిమీద ఎక్కడ మా దృష్టికి తీసుకు వచ్చినా తగు చర్యలు తీసుకుంటున్నాం. మనం దారిలో వెడుతుంటే చూస్తున్న మాట వాస్తవం. కఠినంగా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. దానితోపాటు ఈ సెవెన్ సీటర్లని సిటీ లోపలికి రాకుండా వాళ్ళకి కొంత ఏరియాని పరిమితం చేశాం.

ఉ. 10.30

సిటీ లోపలకు రాకుండా చేశాము. తర్వాత రోడ్డు పైన వోవర్‌లోడ్ ఎంత వెడుతోందీ అనేది లెక్కలు న్నాయి. వ్యాన్ కంటెయినర్సు పెద్ద పెద్దగా వోవర్ లోడ్‌తో పోయినపుడు పరిస్థితి ఇబ్బందికరంగానే వుంటుంది. కాని మీరు చెప్పింది దృష్టిలో వుంచుకుంటాను. ఇది డిబేటబుల్ పాయింట్ కాదు. ఒక్కొక్కసారి బిహెచ్ఇ ఎల్ నుంచి అర్జంటుగా ఒక ఇంజను ఒక చోటుకు పోవాలంటే, అలాగే ఒక ఫ్యాక్టరీలో ఎరక్షను గురించి పోవాలంటే ఈ రోడ్డు గుండా పోనివ్వబోమని అంటే, మట్టి రోడ్డు గుండా పోవాలంటే అక్కడ ఫ్యాక్టరీ పనులు ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. లేకపోతే ఏ విద్యుత్ జనరేషనో ఆగిపోయే ప్రమాదం వుంటుంది. అందుచేత ఆ పరిస్థితు లలో సేఫ్టీ మెజర్సుకి ప్రయత్నం చేయడం, లేదా వేరే మార్గం ఏం చేయాలా అనేది దృష్టిలో వుంచుకుని ఆలోచి స్తాము.

ఓవర్‌లోడ్ విషయంలో కూడ ఏదో ఒకసారి జరిగేది. రోజూ జరిగే ఓవర్‌లోడు విషయంలో కఠినమైన మెజర్సు తీసుకుంటున్నాము. అక్కడక్కడ తూకాలు ఏర్పాటు చేశామని తెలియజేస్తూ, మీరు చేసిన సూచన లను దృష్టిలో వుంచుకుని సక్రమంగా వ్యవహరించడానికి, మరణాలు, యాక్సిడెంట్లు తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

ప్రకటన

తేనీటి విరామంలో జరుగు ఫోటో సెషను గురించి

MR. CHAIRMAN : At 11.00 a.m. I am closing the Question Hour. We are going for Tea-Break. Then there is a group photo with the Members of the Council. All the Members are requested to take part in the photo-session in the Council lawn.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)</u>

శ్రీ దాడి వీరభద్రరావు : సత్యం, మేటాస్‌కు సంబంధించి క్వశ్చన్ వుంది. ఒకవేళ అది రాని పక్షంలో షార్ట్ డిస్కషన్‌కి ఎలవ్ చేస్తామని తమరు చెప్పారు.

MR. CHAIRMAN : Yes.

## AMRP AND SLBC PROJECTS

Q. No. 33 (2346 )

Sri Anumula Revanth Reddy:

WILL THE MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION BE PLEASED TO STATE:

a) The details of the companies to whom AMRP and SLBC Project works have been entrusted;

b) Whether it is a fact that certain irregularities have taken place in those works; if so, any liquidate damages have been awarded on them;

c) Whether it is a fact that certain organizations have issued notices to the officials and contractors about the impending danger to power generation centre, houses in GENCO colony and Dam due to excavations & blasts in Srisailam Reservoir Area; and

d) If so, the details therefor and the measures taken in the matter ?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH)

a) The details of firms to whom the EPC Package works are awarded in AMR SLBC Project is as follows:

| Sl. No. | Package No. / Name of work in brief | Name of the Agency |
|---|---|---|
| 1. | **Package 77:** Investigation, Design & Execution of Distributaries D19, D22, D25 including Micro Network (Field Channels) covering an ayacut of 33,500 acre of High Level Canal of AMR Project. | M/s. Siddartha Constructions (P) Ltd – M/s. Swapna Constructions (JV), Secunderabad. |
| 2. | **Package 78:** Investigation, Design & Execution of Distributary D37 including Micro Network (Field Channels) covering an ayacut of 46,000 acre of High Level Canal of AMR SLBC Project. | M/s. ECCI-MRKR (JV), Hyderabad. |
| 3. | **Package 79:** Investigation, Design & Execution of distributaries D39 & D40 including Micro Network (Field Channels) covering an ayacut of | M/s. Siddartha Constructions (P) Ltd – M/s. Swapna |

| | | |
|---|---|---|
| | 38,000 acre of High Level Canal of AMR SLBC Project. | Constructions (JV), Secunderabad. |
| 4. | **Package 80:** Investigation, Design & Execution of Distributaries D41 to D55 including Micro Network (Field Channels) covering an ayacut of 30,000 acre of High Level Canal of AMR SLBC Project. | M/s. ECCI –MRKR (JV), Hyderabad. |
| 5. | **Package 81:** Investigation, Design & Execution of Low level canal from Km.27.00 to Km 63.00, including Distributary system and Micro net work from Km.0.00 to Km 63.00, covering and ayacut of 37,000 acre of AMR SLBC Project. | M/s. AKR–COSTAL (JV) |
| 6. | **Package 110:** Execution of Low level canal from Km. 63.00 to Km 85.30, including Distributary system and Micro net work covering and ayacut of 13,000 acres of AMR SLBC Project. | M/s. APR Constructions Limited, Hyderabad. |
| 7. | Construction of **Pumping station** of Low Level Canal including Supply & Erection of 3 X 4MW pumps of AMR SLBC Project. | M/s. Ramky infrastructures Limited, Hyderabad and WPIL (JV). |
| 8. | Investigation, Design & Execution of **Tunnel-I & II** including construction of Head regulator at the entrance portal of Tunnel-I of SLBC Tunnel Scheme. | M/s. Jaiprakash Associates Limited, New Delhi. |
| 9. | Investigation, Design & Execution of **Udayasamudram Lift irrigation scheme** to irrigate 1 lakh acre by lifting water to an height of about 86m including all works such as approach channel, tunnel, surge pool, pumping station, delivery mains, cistern, balancing reservoir near Brahmanavellemula (village) Canal system lined upto sub-minor level including all CM & CD works in Nalgonda District. | M/s. MAYTAS-MEIL-KBL (JV), Hyderabad. |
| 10. | Investigation, Design and Execution of Dindi Balancing Reservoir of S.L.B.C,. Tunnel Scheme of A.M.R. project across Dindi river near Mothia thanda, Teldevarapally Village, Chandampet Mandal, Nalgonda Dist. including Operation and maintenance for two years. | M/s. GUV-VSM-GVR (JV) |

b) No, Sir,

c) No notices have been received. However, the Superintending Engineer, AMRP Circle-I has received a copy of the letter addressed to the Agency by Executive Engineer (Civil), Civil O & M Division SLBHES, Srisailam regarding inconvenience to the residents of APGENCO colonoy due to vibrations caused by blasting.

d) The agency was asked by the Department to do control blasting so as to reduce the effect of blasting in the adjacent areas and avoid any sort of incovenience to the residents of APGENCO colony. Thereafter, the agency carried out controlled blasting by using long delay detonators and line drilling.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (మహబూబ్ నగర్): అధ్యక్షా, మంత్రి గారు ఎవరికీ అర్థం కాకుండా ఇంగ్లీషులో చెప్పారు. తెలుగులో చెప్పివుంటే బాగుండేది. మేము తెలుగు నేర్చుకొచ్చాము. తెలుగులోనే మాట్లాడాలను కుంటున్నాం. తెలుగును ముందుకు తీసుకు వెళ్లాలని ప్రభుత్వాలు గొంతెత్తి ఘోషిస్తున్నాయి. తెలుగు వచ్చిన మంత్రి గారు ఇంగ్లీషులో సమాధానం చెబుతున్నారు అర్థం కాకుండా. అయినా మాకు అర్థమైనంతవరకూ అర్థం చేసుకుని ఈ ప్రశ్నలు అడుగుతున్నాం.

8వ ప్యాకేజీ ఎస్ఎల్బిసి టన్నెల్ వన్ రెగ్యులేటర్ నిర్మాణం తీసుకున్న జయప్రకాశ్ కంపెనీ వుంది కదా అధ్యక్షా. మంత్రి గారు వీలైనంత వరకూ సత్యదూరమైన విషయాలు చెప్పారు. బి కి సమాధానం లేదు అని చెప్పారు. లిక్విడేటెడ్ డ్యామేజెస్కు సంబంధించి ఇ.ఇ. గారు కరస్పాండెన్స్ చేశారు. రూ.433 కోట్లు వీళ్ల దగ్గర నుంచి రికవరీ చేయమని ఇఇ, ఎఎంఆర్సి అధ్యక్షుడు పే అండ్ అకౌంట్సుకి రాసిన లేఖ డాక్యుమెంటు నా వద్ద వుంది అధ్యక్షా. నెంబర్ టూ. శ్రీశైలంకు సంబంధించిన డ్యాం మెయింటెనెన్సు ఎస్ఇ గారు శ్రీశైలంలో రాళ్లు పడ్డాయి, శ్రీశైలం మూసుకుపోతుంది, ఏప్రిల్, మేలలో మేము తీస్తామని చెప్పిన అఫీషియల్గా జరిగిన కర స్పాండెన్స్ నా వద్ద వుంది. నేను చదివి వినిపిస్తాను అధ్యక్షా. It is a fact that at the time of commencement of both the ....

( తెలుగులో చెప్పాలని గౌరవ సభ్యులు కొందరు కోరారు.)

తెలుగులోనే చెబుతాను అధ్యక్షా. నాకిచ్చిన దానిలో సంబంధిత సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇంగ్లీషులో కరస్పాండెన్స్ చేశారు. ఇది ప్రభుత్వం తప్పు అధ్యక్షా. దానిని కూడా నేను తెలుగులో చెబుతాను. దీనికి సంబంధించి, రాళ్లు గాని, మట్టి గాని శ్రీశైలంలో పడ్డాయి, శ్రీశైలం ఏప్రిల్ మేలలో ఎండిపోతుంది. ఎండిపో యాక ఈ రాళ్లనన్నింటినీ బయటకు తీస్తామని అధికారులు చెప్పారని ఆధికారికంగా కరస్పాండెన్స్ జరిగింది.

మూడవది, ఈ ఇల్లీగల్ డంపింగ్ విషయంలో హెవీ బ్లాస్టింగ్స్ విషయంలో పత్రికలలో రావడం, ఆంధ్ర జ్యోతిలో బ్యానర్ ఐటెమ్గా రావడం జరిగింది. నేను మంత్రి గారికి, సంబంధిత ఇరిగేషన్ సెక్రటరీ గారికి, సిఇ గారి దృష్టికి చాలాసార్లు తీసుకువెళ్లాను అధ్యక్షా. ఇంతవరకూ ఏ రకమైన చర్యలూ తీసుకోలేదు. ప్రభుత్వ సంస్థ అయిన జియోలాజికల్ సర్వే వాళ్లు ఈ హెవీ బ్లాస్టింగ్సు వల్ల 3 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి ఇల్లీగల్ డంపింగ్ చేయడం వల్ల గుట్ట చీలిపోయిందని రిపోర్టు ఇవ్వడం జరిగింది. మంత్రి గారు అసలేమీ జరగలేదు, అసలు లేదండీ అని చిన్న సమాధానంతో దాట వేసే ప్రయత్నం చేశారు. మంత్రి గారిని నేను ఒక్కటే అడుగుతున్నాను అధ్యక్షా, ఇల్లీగల్ యాక్టివిటీ చేపట్టిన కంపెనీ ఎంత మట్టి శ్రీశైలంకు వాడతారో అసెస్మెంటు చేసి, ఆ మట్టిని తీయడానికి అయ్యే ఖర్చు చెప్పాలి. వాళ్లకు 280 ఎకరాల డంపింగ్ యార్డును 4 కిలోమీటర్ల అవతల ఇస్తే ఒక్క తట్ట మట్టి కూడా అందులో పోయలేదు అధ్యక్షా. శ్రీశైలంలో పోసినందుకు ఆ కంపెనీ మీద తీసుకున్న చర్యలు ఏమిటి? రెండు కొండల మధ్య, జియోలాజికల్ సర్వే వారిచ్చిన రిపోర్టు ప్రకారమే, 3 లక్షల క్యూబిక్ మీటర్లు ఇల్లీ గల్గా డంపింగ్ చేస్తే, కొండ చీలిపోయి, 8 మీటర్లు శ్రీశైలంలోకి కుంగిపోయింది. దాని వల్ల రోజుకి రెండు మూడు సెంటీ మీటర్ల కొండ శ్రీశైలంలోకి కుంగి పోతుందని చెప్పారు. దీని మీద ఏం చర్యలు తీసుకున్నారు? ఆ కాంట్రాక్టింగ్ సంస్థ మీద ఎన్ని లిక్విడేటెడ్ డ్యామేజెస్ వేస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ రెడ్డిగారి వెంకట్రామారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, నెంబరు 'సి' కి ప్రభుత్వం జవాబు చెప్పింది. జియోఫిజికల్ సర్వే వారు అక్కడ ఎర్త్‌క్వేక్ అక్కరౌతుందని అన్నారు. జియో ఫిజికల్ సర్వే వారు చెప్పిన విధానాన్ని పాటించి ఉండి ఉంటే, పోయిన అర్త్‌క్వేక్ వచ్చేది కాదు. ఇప్పుడు జియోఫిజికల్ సర్వే వారితో సర్వే చేయించి ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతానికి బ్లాస్టింగ్స్ తదితరాల వల్ల ఏమైనా నష్టం వాటిల్లుతుందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : శ్రీశైలం ప్రాజెక్టుకి ప్రమాదం ఉందనే ఆవేదనతో సభ్యులు ప్రశ్న వేశారు. నేను కాదనడం లేదు. దీనిపైన ప్రభుత్వం కూడా అదే రీతిలో ప్రాజెక్టుల భద్రత గురించి ఆలోచిస్తున్న విషయం చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి అసత్యాలు చెప్పాల్సిన అవసరం లేదు. వాస్తవాలను కప్పిపుచ్చాల్సిన అవసరం అంతకన్నా లేదు. ఈ భద్రత విషయంలో నిర్మాణ కార్యక్రమాలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి తగిన చర్యలు తీసుకొంటోంది. మక్కు పూడిపోవడం వల్ల ప్రమాదం ఉందని అంటున్నారు. కొన్ని విషయాలు పూర్తి స్థాయిలో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు, మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మక్కు త్రవ్వడం జరిగింది. దాంట్లో పెద్ద పెద్ద బౌల్డర్స్ తదితరాలు శ్రీశైలం రిజర్వాయర్‌లో పడిపోయినట్లుగా వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టుకొని, ఎ.పి. జన్‌కో వారు, వారి కాలనీకి వైబ్రేషన్స్ చాలా వస్తున్నాయని, ఇన్‌కన్వీనియంట్‌గా ఉందని వచ్చిన వార్తలపై పూర్తి స్థాయిలో విచారణ చేయడానికి చేసిన కార్యక్రమంలో భాగంగానే ఈ ఏజన్సీకి కంట్రోల్డ్ బ్లాసింగ్స్ ద్వారానే ఈ బ్లాసింగ్స్ చేయాలనే విషయాన్ని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ బ్లాస్టింగ్స్ మొదట్లో మూడు కి.మీ.ల దూరంలో డ్యామ్ నుండి ఉంది. ఆ తరువాత అక్కడ రోడ్డు ఫార్మేషన్ జరిగే సందర్భంలో, ఎక్కడైతే టన్నెల్ ఎంట్రెన్స్ ఉందో అది రెండు కి.మీ. దూరంలో ఉంది. Emergency exit of the Power House is about One K.M. away from the main dam. ఈ ప్రాంతంలో జరుగుతున్న బ్లాస్టింగ్స్ వల్ల, కొంత ఇన్‌కన్వీనియన్స్ వస్తుందని అనడానికి, కంట్రోల్డ్ బ్లాస్టింగ్ చేయాలని ఆదేశాలు ఇచ్చాము. ఒప్పందాల్లో కూడా అలాగే ఉంది. ఇప్పుడు కంట్రోల్డ్ బ్లాస్టింగ్సే జరుగుతున్నాయి. ఈ త్రవ్విన మట్టిని ప్రక్కన ఉన్న ప్రదేశంలో పెద్దఎత్తున పోయడం వల్ల, దాని బరువు వల్ల, ఆ ప్రాంతంలోని స్లోప్స్ కొన్నింటికి క్రాక్స్ రావడం జరిగింది. దీని విషయంలో చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. డీటేల్స్ అన్ని చూస్తే, మొదట ఈ విషయంలో జనవరి 15వ తేదీని సి.ఇ.గారు, 16వ తేదీన డైరెక్టర్, జియోలజికల్ సర్వే వారు ఇన్స్‌పెక్ట్ చేశారు. ఆ తరువాత Dam safety review panel 27వ తేదీన కూర్చొని రెవ్యూ చేసి, 28, 29వ తేదీన ఈ ప్రదేశాన్ని సందర్శించి తగిన సూచనలు, వారి నిర్ణయాలను ప్రకటించడం జరిగింది. Dam safety review panel ఈ విషయంలో చేసిన రికమండేషన్స్ కూడా ఉన్నాయి. ఈ రికమండేషన్స్ చదివితే చాలా స్పష్టంగా తెలుస్తుంది. The subsistence of the natural ground is limited to the area around the dumped muck and is due to the load exerted by the dumped muck and the quantity of the dumped muck is considerable. The settlement and the resultant development of the cracks are not related to the blasting being carried out at the tunnel site. అంటే బ్లాస్టింగ్‌వల్ల జరుగుతున్నదనే వాదనకు ఇది వాస్తవం కాదని ఈ ప్యానెల్ కూడా నిర్ణయించింది. The cracks are as a result of natural consequence of the dumping of muck and are isolated cracks and there is no possibility of extending to other areas not covered by excavated muck. The bed rock has not been excavated at all. ఈ రకంగా ఉంది. అయితే, the settlement noticed in this area has not affected the Srisailam Dam which is located on the down stream and the dam is very much safe which is about 2 k.m. away. నెక్స్ట్ పాయింటే ఏమో, the above phenomenon is also not affected many of

the existing structures of the second power house complex which is one kilometre away. Therefore, the Expert Panel came to a conclusion that the Srisailam Dam is safe and the settlement under reference does not have any bearing on the existing Srisailam Dam and therefore recommended for precautionary measures.

(అంతరాయం)

మీరు మాట్లాడినప్పుడే విన్నాను. మీరు సూటిగా అడిగారో, వంకరగా అడిగారో నాకు తెలియదు. కానీ, నేను విన్నదానికి సమాధానం చెపుతున్నాను. మీ ఆవేదన ఈ డ్యామ్ భద్రతకు ముప్పు ఉన్నదని. నేను చక్కగా సమాధానం చెపుతున్నాను. మీరు వినకుండానే మధ్యలో లేస్తే నేనేమి చెపుతాను? ఈ రకంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, డైరెక్టర్ కూడా పరిశీలన చేసి డ్యామ్ సేఫ్టీకి ఎటువంటి ప్రమాదం లేదని కొన్ని సూచనలు చేశారు. మక్కుని ఒకే దగ్గర ఎక్కువగా డిపాజిట్ చేయడం వల్ల డంపింగ్ యార్డుల్లో చేయాల్సిన అవసరం ఉందనే విషయాన్ని దృష్టికి తీసుకు వచ్చారు. నాలుగు డంపింగ్ యార్డులను గుర్తించడం జరిగింది. వీటిల్లో మక్కుని వేసే విధంగా ఆదేశాలు ఇచ్చాము. దీంట్లో ఎవరికి ఆక్షేపణ ఉండాల్సిన పని లేదు. ఎందుకంటే, the safety of the Dam is paramount important for the Government and there is no second opinion about its safety and security. I once again repeat that the Government cannot compromise in respect of safety of the Dam. ఈ పగుళ్లు డిపాజిట్ చేయబడిన మక్కు వల్ల, ఆ ప్రాంతాల్లో మాత్రమే ఇతర ప్రాంతాలకు వర్తించకుండా, చెందకుండా ఉండేందుకు, క్రాక్స్ వచ్చిన సంగతిని ఒకవైపు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ గారు, డ్యామ్ సేఫ్టీ ప్యానెల్ రెండూ ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ చెప్పిన మాటలను నేను చెపుతున్నాను. నేను ఒక వ్యక్తిగా మాత్రం ఆ మాటలు ఇక్కడ చెప్పడం లేదు. ఈ అభద్రతా భావం లేదనే విషయాన్ని చాలా స్పష్టంగా ఈ ప్రభుత్వం తరఫున చెపుతున్నాను. సామాన్య మనిషికి తెలిసే విధంగా ఒక విషయాన్ని చెపుతాను. శ్రీశైలం డ్యామ్ క్రింద లెఫ్ట్ సైడ్ పవర్ హౌజ్ ఉంది. డ్యామ్ నిర్మాణం తరువాత పవర్ హౌజ్ కన్‌స్ట్రక్ట్ చేయబడింది. దాని క్రిందే టనెల్ త్రవ్వి ఈ యంత్రాలన్నీ అమర్చారు. అవి త్రవ్వే సమయంలో బ్లాస్టింగ్స్ యంత్రాలన్నీ అమర్చారు. డ్యామ్ క్రింద రివర్‌లో కంట్రోల్డ్ బ్లాస్టింగ్స్ చేసి హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్ విధానాలు నిపుణులు చేపట్టారు. రెండు కి.మీ. ల దగ్గర మూడు కి.మీ.ల దగ్గర బ్లాస్టింగ్స్ వల్ల డ్యామ్‌కి అభద్రత ఉంటుందని, నష్టం జరుగుతుందనే వాదనలో పస లేదని, నిజం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : బ్లాస్టింగ్స్ చేయడం వల్ల ప్రమాదం ఏర్పడిందని, సంబంధిత సూపరింటెండెంట్ ఇంజనీరు డ్యామ్ మెయింటెనెన్స్ సి.ఇ. ఇచ్చిన నోటీస్‌లు ఉన్నాయి. మంత్రి గారు, గతంలో చేసిన పనులు సక్రమంగా జరిగాయి, కాబట్టి డ్యామ్‌కి ప్రమాదం వాటిల్ల లేదు. ఈ రోజు జరిగిన పనుల్లో అక్రమాలు జరిగాయి, జరిగాయని అధికారులు ఇచ్చిన నోటీస్‌లు నా దగ్గర చాలా ఉన్నాయి. మంత్రి గారి సమాధానం దాట వేస్తున్నట్లు ఉంది. మూడు లక్షల క్యూబిక్ మీటర్ల ఇల్లీగల్ డంపింగ్ జరిగిందని, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు ఆ కొండ మీద పోయడం బట్టే ఈ రోజు ప్రమాదం వచ్చింది, కొండ కూలిపోయి శ్రీశైలం నిండిపోతుందని వారు ఇచ్చిన రిపోర్టు నా దగ్గర ఉంది. మంత్రి గారి సమాధానంలో ఏమీ జరగలేదు, అంతా బాగుందని చెపుతున్నారు. ఇల్లీగల్ డంపింగ్ మొదలైన రోజునే నేను సెక్రెటరీ గార్కి వెళ్లి చెప్పాను. సెక్రెటరీ గారు జయప్రకాష్ కన్‌స్ట్రక్షన్స్ పి.ఆర్.ఓ.గా మాట్లాడుతున్నారే కానీ ఇరిగేషన్ సెక్రెటరీలా మాట్లాడడం లేదు. ఇల్లీగల్ డంపింగ్‌కి సంబంధించిన పది సీడీలు నాదగ్గర ఉన్నాయి. కావాలంటే మంత్రి గార్కి డీటేల్స్ పంపిస్తాను. వీటిని చూసి మంత్రి గార్ని మీటింగ్ పెట్టమనండి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులతో,

ప్రతిపక్షనాయకులతో మీటింగ్ పెట్టమనండి. కన్విన్స్ చేయకపోతే నేను రాజీనామా చేస్తాను. ఇల్లీగల్ డంపింగ్, ఇల్లీగల్ బ్లాస్టింగ్స్ లేకపోతే నేను రాజీనామా చేస్తాను. మళ్లీ రాజకీయాల్లో పోటీ చేయను. నేను నిరూపించకపోతే రాజకీయాల్లోకే రాను. మంత్రిగార్ని సమావేశం ఏర్పాటు చేయమనండి.

(అంతరాయం)

MR.CHAIRMAN: I am not allowing. Please resume your seats.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : మంత్రి గార్కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేయమనండి. ఇల్లీగల్ డంపింగ్ గురించి నేను నిరూపిస్తాను.

MR. CHAIRMAN: Please resume your seats.

ఉ. 10.50

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్టణం) : అధ్యక్షా, చాలా కాలంగా వున్నటువంటి బర్నింగ్ ఇష్యూ. మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ప్రాజెక్టుకు సంబంధించిన వారితో నేను కలసి మాట్లాడాను. వారు నాకు తెలుసు.

మిష్టర్ ఛైర్మన్: అవును అందరికీ తెలుసు. ప్రాజెక్టులకు సంబంధించిన వారందరు కలుస్తూనే వుంటారు. నాకు తెలుసు ఎవరెవరు కలిసేది. ఇది పద్ధతి కాదు. ఇట్స్ నాట్ ది వే. హౌస్‌లో సమస్యను గురించి ప్రెజెంట్ చేయడానికి ఒక పద్ధతి వుంటుంది. వారు ఎలా చెబుతున్నారు?

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, వారు యువకులు కాబట్టి అలా మాట్లాడుతున్నారు. ఈ ఇల్లీగల్ డంపింగ్ అన్నది చాలా సీరియస్ మేటర్‌గా వుంది కాబట్టి, తమ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను సార్, సభ్యులు కోరినట్లుగా అధికారులతో ఒక సమావేశాన్ని పెట్టి, దీనికి ఒక పరిష్కారాన్ని చూసే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది సార్. మంత్రి గారు ఈ విషయమై ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారి ఆవేదన గురించి ....

మిష్టర్ ఛైర్మన్ : వారి ఆ వేదన గురించి మాట్లాడారు కదా. ఇక దాని గురించి మాట్లాడ వద్దు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇక్కడ ఒక నిమిషం మనం దీని గురించి ఆలోచించాలి. పరిష్కారం చేసే నిపుణులను నియమించి, వారు ఇచ్చిన నిర్ణయాల మీద , వారు సూచించిన పరిష్కార మార్గంలో మేము ప్రయత్నం చేస్తున్నామనే మాట నేను మొదలే చెప్పాను. ఇందులో ఎవరికీ ఏమాత్రంభేదాభిప్రాయం వుండవలసిన అవసరం లేదు. కాని యిది మొత్తం కూలిపోతున్నది, అదేదో

శ్రీ శైలంలో మొత్తం మట్టంతా వచ్చేసి మునిగి పోతున్నది, కూలిపోతున్నది అని అంటే , దాని గురించి ఒక విషయం అందరూ అర్థం చేసుకోవాల్సి వుంది.

నేను దీనిని చిన్నగా అని చెప్పడం లేదు. కాని వాస్తవం ఏ రకంగా వుంటుందంటే, పెద్దబోల్డర్సు పడ్డా, కొంత మడ్ పడిపోయినా కనిపించడానికి పెద్దగా అనిపించినప్పటికీ, ఒక విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పుడు లక్ష క్యూబిక్ మీటర్సు మడ్ అయితే అందులో పడిపోలేదు. కొంత పెద్ద బోల్డర్సు మాత్రమే పడిపోయాయి. వాటిని కూడా తీసి వేయవలసిందిగా మేం ఆ ఏజెన్సీలకు చెప్పాము. కాని, ఇప్పటి వరకూ తవ్వింది 6 లక్షల 60 వేల క్యూబిక్ మీటర్సు మట్టి. అందులో ఈ సమస్య వచ్చే నాటికి కేవలం 2 లక్షల క్యూబిక్ మీటర్సు మట్టి తవ్వడం జరిగింది. ఆరోపణ ఏమిటంటే లక్ష క్యూబిక్ మీటర్సు పడిపోయాయని. అది వాస్తవం కాదు. కొంత మట్టి..... యిక్కడ ఫోటోలున్నాయి, నేను దాచాల్సింది ఏమీ లేదు. ఒక్క టిఎమ్‌సికి 282 లక్షల క్యూబిక్ మీటర్సు నీటి నిల్వ సామర్థ్యం వుంటుంది. ఈరోజు శ్రీశైలంలో 263 టిఎమ్‌సిలు అంటే 263 x 282 అంటే అన్ని లక్షల క్యూబిక్ మీటర్సు వుంటుంది. ఇక్కడ ఆరోపణ ఏమిటంటే లక్ష క్యూబిక్ మీటర్సు వేశారు అన్నది వాస్తవం కాదు. ఈ లక్షల క్యూబిక్ మీటర్లలో వన్ టెంత్ గాని, వన్ బై హండ్రెడ్ వంతు గాని నీళ్లలో పడలేదని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆ పడిన దానిని కూడా తీసి వేయవలసిందిగా అక్కడి వారికి చెప్పడం జరిగింది. మీరు ఎంత శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని మా దృష్టికి తీసుకు వచ్చి చర్యలు తీసుకోమంటున్నారో అదే ఉద్దేశ్యంతో, అంతే శ్రద్ధతో చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది, నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రాజెక్టు పూడిపోకుండా ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. ఎక్కడైనా ఒప్పందానికి విరుద్ధంగా పొరపాట్లు వుంటే దానికి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని కూడా మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : మేము అడిగేది మీరు చెప్పే వాటినన్నింటినీ అధికారుల ముందు పెట్టి , ఒక సమావేశం పెట్టమని మేం రిక్వెస్టు చేస్తున్నాం . దానికి మంత్రి గారు సమాధానం చెప్పలేదు.

మిస్టర్ ఛైర్మన్ : సమాధానం లేకపోయినా, The point is this, in the light of the new facts brought to the notice of the Government, is the Government prepared to re-consider the issue is a conference to examine the new points brought to the notice of the House?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇందులో కొత్త పాయింట్ ఏమీ రాలేదు. ఈ మడ్ డిపాజిట్ అవుతుందనే విషయం . దీని వల్ల ప్రమాదం వుందనే విషయం యిప్పటికే ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకున్నది. ప్రభుత్వం కంటిన్యూస్‌గా చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. దీని గురించి ఆందోళన చెందవలసిన పని లేదు. రిపోర్టు చేయవలసిన అవసరం లేదు.

అధ్యక్షా, యిక్కడ పెద్దగా ఏదో జరిగిపోయిందని, మూడు కిలో మీటర్లు దూరంలో, రెండు కిలో మీటర్ల దూరంలో వున్న వాస్తవాలను భద్రత విషయం ఆపాదిస్తూ, ఏదో అయిపోయిందని ఆవేశంగా మాట్లాడి ప్రచారం చేసుకునే పరిస్థితులు కల్పిస్తున్నారు. అటువంటప్పుడు మళ్లీ నేను వారికి అవకాశం యిచ్చి, మళ్లీ ఏదో అయిపోయిందని అనిపించుకోవాలా? మీరు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకున్నాను.

వారు మీడియా వారితో మాయింటికి కూడా వచ్చి ఈ విషయాలను చెప్పారు. నా ఆఫీసుకు వచ్చారు. మీడియా వారిని తీసుకు వచ్చారు. ఈ రోజు అధికారులను పిఆర్‌ఓలుగా పని చేస్తున్నారనే ఆరోపణ చేయడం ఏమేరకు సబబు? అధికారులు పని చేయకుండా వుండే విధంగా చేసే కార్యక్రమమా ? దీని మీద స్పందించవలసిన అవసరం లేదా? అందుకని మీరు చెప్పిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని, మీ దృష్టికి రాని అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని , భద్రత విషయంలో ఏమాత్రం రాజీ లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని మీకు విన్నవిస్తున్నాను.

MR.CHAIRMAN: Please see the papers. The papers which were given to you in the House, please examine those papers.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, వారు ఏ మాత్రం నష్టం జరిగే ప్రసక్తి లేదని మంత్రి గారు చాలా స్పష్టంగా చెబుతున్నారు. సభ్యులు నష్టం జరుగుతుందని చెబుతున్నారు. దీనికి మీరు గనుక రాజకీయం చేయదలచుకోకపోతే, దీనికి సంబంధించి రెలివెంట్ సమాధానం కావాలంటే మీరు దీనిపై ఒక హౌస్ కమిటీ వేస్తారా? వెళ్ల చూద్దాము. మంత్రి గారు .....

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ యిచ్చిన రిపోర్టును కూడా కావాలంటే వారికి యిస్తాను. మీకు పంపిస్తాను. నాకేమీ అభ్యంతరం లేదు. ఇది మేం యిచ్చిన రిపోర్టుకాదు. ఆ విషయంలో మేము నిపుణులు యిచ్చిన వాగ్దానాన్ని బహిర్గతం చేస్తాం గాని కొత్త విషయాలు చెప్పవలసిన అవసరం నాకు లేదు.

(అంతరాయం )

MR.CHAIRMAN: I am taking up postponed question, first and then I am coming to regular question. At the request of the both the Minister and the Member I have postponed it as the first question today. Even then I have allowed one question on road traffic.

## <u>గండిపడిన చెరువులకు మరమ్మతులు</u>

ప్రశ్న నెం. 37 (2301)
శ్రీ పల్లె రఘునాధ రెడ్డి , శ్రీమతి మసాల పద్మజ, శ్రీ ముండ్ల వెంకట శివా రెడ్డి:

గౌరవనీయులైన భారి, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) అనంతపూర్ జిల్లాలో గండ్లు పడిన చెరువులు మరమ్మత్తు చేయాలనే ఏదైన ప్రతిపాదన వుందా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుయన్న చర్యలేమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

అ) అవునండీ.

ఆ) 2008 ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన వర్షాల కాలానికి అనంతపూర్ జిల్లాలో దాదాపు 33 చెరువులకు గండ్లు పడి నష్టం జరిగింది. చెరువుల సత్వరమే పునరుద్ధరించే పనులను పూర్తి చేయడమైంది. చెరువులలో నీటిని నిల్వచేయడమవుతుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (అనంతపూర్) : అధ్యక్షా, అనంతపురం యావద్భారత దేశంలోనే రాజస్థాన్‌లోని జైసల్మీర్ తర్వాత అత్యల్ప వర్షపాతం కలిగిన ప్రాంతం. తీవ్ర దుర్భిక్షం తాండవిస్తున్నది. భయంకరమైన కరువులు వస్తున్నాయి. సాగు నీటి ప్రాజెక్టులు ఏమాత్రం లేవు. అక్కడ 1448 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మాత్రమే వున్నాయి. అవి నిండితేనే రైతులు వ్యవసాయం చేసుకోగలుగుతారు.

మంత్రి గారిని నేను తమ ముందు అడుగుతున్నాను. కనకల్లు మండలంలో వందమానేరు ప్రాజెక్టు కోసం రూ. 3.8 కోట్లు, నల్లకుంట పల్లె, ఎంపి కుంట మండలం కోసం రూ. 3 కోట్లు, పెదవలి, బుక్కచెర్ల, కొత్తపల్లి, నెమలతలలో 4 కొత్త చెరువులు ప్రతిపాదించారు. పెనుగొండలో రెండు సప్లై ఛానెల్సు ప్రతిపాదిస్తూ, రూ. 10 కోట్లతో మీ డిపార్ట్‌మెంటు వారు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. అవి ఏ దశలో వున్నాయి? ఎప్పటిలోగా వాటిని మంజూరు చేస్తారు?

రెండవ ప్రశ్న జీవో నెం . 42 ప్రకారం 91 చెరువులకు రూ. 4 కోట్లు రిలీజ్ చేశారు. జీవో నెం . 97 ప్రకారం 16 చెరువులకు ఒక కోటి రూపాయలు రిలీజ్ చేశారు. ఈ చెరువుల మరమ్మత్తులు ఏ దశలో వున్నాయి? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

ఉ. 11.00

అదేవిధంగా 33 చెరువుల కోసం రూ.6.4 కోట్లు విడుదల చేసారు. ఇంకా 12 లెఫ్ట్ ఓవర్ ఉన్నాయి. వాటి కోసం రూ.7 కోట్లు కావాల్సి ఉంది. ఆ ఫండ్స్ ఏమైనా మంజూరు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? తమరి ద్వారా సమాధానం చెప్పాల్సింది గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని వివరాలు అడిగారు. ఆ ప్రతిపాదనలు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ లెవల్లో, ఎస్.ఇ లెవల్లో, ఉండవచ్చునని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వానికి ఇంకా రాలేదు. తప్పనిసరిగా నేను ఆ ప్రతిపాధనలను తెప్పించుకుంటాను. రెండవ ప్రశ్న, జి.ఓ. 42 మరియు జి.ఓ.97లో మీరు (సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారిని ఉద్దేశించి) అడిగారు. ఈ పనులు ఏ ఫేజ్‌లో ఉన్నాయనేది. వాటి వివరాలను ఇవ్వండి, లేకపోతే సమావేశం ముగిసిన అనంతరం మీతో మరియు మా శాఖ అధికారులతో కూర్చొని ఆ సమాచారం ఇప్పిస్తాను. ఇక మూడవది, కొన్ని ప్రతిపాదనలు క్రొత్తగా చేసామన్నారు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: 12 చెరువులకు గాను, ఇంకా రూ.7 కోట్లు ఇవ్వాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: పేమెంట్స్ విషయంలో గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ మరియు ఈ జనవరి బిల్స్ కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. నవంబర్ బిల్స్‌కు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి, కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చేని మొదటి ప్రయారిటీగా, తరువాత కోటి రూపాయల లోపు ఉన్న వాళ్లకు, రెండవ ప్రయారిటీగా బిల్స్ చెల్లిస్తున్నాం. ఈ నెల లోపట మరో రూ.50 నుండి రూ.60 కోట్లు వరకు పేమెంట్స్ చేసి, క్లియర్ చేస్తాం.

## UPGRADATION OF SGT POSTS

Q. No. 13 (2280) :

Sarvasri Chukka Ramaiah , Dachuri Rami Reddy and Pochimreddy Subba Reddy:

Will the Minister for School Education be pleased to state:

a) Whether it is a fact that 15535 SGT posts have been upgraded to that of School Assistants;

b) Whether it is a fact that the posts of Grade II Language Pandits and PET have not been upgraded;

c) If so, the reasons for not upgrading all the above posts; and

d) The steps being taken to upgrade those posts ?

MINISTER FOR SCHOOL EDUCATION (SRI C. DAMODAR RAJA NARASIMHA) :

a) Yes sir, 15584 posts of SGT are upgraded.
b) Yes sir,
c) The proposal is not considered earlier.
d) It is under examination.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, మీరు (మంత్రిగారిని ఉద్దేశించి) 15,535 ఎస్‌జిబీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా మారుస్తామన్నారు, సంతోషం. గ్రేడ్-2 భాషా పండితులు, పిఇటీల స్థాయిని కూడా పెంచడానికి మీరు అంగీకరిస్తున్నారా లేదా అనే ప్రశ్న అడిగాం. అవునండీ అన్నారు. కరెక్ట్‌గా ఎంతమంది భాషా పండితులను మీరు గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ చేస్తున్నారు? ఎంతమంది పిఇటీలను అప్‌గ్రేడ్ చేస్తున్నారు? ఎప్పటిలోపు అప్‌గ్రేడ్ చేస్తారు? ఈ అప్‌గ్రేడ్ చేయడం ద్వారా హెడ్ మాస్టర్ పోస్టులుగాని, బిఇడీలుగాని, పిఇటీలుగాని, ఎన్ని ఎస్‌జిబీటీ పోస్టులు రద్దై పోతున్నాయి. డీఎస్సీ రిక్రూట్‌మెంటులో మనం 50 వేల పోస్టులను నింపాలనుకుంటున్నాం. కాని, అప్‌గ్రెడేషన్ ద్వారా దాదాపు 20 వేల పోస్టుల వరకూ రద్దై పోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని కరెక్ట్ ఫిగర్ చెప్పండి. ఎంతమంది గ్రేడ్-1 భాషాపండితులను అప్‌గ్రేడ్ చేస్తారు? పిఇటీ గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ చేస్తారు? చెప్పవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ఇది మొన్న పోస్ట్‌పోన్ చేసినటువంటి ప్రశ్న ఇది, నేను అడిగిందేమిటంటే, 6,500 సక్సెస్ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఆప్ గ్రేడ్ చేసిన పరిస్థితులలో, 15,534 ఎస్‌జిటి పోస్టులను సక్సెస్ స్కూళ్లలో అప్‌గ్రేడ్ చేసారు. మరి అక్కడే ఉన్నటువంటి గ్రేడ్-2 పండితులనుగాని,

పిఇటీలనుగాని అప్‌గ్రేడ్ చేయకపోవడానికి గల కారణమేమిటి? ఇది స్పెషల్ మెన్షన్ క్రింది కూడా మొన్న నేను చెప్పడం జరిగింది. ఆ అప్‌గ్రెడేషన్ ఎప్పుడు చేస్తారు? ఎన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తారో దయచేసి చెప్పవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: అధ్యక్షా, 6,500ల సక్సెస్ స్కూళ్లకు సంబంధించిన భాషా పండితులేగాని, పిఇటీలేగాని, అప్‌గ్రేడేషన్ ప్రపోజల్స్ అనేవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఒక వెయ్యి భాషా పండితులు, 500 పిఇటీలు అనుకున్నాము. కాని, సభ్యులు శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు అన్నీ సక్సెస్ పాఠశాలల్లో భాషా పండితులేగాని, పిఇటీలను గాని అప్‌గ్రేడ్ చేయాలనే ప్రతిపాదనలను వారు కోరారు. దానిని ప్రభుత్వం పరిశీలించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తాం.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, త్వరలో అంటే ఎప్పుడు సార్, ఒక నెలా లేక పదిహేను రోజులా? మంత్రిగారు చెబితే మేము రాజీపడతాం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : ఎన్నికల నోటిఫికేషన్ లోపు డేట్ చెప్పండి సార్.

శ్రీ సి. దామోదర రాజ నరసింహ: అధ్యక్షా, ఒక వారం లోపల చేస్తాం.

**<u>గ్రామీణ ప్రాంతాలలో సెట్విన్ సంస్థలు</u>**

ప్రశ్న నెం. 43 (2350)
శ్రీ పి. షబ్బీర్ అహ్మద్

గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సెట్విన్ సంస్థలు జంట నగరాలలో మాత్రమే సాంకేతిక శిక్షణ ఇస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు సెట్విన్ సంస్థలను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, వాటిని ఎప్పటికి ఏర్పాటు చేస్తారు?

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు, యువజన సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి):

అ) సెట్విన్ సంస్థ హైదరాబాదు, సికింద్రాబాద్ జంటనగరాలలో స్వంతంగా 20 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఒకే ఒక సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని హైదరాబాదు, సికింద్రాబాద్ జంట నగరాలకు వెలుపల అంటే మెదక్ జిల్లా సిద్ధి పేటలో ఏర్పాటు చేయడమయింది.

ఆ) ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలలో సెట్విన్ శిక్షణ కేంద్రాలను ఆరంభించే ప్రతిపాదనను ఖరారు చేయాల్సిఉంది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఇ) సెట్విన్ గ్రామీణ ప్రాంతాలలో స్వంతంగా శిక్షణ కేంద్రాలను ఆరంభించే విషయాన్ని దాని ప్రధాన పోటీ సిబ్బంది, విస్తరణ సామర్థ్యాలపై రూఢీ పంచాల్సి ఉంటుంది.

حافظ پیر شبیر احمد: جناب چیرمین صاحب! جس طرح سے اربن علاقوں میں سٹون کی بسیں چلائی جارہی ہیں، اسی طرح رورل ایریاز کے اندر بھی سٹون کی بسوں کا چلایا جانا ضروری ہے، اسلئے کہ ہائیویز پر جو گاڑیاں چلتی ہیں، ان میں ہم دیکھتے ہیں کہ ایک ایک اٹو میں دس دس، بارہ بارہ آدمی بیٹھ کر سفر کرتے ہیں، جس کی وجہ سے accidents زیادہ ہوتے ہیں۔ میری گزارش ہے کہ جتنی جلدی ہو سکے رورل ایریاز کے اندر بھی سٹون جیسی buses چلائی جائیں، اور جس طرح اربن ایریاز میں موٹر ریپیرنگ institutes ہیں، اسی طریقہ سے رورل ایریاز میں بھی قائم کیے جائیں تو مناسب ہوگا۔

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శిక్షణా కార్యక్రమాల గురించి అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఏదైతే వారు చెప్పారో, ఈ శిక్షణా కేంద్రాలు గ్రామీణ ప్రాంతాలలో కావాలని అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. పరిశీలించిన తరువాత, వాటి సామర్థ్యాని బట్టి, ఒక వేళ వైయబులిటీ ఉంటే తప్పకుండా పరిశీలించి తీసుకోబడుతుంది.

## <u>స్టేడియముల నిర్వహణ</u>

ప్రశ్న నెం. 44 (2250)
శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి :

గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు, క్రీడల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) క్రీడా ప్రాధికార సంస్థను నిర్వహిస్తున్న స్టేడియాల సంఖ్య ఎంత? అందులో పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్య ఎంత?

ఆ) గచ్చిబౌలిలో స్టేడియంలను ఉపయోగించుకోవడానికి ఏవైనా నిబంధనలను విధించడమయిందా?

ఇ) క్రీడా ప్రాధికార సంస్థ నియంత్రణ క్రిందికి పాఠశాలలో పని చేస్తున్న పిఇటిలను తీసుకువచ్చేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఈ) ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల ఆట స్థలాలను పరిరక్షించడానికి ఏవైనా చర్యలు తీసుకుంటున్నారా?

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు, యువజన సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి)

అ) 2059 ఉద్యోగులతో 122 స్టేడియంలు పని చేస్తున్నాయి.
ఆ) అవునండీ.
ఇ) లేదండీ.
ఈ) లేదండీ.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ముచ్చటగా మూడు మాటల్లో జవాబు చెప్పారు. మొదట జవాబు 2059 ఉద్యోగులతో అనే మాట, మాకిచ్చిన సమాధాన ప్రతిలో, 259 ఉద్యోగులతో 122 స్టేడియంలు పని చేస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. రాష్ట్రంలో 122 స్టేడియంలలో మన హైదరాబాద్‌లో క్రొత్తగా కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి, క్రొత్త స్టేడియాలను నిర్మించిన విషయం మీకందరికీ తెలుసు. అందులో ప్రత్యేకంగా మన హైదరాబాద్ నడిబొడ్డులో ఫతేమైదాన్ స్టేడియం ఉన్న విషయం కూడా మీకు తెలుసు. దాంట్లో ఇన్‌డోర్ మరియు అవుట్ డోర్ ఆటల కొరకు, వివిధ స్టేడియాలున్నప్పటికీ కూడా దాంట్లో సరైన సదుపాయాలు లేకపోవడం వలన, మనం క్రీడాకారులను తయారుచేయలేకపోతున్నాం. ఈరోజు దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ స్థాయిలో ఉన్నదనే విషయాన్ని మంత్రిగారు చెప్పవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

రెండవది, ఇదే స్టేడియంలో ఫతేమైదాన్ క్లబ్బు కూడా నిర్వహణ జరుగుతున్నది. అసలు ఆ క్లబ్బులో ఎవరు సభ్యులౌతున్నారు? అది మన స్పోర్ట్స్ అథారిటీ ద్వారా నిర్వహింపబడుతుందా? అది ఏవిధంగా నిర్వహింపబడుతుంది? అందులో (మిస్టర్ ఛైర్మన్ గారిని ఉద్దేశించి) మీరు కూడా సభ్యులైతే కావచ్చు.

మిస్టర్ ఛైర్మన్: నేను సభ్యుడ్ని కాదండి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: సరే అధ్యక్షా, అటువంటి క్లబ్బు నిర్వహణ ఈ హైదరాబాద్ నడిబొడ్డున ఉండడం వల్ల కొద్దిగా ఇబ్బందికలుగుతున్నది. దానిని అవుట్‌స్కర్ట్స్‌కి తీసుకువెళ్లినట్లయితే, అటు సభ్యులకు లాభదాయకంగా ఉంటుంది. అర్హత కలిగిన వారెవరైతే సభ్యులు కావాలని కోరుతున్నారో, వారందరికీ కూడా సభ్యత్వం పొందడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, కోచెస్ మన స్టేడియంలలో లేకపోవడం వలన, పిల్లలందరూ నష్టపోతున్నారు. ఇవ్వాళ్ల, ఫతేమైదాన్‌లో కానివ్వండి, ఇన్‌డోర్ స్టేడియంలలో కానివ్వండి, అసలు కోచ్‌లే లేరు. కోచ్‌లు మరియు హాస్టల్ సదుపాయాలు సరిగా లేకపోవడం వల్ల, పిల్లలకు సరైన సౌకర్యాలు దొరకడం లేదు. కాబట్టి, ఇప్పటికైనా కోచ్‌లను నియామకం చేసే చర్యలేమైనా తీసుకుంటున్నారా? రెండవది, గచ్చిబౌలీ స్టేడియంలో కూడా మేము చూసాం. ఎన్నో రకాలైన సదుపాయాలు ఉన్నప్పటికీ, పిల్లలకు అందుబాటులో ఉండడం లేదు.

ఉ. 11.10

అందుబాటులో ఉండే చర్యలు ఏమైనా తీసుకున్నారా? ఆ విధంగా ఉన్నప్పుడు గచ్చిబౌలి స్టేడియంలో మీరు ఎటువంటి నిబంధనల ప్రకారం బయటివారికి పర్మిషన్ ఇస్తున్నారు? ఏ విధంగా ఛార్జెస్ వసూలు చేస్తున్నారు? రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలలో ఎన్నో స్టేడియాలు ఉన్నప్పటికీ కూడా గ్రామీణ విద్యార్థులకు మాత్రం ఇటువంటి సౌకర్యాలు అందుబాటులో లేవు. నగరాలు, పట్టణాలలోని స్టేడియాలను ఇతరులకు పే అండ్ యూజ్ అద్దెకిస్తూ, వారినుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు వసూలుచేసి పెండ్లిండ్లకు, ఫంక్షన్లకు వినియోగిస్తున్నారు కానీ పిల్లలకు మాత్రం ఉపయోగపడడంలేదు. అందువలన ఎంత ఆదాయం వస్తుందీ, ఆ ఆదాయాన్ని ఏవిధంగా వినియోగిస్తున్నారో స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. నాల్గవది, దానికి సంబంధించిన సమాధానం అంతా స్పష్టంగా ఉండాలి. రాష్ట్రంలో మున్సిపాలిటీల యాజమాన్యంలో ఆటస్థలాలున్నాయి, పాఠశాలల్లో కూడా ఆట స్థలాలున్నాయి, వాటితోబాటు స్పోర్ట్స్ అథారిటీ ప్లేగ్రౌండ్స్ ఉన్నాయి. వాటిలోని వేలాది ఎకరాలు అన్యాక్రాంతమవుతున్న పరిస్థితి వాస్తవమా, కాదా? హైదరాబాదులో కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు చెందిన దానిలో స్థలం సగం అన్యాక్రాంతమైనది. క్రీడా శాఖామాత్యులుగా ఆయా స్థలాలను కాపాడవలసిన బాధ్యత వారిపై ఉంది కాబట్టి అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు సంబంధించిన విషయానికొస్తే సంవత్సరానికి ఆరు మాసాలు వారు స్పోర్ట్స్ అథారిటీలో డెప్యుటేషన్‌పై ఉంటున్నారు. వారు పాఠశాలల్లో పూర్తి సమయం ఉండడంలేదు, స్పోర్ట్స్ అథారిటీలో కూడా పనిచేయడంలేదు. స్పోర్ట్స్ అథారిటీద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు నియామకం చేసేందుకు చర్యలు తీసుకొంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి : అధ్యక్షా, స్పోర్ట్స్ అథారిటీలో ప్రస్తుతమున్న 259 మంది ఉద్యోగులతో 122 స్టేడియాలను నిర్వహించడం జరుగుతుంది. గౌరవసభ్యులు అడిగినట్లు 259 మంది ఉద్యోగులతో అన్ని స్టేడియాలను నిర్వహించడం చాలా కష్టం అయినా సక్రమంగా నిర్వహిస్తున్నందుకు మనం గర్వపడాలి. అంతర్జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలోని స్టేడియాలున్నాయి. వాటిని అంతర్జాతీయ స్థాయిలోనే నిర్వహించడం జరుగుతున్నది. ఈ మధ్య కాలంలో మన రాష్ట్రంలోని స్టేడియాలలో 27 అంతర్జాతీయ ఈవెంట్లు విజయవంతంగా జరపగలిగాం . ప్రతిష్టాకరమైన అంతర్జాతీయ మిలిటరీ గేమ్స్‌లో దాదాపు 132 దేశాలనుంచి క్రీడాకారులు, క్రీడాధికారులు వచ్చి మన స్టేడియాలను, మన నిర్వహణ సామర్థ్యాన్ని చూసి మనల్ని అభినందించారు. మన రాష్ట్రంలోని స్టేడియాలను చూసి విదేశీ అధికారులు, క్రీడాకారులు ఆశ్చర్యపోయారు. మన దేశంలో ఏదైనా అంతర్జాతీయ క్రీడలు నిర్వహించడానికి అవకాశమొస్తే నిర్వహించడానికి మన రాష్ట్రంలోని స్టేడియాలను ఉపయోగించుకుంటామని కేంద్రం అడుగుతున్నది. ఆ విధంగా ఏషియన్ ఫుట్‌బాల్ క్రీడలు, హాకీ క్రీడలలాంటి పెద్ద పెద్ద క్రీడోత్సవాలు మన రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది. స్టేడియాలను నిర్వహించడంకోసం ఉన్న ఉద్యోగులకు అదనంగా స్టేడియాలను పరిశుభ్రంగా ఉంచడానికి క్లీనర్లను, భద్రతా వ్యవహారాలు పర్యవేక్షించడానికి సెక్యూరిటీ సిబ్బందిని ఔట్‌సోర్సింగ్‌ద్వారా నియమించడం జరిగింది. ఆ విధమైన చర్యలు తీసుకుని స్టేడియాలను చక్కగా నిర్వహిస్తున్నాం. గౌరవ సభ్యులు అడిగినట్లు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో నిబంధనలకు అనుగుణంగా స్టేడియాలను క్రీడలకు, క్రీడేతర కార్యక్రమాలకు అద్దె ప్రాతిపదికన ఇవ్వడం జరుగుతున్నది. క్రీడలకు, క్రీడేతర కార్యక్రమాలకు ప్రత్యేక రేట్లను విధించడం జరుగుతున్నది. ఇప్పటివరకు క్రీడా కార్యక్రమాలకు అద్దెకు ఇవ్వడంద్వారా 75,31,000 రూపాయలు, క్రీడేతర కార్యక్రమాలకు అద్దెకు ఇవ్వడంద్వారా 28,14,000 రూపాయల ఆదాయం వచ్చింది. స్పోర్టింగ్ యాక్టివిటీలకు చాలా తక్కువ రేట్లు వసూలు చేస్తూ, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారినుంచి

కేవలం విద్యుత్ ఛార్జీలను మాత్రమే వసూలు చేయడం జరుగుతుంది. గచ్చిబౌలి స్టేడియం క్రీడేతర కార్యక్రమాలకు కావాలంటే రోజుకు ఇరవై ఐదు లక్షల రూపాయలు వసూలు చేయడం జరుగుతుంది. హైదరాబాదు నగరంలో ఉన్న పెద్ద పెద్ద స్టేడియాలను నిర్వహించాలంటే చాలా ఆర్థిక భారం పడుతుంది. క్రీడా శాఖకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువగా ఉంటుంది. అందుకొరకు క్రీడలు లేని సమయాలలో మాత్రమే స్టేడియాలను క్రీడేతర కార్యక్రమాలకు ఇవ్వడం జరుగుతుంది. గౌరవసభ్యులు మాట్లాడుతూ ఎల్‌బీ స్టేడియంలోని ఫతేమైదాన్ క్లబ్‌గురించి అడిగారు. ఫతే మైదాన్ క్లబ్ గురించి వారు మరో సందర్భంలో ప్రశ్న రూపంలో వస్తే తప్పకుండా సమాధానం చెప్తాను. ఫతే మైదాన్ క్లబ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధీనంలోని స్టేడియంలో ఉంది కాబట్టి శాప్‌వారే పరిశీలన చేస్తాను. అర్హులైనవారికి సభ్యత్వం ఇవ్వడం జరుగుతుంది. అర్హులైనవారికి సభ్యత్వం ఇవ్వడానికి క్లబ్ ఎగ్జిక్యూటివ్ బాడీ పరిశీలించి సభ్యత్వం ఇస్తుంది.

(ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఫతే మైదాన్ క్లబ్‌లో సభ్యత్వం ఇప్పించాలని సభ్యులు శ్రీ ఎన్.ఇంద్రసేన్‌రెడ్డి కోరసాగారు)

సభ తీర్మానం చేస్తే శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు ఫతేమైదాన్ క్లబ్‌లో సభ్యత్వం ఇవ్వడానికి నాకేమి అభ్యంతరం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం ..................

(శ్రీ ఎన్.ఇంద్రసేన్‌రెడ్డి నుంచి అంతరాయం)

ఫతే మైదాన్ క్లబ్ గురించి నాకు తెలియదు, నాకు అందులో సభ్యత్వం లేదు. సభ్యులెవరైనా సభ్యత్వం కావాలనుకుని నా వద్దకు వస్తే తప్పకుండా ఆ సమాచారాన్ని తెప్పించి వారికి అందించడం జరుగుతుంది. దరఖాస్తు ఫారం, సభ్యత్వం కొరకై చెల్లించవలసిన మొత్తంతో పూర్తి వివరాలు తెలియజేస్తాను.

(శ్రీ ఎన్.ఇంద్రసేన్‌రెడ్డి నుంచి తిరిగి అంతరాయం)

MR. CHAIRMAN : You are taking the time of the Minister. I am not allowing you. You are always going out of the way. నీకు ఇష్టం ఉన్నప్పుడు లేచి మాట్లాడతావు. సభా గౌరవాన్ని మనం కాపాడాలి. మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు మీరేమి మాట్లాడతారు? మనం ఇక్కడ సభకు వచ్చిన తరువాత ఒక పద్ధతి ప్రకారం నడచుకోవాలి. ఈ ప్రశ్న వేసింది కూడా మీరు కాదు.

శ్రీ ఆర్.దామోదరరెడ్డి : అధ్యక్షా, క్రీడా ప్రాధికార సంస్థలో ఇప్పుడు 200 మంది కోచ్‌లున్నారు. కొత్తగా 137 మందిని కాంట్రాక్టు బేసిస్‌మీద తీసుకున్నాము. కోచ్‌ల అవసరం ఇంకా ఉండడంతో భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. క్రీడలను ప్రోత్సహించేందుకు కాంట్రాక్టు బేసిస్‌మీద కోచ్‌లను నియమించి అయినా క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ఆట స్థలాలను పరిరక్షించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని అడిగారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పంచాయతీ యువ ఖేల్ అభియాన్ అనే సంస్థ ద్వారా పాఠశాలలలోని ఆవరణలో గానీ లేక ఎవరైనా విరాళమిచ్చిన స్థలంలో గానీ కనీసం 4600 మంది జనాభా ఉండే

గ్రామ పంచాయతీలలో లక్ష రూపాయల వ్యయంతో ఆటస్థలాన్ని తయారుచేసుకునేందుకు ఇవ్వడం జరుగుతుంది.

ఉ. 11.20

అదే విధంగా అక్కడ శిక్షణ ఇచ్చినందుకు క్రీడాశ్రీ అనే వారిని వాలెంటరీని చేసి నెలకు రూ. 500/- ఇవ్వబడుతుంది. అదే విధంగా మండల్ హెడ్‌క్వార్టర్‌లో కూడా రూ.అయిదు లక్షలతో క్రీడా ప్రాంగణాన్ని సరిదిద్దుకునేందుకు ఇవ్వడం జరుగుతోంది. అంతే కాకుండా ప్రతి సంవత్సరం గ్రామీణ స్థాయిలో పంచాయతీ లెవల్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ అనే ఒకదాని ద్వారా ఈ కార్యక్రమం చేపడుతున్నాం. క్రీడాశ్రీకి కావవలసిన జీత భత్యాల ఖర్చు రూ.10,000/-, దానితోపాటు ప్రతి సంవత్సరం క్రీడోత్సవాలు జరుపుకోవడానికి కూడా పైకా ద్వారా మండల్ హెడ్‌క్వార్టర్‌లో రూ.అయిదు లక్షలతో చేస్తున్నాం. దీనికి మినిమం రెండు ఎకరాల భూమి ఉండవలసిన అవసరం ఉన్నది. ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు 113 మండల్ హెడ్ క్వార్టర్స్‌లోను, 2,190 గ్రామ పంచాయతీల్లోను ఈ కార్యక్రమం చేపడుతున్నాం.

పి.ఇ.టి ల గురించి చెబుతూ వారిని ఆరు మాసాలు మా స్యాప్ ద్వారా వాడుకుంటున్నారు అన్నారు అది అవాస్తవం. ఎప్పుడైనా గాని ఏదైనా స్పోర్ట్స్ స్కూల్స్‌లో అడ్మీషన్స్ విషయంలో కేవలం సహకారం తీసుకుంటున్నామే తప్ప వారిని డెప్యుటేషన్‌పైన తీసుకోవడం లేదు అధ్యక్షా. గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను మూడవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు అక్కడ క్రీడలు పెట్టి, ఎంపిక చేసుకుని, స్పోర్ట్స్ స్కూల్స్‌లో అడ్మీషన్స్ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం పెద్దయెత్తున తీసుకున్నాం. అటువంటి పరిస్థితులలో ఈ యొక్క పి.ఇ.టి ల సహకారం తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు సుధాకర్‌రెడ్డి గారు చాలా మంచి ప్రశ్న వేశారు, చాలా సంతోషం .

MR.CHAIRMAN:- Mrs. Revu Ratna Kumari please put your question.

## విశాఖపట్నం కె.జి.హెచ్ లో గామా కెమెరా యూనిట్

ప్రశ్న నెం. 45(2259)
శ్రీమతి రేవు రత్నకుమారి:

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విశాఖపట్టణంలోని కె.జి.హెచ్ న్యూక్లియర్ మెడిసిన్ శాఖలో గామా కెమెరా యూనిట్ చాలా కాలంగా పనిచేయుట లేదనే విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, ఎప్పటిలోగా దానిని వినియోగంలోకి తీసుకురాగలరు?

వైద్య విద్య, ఆరోగ్య భీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి) :

అ, ఆ) అవునండీ. విద్యుత్ సరఫరా కన్‌సోల్ లోప భూయిష్టం అయినందున, దానిని మరమ్మతు చేయడానికి వీలుకాదని, కీలకమైన విడిభాగం ఇంపోర్టెడ్ ఐటం అయినందున దానిని సరఫరా చేయలేమని

హైదరాబాదులోని మెసర్స్ ఇ.సి.ఐ.ఎల్ మ్యానుఫ్యాక్చరర్స్ వారు తెలియజేశారు. అందువల్ల గామా కెమెరా సర్వీసింగ్‌ను వారు చేపట్టడానికి వీలు లేదు.

శ్రీమతి రేవు రత్నకుమారి (నామినేటెడ్) :- అధ్యక్షా, మా విశాఖపట్టణంలో కె.జి.హెచ్ న్యూక్లియర్ మెడిసిన్ శాఖలో గామా కెమెరా 1995 వ సంవత్సరం నుండి పని చేయడం లేదు. మంత్రిగారు చెప్పినట్లుగా అది రిపేర్ చేయడం సాధ్యం కాని విషయం వాస్తవమే. మా ఉత్తరాంధ్రలో విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం మూడు జిల్లాలకు కూడా వైద్య సేవలు అందించే ఏకైక ఆసుపత్రి కె.జి.హెచ్ ఉత్తరాంధ్రలో న్యూక్లియర్‌కు సంబంధించినటువంటి వ్యాధులు థైరాయిడ్ కాని లివర్ తాలూకు ప్రాబ్లమ్స్ అన్ని కూడా ఉత్తరాంధ్రలో ప్రత్యేకంగా శ్రీకాకుళంలో జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి. దాని కోసం థైరాయిడ్ వాళ్లు, లివర్ క్యాన్సర్ వాళ్లు టెస్టులకు వచ్చినప్పుడు ఈ యొక్క గామా కెమెరా లేకపోవడం వల్ల ఇనిషియల్‌గా ఐడెంటిఫై చేయడానికి గాని, తగిన మెడికల్ సపోర్టు ఇవ్వడానికి గాని కె.జి.హెచ్‌లో సాధ్యపడక రోగులందరు కూడా ఎంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఇదివరలోనే దాన్ని రూ.కోటితో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ యొక్క గామా కెమెరా రూ.కోటిన్నర పైననే ఉన్నది. అది ఇమ్మీడియట్‌గా ఎలాగా రిపేర్ చేసుకోవడానికి వీలు కాలేదు కాబట్టి కనీసం ఆ న్యూక్లియర్ డిపార్టుమెంటు పని చేసే విధంగా దానికి ఆల్టర్‌నేట్‌గా మెడికల్ స్కానర్ ఒకటి, గామా కెమెరా ఒకటి, గామా కౌంటర్ ఒకటి, డోస్ క్యాలిబ్రేటర్ వంటి వాటితోపాటు ఒక స్పెషల్ వార్డ్ స్క్వాడ్ చేయడం వల్ల రూ. యాభై లక్షల ఖర్చుతోనే పూర్తి అవుతుంది. ఆ కాన్సెప్ట్ పేషెంట్లకు ట్రీట్‌మెంటు ఇవ్వడానికి అనుకూలంగానే ఉన్నది కాబట్టి అక్కడ మెడికల్ కాలేజీనుంచి విద్యార్థులు కూడా వీళ్ల దగ్గరకు ప్రాక్టికల్స్‌కు వస్తున్నారు కాబట్టి ఆ మెడికల్ కాలేజీకి 50%, కె.జి.హెచ్ కి 50% సాంక్షన్ చేసి ఇమ్మీడియట్‌గా స్పెషల్ వార్డు ఒకటి అరేంజ్ చేసే ఏర్పాట్లు చూడవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: - అధ్యక్షా, విశాఖపట్టణం కె.జి.హెచ్‌కి కొత్తగా గామా కెమెరాను మంజూరు చేసే ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఈ పని చేయని గామా కెమెరాల స్థానంలో కొత్త గామా కెమెరా NPECT కొనేందుకు డి.యం ఆల్‌రెడీ ప్రతిపాదించారు. సీమెన్స్ కంపెనీ తయారు చేస్తున్న ఈ కొత్త సింగిల్ ఫోటోను ఏ మిషన్ కంప్యూటెడ్ స్టెనోగ్రఫీ SPEC గా కెమెరా ఖరీదు రూ.నాలుగు లక్షల ఇరవై అయిదు వేల అమెరికన్ డాలర్లు అనగా సుమారు రూ. 2,12,50,000/-. హాస్పటల్ ఎక్విప్‌మెంటు కోసం ఇస్తున్న బడ్జెట్ నుండి ఈ కొత్త గామా కెమెరా కొనలేనందున అదనపు నిధులు కేటాయించవలసిందిగా DMP గారు ఆల్‌రెడీ కోరారు. విశాఖపట్టణం కింగ్ జార్జ్ హాస్పటల్‌కు కొత్త గామా కెమెరాను మంజూరు చేసే ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నది. త్వరలో ఈ ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకుని తగిన చర్యలు చేపట్టడమవుతుంది.

## CLOSURE OF SMALL SCALE INDUSTRIES

Q. No. 46 (2272)

MR.CHAIRMAN:-Next question no.46 is postponed at the request of the Member.

Next Question No.47 Indrasain Reddy please put your question.

ఉ. 11.30

భూదాన్ పోచంపల్లి వద్ద గ్రామీణ పర్యాటక ఉద్యానవనం

ప్రశ్న నెంబరు: (47) 2173
శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి :

గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) నల్గొండ జిల్లా, భూదాన్ పోచంపల్లిలో గ్రామీణ పర్యాటక పార్కుకు భూదాన్ శ్రీ వీదెరె రామచంద్రారెడ్డి పేరును పరిశీలించే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి? ఈ విషయంలో ఎప్పటిలోగా చర్యను చేపట్టడం జరుగుతుంది?

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి) :

అ) ఈ విషయం పరిశీలనలో వుంది.

ఆ) ప్రశ్నకు సంబంధించి సమాధానం 'కాల వ్యవధిని నిర్ణయించలేదు.'

అయితే, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమిటంటే, ప్రభుత్వానికి ఈ ప్రశ్న అందే సమయానికి ఇది పరిశీలనలోనే వున్నది. అయితే, ఇటీవల ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు చెందినటువంటి ఇతర ప్రజాప్రతినిధులతోటి, అలాగే మా శాఖాధికారులతో కూడా సమాలోచనలు జరిపిన తరువాత ఈ నల్లగొండ జిల్లాలో వున్నటువంటి భూదాన్ పోచంపల్లి ప్రాంతంలో మా శాఖకు సంబంధించిన గ్రామీణ పర్యాటక కేంద్రానికి 'శ్రీ వీదెరె రామచంద్రారెడ్డి' గారి పేరును పెట్టడానికి మేము ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. (సభలో చప్పట్లు) ఇప్పటికే దానికి సంబంధించిన ఆదేశాలను ప్రభుత్వం విడుదల చేయాల్సి వుంది. త్వరలోనే ప్రభుత్వం ఆదేశాలను విడుదల చేసి మా శాఖాధికారుల ద్వారా ఆ గ్రామీణ పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లికి పెద్దలు, గౌరవనీయులైనటువంటి, శ్రీ వీదెరె రామచంద్రారెడ్డి గారి పేరు పెట్టడానికి మేము అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: సప్లిమెంటరీ వున్నదా, ఇంద్రసేన్‌రెడ్డి గారు?

శ్రీ యస్. ఇంద్రసేన్ రెడ్డి (అసెంబ్లీ) : సార్, గౌరవ మంత్రి గారు మరల తిరిగి ప్రశ్న వేసే అవకాశం నాకు ఇవ్వకుండానే వివరంగా సమాధానాన్ని వారు సభలో చెప్పారు. నాకు చాలా సంతోషంగా వుంది. ఇటువంటి మంత్రివర్యులు మన ఆంధ్ర రాష్ట్రంలో వున్నట్లైతే, రాష్ట్రం బాగా అభివృద్ధి చెందుతుందని నేను అనుకుంటున్నాను. (సభలో నవ్వులు) సార్, ఇంకో విషయం మీరు నాపైన కోపం వహించినందుకు నాకు చాలా సంతోషంగా వుంది. (సభలో నవ్వులు).

మిస్టర్ ఛైర్మన్: ఇంద్రసేన్ రెడ్డి గారి మాటలు 'పాల మీద వచ్చే పొంగు లాంటిది'. ఆయన మంచి పాపులారిటి గల వ్యక్తి. ఆయనకు ఇటు అధికార పార్టీ నుంచి, ప్రతిపక్షపార్టీ నుంచి అన్ని విధాలుగా సపోర్టు వుంది.

శ్రీ యస్. ఇంద్రసేన్‌రెడ్డి: సార్, మీ వద్ద పనిచేశాను. మీరంటే నాకు గౌరవం. అది నా అదృష్టంగా నేను భావిస్తున్నాను. తమరిని మరొకటి కోరేదేమిటంటే, శాసన మండలి లోని సభ్యులంతా గత ఐదారు మాసాల నుంచి నన్ను పదే, పదే అడుగుతున్నారు, ఏమిటంటే నీవు గతంలో ఫతే మైదాన్ క్లబ్ ఛైర్మన్‌గా వున్నావు, ఆ సమయంలో, వైఎస్.రాజశేఖరరెడ్డి గారిని, చంద్రబాబునాయుడు గారిని, కృష్ణమూర్తి గారిని, ఇంకా ఎంతో మంది శాసన సభ్యులను క్లబ్‌లో మెంబర్స్‌గా చేశావు కదా, మరి మా సంగతేమిటి? మమ్మల్ని కూడ అక్కడ మెంబర్స్‌గా చేయమని అడిగుతున్నారు. కాబట్టి నేను మీ ద్వారా రాష్ట్ర యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మంత్రి గారైన దామోదర్ రెడ్డి గారిని కోరేదేమిటంటే, ఆ విషయంలో గౌరవ మంత్రి గారు హామీ ఇచ్చినట్లైతే, అది తప్పకుండా జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే , Fathe Maidan Club is under the control of the Government. It is a Government Club. Because I was the Chairman of the club I controlled the club at that time. I request the Hon'ble Minister through the Hon'ble Chairman of the Council, to give an assurance on this.

(అంతరాయం)

MR.CHAIRMAN : It is for the Government. It is for the Minister, he should come voluntarily.

శ్రీ బి.మోహన్ రెడ్డి : సార్, మంత్రి, శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి గారు మంచి క్రీడారుడు.

(సభలో నవ్వులు )

మిస్టర్ ఛైర్మన్ : మీ కాంప్లిమెంట్ చాలా బాగుంది.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : సార్, ఈ మధ్యనే గౌరవ సభ్యులు కోరిన విధంగా, ఫతే మైదాన్ క్లబ్ కమిటీ కొంత మందికి సభ్యత్వం ఇచ్చేందుకు ఒప్పుకున్నది. త్వరలోనే కొంత మందికి అక్కడ సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. నేను ఆ క్లబ్ కమిటీ వారితో మాట్లాడిన తరువాత తప్పకుండా గౌరవ శాసన మండలి సభ్యులకు కూడా అందులో సభ్యత్వం కల్పించేందుకు కృషి చేస్తాను. త్వరలో ఆ విషయం పరిశీలించి అనుకూలంగానే సమాచారాన్ని తెలియపరుస్తాను. (సభలో చప్పట్లు ) మీరు అడిగిన విషయం సమంజసమే, కనుక నేను కమిటీని సంప్రదించి, శాసన సభ్యులకు, శాసన మండలి సభ్యులకు అందులో సభ్యత్వాన్ని కల్పించేందుకు నా వంతు కృషి చేసి, కమిటీ వారిని కన్విన్స్ చేసి, తప్పకుండా అందులో సభ్యులకు సభ్యత్వం కల్పించడం జరుగుతుందని నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తదుపరి ప్రశ్న నెం. 48 (2242) శ్రీ దాడి వీరభద్రరావు గారు, వరల్డ్ బ్యాంకు రిస్ట్రిక్షన్స్ గురించి.

<u>సాఫ్ట్‌వేర్ సంస్థలపై ప్రపంచ బ్యాంకు ఆంక్షలు</u>

ప్రశ్న నెం. 48 (2242) :

సర్వశ్రీ దాడి వీరభద్ర రావు, పువ్వాడ నాగేశ్వరరావు, చేరుపల్లి సీతారాములు:

Will the Minister for Information Technology and Communication Department be pleased to State:

(a) Whether the Govt is aware that certain restrictions were imposed by the World Bank on Software Companies, If so, the details thereof;

(b) The details of the lands allotted to and acquired by Satyam and Maytas companies;
(c) The details of projects entrusted to them;

(d) Whether there is any proposal to ocancel the projects entrusted to Maytas and transfer them to other companies; and

(e)whether it is a fact that Government is contemplating to acquire the proiperties of Satyam Computers to safeguard the interests of public and its employees ?

MINISTER FOR INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS (SRI R. DAMODAR REDDY):

(a) Yes Sir, Media has reported that World Bank has put a ban on giving business to Wipro, Satyam and Megasoft companies.

(b) (i) Allotted by IT&C Department to Satyam are - 19.72 acres in Hitec City layout, Madhapur, Hyderabad, - 6.50 acres in Old TB & ID Hospital, Resapuvanipalem, City centre, Visakhapatnam and - 50 acres in Sy. No.314, Kapulauppada Village, Visakhapatnam.
(ii) No lands have been acquired by Government either for Satyam or for Maytas, However, as per the Registration records, there are land transactions in respect of 109 companies of Satyam, Maytas and its associates, in 1817.00 acres at a value of Rs. 193.78 crores.

(c) Details of the Projects entrusted by various Department of the Gov to Satyam, Maytas and its associate companies are placed on the Table of the House.

(d) No Sir

(e) No Sir

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఈ ప్రశ్నకు సంబంధించి చెప్పేదేమిటంటే, కనీసం అర గంట పడుతుంది. సమయం లేదు, ఎలాగు సాయంకాలం సభ పెట్టారు కాబట్టి దీన్ని సాయంకాలం చర్చించుకునే విధంగా చూడండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : సార్, ఈ ప్రశ్నకు సంబంధించి కూడా నేనే సమాధానం చెప్పాల్సి వుంది. గౌరవ సభ్యులు కోరినట్లుగా ఈ ప్రశ్న షార్ట్ డిస్కషన్‌లో వస్తుంది. కాబట్టి సాయంకాలం సమయం కేటాయిస్తే నేను సమాధానం చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్ : సాయంకాలానికి వాయిదా వేస్తాను. రోశయ్య గారు కూడా వస్తారు, వారు వచ్చిన పిమ్మట దానిపై చర్చించి సాయంకాలం డిస్కషన్‌కు అరగంట సమయాన్ని కేటాయించడం జరుగుతుంది. Now, there is one announcement.

<u>ప్రకటన</u>

**<u>10.2.2009 న ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన బిల్లుల గురించి</u>**

I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly.

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 10th February, 2009

1. The Andhra Pradesh Self Help Groups (SGH) Women Co-contributory Pension Bill, 2009 (L.A.Billlno.1 of 2009).

2. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2009 (L.A.Bill Ino.2 of 2009) (with Official Amendments) and

3. The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2009 (L.A.Bill no. 3 of 2009).

The above Bills will be taken up today evening at 4.30 p.m. and the amendments to the above bills will be received before 2.00 p.m. today.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు</u>

**<u>DISTRIBUTION OF ESSENTIAL COMMODITIES IN RAMACHANDRAPURAM</u>**

Q. No. 49 (2312)
Sri V. Bhoopal Reddy:

Will the Minister for Food and Civil Supplies be pleased to state:-

a) Whether it is a fact that the areas of Patancheru and Ramachandrapuram have been brought within the purview of Greater Hyderabad Municipal Corporation,

b) Whether it has been brought to the notice of the Government that the quantum of kerosene and other essential commodities is not being distributed through public distribution system in the said towns on par with the Hyderabad City and

c) If so, the measures being taken in the matter?

MINISTER FOR CIVIL SUPPLIES (SRI KASU VENKATA KRISHNA REDDY):

a) Yes Sir,

b) Sir, No representation has been received from the cardholders of Patancheru and Ramachandrapuram towns for enhencement of Kerosene. However, the scale of distribution of Public Distribution System Kerosene is dependent upon the allotment of Government of India which in turn gets distributed to the districts. The allotment of PDS Kerosene from Govt. of India has been going down over the years. The other Essential Commodities like Rice, Wheat, Sugar, Pamoline oil and Redgram Dal are being distributed on par with the Hyderabad City.

c) Sir, Govt. of India has been requested to issue additional allotment of PDS Kerosene to A.P. State to meet the entire demand under Public Distribution System.

## NOTIONAL INCREMENTS TO SPECIAL VIDYA VOLUNTEERS

Q.No. 50 (2270)
Sri Chukka Ramaiah, Sri M.V.S. Sarma, Sri Katcha George Victor:

Will the Minister for School Education be pleased state;

(a) Whether the number of untrained candidates selllected to fiilup the S.C. S.T. and B.C. Bacalog Posts in the DSC 2002 have been appointed as special Vidya Valunteers ;

(b) Whether it is a fact that as per the G.O. No. 748 Education dated 27-8-2004 the training period of Special Vidya Voluneenters will be treated as apprientice service ; and

(c) if so, whether the motional increments granted for the candidates of apprientice service, by the G.O. No.2 is also being applied to the untrained teachers appointed as special vidya volunteers of DSC 2002?

MINISTER OF SCHOOL EDUCATION (SRI C. DAMODAR RAJA NARASIMHA):

(a) 12,128 were selected as Special Vidya Volunteers

(b) Yes sir,

(c) in the said G.O. orders were issued granting to Notional Increments to the qualified apprientince teachers who were selected through DSC. The special Vidya Volunteers are different class of apprientice.

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ పెంటకోట వేంకటరమణ గారి మృతి పట్ల సంతాపం

మిస్టర్ ఛైర్మెన్ : "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ పెంటకోట వేంకటరమణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ పెంటకోట వేంకటరమణ గారు 1919 అక్టోబర్ 20వ తేదిన మునగపాక గ్రామము విశాఖపట్నం జిల్లాలో జన్మించారు. వీరు 1958-1962 సంవత్సరములలో శాసన పరిషత్తు సభ్యునిగా సేవలందించారు. వీరు విశాఖపట్నం జిల్లాలోని కొండకర్ల నియోజక వర్గం నుండి 1962-1967 సంవత్సరములో మరియు అనకాపల్లి నియోజక వర్గం నుండి 1972-1977 సంవత్సరములో శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2009 సంవత్సరము జనవరి 14వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

(The House then observed silence for two minutes nem com)

MR. CHAIRMAN: Now, tea break for 15 minutes.

(The House adjourned at 11.40 a.m. for 15 minutes for tea.)

మ. 12.20

(తేనీటి విరామం తరువాత సభ మ. 12.20 గంటలకు తిరిగి సమావేశమైనది.
గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)
(గౌరవ సభ్యులు శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి గౌరవ డిప్యూటీ ఛైర్మన్‌కి పిటీషన్ సమర్పించారు.)

MR. DY. CHAIRMAN: All Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Eighth Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2007-2008, as required under Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

2. A copy in each of the Audit Certificate and Annual Accounts of Andhra Pradesh Khadi and Village Industries Board, for the years 1998-1999 and 1999-2000, in complaince with Section 22(2) of Adhra Pradesh Khadi and Village Industires Board Act, 1958.

## 311 వ నియమం క్రింద సభదృష్టికి తీసుకురాబడిన అంశములు

### i) శ్రీ బి. మోహన్ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన నోటీసుకు సమాధానంగా జాక్టో ఒప్పందం అమలు, ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీ పదవుల భర్తీ గురించి

SRI C. DAMODAR RAJA NARASIMHA ( MINISTER FOR SCHOOL EDUCATION):

**A) The demands of JACTO**

With regard to Unified Service Rules, the matter is pending before APEX Court. The case is posted for hearing on 10-03-2009. Ministry of Home Affairs (MHA) is the nodal department for seeking the assent of the President of India in this regard. State Government is vigorously pursing the matter with MHA to get favourable orders.

In respect of Promotions and Transfers, orders have been issued framing ad- hoc rules, transfer and promotion guidelines for the posts covered under AP Education Service Rules and AP Education Subordinate Service Rules. Promotions counseling is in progress. The issue of release of two notional increments and counting of Apprentice period for the purpose of pension, orders have been issued in GO Ms. No.2, Education, dated 05-01-2009. The long pending issue of counting of their service towards automatic advancement scheme as well as pension has been sorted out.

In respect of Counting of Unaided Service (Act 37/2005) and implementation of Act No.1 of 2005 in respect of Language Pandits are under active consideration. Regarding implementing of GO Ms. No.119 to the Special Teachers after 1990 and issue of withdrawal of Criminal Cases on teachers who boycotted spot valuation is also under active consideration. There will not be any victimization of teachers who participated in the strike. The strike period has been treated, as Special Causal Leave and the teachers have to compensate the period by limiting the holidays proportionately. Regarding revival of compassionate appointments in Aided Institutions by taking district as a unit instead of school as a unit and medical reimbursement to Municipal and aided teachers are under active consideration.

**B. Filling up of Aided Posts in Aided Recognized Private Schools**

There are about 24,732 aided posts in the Recognized Aided Schools. As against the said aided posts 15,897 teachers are working in Government Memo No.12080/CoSE/2004, dated 20-10-2004, Government imposed ban on filling up of aided vacancies in the State.

In Memo No.8544/PS.1/2005-3, dated 14-11-2005, Government imposed ban on promotions and appointments on compassionate grounds in the aided posts. These ban orders were challenged by the Private Aided School Managments in the Hon'ble High Court. Against the orders of Hon'ble High Court, Government filed SLP No.9541/2007 in the Hon'ble Supreme Court of India, New Delhi and SLP is pending on the file of Supreme Court. The

appointments / compassionate appointments against the aided posts and promotions to the aided posts could not be made, till the final out come of the order of the Supreme Court.

శ్రీ దాచూరి రామిరెడ్డి :- అధ్యక్షా, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి.లు, ఉపాధ్యాయ సంఘాలు కలిపి చర్చలు జరిపాయి. ముగింపుల్లో తేడాలు వచ్చినా ప్రధానమైన చర్చలలో అందరం ఉన్నాం. ఈ జాక్టో ఒప్పందం ఎం.ఎల్.సి.లు, ఇతర ఉపాధ్యాయ సంఘాలకు పరిమితమైంది. సర్వీసు రూల్సు వ్యవహారం కేంద్రంలో నాలుగు వారాలపాటు సుప్రీంకోర్టులో వాయిదా పడింది, ఈ విషయం మాకు తెలుసు కాబట్టి దీని గురించి మేం అడుగదలచుకోలేదు. ప్రమోషన్లకు సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వడంలో రోజుకో ఉత్తర్వు, రోజుకో క్లారిఫికేషన్లు ఇచ్చారు. ఈ రోజు కూడా పది రిప్రజెంటేషన్లు ఇచ్చాము. చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, వెస్ట్ గోదావరి జిల్లాలలో కౌన్సిలింగ్ జరగడం లేదు. ఈ రోజు కూడా కొన్ని క్లారిఫికేషన్లు అడిగారు. ఇవన్నీ కన్‌సాలిడేటెడ్‌గా ఏ ప్రాబ్లం ఏ జిల్లాలో వచ్చింది, దానికి ఏమి రిప్లై ఇస్తున్నారనేదానికి ఈ రోజు సాయంత్రం గానీ, రేపు ఉదయం గానీ మంత్రి గారు ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, కన్‌సాలిడేటెడ్‌గా అందరికీ కన్‌ఫ్యూజన్ లేకుండా రిప్లై ఇవ్వవలసిందిగా కోరుతున్నాం. అగ్రిమెంట్‌లో నోషనల్ ఇంక్రిమెంట్ అప్రెంటీస్ టీచర్లకి ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. అప్రెంటీస్ టీచర్లు అనే విషయం కేవలం జిల్లా పరిషత్ గవర్నమెంట్‌కే లిమిట్ చేయడంలో అర్థం ఏమిటో మాకు తెలియడం లేదు. మున్సిపల్‌లో, ఎయిడెడ్‌లో కూడా అప్రెంటీస్ టీచర్లున్నారు. ఒక సూత్రం పెట్టుకున్నప్పుడు సెంట్ పర్సంట్ గ్రాంట్ ఎవరికిచ్చినా, అన్నీ శాన్‌క్షన్ పోస్టులు కాబట్టి, జీ.వో నెం. 2ని అన్ని మేనేజ్‌మెంట్లకు వర్తింప చేయాలి. ఇంకొక ముఖ్య విషయం ఏ తేదీ నుంచి అమలులోకి వస్తుందో ఈ జీ.వో 2 లో స్పష్టంగా లేదు. 2010 సంవత్సరం నుంచి కాష్ ఇస్తామన్నారు, బాగుంది. ఎప్పుడు ఫిక్స్ చేసుకోడానికి పర్మిషన్ ఇస్తారు? సపోజ్ నిన్న ప్రమోషన్లు వచ్చాయి. వీరందరికీ ఈ జీవో ప్రకారం ఫిక్స్ చేసుకోవడానికి పర్మిషన్ ఉందా? ప్రీవియస్‌గా ఉండేవారికి లేవు. ఈ క్లారిటీ ఎక్కడా జీవోలో లేదు. దీనికి స్పష్టమైన వివరణ అన్నా ఇవ్వండి, లేదా మాడిఫై చేసి క్రొత్త జీవోని అన్న ఇప్పించాలని కోరుతున్నాం. మంత్రిగారు ఒక విషయాన్ని గమనించాలి. స్పెషల్ విద్యా వాలంటీర్లు అనే వాళ్లు ఎస్.సి., ఎస్.టి.లు మామూలుగా బాక్‌లాగ్‌లు రావాలంటే, కాండేట్లు దొరకనప్పుడు వారికి ఎన్నో ఇన్‌సెన్టివులు ఇచ్చి అపాయింట్ చేయాలి. గతంలో ట్రైబల్ ఏరియాలో అపాయింట్ అయినప్పుడు, జనరల్ క్వాలిఫికేషన్‌లో, ట్రైబల్ క్వాలిఫికేషన్‌లో కూడా మినహాయింపు ఇచ్చారు. మీరు ఎస్.సి., ఎస్.టి. బాక్‌లాగ్ పోస్టుల్లో రెగ్యులర్‌గా నియమించబడిన అన్ ట్రైన్డ్ టీచర్లని పేరుపెట్టి ట్రైనింగ్‌కి పంపించి ఉంటే చాలా ప్లెయిన్‌గా ఉండేది. స్పెషల్ విద్యా వాలంటీర్లు అన్నారు. వీరిలో ఏ కాటగిరీ పెట్టారో కానీ, ఒకే పదవిలో ఉన్నప్పుడు వారికి రెండు పేర్లు పెట్టి వాళ్ళని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. దయచేసి వారిని బాక్‌లాగ్ అని దృష్టిలో పెట్టుకుని, వారి సర్వీసులను కూడా అప్రెంటీస్ సర్వీసుగా పరిగణించి మిగిలిన వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో, వీరికి కూడా అలాంటి సౌకర్యాలు కల్పించాలని, మీకు కూడా సానుభూతి ఉంది కాబట్టి దానిని కాపాడాలని ఈ సందర్భంగా మిమ్ములను కోరుతున్నాను. దీనిని మంత్రిగారు స్పష్టం చెయ్యాలి.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ :- మీ పేర్లు ఇందులో లేవు. మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పోచింరెడ్డి సుబ్బారెడ్డి, వీరందరి పేర్లు లిస్టులో లేవు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం :- మొత్తం ప్రశ్న విత్‌డ్రా అయినట్లయితే మాకు అభ్యంతరం లేదు. లీగల్‌గా ఆలోచన చెయ్యండి. మొత్తం ప్రశ్న వాయిదా వేస్తున్నారు, మాకు సంబంధం లేదంటే మేం ఒప్పుకుంటాం. కానీ ప్రశ్న టేకప్ చేసినప్పుడు ...

(అంతరాయం)

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) :- అధ్యక్షా, ఈ జాక్టోకి సంబంధించి ఉత్తర్వుల విడుదల జాప్యం జరుగుతోందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే, అవన్నీ కూడా విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. అవన్నీ వివిధ దశలలో ఉన్నాయని చెప్పడం వలన, మేం విత్‌డ్రా చేసుకున్నాం. ఉత్తర్వులు కూడా రాబోతున్నాయని మాకు విశ్వాసం ఉంది. రెండవ విషయం కక్ష సాధింపు చర్య, కవ్వింపులు లేవని స్టేట్‌మెంట్‌లో ఉంది. చీఫ్ మినిస్టర్‌గారు, సమ్మెకు సంబంధించినటువంటి విషయంలో నేను మాట్లాడి, టీచర్లకు ఓ.డి.లు, స్పెషల్ క్యాజువల్ లీవులు ఇస్తే టీచర్లు హర్ట్ కారన్నప్పుడు, నాకేమీ అభ్యంతరం లేదని, నిశ్చింతగా ఉండమని, ఆ ప్రకారంగానే జీ.వో. ఇచ్చారు. చరిత్రలో ఇది చాలా గొప్ప విషయం. ముఖ్యమంత్రిగారు జీతం కట్ చేయకుండా, వాళ్ళకి డ్యూటీ ఉన్నట్టు పరిగణించి, స్పెషల్ క్యాజువల్ లీవులకి జీవోలు ఇచ్చారు. డైరెక్టరు ఆ జీవోకి వక్ర భాష్యం చెప్పి, శని, ఆదివారాలు పనిచేయాలని ఉత్తర్వులు ఇచ్చి, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్వేషాన్ని రేకెత్తించారు. ఏ విధంగా ఆదివారాలు ఉపాధ్యాయులు పనిచేస్తే ప్రభుత్వానికి లాభం కలుగుతుందో మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. డైరెక్టర్ స్వంతంగా ఆదివారాలనాడు పాఠశాల పెడితే ఉపాధ్యాయులకు నష్టం తప్ప వేరేది లేదు. ఉపాధ్యాయ సంఘాలు ఎస్ అంటే ఈయన నో అనాలి. నో అంటే ఎస్ అనాలన్న ఉద్దేశ్యంతో ఈ డైరెక్టర్ ఇలా చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు టీచర్లకి ప్రమోషన్లకు అనుమతిస్తే, ఎల్లేపల్లి హెడ్‌మాస్టర్ లేదంటే, మేము ఇక్కడ ఆందోళన జరిపితే, మళ్ళీ ముఖ్యమంత్రిగారు ప్రమోషన్లకు ఆదేశాలిచ్చారు. ఆ డైరెక్టర్‌మీద తమరు ఎటువంటి చర్యలు తీసుకుంటారో దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, రెండవ విషయం ఎస్.టి. టీచర్లు అర్హత కలిగిన వారే ఉండరు. పార్వతి అని కృష్ణాజిల్లాలో ఎస్.టి. టీచర్. డి.ఎస్.సి.లో సెలెక్ట్ అయి, అపాయింట్ ఆర్డర్ అందకపోతే, ఆమెకు ఆర్డర్ వచ్చినట్లు విషయం చెపితే, ఆ ఆర్డరు డి.ఇ.ఓ. డెరెక్టర్‌కి పంపించడం, డైరెక్టర్ – డి.ఇ.ఓ.కు పంపడం ఇలా జరుగుతుంటే మినిస్టర్ కలుగజేసుకుని, డి.ఇ.ఓ.కు ఫోన్ చేసి, లంబాడీ వాళ్లు దొరకనే దొరకరు వాళ్ళకి అన్యాయం చేయకుండా వాళ్ళకి వెంటనే ఆర్డరు ఇవ్వమని చెప్పారు.

మ. 12.30

వెంటనే ఆర్డరు యివ్వమని చెబితే, మినిస్టరు ఇన్వాల్వ్ అయినా డైరెక్టరు తొక్కిపెట్టి 5 లేక 6 నెలలు అయినా ఉద్యోగాలు లేకుండా అడవులలో తిప్పుతున్నాడు. ఆమె పేరు పార్వతి. మరిప్పుడు ఆమె ఉద్యోగం ఏంచేస్తాడో ఏమో? రెండవది అధ్యక్షా, ఎయిడెడ్ టీచర్సు ఇన్‌స్టిట్యూషన్సు కాపాడుకోవలసిన అవసరం వుంది. బ్యాన్ ఎత్తి వేస్తే రిక్రూట్‌మెంట్, ప్రామోషన్సు వుంటాయని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, జాక్టో ఒప్పందానికి అనుగుణంగా యిచ్చిన అంశాల మీద మొదట ఏకీకృత సర్వీసు నిబంధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్ అడిగేరు. ఆ క్లారిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పోయిందా? అది పోకుండానే కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పడం ఎంతవరకు వాస్తవం? దాని మీద కూడా రాష్ట్ర ప్రభుత్వం అనుకున్నట్లుగా స్పందించ

లేదు. కాబట్టి, తప్పకుండా దీని మీద చర్య తీసుకుని ఏకీకృత సర్వీసు నిబంధనలు వచ్చేట్లు చూడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక రెండవది, పదోన్నతులు బదిలీల విషయంలో ఈ రాష్ట్రంలో 4-5 సంవత్సరాల నుంచి ఏం చేస్తు న్నామంటే, బదిలీలు అయిన తర్వాత ప్రమోషన్లు, ప్రమోషన్ల తర్వాత బదిలీలు ఈ విధంగా షెడ్యూల్సు జారీ చేస్తూ వస్తున్నాము, వచ్చాము. ఆ షెడ్యూలును యిప్పుడు వక్రీకరించి కేవలం ప్రమోషన్సు జారీ చేయడం వల్ల రాష్ట్రంలో ఒక లక్ష మంది టీచర్సు బదిలీలు లేకపోవడం వల్ల నిరాశా నిస్పృహలతో ఆందోళనగా వున్నారు. కాబట్టి తక్షణమే బదిలీల షెడ్యూలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాను.

మూడవది, ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి స్కూలు ఒక యూనిట్‌గా వుంటూ వచ్చింది. ఇప్పుడు మాత్రం జిల్లా యూనిట్‌గా చెబుతున్నారు. జిల్లా యూనిట్‌గా అయితే ఇతర యాజమాన్యాల వారు వీరిని అపాయింట్ చేసుకోవడానికి ఇష్టపడరు. వాళ్లకు గవర్నమెంటు ఉద్యోగస్తులకు కంపెన్సేట్ అపాయింట్ మెంట్ ఏ విధంగా వుందో అదే మాదిరిగా ఎవరైనా టీచరు మరణిస్తే వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చర్య తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, 3-11-2008 న ముఖ్యమంత్రి గారితో జాక్టో నాయకులు, ఎమ్మెల్సీలు సమావేశమైనప్పుడు ముఖ్యమంత్రి గారు డిమాండ్సు అన్నీ ఒప్పుకుంటూ, జీవోలు జారీ చేయమని ఆదేశించారు. ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు జీవోలు వారం రోజులలో వస్తాయని అన్నారు. మంత్రి గారు కృషి చేస్తున్నారు. కాని ఈ రోజువరకూ జీవోలు రాకపోవడానికి గల కారణం అంతుపట్టడం లేదు. మంత్రి గారిని కోరుతున్నాను. తక్షణమే జీవోలు రావాలి.

ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్సు, రిక్రూట్‌మెంట్ ఈ మూడు అంశాలు ఉద్యోగులకు వుంటాయి. రిక్రూట్ మెంట్ ద్వారా వచ్చే ఉద్యోగులకు క్వాలిఫికేషన్సు వుంటాయి. ప్రమోషన్సు మీద వచ్చే వారికి అవే క్వాలిఫికేషన్సు వుండాలి. ప్రస్తుతం ప్రభుత్వం 182-183 జీవోలు విద్యాశాఖ ఒకే రకంగా యిచ్చింది. కాని యిక్కడ సవరణ చేస్తున్నామని చెప్పి వున్న అర్థాలు మార్చి, ఆ జీవోను కొద్దిగా మార్చి ఇందులో క్వాలిఫికేషన్సు ఒకలాగా, డిఎస్‌సి ఉద్యోగుల అర్హత పరీక్షకు ఒకలాగా , ప్రమోషన్సు వుండే ఉపాధ్యాయులకు ఒకలాగా వుండటం వల్ల పెక్కు కేసులు న్యాయ స్థానాల్లో పేరుకుపోయి వున్నాయి. ఉదాహరణకు ఎమ్.ఏ. ఎడ్యుకేషన్ ఆంధ్రా యూనివ ర్శిటీ కోర్సు అని ఒకటి వుంది. అది డిఎస్‌సి ప్రమోషన్సుకి ఎలిజిబిలిటీ వుందట. కాని అదే కోర్సుకు ప్రమోష న్సుకు ఎలిజిబిలిటీ లేదట. ఆంధ్ర ప్రాంతంలో ఉపాధ్యాయులు సుమారు 400-500 మంది కోర్టులను ఆశ్ర యించి నానా యాతనా పడుతున్నారు. ఈ విధంగా న్యాయం వుండకూడదు. అందరికీ సమ న్యాయం వుండాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారికి తెలియపరచేది, ఛైర్మన్ గారూ, మీరూ నేనూ కూడా ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకున్న వాళ్లం. ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టులను భర్తీ చేయడంలో కోర్టుకు సంబంధించినటువంటి లిటిగేషన్ చాలా కాలం నుంచీ వుంటూ వస్తున్నది. కనీసం స్పెషల్ టీచర్సు, విద్యా వాలంటీర్సునన్నా ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకం చేస్తే తప్ప, ఈ రోజు వూరెస్ట్ ఆఫ్

ది పూర్ గవర్నమెంటు స్కూల్సు, జిల్లా పరిషత్ స్కూల్సు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకునే పరిస్థితుల్లో పిల్లలు స్కూల్సు మానుకుని బయటకు పోయే పరిస్థితి వుంది. కాబట్టి ఎయిడెడ్ పాఠశాలల్లో తక్షణమే విద్యా వాలంటీర్సును నియమించే చర్య తీసుకోమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ప్రభుత్వంతో ఒప్పందం కుదిరి 3-11-08 నుంచీ యిప్పటికి ఎంత కాలం అయిందో మీకు చెప్పక్కర్లేదు. ఇప్పటికీ ఈ అంశాలను చురుకుగా పరిశీలించడం జరుగుతోంది అంటున్నారు. అంటే ఈ అంశాలను ఒప్పుకుని జీవో యివ్వడంలో ఆలస్యం జరుగుతోందా? లేక ఈ అంశాలను అంగీకరించడంలోనే యింకా మీనమేషాలున్నాయా? అసలు ప్రభుత్వం అంగీకరించి జీవో యివ్వకపోతే అది వేరే అంశం. చురుకుగా పరిశీలిస్తున్నామంటే అసలు అంగీకరించనే లేదన్న అభిప్రాయం కూడా వస్తున్నది .

రెండవది, ఈ అన్‌ఎయిడెడ్ సర్వీసులకు సంబంధించి నంత వరకూ దాదాపు అంగీకరించినటు వంటి విషయమే. వాళ్లు జీవో యిచ్చినప్పటి నుంచి యాక్టును అమలు చేయండి, వెనుక నుంచి అమలు చేయబోకండి అని అడుగుతున్నారు. ఆ యాక్టును కూడా అమలు చేయకుండా, కాలయాపన చేయడం చేస్తున్నారు. లాస్ట్ టైం యిచ్చింది చాలా బాధాకరంగా వుంది అధ్యక్షా.

ఎయిడెడ్ పాఠశాలల్లో అపాయింట్‌మెంట్సు సంగతి అలా పెట్టండి. ఉన్న వారికి ప్రమోషన్సు యివ్వండని అడిగితే ఖాళీగా హెడ్మాస్టరు పోస్టు వుంది బి.ఇ.డి అసిస్టెంటు వున్నాడు అతనికి అయినా ప్రమోషన్ యివ్వండని అంటే మేము కోర్టుకు పోయామని అన్నారు. కోర్టుకు పోయింది గవర్నమెంటు. గవర్నమెంటు కోర్టుకు పోవడం వల్ల కోర్టులో అడ్డం వున్నందు వల్ల మేము ఆపేస్తున్నాము అన్నారు. కోర్టుకు పోయింది ఎయిడెడ్ వారైతే సరే. కాని కోర్టుకు పోయింది గవర్నమెంటు. గవర్నమెంటు విత్‌డ్రా చేసుకోండి. నియామ కాల విషయం అటు పెట్టండి. ప్రమోషన్సు అయినా యివ్వక పోతే ఆ స్కూల్సు మరీ అన్యాయం అయిపో తాయి. అది పరిశీలించాలని కోరుతున్నాము. చురుకుగా పరిశీలిస్తున్నామన్న మాటకు అర్థం ఏమిటో తమరు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, మొదటి అంశం ఏమంటే, స్పెషల్ విద్యా వాలంటీర్సుకు సంబంధించి ఆగస్టు 27 వ తేదీ 2004 లో యిచ్చిన జీవో 748 వుంది. ఆ జీవో ప్రకారం ప్రత్యేక విద్యా వాలంటీర్సు యొక్క శిక్షణా కాలాన్ని అప్రెంటీస్ సర్వీసుగా పరిగణించాలి. ఆ జీవో యిప్పటికీ అమలులో వుంది. అప్రెంటిస్ కాలానికి అది పరిగణించినప్పుడు మరి వారికి నోషనల్ ఇంక్రి మెంట్సు మినహాయింపు ఎలా యిస్తారు? ఎస్.సి, ఎస్.టి. తరగతులలో రిక్రూట్‌మెంట్ రెగ్యులర్‌గా జరగడం లేదని , ప్రత్యేకమైన రిక్రూట్‌మెంట్ జరిపి , వాళ్ల పట్ల ఈ ప్రత్యేకమైన వివక్షత ప్రదర్శించడం అన్నది , ఈ నోష నల్ ఇంక్రిమెంట్సు విషయంలో ఎంతవరకూ న్యాయం? దాని మీద ప్రభుత్వం జీవో నెంబర్ – 2 ని స్పెషల్ విద్యా వాలంటీర్సుకు కూడా వర్తింప జేయాలని కోరుతున్నాను. ఆ రకంగా నిర్ణయం ప్రభుత్వం చేస్తుందా అని నేను అడుగుతున్నాను.

రెండవ విషయం , ఎయిడెడ్ విద్యా సంస్థలకు సంబంధించి ప్రభుత్వమే కోర్టుకు పోయింది. వాళ్లేమో ప్రమోషన్సు, అపాయింట్‌మెంట్సు కంపాషినేట్ గ్రౌండ్స్ మీద యివ్వాలని అడుగుతున్నారు. అలా వారడు

గుతూ వుంటే, గవర్నమెంటు కోర్టుకు వెళ్లి, మేం కోర్టుకు వెళ్లాం కాబట్టి అది ఆగిపోయింది, కోర్టు తేల్చిన తర్వాత మేం అపాయింట్‌మెంట్స్ విషయం పరిశీలిస్తాం అంటే ఎలాగండీ? మనమే కదా కోర్టుకు వెళ్లింది ? కోర్టు కేసులను గవర్నమెంటు విత్‌డ్రా చేసుకుని , అపాయింట్‌మెంట్సు, ప్రమోషన్సు, కంపాషినేట్ గ్రౌండ్‌కు చెందిన అపాయింట్‌మెంట్సు విషయాన్ని ప్రభుత్వం పున: పరిశీలిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, ఎయిడెడ్ ఉపాధ్యాయులుగా ఖాళీలు నింపడానికి సంబంధించి మీరు యిచ్చిన దానిలో మేనేజ్‌మెంట్ కోర్టుకు వెళ్లిందని చెప్పారు. హైకోర్టులో వారికి అనుకూలంగా ఉత్తర్వు వచ్చింది. సుప్రీం కోర్టులో గవర్నమెంట్ కౌంటర్ వేసింది. కాబట్టి, అనుకూలంగా వచ్చిన ఉత్తర్వును దృష్టిలో పెట్టుకుని ఆ ఖాళీలను నింపవలసిన బాధ్యత మన మీద వుంది. ముఖ్యమంత్రి గారు స్వయంగా 6 డిమాండ్ల మీద, ఎయిడెడ్ మునిసిపల్ ఉపాధ్యాయులకు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ విషయం, టీచర్సు చని పోయినటు వంటి వారికి కారుణ్య నియామకాల విషయం 119 జీవో విషయం , స్పష్టంగా వారి నోటి నుంచి చెప్పినటువంటి వాటి మీద ఇంకా చురుకుగా పరిశీలన చేయడం అనేది సరైంది కాదు. గౌరవ మంత్రి గారిని నేను అడుగుతు న్నాను, ఇప్పటికైనా ఖచ్చితంగా ఒక డేట్ పెట్టి, ఆ డేట్ లోపల, ఎన్నికల డేట్ యిచ్చే లోపల ఈ ఉత్తర్వులు యిస్తారా లేదా తెలియజేయవలసిందిగా ఈ సందర్భంగా వారిని నేను డిమాండు చేస్తున్నాను.

శ్రీ సి. దామోదర రాజ నరసింహ: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ఈ ప్రధానమైన అంశాల పైన గతంలో ఎన్నో సార్లు చర్చలు జరిపాము. ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన కూడా చర్చలు జరిగాయి. గత 14-15 సంవత్సరాల నుంచి పెండింగులో వున్న నోషనల్ ఇంక్రిమెంట్సు , రెండు సంవత్సరాల అప్రెంటిస్ సర్వీసు పీరియడ్ పెన్షన్‌కు వర్తింప జేయాలని, సుమారు 1, 70, 000 మంది టీచర్లకు సంభందించిన 14 సంవత్సరాల లాంగ్ పెండింగు ఇష్యూ విషయంలో ఏ గవర్నమెంటూ, ఏ ముఖ్యమంత్రీ ఆ పని చేయలేదు గాని, ఈ గవర్నమెంటు చేస్తే ఎవరూ దీనిని అప్రీషియేట్ చేయడం లేదు. కాని స్పెషల్ విద్యా వాలంటీర్సుకు వర్తింప జేయాలనే మాట మాట్లాడుతున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : నిన్న ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు చెప్పాను అధ్యక్షా.

శ్రీ సి. దామోదర రాజ నరసింహ : ప్రధానమైన అంశం. ఈ శాఖలో టీచర్సుకు సంబంధించి ఏకీకృత సర్వీసు నిబంధనలో రెండవది అప్రెంటిస్ వ్యవస్థ. ముందు కృతజ్ఞతలు చెప్పండి.

ఉ. 12.40

శ్రీ బి. మోహన్‌రెడ్డి : కృతజ్ఞతలు చెప్పడానికి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రి గారు బలవంతంగా కృతజ్ఞతలు చెప్పించుకొంటున్నారు. కృతజ్ఞతలు వాలెంటరీగా రావాలి.

శ్రీ సి. దామోదర్ రాజన ర్సింహ : కేంద్ర ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌కి సంబంధించి కొన్ని క్లారిఫికేషన్స్ అడిగిన మాట వాస్తవం. వాటికి క్లాంఫికేషన్స్‌ని త్వరలోనే పంపిస్తాం. పది వేల మంది వరకు స్పెషల్ విద్యా వాలెంటిర్స్ ఉన్నారు. జీ.ఓ.ఎమ్.ఎస్. నెం.12 వీరికి వర్తింపజేయాలని సభ్యులు అడిగారు. దాన్ని కూడా

మేము ఎగ్జామిన్ చేస్తాం. వారు మాట్లాడుతూ, 'యాక్టీవ్ పరిశీలనలో ఉంది' అన్న దాని అర్థమేమిటని అడిగారు. ఇక్కడ ఏ డిమాండ్స్‌పై అయితే ఎమ్.ఎల్.సి.లతో, జాక్టో నాయకులతో చర్చించామో, వాటిపై ప్రభుత్వం ఖచ్చితంగా స్పందించి, వచ్చే పది రోజుల్లో ఎక్కడెక్కడైతే న్యాయం చేయాలో చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. DY.CHAIRMAN : Freedom fighters.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: ఎయిడెడ్ పాఠశాల విద్యా వాలెంటీర్ విషయం ఏమి చేస్తారు?

(అంతరాయం)

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, పార్వతి అనే ఎస్.టి. మహిళకు న్యాయం చేయాలి.

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ : ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యా వాలెంటీర్స్ విషయం కూడా we will examine, పార్వతీ అనే టీచర్‌కి కూడా న్యాయం చేద్దాము. డేట్ అనేది..... ఖచ్చితంగా ఫిబ్రవరి 28 వ తేదీ అని చెప్పాలా, లేక 18 అని చెప్పాలా? డేట్ అనేది కాకుండా, ఏ డిమాండ్స్ అయితే జాక్టో నాయకులు, ఎమ్.ఎల్.సి.లవి ఉన్నాయో ఆ డిమాండ్స్‌పై ప్రభుత్వం ఖచ్చితంగా సానుకూలంగా స్పందించి న్యాయం చేయబోతోందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్‌రెడ్డి : డైరెక్టర్ ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేస్తుంటే, అసలు ఇది ప్రభుత్వమేనా? ప్రజాస్వామ్యంతో నడుస్తున్నదా? ఒక డైరెక్టర్ నడిపిస్తున్నారు. అసలు శాసనమండలి సభ్యులకు గౌరవం ఉందా అని అడుగుతున్నాను. (మైక్ లేకుండా మాట్లాడారు)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీరు కూర్చోండి. మంత్రి గారు సమాధానం చెపుతారు.

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, ప్రిన్సిపల్ సెక్రెటరీ అయినా, డైరెక్టర్ అయినా, వారు ప్రభుత్వ యంత్రాంగంలో ఒక భాగమే. గౌరవ సభ్యుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొంటున్నాను. సమస్య ఏదైనా డి.ఎస్.సి.కి సంబంధించి గానీ, ఎడ్యుకేషన్ శాఖకు సంబంధించి గానీ, ఆ సమస్యపై కూర్చొని చర్చించి సానుకూలంగా పరిష్కరించుకొనే ప్రయత్నం చేద్దామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**<u>ii) శ్రీ దాడి వీరభద్ర రావు మరియు ఇతరులు ఇచ్చిన నోటీసుకు సమాధానంగా తమకు కేటాయించిన భూములను విక్రయించుటకు మాజీ సైనికోద్యోగులకు, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన అనుమతి గురించి</u>**

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవిన్యూ శాఖ మంత్రి): "మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ భూములను విక్రయించుకోవడానికి అనుమతి మంజూరు చేయడమయిందనే" అంశానికి సంబంధించి 311 వ నియమం క్రింద ఎంఎల్సి శ్రీ దాడి వీరభద్రరావు మరియు ఇతరులు ఇచ్చిన నోటీసుకు సమాధానంగా గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి వివరణ:

మాజీ సైనిరోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ భూములను విక్రయించుకోవడానికి అనుమతిని మంజూరు చేయడమయింది అనే అంశానికి సంబంధించి 311 వ నియమం క్రింద ఎం.ఎల్.సి. శ్రీ దాడి వీరభద్రరావు మరియు ఇతరులు నోటీసును ఇచ్చారు.

ప్రభుత్వ విధానం ప్రకారం, మాజీ సైనికోద్యోగులు వ్యవసాయం చేస్తూ తమ జీవనోపాధిని పొందేందుకు వీలుగా 30-4-63 తేదీగల రెవిన్యుశాఖ జి.ఓ. ఎం ఎస్. నెం. 743 ద్వారా 5 ఎకరాల మెట్ట, 2-50 ఎకరాల మాగాణి వరకు ప్రభుత్వ భూమి కేటాయింపు మంజూరుకు అర్హులుగా ఉంటారు. 26-7-1979 తేదీగల రెవిన్యూశాఖ జి.ఓ. ఎం ఎస్ నెం. 946లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, రాజకీయ భాదితుడు స్వంతంగా కలిగివున్న స్థిర, చరాస్తులతో సంబంధం లేకుండా రాయలసీమ ప్రాంతంలో 5.00 ఎకరాల మెట్ట, 2.50 ఎకరాల మాగాణి వరకు ప్రభుత్వ భూమి కేటాయింపును పొందడానికి అర్హుడు.

కేటాయింపుదారులు భూమిని సేద్యం చేయాల్సి వుంటుంది. 10 సంవత్సరాల కాలపరిమితి వరకు భూమిని విక్రయించుకోవడానికి లేదా కేటాయించడానికి వారిని అనుమతించడం జరగదు. వైద్య కిత్స, వృ ద్ధాప్యం, అప్పులు చెలింపు, అనేక ఇతర కారణాలతో భూమిని విక్రయించుకోవడానికి అనుమతించవలసిందిగా అభ్యర్థిస్తూ మాజీ సైనికోద్యోగుల నుండి అనేక దరాఖాస్తులు అందుతున్నాయి. నిబంధించబడిన కాలపరిమితి ముగియడం, వారి హక్కును, పరిశీలించిన తరువాత దర ఖాస్తుదారులకు జిల్లా కలెక్టర్లు ఎన్ఓసిలను జారీచేయడమవుతున్నది. ఏదేని వివరణ అవసరమయిన కేసులను కలెక్టరు ప్రభుత్వానికి పంపుతున్నారు. కేసు యోగ్యతలను బట్టి ప్రభుత్వం అవసరమయిన అనుమతిని జారీ చేయడమవుతుంది.

11-11-1993 తేదీగల రెవిన్యూ (అసైన్. 1) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం.1117 లో మాజీ సైనికోద్యోగులు 10 సంవత్సరాల కాలపరిమితి తరువాత తమ భూములను విక్రయించుకోవడానికి ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. 15-12-2004 తేదీగల రెవిన్యూ (అసైన్.1) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం. 1045 ద్వారా స్వాతంత్ర్య సమరయోధులు కూడా వారికి కేటాయించబడిన భూములు, ఇళ్ల స్థలాలను 10 సంవత్సరాల కాలపరిమితి తరువాత విక్రయించుకోవడానికి అనుమతించడ మయింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, విశాఖపట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు చాలా ఎక్కుగా గురిపెట్టడం జరిగింది. దీనిపై ఎక్కడెక్కడో వారు పేర్లు సంపాదించుకోవడం, వాళ్లు భూములు కబ్జా చేసుకోడానికి పొలిటికల్ సఫరర్స్, ఎక్స్ సర్వీస్‌మెన్, ఫ్రీడమ్ ఫైటర్స్ అనే పేరు ఉపయోగించుకోవడం, నో అబ్జక్షన్ సర్టిఫికెట్స్ తెచ్చుకొని, వాటిని అమ్మడం జరుగుతోంది. నో అబ్జక్షన్ సర్టిఫికెట్‌ని జాయింట్ కలెక్టర్, ప్రభుత్వం ఇవ్వక ముందే సేల్ ట్రాన్‌జాక్షన్స్ జరిగిపోవడం, రిజస్ట్రేషన్ చేయించుకోవడం జరుగుతోంది. రిజిస్ట్రేషన్స్‌పై బ్యాన్ ఉన్నా కూడా రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు. ఇంత బరితెగించి వ్యాపారం జరుగుతోంది.

ఒక కేసుని ఉదాహరణగా రెఫర్ చేస్తాను. రంగూరి మీనాక్షి W/o అప్పారావు, భీమిలి మండలం, కాపులపాడు గ్రామంలో ఆమెకు పది ఎకరాలు కేటాయించారు. ఈమె అప్పారావు భార్యగా ధరఖాస్తు చేసుకొంది. అప్పారావు ఫ్రీడం ఫైటర్ అని పెట్టుకొంది. ఆయన ఫ్రీడం ఫైటర్ అనడానికి ఏమాత్రం ఆధారం లేదు. ఆయన ఫ్రీడం ఫైటర్ కానేకాదు. ఫ్రీడం ఫైటర్గా ప్రభుత్వం అతని అప్లికేషన్ని కన్సిడర్ చేయలేదు. తరువాత, మీనాక్షి తాను పొలిటికల్ సఫరర్ అని, మా ఆయన ఫ్రీడం ఫైటర్ అంటూ, పొలిటికల్ సఫరర్స్కి ల్యాండ్స్ అలాట్మెంట్ చేసే అవకాశం ఉన్నందున, తనకు ల్యాండ్ అలాట్ చేయమని అడిగింది. భీమిలి ఎమ్.ఆర్.ఓ. ఎటువంటి ఎంక్వైరీలు, నార్మ్స్ అబ్జర్వ్ చేయకుండా, ఆవిడ ఏరకమైన పొలిటకల్ సఫరరో కూడా చూడకుండా, ఎకరా ఆరు కోట్ల నుండి ఎనిమిది కోట్ల విలువచేసే పది ఎకరాల భూమిని నేరుగా ఆమెకు ఇచ్చేశాడు. ఈ మధ్య 'వుడా' వారు ఆ ప్రాంతంలోని స్థలాలను ఆక్షన్ వేయగా, ఆరు నుండి ఎనిమిది కోట్ల మధ్య ధర పలికాయి. ఇటువంటి విలువైన భూమిని ఎమ్.ఆర్.ఓ. సువామోటోవ్ గా పది ఎకరాల 'డి ఫామ్ పట్టాని' ఇచ్చేశాడు. అది అగ్రికల్చర్ ల్యాండై ఉండాలి. అది హిల్ పోరంబోకు చాలా వాల్యుబుల్ అర్బన్ ల్యాండ్. ఈ భూమి ప్రభుత్వానికి ఉపయోగపడేది. దీన్ని ఆక్షన్ వేస్తే, వంద కోట్ల రూపాయలు వచ్చే పరిస్థితి ఉంది. దీన్ని ఎమ్.ఆర్.ఓ. ఆమెకు ఇచ్చేశాడు. దీనిపైన ఎమ్. ఆర్.ఓ.కి ఉన్న ఇంట్రస్ట్ వల్ల కానీ, ఏమైనా కానీ... ఈ భూమిపై వ్యాపారం పూర్తిగా జరిగింది. ఒక అప్లికేషన్ గవర్నమెంట్కి వచ్చింది. దీనిపై రిమార్క్స్ కాల్ఫర్ చేశారు. జిల్లా కలెక్టర్ ఈ కేసుని రికమండ్ చేయలేదు. ఈ కేసులో చాలా అభ్యంతరాలు ఉన్నాయని, అగ్రికల్చర్ ల్యాండ్ కాదని చెప్పడం జరిగింది. దీనికి 24.06.2006లో డీ ఫామ్ పట్టా ఇచ్చారు. దీనిని అమ్మేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. పది సంవత్సరాల గ్యాప్ అంటూ ఉండాలి. కాబట్టి, రికమండ్ చేయడానికి వీల్లేదని it is for the Government అని వ్రాయడం జరిగింది. అయితే, గవర్నమెంట్ 25.7.2008న మెమో నెంబరు 4530 ప్రకారంగా పర్మిషన్ ఇచ్చింది. మామూలుగా అయితే ఫ్రీడం ఫైటర్స్కి ఐదెకరాల కంటే ఎక్కువగా ఇవ్వకూడదు. కానీ గమ్మత్తుగా పొలిటికల్ సఫరర్కి పది ఎకరాలు ఇచ్చారు. అలా ఇవ్వవచ్చా? రూల్ పొజిషన్ ఏమిటి? దానికి ఉన్న ప్రియారిటీ ఏమిటి? ఏ పార్టీ కార్యకర్తలైన, వ్యాపారం చేసుకొనే వారైనా పొలిటికల్ సఫరర్స్ అని పేరు పెట్టేస్తే పదెకరాల ల్యాండ్ తీసుకోవచ్చన్న మాట. ఈ అవకాశం ఫ్రీడమ్ ఫైటర్కే లేదు. ఎక్స్ సర్వీస్మెన్కి లేదు. మరి పొలిటికల్ సఫరర్స్కి ఏ మహానుభావుడు దీన్ని పెట్టాడు? దీన్ని మిస్ యూజ్ చేసే పరిస్థితి మొత్తం మీద రావడం జరిగింది. ఇది చాలా విలువైన భూమి. గవర్నమెంట్ జి.ఓ. ఇష్యూ చేసే సమయానికి మీనాక్షి చనిపోయింది. ఎమ్.ఆర్.ఓ.కి వ్రాసినప్పుడు, మీనాక్షి గురించి మెన్షన్ చేయకుండా, ఆమెకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారని వ్రాశారు. ఇది ఇర్రిలవెంట్. వ్రాయాల్సిన పని లేదు. ఇందులో ఎంత collusion ఉందో ఎస్టాబ్లిష్ చేయడానికి నేను ఇదంతా చెప్పాల్సి వస్తోంది. ఆల్ రెడీ ఒకరు ఈ భూమిని కొనేసుకొన్నారు. రిజిస్ట్రేషన్ కూడా అయిపోయింది. రిజిస్ట్రేషన్ అయిన తరువాత జి.ఓ. వచ్చింది. జీఓ. వచ్చిన తరువాత మళ్లీ జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

మ. 12.50

ప్రొసీడింగ్సు యిచ్చిన తర్వాత జిల్లా కలెక్టరు రాయాలి కదండీ. ఆవిడ లేదు, చనిపోయింది, ఆమె బ్రతికి లేదు, మోరోవర్ ఇలాంటివన్నీ వున్నాయి కాబట్టి మళ్లీ రీ ఎగ్జామ్ చేయమని గవర్నమెంట్కు రెఫర్ చేయాలి. అది కూడా చేయలేదు. అందుచేత యిందులో పై నుంచి కింది వరకూ కూడా కొల్యూషన్ అన్నది చాలా స్పష్టంగా కనపడుతున్నది. అందుచేత ఈ జీవో ఏదైతే వుందో, ఈ మెమో ఏదైతే వుందో అది ఇర్రెగ్యులర్

కాబట్టి మినిస్టరు గారు ఎగ్జామిన్ చేసి దీనిని రద్దు చేయడానికి తగినటువంటి చర్యలు తీసుకుంటారాని అడుగుతున్నాను.

అదే విధంగా ఆ చుట్టు ప్రక్కల వున్నటువంటి భూములు వేలాది ఎకరాల గవర్నమెంటు భూములున్నాయి. ఎక్కడెక్కడ నుంచో ఎవరైవరో వచ్చేసి అక్కడ కొండ పోరంబోకు అంతా కూడా బుల్‌డోజర్ పెట్టి తవ్వేస్తున్నారు. తవ్వేసి సో అండ్ సో రియల్ ఎస్టేట్ భూమి అని బోర్డు పెట్టుకుంటున్నారు. ప్రజలు ఏమనుకుంటున్నారంటే నిజంగా వారు కొన్నారేమో వారి స్వంత భూమి అని అనుకుంటున్నారు. మొన్న వాటిని ఇన్‌స్పెక్ట్ చేయవలసిందిగా కలెక్టరు గారికి కూడా చెప్పడం జరిగింది. గవర్నమెంట్ ల్యాండ్సు అన్నింటినీ ఇన్‌స్పెక్ట్ చేసి ఇయర్ మార్క్ చేయవలసిందిగా మేం అక్కడి కలెక్టరు గారికి చెప్పడం జరిగింది.

కాబట్టి నేను రెవిన్యూ మినిస్టరు గారిని కోరేది ఏమిటంటే , భీమిలి మండలం లోని భూములు, విశాఖ రూరల్‌లోను వున్నటువంటి భూములన్నీ కూడా చాలా విలువైన భూములు. కాబట్టి అక్కడున్నటువంటి గవర్నమెంట్ ల్యాండ్సును ఇయర్ మార్క్ చేసి బోర్డులు పెట్టవలసిందిగా మేం మంత్రి గారిని కోరుతున్నాము. ఆ విధంగా చేసి వున్నటువంటి ల్యాండ్సును ప్రొటెక్ట్ చేయండి. అలాగే అక్కడి భూములను ఎన్‌క్రోచ్ చేసిన, దురాక్రమణ చేసిన వ్యక్తులపై తీవ్రమైన చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ రంగోలి అప్పారావు, మీనాక్షి భర్త. ఫ్రీడం ఫైటర్ కోటాలో 1992లో భూమికోసం అప్లై చేసుకున్నాడు. కలెక్టరు అప్పుడు దీనిని కన్సిడర్ చేయలేదు. తర్వాత, అతను 2003 లో హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టులో జనవరి 2003లో ఒక డైరెక్షన్ యిచ్చింది. దీని ప్రకారం ఏదైనా భూమిని అతనికి ఎలాట్ చేయవలసిందిగా ఒక డైరెక్షన్ ప్రభుత్వానికి యివ్వడం జరిగింది. 2006 లో ఆయన తాలూకు అప్లికేషన్‌ను చూసి అతనికి ల్యాండును ఎలాట్ చేయవలసిందిగా ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ యివ్వడం జరిగింది. అయితే, 2007 కి ఆమెకు భూమిని ఎలాట్ చేయడం జరిగింది. అప్పటికే ఆమెకు 80 సంవత్సరాల వయసు 2008 లో ఆమె అన్నీ ఎగ్జామిన్ చేసిన తర్వాత ఆ భూమిని అమ్ముకోవడానికి పర్మిషన్‌ను అడిగితే , గవర్నమెంట్ పర్మిషన్ యిచ్చింది. ఇది వారు చెపుతున్నదానికి పూర్తిగా భిన్నమైనది. వారు అసలు ఆ కుటుంబమే కాదన్న వాదం వారు చేస్తున్నారు. ఆ విధంగా వారంటున్నారు. కాని దీనికి హైకోర్టు డైరెక్షన్ వచ్చింది. అనేక సంవత్సరాల నుంచి అంటే 1992 నుంచీ కూడా ఈ కేసు నడుస్తున్నది. ఆ కోటాలోనే వారికి భూమిని యివ్వడం జరిగింది. ఇక అమ్ముకున్నారు, ఖరీదైన భూమి అంటే, అవును ఫ్రీడం ఫైటర్సుకు ఖరీదైన భూమి ఎక్కడైనా వెళితే కూడా సంతోషించాలని నేను అంటాను. ఫ్రీడం ఫైటర్సు కుటుంబాలకు యిచ్చిన భూమి ఖరీదైనది వెళితే సంతోషించాలి. వారికి ఎక్కువ డబ్బు వస్తే మనందరం సంతోషపడాలి తప్ప బాధ పడకూడదు. అమ్ముకుంటాన్నరు అంటే, అమ్ముకోనీయండి. ఈ విధంగా అమ్ముకోవడానికి గాను చాలా కాలం క్రితమే 1993లో వచ్చిన జీవో 1117 లో పర్మిషన్ యిచ్చింది. సబ్సిక్వెంట్‌గా దానిలో కొన్ని క్లారిఫికేషన్సు అడిగితే దానికి మరొక మాడిఫైడ్ జీవో 1045 ను 2004 లో యివ్వడం జరిగింది.

ఈ పర్టిక్యులర్ కేసుకు సంబంధించి వారు కొన్ని విషయాలు చెబుతున్నారు. వారికి కుటుంబం వుంది, వారు ఆ భూమిని అమ్ముకున్నారు, ముందే దానిని రిజిస్టరు చేశారు అని. రీసెంట్‌గా ఈ ప్రభుత్వ కాలంలోనే ఒక అమెండ్‌మెంట్‌ను కూడా తీసుకు రావడం జరిగింది. ఏ ప్రభుత్వ భూములనూ కూడా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ తాసీల్దారు ప్రభుత్వ భూములని పేర్కొన్న రిజిస్టర్‌లో వున్నవి, ఎక్కడైనా రిజిస్ట్రార్ గాని రిజిస్టర్

చేస్తే ఇద్దరినీ ప్రాసిక్యూట్ చేయడానికి కూడా ఎసైన్‌మెంట్ చట్టంలో ఒక ఎమెండ్‌మెంట్ కూడా తీసుకు రావడం జరిగింది. రిజిస్టర్ చేసినటువంటి వారిని, లేదా ప్రభుత్వం భూమిని రిజిస్టర్ చేయమని ఎక్కడైనా తాసీల్దారు రెవిన్యూ పీపుల్ యిస్తే కూడా వారిద్దరినీ ప్రాసిక్యూట్ చేయాల్సిందిగా ఒక కొత్త క్లాజు యిందులో తీసుకు రావడం జరిగింది. స్పెసిఫిక్‌గా వ్యక్తులు వీటిని నడుపుతూ వుంటారు కనుక ఎక్కడైనా ఒక వ్యక్తి తప్పు చేస్తే డెఫినెట్‌గా దానిని చట్ట ప్రకారం ప్రాసిక్యూట్ చేయవలసి వస్తే, ఆ విధంగా యిచ్చినటువంటిది కూడా ట్రాన్స్‌ఫర్ కాదని నా అభిప్రాయం . ఫ్రీడం ఫైటర్సు కి , సైనికోద్యోగులకు భూమిని యివ్వడం అన్నది చాలా కాలంగా, అన్ని ప్రభుత్వాలూ కూడా యిలాంటి సేల్ పర్మిషన్సు యిచ్చారు. కొన్ని కేసులలో మనం యిచ్చిన పరిధిలో రానటువంటి వాటికి కలెక్టర్సు గవర్నమెంటుకు రెఫర్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వ కాలంలో విశాఖపట్నంలో 3 కేసులలో ప్రభుత్వం స్పెషల్ కేసుల కింద పర్మిషన్ యివ్వడం జరిగింది. అందులో యిదో కేసు. మరి దీనికి సంబంధించిన వారు ఫ్రీడం ఫైటర్సు కుటుంబానికి సంబంధించిన వారు కాదు అంటే నేను చేయగలిగింది ఏమీ లేదు. ఫ్రీడం ఫైటర్సు కుటుంబాలను ఈ ప్రభుత్వం గౌరవిస్తుంది. వారంటే అత్యంత గౌరవ భావం కలిగిన కుటుంబం యిది. అలాంటి వారు కాదు అంటే ఎప్పుడైనా అది ఇష్యూయే అది. దాని మీద పరిశీలించమంటే మేం తప్పకుండా పరిశీలిస్తాము. ఈ అంశాన్ని గౌరవించడం జరిగింది కనుక దానిని ఆనర్ చేయడం మంచిదని నా అభిప్రాయం.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్ , పర్మిషన్ యిస్తే చెబుతానండీ. సార్, ఫ్రీడం ఫైటర్సుకి భూములు యిస్తామంటున్నారు. గౌరవించాల్సిందే, వారు మంచి ఉద్దేశ్యంతోనే అది చెప్పారు. వాటీజ్ మెన్ట్ బై పొలిటికల్ సఫరర్? ఫ్రీడం ఫైటరనే ఖాతా ఒకటి వుంది. జాతీయోద్యమంలో జైలుకు పోయో లేక పోతే దెబ్బలు తినో ఏదో ఒకటి వుంటే వారిని ఫ్రీడం ఫైటర్సు అంటారు. మరి ఈ పొలిటికల్ సఫరర్ అనేది ఏమిటి? ఆ ఖాతా కింద ఈ భూమి భీమిలీలో యిచ్చినట్లు కనిపిస్తున్నది. దానిని వారు వెంటనే అమ్ముకున్నారు. పర్మిషన్ పెట్టారు, వెంటనే అమ్ముకున్నారు. ఏదో పెద్ద వ్యవహారం అయివుండాలి. అందుకని పొలిటికల్ సఫరర్ అనే ఖాతా ఏమిటి? ఫ్రీడం ఫైటర్ అనేదానికి దీనికి వున్న డిఫెరెన్సియేషన్ ఏమిటి? ఎన్నాళ్లలో అమ్ముకోడానికి అవకాశం వుంటుంది? వెంటనే అమ్ముకోడానికి పర్మిషన్‌పెట్టారా? దయచేసి క్లారిఫై చేయవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్‌రావు : అధ్యక్షా, పొలిటికల్ సఫరర్ , ఫ్రీడం ఫైటర్ మోర్ ఆర్ లెస్ రెండూ ఒకే క్యాటగిరీ కిందకు వచ్చినటువంటివే. మీకు తెలియనిది ఏముంది? స్వాతంత్ర్యానికి ముందు సఫరైనటువంటి వారు , ఫ్రీడం మూవ్‌మెంట్ కోసం పని చేసిన వారు అందరూ సుమారుగా ఒకే క్యాటగిరీకి వస్తారు. దీనికోసం స్పెసిఫిక్‌గా యిప్పుడు విడుదల చేసిన జీవోలు కాదివి. 1963 నుంచి వస్తున్నవి. అయితే, ఇలాంటి భూములను అమ్ముకోవడానికి అసలు ఇదివరలో అవకాశం లేనటువంటి పరిస్థితులుండేవి.

దీనికి మొట్టమొదటగా 1117 జీ.వో. కింద అమ్ముకోవడానికి అవకాశం యివ్వడం జరిగింది. కొన్ని భూములు మారిపోతున్న పరిస్థితులలో పట్టణాలలో వున్నటువంటి భూములు వ్యవసాయ యోగ్యం కాకపోవడం, వారి కుటుంబాల వారికి అవసరాలు పెరగడం, భూములు కూడా ఖరీదు పెరగడం, భూమి అమ్ముకుంటే ఇతర అవసరాలు తీరతాయన్న కోరిక రావడం వల్ల ఈ అమ్ముకోవడాన్ని అనుమతించే ప్రక్రియ 1117 జీవోలో వచ్చింది. అప్పుడు ఎలాట్ చేసిన 10 సంవత్సరాల తర్వాత అమ్ముకోవలసిందిగా చెప్పడం జరిగింది. ఎక్కడైనా 10 సంవత్సరాలకు ముందు అమ్ముకున్న కేసుంటే కలెక్టరు లెవెల్‌లో చేయడానికి వీలు

లేకుండా ప్రభుత్వానికి రెఫర్ చేయమని చెప్పాము. ప్రభుత్వం ఎక్కడైనా ఒకటీ అరా స్పెషల్ కేసులను సందర్భాన్ని బట్టి అనుమతించి వుండవచ్చు. విశాఖపట్నానికి దాని పరిధిలో 3 కేసులకు ఈ 5 సంవత్సరాలలో ప్రభుత్వం పర్మిషన్ యివ్వడం జరిగింది. ఈ కేసులో కూడా పర్మిషన్ యిచ్చిన తర్వాతే అమ్మడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నేను ఆ ఎలాట్‌మెంట్‌నే క్వశ్చన్ చేస్తున్నాను. ఫ్రీడం ఫైటర్ అతను కాదు అన్నది జిల్లా కలెక్టరు గారు గతంలో నిర్ణయించే అతని అప్లికేషన్‌ను రిజెక్టు చేశారు. కన్సిడర్ చేయలేదు. అలాంటప్పుడు అతని భార్య పొలిటికల్ సఫరర్ ఎలా అవుతుంది? రెండవది తర్వాత అగ్రికల్చర్ ల్యాండు యివ్వాలని వుంది. కాని యిది నాన్ అగ్రికల్చర్ ల్యాండ్. ప్యూర్లీ అర్బన్ ల్యాండ్. పోరంబోకు ల్యాండు. వాల్యబుల్ ల్యాండ్. ఇది పొలిటికల్ సఫరర్ దానికి ఎంత వాల్యూ వుంటే అంత అతను డబ్బులు సంపాదించుకుని కోటీశ్వరుడైతే సంతోషమే కదా అని మినిష్టర్ గారు చెప్పారు. సంతోషమే. కానీ ఆ పేరు చెప్పి కడపలో వున్నటువంటి వారు వచ్చి ఈ భూమిని కొనుక్కున్నారు. వాళ్లు జరుపుతున్నటువంటి పైరవీ ఇదంతా కూడా. ఇది నిజంగా ఫ్రీడం ఫైటర్ కుటుంబానికి చెంది ఆ కోటి రూపాయలలో 60 కోట్ల రూపాయలలో అనుభవిస్తే మేం సంతోషిస్తాం . మేం క్వశ్చన్ చేయము. కాని ఆ పేరుతో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధనం సంపాదించుకుంటున్నారు. హి ఈజ్ నాట్ ఎ ఫ్రీడం ఫైటర్. భార్య పొలిటికల్ సఫరర్ కాదు. దీనికి సంబంధించి మీ వద్ద ఏ విధమైన ఎవిడెన్సెస్ వున్నాయో చెబుతారా? ఆవిడ ఏవిధంగా పొలిటికల్ సఫరర్ అయింది? అగ్రికల్చర్ ల్యాండుకు బదులు అర్బన్ ల్యాండు యిచ్చినట్లు. ఇది బ్యాండు ల్యాండు సార్. ఎలిమినేషన్ చేయడానికి వీలు లేదని ప్రభుత్వం ఉత్తర్వులు వుంటే కూడా దానిని రిలాక్స్ చేసి మరీ ఇచ్చారు. దానికి అసలు గవర్నమెంటు రిలాక్సేషన్ యివ్వలేదు. గవర్నమెంటు రిలాక్సేషన్ యివ్వకముందే ఎమ్మార్వో రిలాక్సేషన్ యిచ్చేశాడు.

మ. 1.00

ఎమ్మార్వో మీద యాక్షన్ తీసుకోవాలి కదండి. అది అయిపోయిన తరువాత, ఆఖరికి ఈ పాపాలన్నింటినీ కడుక్కోవడం కోసం, గవర్నమెంట్‌కి వచ్చింది. గవర్నమెంట్ మెమో ఇష్యూ చేయడం జరిగింది. ఆ మెమోలో, ఆ ఎమ్మార్వో చేసిన తప్పులన్నింటినీ రెగ్యులరైజ్ అయిపోయేటువంటి పరిస్థితి ఇవ్వాళ రావడం అనేది జరిగింది. దీనిని బేస్‌గా తీసుకుంటే, ఇలాంటివి చాలా జరిగే పరిస్థితి ఉంది. ఈ ఒక్క ల్యాండ్‌తోటి ఆగేటటువంటి పరిస్థితి లేదు. ఇదేదో ఫ్రీడం ఫైటర్ అనుకొని మినిష్టర్‌గారు ఈ రకంగా మాట్లాడుతున్నారు. వారు ఫ్రీడం ఫైటర్ కాదు. మీరు ఎగ్జామిన్ చేయండి. ఆయన భార్య ఏవిధమైన పొలిటికల్ సఫరరో ఎగ్జామిన్ చేయండి. ఇది అగ్రికల్చర్ ల్యాండ్ అవునా కాదా? ఈ అలాట్‌మెంట్ ఎంతవరకు కరెక్టో, మీరు ఎగ్జామిన్ చేసి, అప్పుడు మమ్ములను కన్విన్స్ చేస్తే బాగుంటుంది. కనీసం, ఇది సభ దృష్టికి తీసుకువచ్చాము కాబట్టి, ఈ విషయమై మరోసారి పరిశీలన చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ ప్రత్యేకమైన కేసులో ఇప్పుడు కాదు, 1992లోనే, అప్పారావుగారు బ్రతికుండగా, ఇది అప్లై చేయడం జరిగింది. అప్పుడు కలెక్టర్ ప్రపోజ్ చేసాడు, గవర్నమెంట్ రిజక్ట్ చేసింది. సబ్సిక్వెంట్‌గా, వాళ్లు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. ప్రభుత్వానికి హైకోర్టు డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఆ డైరెక్షన్లను కన్సిడర్ చేస్తూ, ప్రభుత్వం ఈ డెసిషన్ తీసుకుంది. మరి క్రొత్త వాదన ప్రకారం, ఆ

కుటుంబం కాదని అంటున్నారు. అందుకే పూర్తిగా ఎగ్జామిన్ చేసి, ఫ్రీడం ఫైటర్స్ కోటలో ఇవ్వడం జరిగింది. ఏదైనా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను కూడా నేను పరిశీలిస్తాను.

## 2009-2010 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (ఓట్ ఆన్ అకౌంట్)
## మూడవ, చివరి రోజు సాధారణ చర్చ

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి 2009-2010వ సంవత్సరానికి గాను, గౌరవనీయులు ఆర్థిక శాఖ మంత్రులు శ్రీ కె.రోశయ్యగారు ప్రతిపాధించిన రూ.1,05,144 కోట్ల బడ్జెట్‌ను, ఫిబ్రవరి-5, 2009 న ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ మీద మాట్లడటానికి నాకు అవకాశం కలిగించినందుకు తమరికి నా హృదయపూర్వక కృతజ్ఞత వందనాలను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం 2008-09 సంవత్సరంలో, లక్ష కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీనిని వారు Performance Budget అన్నారు. 2009-10వ సంవత్సరంలో రూ.1,05,144 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వారి ప్రకారం ఇది సంక్షేమ బడ్జెట్ అని, సబ్సిడీ బడ్జెట్ అని చెప్పడం జరిగింది. కచ్చితంగా, వాస్తవంగా నిజానిజాలు చెప్పాలంటే, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ప్రజలకు లేనిపోని ఆశలు, భ్రమలూ కల్పించి, వారిని మోసం చేయడానికి రూపొందించిన హామీల బడ్జెట్టు, వాగ్దానాల బడ్జెట్టు ఇది. ఒక్కమాటలో చెప్పాలంటే, ఇది ఎన్నికల బడ్జెట్ అని చెప్పి, తమరి ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఈ బడ్జెట్ యొక్క పరిస్థితి ఎట్లా ఉందంటే, పైన పటారము లోన లొటారము అనే తీరుగా ఉన్నదని, ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. గౌరవ మంత్రివర్యులు రోశయ్య గారు అత్యంత చాకచక్యంతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, అంకెల గారడీతో, భారీ బడ్జెట్‌ను రూపొందించారు. వాస్తవానికి, నాలుగు సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న బడ్జెట్ ప్రతిపాదనలకు, వాళ్లు చేసే ఖర్చుకు, చాలా భారీ వ్యత్యాసం ఉంది. కాగితముల రూపంలో మాత్రమే ఉందని, ఆచరణలో లేదని స్పష్టమవుతుంది.

గత సంవత్సరం కూడా 2008-09 సంవత్సరంలో లక్ష కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించినా, రూ.15 వేల కోట్ల రాబడికి గండిపడిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. ఎన్ని లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించామనేదానికంటే, ఎన్ని కోట్లను దుర్వినియోగం కాకుండా, సక్రమంగా నిజాయితీగా ప్రజలకు అందజేస్తున్నారు. సద్వినియోగం చేస్తున్నారనేదే చాలా ముఖ్యమైన అంశంగా నేను భావిస్తున్నాను. దాదాపు అధికార పార్టీ సభ్యులంతా మాట్లాడినప్పుడు, ఆహా, ఓహో ఈ బడ్జెట్ చాలా గొప్పగా ఉందని చెప్పుతున్నారు. వాస్తవంగా చెప్పాలంటే, ఈ సంక్షేమ బడ్జెట్‌లో రూ.9 వేల కోట్లకు పైగా వడ్డీల రూపంలో చెల్లించవలసిన దుస్థితి, ఈ ప్రభుత్వానికి ఏర్పడింది.

తాజాగా రుణ భారం లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలకు చేరింది. దాదాపు ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సమానంగా అది ఉంటుంది. 1999-2004 సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ పాలనలో తీసుకున్న రుణం రూ.29,656 కోట్లైతే, ఈ నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో రూ.57,196 కోట్లు అప్పులు తీసుకున్నారని చెప్పి, ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. పెద్దలు ఆర్థిక శాఖ మంత్రిగారు మేము ఎప్పుడు ఓ.డి తీసుకోలేదని చెబుతూ వుంటారు. కాని, ఇన్ని వేల కోట్ల అప్పులు చేసి, ప్రతి ఒక్కరి

నెత్తిమీద ఇంత అప్పును వేసారని, ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. ఇకపోతే, ఈ బడ్జెట్లోని, కొన్ని విషయాలు ప్రస్తావనకు తీసుకురావాల్సిన అవసరం వచ్చింది. ఈ ప్రభుత్వం ఎప్పుడూ చెబుతూ ఉంటుంది. రైతు సంక్షేమ ప్రభుత్వం, రైతులే మా ఊపిరి, రైతుల కోసం మేము ఎన్నైనా త్యాగాలు చేస్తామని చెప్పే ప్రభుత్వం.

శ్రీమతి సిహెచ్.గంగాభవాని (పశ్చిమ గోదావరి) : మీరు వ్యవసాయానికి గండికొట్టారు. రైతులే మా ఊపిరి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అక్కా, మీకు మళ్లా టైమిస్తుందక్కా, రాసుకొని, బాగా ఖండించండక్కా. రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పి, చాలా ప్రగల్భాలు చెప్పుకునే ప్రభుత్వానికి, రైతు ప్రభుత్వమని చెప్పుకునే అర్హతగాని, హక్కుగాని, నైతిక విలువ గాని లేదని, ఈ సందర్భంగా తమరి ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. రూ.4,093 కోట్లు ఉండే బడ్జెట్‌ను, ఈ 2009-10 సంవత్సరానికి రూ. 2,927 కోట్లకు బడ్జెట్టుకు తగ్గిస్తే, వీళ్లకు రైతుల మీద ఎంత ప్రేమ ఉందో, ఒక్కసారి ఆలోచన చేసుకోవాల్సిందిగా తమరి ద్వారా మనవిచేస్తున్నాను. రైతుల యొక్క బాధలు వర్ణనాతీతం. అతివృష్టి, అనావృష్టి, కరువులు, తుఫానులు, ఎరువుల కొరతలు, మందుల కొరతలు, అనేక కారణాల వల్ల సరైన పంటలు పండలేదు. పండినా సరైన గిట్టుబాటు ధరను ఇవ్వడంలో, ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైపోయింది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రూ. 20 వేల కోట్ల పంట నష్టం రైతులకు కలిగిందంటే, ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత కాదా, ఇది ప్రభుత్వం యొక్క అసమర్థత కాదా, ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కాదా అని చెప్పి, సభ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఆ సభలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు, నేను ప్రభుత్వ విప్‌గా ఉండేవాడిని, అప్పుడు వారు ఒక మాట చెప్పడం జరిగింది. అయ్యా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఎటువంటి పరిస్థితులలో కూడా, ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోడు అన్నాడు. ఆయన అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో, యావత్ భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగనన్ని, కనీవినీఎరుగని రీతిలో, 5,600 మంది రైతులు, అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారంటే, అవమానకరమైన విషయం, ఇంతకంటే సిగ్గుచేటైన విషయం, ఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందో ఆలోచన చేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

(వారు తప్పులు మాట్లాడుతున్నారని. అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

మన ఛైర్మన్ గారు చాలా మంచివారు. మీకు అవకాశమిస్తారు. అప్పుడు మీరు ఖండించండి, నేను అభ్యంతర పెట్టను. నేను చెప్పేదేదో, నేను చెబుతాను, మీరు చెప్పేది మీరు చెప్పండి. ఒక ప్రతిపక్షంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తాము. (అధికార పక్ష సభ్యులను ఉద్దేశించి) ఆ సమస్యల పై మీరు ఆన్సర్ చేయండి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

నేను స్పష్టంగా, చక్కగా, సూటిగా, జనరంజకంగా, ప్రజారంజకంగా మీ మనస్సుల్లోకి దూసుకుపోయే విధంగా, మీ వైఫల్యాలను చెప్పేదానికే వచ్చాను. ఇది రైతు రక్షక ప్రభుత్వమా, రైతు భక్షక ప్రభుత్వమా, అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, నిన్నటి వరకు మాది దేవుని పరిపాలనా, వరుణుడు మా పార్టీలోనే ఉన్నాడని గౌరవ సభ్యులు చెప్పారు. ఆ వరుణుడు వాళ్ల పార్టీలో ఉన్నాడో లేదో నాకు తెలియదు కాని, యమధర్మరాజు మాత్రం ఖచ్చితంగా వాళ్ల పార్టీలో ఉన్నాడు. లేకపోతే 5,600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే, యమధర్మరాజు వాళ్ల పార్టీలో చేరలేదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, అంతకంటే ముఖ్యమైన విషయం, శని మహాత్ముడు కూడా వీళ్ల పార్టీలో చేరినాడు. కారణమేమంటే, ఇన్ని వర్షాలు పడినా, పంటలు సరిగా పండలేదంటే, శని మహాత్ముడు కూడా వీళ్ల పార్టీలో చేరినాడా అనే అనుమానం వస్తుంది.

మ. 1.10

శని మహాత్ముడు వారి పార్టీలో చేరాడని నాకు అనుమానం వస్తుంది. మీ కూటమినుంచి సీపీఐ, సీపీఐ(ఎం), టీఆర్ఎస్ పార్టీలు మీ పార్టీని వదలిపెట్టి వెళ్లిపోయాయి. ఈరోజు రైతుల గురించి మంత్రులు మాట్లాడుతుండడంతో నిజంగా మాకు బాధ కలుగుతుంది. రైతుల ఓట్లతో గద్దెనెక్కి మంత్రులు, ముఖ్యమంత్రి అయిన తరువాత రైతుల గురించి ఈ విధంగా మాట్లాడడం సబబా అని అడుగుతున్నాను. మంత్రులంటే నాకు గౌరవభావం ఉంది. నేను వ్యక్తిగతంగా వారిని ఏమీ అనడంలేదు. వారంటున్న మాటల గురించి చెప్పవలసిన బాధ్యత నామీద ఉంది. ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ కేవలం వ్యవసాయంతో అభివృద్ధి కష్టం కాబట్టి చదువుకున్నవారు ఆ వృత్తినుంచి బయటకి రావాలని ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవంలో చెప్పారని 2006వ సంవత్సరం నవంబర్‌లో ఈనాడు పత్రికలో వచ్చింది. అదే విధంగా వ్యవసాయ శాఖామంత్రి రఘువీరారెడ్డిగారు వ్యవసాయం తప్ప మిగిలిన అన్ని విషయాల గురించి మాట్లాడతారు. వారు నోటిమాటల శాఖామంత్రి అయితే బాగుంటుంది. రైతులు రెండో పంటగా వరి వేసుకొంటే తల్లి రొమ్ములోనుంచి పాలు తాగినట్లు కాదు రక్తం తాగినట్లు అన్నారు. ఆ మాటలు జనవరి 5వ తేదీ, 2005వ సంవత్సరంలో అన్నారు.

(తెలుగుదేశం సభ్యులు షేమ్, షేమ్ అని అనసాగారు)

రఘువీరారెడ్డిగారు ఇంకొక సందర్భంలో మదనపల్లిలో మాట్లాడుతూ రైతులు మధ్యాహ్నం బిర్యానీ తింటారు, సాయంత్రం మద్యం తాగుతారు, రాత్రుళ్లు సినిమాలు చూస్తారు, ఈ ఖర్చులన్నీ తగ్గించుకొని మీరెందుకు విద్యుత్ ఛార్జీలు చెల్లించరు, కెపాసిటర్లు ఎందుకు కొనుగోలు చేయరని అన్నారు. ఈ విధంగా మాట్లాడడాన్ని చూస్తే రైతులపై వారికి ఎంత అభిమానం, ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీమతి సిహెచ్.గంగాభవాని నుంచి అంతరాయం)

కేంద్రంలో, రాష్ట్రంలో మీరే అధికారంలో ఉన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడంలేదు? కేంద్రంలో మీ ముఖ్యమంత్రిగారు చక్రాన్ని తిప్పుతున్నారు. మీరు పిలిచినపుడు ప్రధానమంత్రిగారు వస్తారు, సోనియా గాంధీగారు వస్తారు, ముఖ్యమంత్రిని భేష్ అని పొగుడుతారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని పొగుడుతున్నారని ఆంధ్రులుగా మేం కూడా సంతోషపడతాం . అటువంటి పొగడ్తలు అందుకున్న ముఖ్యమంత్రి గారు స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలుచేయడంలో ఎందుకు విఫలమయ్యారు? రాష్ట్రంలోని యావత్ రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారు. వారిమీద మీకెటువంటి ప్రేమ ఎందుకు కలగలేదని నేను ప్రశ్నిస్తున్నాను. వరి, పత్తి, పొగాకు, మొక్కజొన్న, పసుపు, వేరుశనగ పంటలకు గిట్టుబాటుధర ఇచ్చే ఆలోచన మీకుందా? ఈ విషయాలపై యావత్ ప్రజానీకానికి సమాధానం చెప్పవలసిన అవసరం వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(శ్రీ డి. రాజేశ్వరరావునుంచి అంతరాయం)

ఆవేశపడకు బ్రదర్. అదే విధంగా జయతీ ఘోష్ కమీషన్ సమర్పించిన నివేదికలోని 174 సిఫార్సులను బుట్టదాఖలు చేశారు. వాటి పరిస్థితి ఏమిటి? ఎన్నికల సమయాల్లో హామీలివ్వడమే గాక ఎన్నికల మ్యానిఫెస్టోలో రాసిందే రాస్తున్నారు. అయిదు వందల కోట్ల రూపాయలతో వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణకు నిధి ఏర్పాటుచేస్తామని, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతులకు హామీలిచ్చిన విషయంలో మీ హామీలు ఏమైనవని అడుగుతున్నాను. అనంతపురం జిల్లాలో వేరుశనగ పంట ప్రధానమైనది. సమాధానం ఇచ్చేటప్పుడు దీని గురించి తప్పకుండా చెప్పాలి. మువ్వకుళ్లు వ్యాధి తదితర కారణాలవల్లన వేరుశనగ రైతులు పూర్తిగా నష్టపోయారు. మేమేమీ కోట్లు అడగలేదు. జలయజ్ఞానికి లక్ష కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తారే, వేరుశనగ రైతుకు ఎకరాకు మూడు వేల రూపాయలు ఇవ్వమని అడిగితే మీ హృదయం కరగలేదు. రైతులకు ఆ మొత్తం ఇస్తారా, ఇవ్వరా అని అడుగుతున్నాను.

14.3.2005న విడుదల చేసిన జీవో నంబరు 284 ద్వారా ఆదర్శ రైతులను ఎంపిక చేస్తూ ఎటువంటి వారిని ఎంపిక చేశారంటే, సెంటు భూమి లేనివారిని, వ్యవసాయమంటే తెలియనివారిని, చదువుకుంటున్న విద్యార్థులను, బ్లాక్‌మార్కెట్ చేసేవారిని, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను యాభై వేల మందిని ఆదర్శ రైతులుగా ఎంపికచేసి వారికి నెలకు వెయ్యి రూపాయలిస్తున్నారు. అలా ఎంపిక చేయడం ఎంత అన్యాయం, ఎంత అధర్మం, ఎంత అక్రమమో ఒకసారి ఆలోచించాలి. నిజమైన రైతులు ఈ ఆదర్శ రైతులను చూస్తే గుండెలు పగిలి చస్తారని గుర్తుచేస్తున్నాను. ఉచిత విద్యుత్ విషయానికొస్తే, రైతులకు రోజుకు ఏడుగంటల ఉచిత విద్యుత్ ఇస్తామని, తరువాత తొమ్మిది గంటలిస్తామని చెప్పారు. పగలు మూడు గంటలు, రాత్రి సమయంలో నాలుగు గంటలు కూడా ఇవ్వలేదు. డిసెంబర్‌లో రాష్ట్రంలోని జలాశయాల్లో నీరు పుష్కలంగా నిండినప్పటికీ, అందునా చలికాలంలో కూడా కరెంటు ఇవ్వలేని పరిస్థితి వాస్తవం కాదా? రాత్రి సమయాల్లో మొగుళ్లు మోటార్ల దగ్గర, పెళ్లాలు స్టార్టర్ల దగ్గర కాపలా కాసే పరిస్థితిని తీసుకువచ్చారు.

(తెలుగుదేశం సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

అర్ధరాత్రి సమయాల్లో కరెంటు ఇవ్వడంవల్ల ఎంత మంది రైతులు పాముకాటుకు గురై చనిపోయారో, విద్యుత్ షాక్‌వల్ల చనిపోయారో వారందరి పాపం, ఆ రైతుల ఉసురు మీ పార్టీకి, ప్రభుత్వానికి తప్పక తగులుతుందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. తుంపర్ల సేద్యానికి తొంభై శాతం సబ్సిడీ ఇస్తామన్నారు కానీ అతీ గతీ లేదు, ఆ సేద్యం కాగితాలకే పరిమితమయింది. మరెక్కడా దాని ఊసే లేదు. ఇక మేఘమథనం విషయానికొస్తే రఘువీరారెడ్డిగారు విమానాలు పంపినపుడు మేఘాలు ఉండవు, మేఘాలున్నప్పుడు ఈయన విమానాలు పంపించరు. ఆ కార్యక్రమంకోసం 83 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఎనభై మూడు కోట్ల రూపాయలకు ఎనభై మూడు చుక్కలు కూడా పడలేదని గుర్తుచేస్తున్నాను. అదే విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ 2007-08, 2008-09 సంవత్సరాలకు సంబంధించినది ఏమైనది? పంటల బీమా పథకం ఏమైనది? నష్టపోయిన రైతులకు తాజాగా రుణాలివ్వలేని పరిస్థితి పాత రుణాలను బుక్ అడ్జస్ట్‌మెంట్ చేయడంతో ఏర్పడింది. కోట్ల రూపాయల రుణ మాఫీ అయినట్లు కాగితాలలో చూపిస్తున్నారు కానీ, వాస్తవంగా రైతులకు జరుగుతున్న అన్యాయానికి తప్పకుండా రైతులు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

ఇకపోతే లా అండ్ ఆర్డర్ సమస్య. ఈ రాష్ట్రంలోని ప్రజలకు తీవ్రంగా కలచివేస్తున్న కలవరపెడుతున్న సమస్యల్లో అతి ప్రధానమైనది శాంతి భద్రతల సమస్య . ఈ రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, లేదా అనే అనుమానం వచ్చే పరిస్థితులున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. రాష్ట్రమంతా అభద్రతా భావంతో అట్టుడికిపోతుంది. ఏ పూట, ఏ క్షణం ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారని చెపుతున్నాను. ఉదయం కాలేజికి వెళ్లిన విద్యార్థినీ విద్యార్థులు సాయంత్రం ఇంటికి తిరిగివస్తారని నమ్మకంలేదు. గుమ్మం బయట ఆడుకుంటున్న పిల్లలను కన్నుమూసి తెరిచేలోపు అపహరించుకపోతున్నారు, కిడ్నాపులు చేస్తున్నారు. సాక్షాత్తూ ఈ రాష్ట్ర డీజీపీగారు సంవత్సరం కిందట ఈ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పదివేల మంది కిడ్నాపయ్యారని చెప్పారు. వారిలో అయిదువేలమంది ఆనవాళ్లు కూడా కనపడలేదనే విషయాన్ని కూడా చెప్పారు. ఎటు చూసినా అరాచకం, అక్రమాలు, అన్యాయాలు, దారుణాలు, దోపిడీలు, మానభంగాలు, హత్యలు జరుగుతున్నాయని గుర్తుచేస్తున్నాను.

నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వివరాల ప్రకారం ప్రతి ఒక్క నిమిషానికి ఒక ఆస్తి తగాదా, రెండు నిమిషాలకు ఒక దొంగతనం, మూడు నిమిషాలకు ఒక మహిళపై దౌర్జన్యం, ఆరు నిమిషాలకు ఒక దోపిడీ, ఎనిమిది నిమిషాలకు ఒక ఆర్థిక నేరం, తొమ్మిది నిమిషాలకొక మహిళపై గృహహింస, పది నిమిషాలకొక చీటింగ్, పదిహేను నిమిషాలకొక టీజింగ్, పందొమ్మిది నిమిషాలకొక హత్యాయత్నం, ఇరవై నిమిషాలకు ఎస్సీలపై దాడి, ఇరవై మూడు నిమిషాలకొక కిడ్నాప్, ఇరవై ఆరు నిమిషాలకొక అత్యాచారం, ముప్పై నిమిషాలకొక దారి దోపిడీ, లైంగిక వేధింపు, ముప్పై అయిదు నిమిషాలకు పిల్లలపై దౌర్జన్యం, గంటకొక దొమ్మీ, రెండు గంటలకు ఒక దోపిడీ యత్నం జరుగుతున్నాయని తేల్చింది. మహిళపై అత్యాచారంలో, హత్యలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. ఆర్థిక నేరాలు, లైంగిక వేధింపులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండవ స్థానంలో ఉంది. ఐపీసీ నేరాల్లో, ఆస్తుల విధ్వంసంలో మూడవ స్థానం, కిడ్నాపుల్లో అయిదవ స్థానంలో ఉంది. రాష్ట్రంలో హత్యకు గురైన ఆయేషా పరిస్థితి, శ్రీలక్ష్మి పరిస్థితి చెప్పవలసిన అవసరం లేదు. అది అందరికీ తెలిసిందే.

మ. 1.20

హైదరాబాదు హైటెక్ సిటీ, ఫార్మా సిటీ ప్రశాంతతకు మారుపేరు. అటువంటి దాని మీద నేను రౌడీలకు, గూండాలకు, ఉగ్రవాదులకు, అసాంఘిక శక్తులకు, ఫ్యాక్షనిస్టులకు అడ్డాలుగా మారిన మాట వాస్తవమా కాదా అని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. హైదరాబాదులో నేను ఈ మధ్య కాలంలో చూశాను మక్కా మసీదులో కాని, లుంబినీ పార్కులో కాని, గోకుల్ ఛాట్‌లో కాని, ముదిగొండలో కాని, పెనుగొండలో కాని, గంగవరం పోర్టులో కాని ఎన్ని పోలీసులు కాల్పులు జరిగాయి, ఎన్ని పేళుల్లు జరిగాయో ఒకసారి మీరు ఆలోచన చేయవలసిందిగా కోరుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత .............

మిస్టర్ ఛైర్మన్:- తొందరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- సార్, లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టారు. అంత తొందరగా క్లోజ్ చేయమంటే ఎట్లా?

MR.CHAIRMAN:- You have taken 20 minutes time.

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, విప్ గారు చెప్పారు సి.యం గారు రిప్లై ఇస్తారని. సి.యం గారు రిప్లై ఇస్తారనుకుంటే బడ్జెట్ స్పీచ్ రేపు కంటిన్యూ చేస్తారు. రేపు కంటిన్యూ చేయడానికి పర్మీషన్ ఇవ్వండి. సి.యం గారు ఇప్పుడు రిప్లై ఇస్తారు. ఇవ్వాళ రిప్లై అయిపోతుంది. రిప్లై అయిపోతే రేపు కంటిన్యూ చేయడానికి పర్మీషన్ ఇవ్వండి సార్.

MR.CHAIRMAN:- Now reply by Hon'ble Chief Minister on the Governor's address.

<u>గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం</u>

డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి (ముఖ్యమంత్రి) :- అధ్యక్షా, గవర్నర్ గారు ఆంధ్రప్రదేశ్ ఉభయ సభలను ఉద్దేశించి ఈ నెల రెండవ తారీఖున చేసిన ప్రసంగానికి ఉభయ సభలు ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఉన్నది. గవర్నర్ గారు చేసిన ప్రసంగంలో చాలా విశదంగా భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ గడచిన నాలుగున్నర సంవత్సరాలలో ఒక చరిత్ర సృష్టించిన దిశగా ముందుకు పోగలిగింది అని చెప్పబడింది. అంతకు ముందున్న పది సంవత్సరాలలో భారత దేశంలో సగటు రాష్ట్రాలకంటే కూడా తక్కువ అభివృద్ధి రేటు ఉన్న రాష్ట్రం మనదైతే భారత దేశానికి సంబంధించిన సగటు అభివృద్ధి రేటు 5.9% ఉంటే మన రాష్ట్రంలో సగటు అభివృద్ధి రేటు ఆ రోజులలో 5.7% ఉండేది, 1994-2004వ సంవత్సరంలో జి.యస్.పి గ్రోత్ అంటారు. కాని గడచిన నాలుగు సంవత్సరాలకు సంబంధించిన ఫైనల్ ఫిగర్స్ కూడా వచ్చాయి. 2004-2008 వరకు లెక్క చూస్తే భారత దేశానికి సంబంధించిన సగటు పెరుగుదల రేటు అంతకు ముందున్న 5.9% ఇవ్వాళ 9% అయింది. మొత్తం మీద భారత దేశంలో అక్కడ కూడా బాగానే పెరిగింది. కాని భారతదేశంలో పెరిగిన పరిస్థితి కంటే మన రాష్ట్రం మరింత పెరిగింది. అంతకు ముందు పది సంవత్సరాలలో సగటు జాతీయ ఉత్పత్తి రేటుకంటే 0.2% తక్కువుంటే ఈ నాలుగు సంవత్సరాలలో 0.54% పెరిగింది. This growth is also uniform in nature. Especially agriculture growth was phenomenal. More than 7% growth was registered in agriculture, more than 10% growth in industrial services. అన్ని రంగాలలోనూ చాలా బాగా

పెరిగింది అధ్యక్షా. అందుకే రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు బాగా వచ్చాయి. ఆ వచ్చిన ఆదాయాలు కేవలం పెద్ద పెద్ద వర్గాల వారికే కాకుండా పేద వర్గాల వారికి సమాజంలో అట్టడుగున ఉన్నవారికి SC,ST,BC, Minority వర్గాల వారికి, పేదవాళ్లకు అందరికి కూడా చేరేటట్లు చూశాం . The growth has ultimately reached the people. రాష్ట్రానికి సంబంధించి ఇంత మంచి పెరుగుదల వూరికే సాధారణంగా రాలేదు. దీనికి కారణం కూడా కొన్ని policy decisions of the government. మేం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి కూడా Public expenditure ను బాగా పెంచేటట్లు ప్రయత్నం చేశాం. అందుకే ఇరిగేషన్ ప్రాజెక్టులపైన, హౌజింగ్‌పైన ప్రాధాన్యతను చూపించి వాటిపైన ఖర్చు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి రోజుకు ఈరోజుకు దాదాపు పది నుంచి ఇరవై రెట్లు ఎక్కువ చేయగలిగాం. ఆ విధంగా వీటి మీద క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా పెంచగలిగాం కాబట్టే దాని వల్ల రాష్ట్రంలో ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ బాగా వచ్చాయి. ఎప్పుడైనా అధ్యక్షా it is a well known economic policy that. పబ్లిక్ ఎక్స్‌పెండీచర్ గవర్నమెంటు బాగా పెట్టగలిగితే ప్రైవేట్ ఎక్స్‌పెండీచర్ కూడా దాన్ని చూసి దానికి అనుగుణంగా వస్తుందని చెప్పారు. కాబట్టి Public and Private expenditure జరిగాయి. వాటి వల్ల ట్యాక్సు రిటర్న్స్ పెరిగాయి. ట్యాక్సుకు సంబంధించిన ఆదాయాలు బాగా పెరిగాయి. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు పెరిగాయి కాబట్టే ఒకవైపేమో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అది కూడా ప్రధానంగా ఇరిగేషన్‌పైన మరియు హౌజింగ్ పైన బాగా ఎక్కువ పెట్టాం, then roads and other infrastructure needs పైన ఎక్స్‌పెండీచర్ పెట్టగలిగాం. అది కాకుండా వెల్‌ఫేర్‌లో హౌజింగ్ అనండి, పెన్షన్స్ అనండి, తెల్ల రేషన్ కార్డ్స్ అనండి, ఆ రేషన్ కార్డులపైన కిలో రెండు రూపాయల బియ్యం అనండి, ముప్పై రూపాయల కందిపప్పు, ముప్పై అయిదు రూపాయల వంటనూనె, స్టూడెంట్సుకు సంబంధించిన స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంటులు, హాస్టళ్లలో మెస్ చార్జీల పెంపు, స్కాలర్‌షిప్పుల పెంపు ఇవన్నీ కూడా మేం చేయగలిగాం. ఇక ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఏర్పాటు చేసుకున్న EBC స్కాలర్‌షిప్పులు, ఇవి కూడా వచ్చే సంవత్సరం నుంచి సాచిరేషన్ చేయబోతున్నాం. ఎంత మందికి అవసరం ఉంటే అంత మందికి SC,ST, BC, Minority వర్గాలకు సంబంధించి ఎన్ని అప్లికేషన్స్ వస్తే అంత మందికి ఫీజు రీయింబర్స్‌మెంటు ఏ విధంగా ఇస్తున్నామో, అదే విధంగా ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో అయితే రూ.ముప్పై వేలు, ప్రైవేటు మెడికల్ కాలేజీలో అయితే రూ.యాభై అయిదు వేలు, SCలకు అయితే రూ.రెండు లక్షలు ఫీజు రీయింబర్స్‌మెంటు ఏ విధంగా ఇస్తున్నామో అదే విధంగా EBCలకు కూడా ఇచ్చే ఏర్పాటు చేయబోతున్నాం. ఉద్యోగ అవకాశాలు బాగా పెంపొందింపచేశాం, జాబ్ మేళాలను ఏర్పాటు చేయగలిగాం, ప్రభుత్వ ఉద్యోగాలు పూర్తిగా ఫిలప్ చేసే ఏర్పాటు చేస్తున్నాం. ఒకేసారి యాభై రెండు వేల మంది టీచర్లు, ముప్పై ఏడు వేల మంది పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కడెక్కడైతే ఖాళీగా ఉన్నాయో అన్నీ ఫిలప్ చేస్తున్నాం. SC, ST బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ ప్రతి ఆరు మాసాలకు ఒకసారి వెరిఫై చేసి, భూతద్దం వేసి చూసి ఎక్కడెక్కడైతే ఈ బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉన్నాయో అవన్నీ ఫిలప్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. హెల్త్‌కు సంబంధించి ఆరోగ్యశ్రీ కార్యక్రమం రెండు లక్షల రూపాయల వరకు ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచితంగా ఎక్కడా లేని విధంగా ట్రీట్‌మెంటు ఇస్తున్నాం. 108, 104 లాంటి ప్రోగ్రామ్స్ Health Emergency Management Services. ప్రతి చోట కూడా మేం చేసిన పనుల వల్ల ఇవాళ రైతులు బాగున్నారు, రైతు కూలీలు బాగున్నారు. రైతాంగానికి సంబంధించి ఋణాలు మాఫీ చేయించే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేసింది. అరవై మూడు లక్షల మంది రైతులకు బకాయిలు పడ్డ వారికి వాళ్లు మాఫీ చేస్తే మరో ముప్పై ఏడు లక్షలకు పైగా రైతాంగానికి వాళ్లు ఇంతకు ముందు బకాయిలు కట్టిన వాళ్లకు కూడా ఎంతో కొంత ఇన్‌సెంటివ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రూ.అయిదు వేలు ఇవ్వడం, కనీస మద్దతు ధరలు బాగా పెంచడం జరిగింది. కొత్తగా మేం కట్టిన ప్రాజెక్టుల వల్ల దాదాపు ఇరవై లక్షల ఎకరాలకు పైగా నీళ్లు ఇవ్వగలగడం వల్ల అగ్రికల్చర్ ప్రొడక్షన్ బాగా

పెరిగింది. ఇవ్వాళ రైతాంగం సురక్షితంగా ఉన్నారు. రైతు కూలీలకు NREG ప్రోగ్రాం వల్ల జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేయగలిగాం. వాళ్లను అన్ని విధాలుగా ఆదుకోగలిగాం. ఇవ్వాళ రైతు కూలీలు ఏ ఒక్క చోట కూడా వలసలు పోవలసిన పరిస్థితి లేదు అని అనిపించగలిగాం.

డ్వాక్రా మహిళలకు సంబంధించి 3% వడ్డీతో వారికి ఈ సంవత్సరం రూ.11,500 కోట్లు ఋణాలు ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నాం. మరో సంవత్సరం, రెండు సంవత్సరాలలో ఒక కోటి ఇరవై అయిదు లక్షల మంది డ్వాక్రా మహిళలందరు కూడా లక్షాధికారులయ్యే కార్యక్రమం జరుగుతుంది. డ్వాక్రా మహిళలకు మళ్లా కొత్త కార్యక్రమం అభయహస్తం మొదలు పెట్టాం. అభయహస్తం అనే కార్యక్రమంలో వాళ్లకు పెన్షన్ ప్లస్ ఇన్సూరెన్సు గ్రావిటీ సంవత్సరానికి రూ.305 కోట్లు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ప్రొవైడ్ చేశాం. వాళ్లలో అరవై సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి డ్వాక్రా మహిళ కూడా ఒక ఆత్మ స్థైర్యంతో, ధైర్యంతో ముసలితనాన్ని ఏ విధమైన భయం లేకుండా గడపడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. భారత దేశంలో తప్ప ఏ ఒక్క ఇతర రాష్ట్రంలో కూడా జరగనటువంటి కార్యక్రమం జరుగుతుంటే అటువంటి అభయహస్తాన్ని కూడా భస్మాసుర హస్తం అనేవాళ్లు ఉన్నారు. ఆ భస్మాసుర హస్తం అనేది ఎవరిది అని ఒకసారి వాళ్లు ఆలోచన చేసుకుంటే బాగుంటుంది. తొమ్మిది సంవత్సరాలు వాళ్లు అధికారంలో ఉండగా రైతులు ఎట్లా ఉన్నారు? తొమ్మిది సంవత్సరాలలో ఏడు సంవత్సరాలు కరువులు వచ్చిన పరిస్థితి ఏమిటి? ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? డ్వాక్రా మహిళలకు ఋణాలు ఎక్కడైనా ఇప్పించగలిగారా? రైతు కూలీల వలసలు ఆపగలిగారా? పెన్షన్లు మూడు మాసాలకు, ఆరు మాసాలకు ఇచ్చింది ఎంత మందికి? ప్రతి గ్రామంలోనూ వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. కొత్త పెన్షన్ రావాలంటే ఎవరైనా చనిపోవాలి. ఇటువంటి పరిస్థితులలో సమయం ఎక్కువ లేదు కాబట్టి I am not able to tell in detail.

మ. 1.30 .

అటువంటి పరిస్థితుల్లో ఒక్క విషయాన్ని దయచేసి గమనించండి. మమ్మల్ని విమర్శించేటప్పుడు గతంలో వారి పరిస్థితి ఏమిటి? అని తెలుసుకుని, వాటిని కనుక్కుని, చూసి, విమర్శిస్తే బాగుంటుంది.

ఇవాళ, నాలుగేళ్ల తొమ్మిది మాసాలైంది మేము అధికారంలోకి వచ్చి. మరో రెండు మాసాల్లో ఎన్నికలకు సన్నద్ధమౌతున్నాం. ఎంత ధైర్యంగా, కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ప్రజల ముందుకు వెళ్లుతున్నారంటే, సంక్షేమంలో గానీ, అభివృద్ధి విషయంలో గానీ ఐదేళ్ల కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో మరెవ్వరూ సాటి లేరు, రారు అనేటటువంటి ధైర్యంతో వారు ప్రజల ముందుకు పోతున్నారు. (సభలో చప్పట్లు). అందరూ కూడ ఒప్పుకోవాల్సింది ఏమిటంటే, యాంటి ఇన్‌కంబెన్సీ ఎన్నికలకు ముందు ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద కించిత్ కూడా లేదనేది ఈవెన్ ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వాళ్లు కూడా ఒప్పుకోవాల్సిన అవసరం వుంది. ఒప్పుకుంటున్నారు కూడా. (సభలో చప్పట్లు).

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మేము ఒప్పుకోం.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: బయటికి అనలేరులేండి. I agree. కారణమేమిటంటే, కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, 2004వ సంవత్సరానికి సంబంధించిన ఎన్నికలకంటే ముందు చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలుపరిచాం. ఆ రోజు చేయని వాగ్దానం ఏదైనా వున్న, మా దృష్టికి వచ్చి, ఇది ప్రజలకు అవసరం అనుకుంటే, అది కూడా అమలుపరిచాం. ఉదాహరణకు మీరు ప్రవేశపెట్టి, అమలు చేయకుండా రద్దు చేసిన

రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్నే తీసుకోండి. యన్.టి.రామారావు గారిని ఏ విధంగానైతే 1994వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు వెన్నుపోటు పొడిచారో, అదే విధంగా తరువాత సంవత్సరంలో ఆ పథకానికి వెన్నుపోటు పొడిచింది ఆయనే, చంద్రబాబు నాయుడు గారే కదా. ఓ.కే. మీరనుకున్నటుగానే యన్.టి. రామారావు గారిని చంద్రబాబు నాయుడుగారు వెన్నుపోటు పొడవలేదనుకుందాం, మీ దృష్టిలో పొడిచారనేది ఏమైనా ఇబ్బందిగా వుంటే దానికి నేనేమి చేయలేను. రాష్ట్ర ప్రజలందరు కూడా వెన్నుపోటుపొడవలేదనుకుంటే, నాకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదు.

అధ్యక్షా, ఇవాళ ఇన్ని రకాలుగా ప్రజల విశ్వాసాన్ని పొందిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి, అధికారంలోకి రావాలని ప్రతిపక్ష పార్టీలన్నీ చాలా గట్టిగా ప్రయత్నం చేస్తున్నాయి. ఏమైనా గానీ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి. గద్దె దింపాలంటే మా అంతకు మాకుగా ఏ ఒక్క పార్టీకి చేత కావడం లేదు, కాంగ్రేస్ పార్టీని గద్దె దింపడానికి. దరిదాపుల్లోకి కూడా రావడానికి అవకాశం లేదు. కనీసం దక్కరకు రావడానికైనా, పోరాటం చేయడానికైనా అర్హత సంపాదించాలంటే, మహాకూటమి ఏర్పాటు అయితే వస్తుందని చెప్పి వారు అనుకుంటున్నారు. ఆ మహాకూటమి ఏర్పాటు విషయంలోనైతే పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా ప్రక్కన పెట్టేశారు. కేవలం, ఎప్పుడు, దేనికి ఏ విధంగా అవకాశాలు వున్నాయో, అటువంటి అవకాశాలను వినియోగించుకోవాలనేటటువంటి విధంగా ఒకే ఒక్క కారణంతోటి వాళ్లు అవకాశ వాదులుగా తయారైపోయారు. దయచేసి ఆలోచన చేయండి మీరు, ఈ అవకాశ వాద మహాకూటమి కనీసం ఒక కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌ను ఇవ్వగల్గుతారా? ఓ వైపేమో కేంద్రంలో మాది థర్డ్ ఫ్రంట్ అంటారు. కేంద్రంలో నాన్ బి.జె.పి., నాన్ కాంగ్రేస్‌కు సంబంధించి వీళ్లు సపోర్ట్ చేస్తారట. ఆ నాన్ బి.జె.పి., నాన్ కాంగ్రేస్ అంటూ ఒకవేళ అధికారంలోకి రావడమంటూ కేంద్రంలో జరిగితే, అందులో ప్రధానమైన పాత్ర వహించేదెవరంటే సి.పి.యం. ఆ సి.పి.యం. పార్టీ నేమో నిర్ద్వందంగా చెబుతోంది, we are for integrated State of Andhra Pradesh అని. మరి ఆ పార్టీ ప్రధాన పాత్ర, ప్రధాన భూమిక వహించే కూటమిలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ చేరి, మా ఎజెండా ఓన్లీ తెలంగాణే అని అంటే, నమ్మడానికి ప్రజలు ఏమైనా చెవిలో పువ్వులు పెట్టుకున్నారా? ఎవరిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు మీరు? మీకల్లా తెలంగాణ అవసరం లేదు, మీకు ఒక సిద్ధాంతం అవసరం లేదు, మీకు కావల్సింది అంతా ఒక్కటే, ఏమిటంటే, ఏదో ఒక విధంగా కాంగ్రేస్ పార్టీని గద్దెదింపడం, పవర్‌లోకి రావడం. పవర్ లోకి రావడమనేది తప్ప మరొకటి లేదు వీరికున్నటువంటి ఆలోచన. అసలు ఆ పార్టీలకు భావ సారూప్యత ఎక్కడుంది? టి.ఆర్.యస్. పార్టేమో పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకమని అంటున్నది. పోలవరం ప్రాజెక్టు నిర్మించకూడదని కోర్టు చుట్టూ తిరుగుతున్నది, ప్రతి చోట దానికి వ్యతిరేకం చేస్తోంది. అలాగే సి.పి.యం. పార్టీ కూడా పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకమే. ఇక చంద్రబాబు నాయుడు గారైతే, అసలు ఈ ప్రాజెక్టులే రాష్ట్రానికి గుదిబండలు అని అంటారు. కానీ సి.పి.ఐ. పార్టీ నేమో, ప్రాజెక్టులు అన్నింటిని నిర్మించాలని అంటుంది. చంద్రబాబు నాయుడు గారేమో, మహాకూటమి అధికారంలోకి వస్తే నిర్మించిన, నిర్మించబోతున్న ప్రాజెక్టుల నిర్మాణంపై పున: సమీక్ష చేస్తారంట. అంటే వీళ్లు అధికారంలోకి వస్తే, రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతి పూర్తిగా కుంటుపడుతుంది. పోలవరం కట్టడం అనుమానమౌతుంది. పులిచింతల ప్రాజెక్టు కట్టడం అనుమానమౌతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్. పున:సమీక్షిస్తామని అనలేదు మేము.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అనలేదా, నో, I stand to correction, but, నేను డెఫెనెట్‌గా, ఈ మధ్యనే గత ఐదారు రోజుల క్రితం పేపర్లో చూసిన విషయాన్ని మాత్రమే మాట్లాడుతున్నాను. ప్రాజెక్టులు గుదిబండలవుతాయి, ఈ ప్రాజెక్టులకు సంబంధించి పున:సమీక్ష చేస్తానని చెప్పిన చంద్రబాబునాయుడు గారి స్టేట్‌మెంట్‌ను చూసే నేను మాట్లాడుతున్నాను. అవునండి, ఇవాళ ఏ ఒక్క విషయంలో భావ సారుప్యత లేని వీళ్ల మహాకూటమి అంటే ప్రజలు నమ్ముతారా?

అధ్యక్షా, కనీసం శాసన మండలిలోనైనా వీళ్లకు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లో, మిగితా ప్రతిపక్ష పార్టీకి చెందిన వాళ్లో...

(అంతరాయం)

శ్రీ పోగాకు యాదగిరి (అసెంబ్లీ) : తెలంగాణ ఇస్తామని మీరన్నారు, ఆ విషయం ఏమైంది?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అట్లా కాదు. ఆ సబ్జక్టు వచ్చినప్పుడు దాని గురించి మాట్లాడతాను. నాకేమి అభ్యంతరం లేదు. అందులో ఏమి మాట్లాడవలెనో నాకు తెలుసు. తెలంగాణ ఇస్తామని చెప్పినామో, ఇప్పుడిస్తామని చెప్పినామో, ఎట్లా ఇస్తామని చెప్పినామో అనేటటువంటి వివరాలన్నింటిని మాట్లాడగలను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఐదేళ్ల క్రితం మీ పార్టీ ఏ అలయెన్స్‌తో ఎన్నికలకు వెళ్లింది? ఈ భావసారుప్యత లేనటువంటి వ్యక్తులు, పార్టీలతో కలిసే మీరు ఆరోజున పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీని ఓడించి ఎన్నికల్లో గెలిసారు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: దయచేసి గుర్తుపెట్టుకోండి. ఆరోజు పోలవరానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గాని, సి.పి.యం. పార్టీ గానీ మాట్లాడలేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ఇప్పుడు కూడా పోలవరానికి వ్యతిరేకం కాదు సార్, పోలవరానికి సంబంధించిన డిజైన్‌లో మార్పు చేయమని మాత్రమే మేము కోరుతున్నాం.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఎట్లా మారుస్తామండి? ముప్పై సంవత్సరాల క్రితం సి.డబ్ల్యూ.సి. వారు చేసినటువంటి పోలవరం ప్రాజెక్టు డిజైన్లను ఎట్లా మారుస్తారు? నో, అట్లా కాదు, పోలవరం ప్రాజెక్టు వద్దు అక్కడ కాజ్ వే కట్టమని అంటారు. లేకుంటే అక్కడ చెక్ డ్యాం కట్టమంటారు.

(అంతరాయం)

వాళ్లకు అక్కడ పోలవరం వద్దు, చెక్ డ్యాం కడితే చాలు. ఏమైనా అర్థం వుందా? మాకేమో చెక్ డ్యాంలు వద్దు, ప్రాజెక్టులు కావాలి. ఇవాళ ఇటువంటి వాళ్లను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. కనీసం, I should congratulate and really appreciate the opposition parties in Council. వీళ్లు కనీసం ప్రభుత్వానికి సంబంధించి, గవర్నరు గారి ప్రసంగం, బడ్జెట్ పైన జరిగే చర్చల్లోనైనా పాల్గొంటున్నారు. కానీ అక్కడైతే, ప్రతిపక్షపార్టీలు, మహాకూటమికి సంబంధించిన నాలుగు పక్షాలు ఒక్కరు

కాకపోతే కనీసం ఒక్కరైనా ఒక్క మాటైనా, గవర్నరు ప్రసంగాన్ని గురించి గానీ, బడ్జెట్ ప్రసంగాన్ని గురించి గానీ మాట్లాడలేదు. మీరు ఎట్లైనా పెద్దోళ్లు కాబట్టి చర్చల్లో పాల్గొంటున్నారు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, ఇవాళ ప్రతిపక్షాలకు మాపైనా ఆరోపణలు చేయడానికి గానీ, మాట్లాడడానికి గానీ ఏ కొంచెం కూడా పెద్దగా అవకాశాలు కనబడకపోతే, పోనీ ఏదో ఒక విధంగా ఇష్యును సృష్టించి కాంగ్రేసు పార్టీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని చెప్పి ప్రజలకు చూపించడానికి ప్రయత్నం చే స్తున్నాయి. నేను మనవి చేసేదేమిటంటే ట్రాన్స్‌పెరెన్సీ అనేది కాంగ్రేస్ పార్టీ యొక్క మూలాధారం. ...

మ. 1.40

ప్రాజెక్టుల్లో కరప్షన్, కరప్షన్ అని రకరకాలుగా అన్నారు కదా, 41 ఇండివిడ్యువల్ ప్రాజెక్ట్స్‌లో మిమ్మల్ని అందరినీ తీసుకువెళ్ళి మీడియా ముందు చర్చలు పెట్టి, ఎక్కడైనా కూడా ఎంత అవినీతి జరిగిందో ఋజువు చేయమని అన్నాం.

(అంతరాయం)

కాగ్‌కి సంబంధించిన రిపోర్టు ఏదైనా దానికి సంబంధించిన అప్లైడ్ అథారిటీస్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎవరినైనా తప్పులు పడితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ దీనిలో తప్పు లేదు, కాగ్ రిపోర్టే తప్పు అంటే, ఆ రిపోర్టు తప్పు అవుతుంది. Whatever has to happen has to happen as per the constitution. చట్టం ప్రకారం, పద్ధతి ప్రకారం అన్నీ జరుగుతాయి. Lokayukta is another constitutional authority. What they have to do, I cannot interfere into that. ఇంతకు ముందు రైట్ టు ఇన్ఫర్‌మేషన్ చట్టం తీసుకురావాలన్న ఆలోచన ఏ ఒక్క ప్రభుత్వానికైనా వచ్చిందా? ఈరోజు కేంద్రంలో యూ.పి.ఏ. ప్రభుత్వం రైట్ టు ఇన్ఫర్‌మేషన్ చట్టం అమలులోకి తీసుకువచ్చింది. ఆ చట్టం ఆంధ్రప్రదేశ్‌లో చాలా బాగా అమలవుతున్నది. ఎవ్వరికి ఏ విధమైన ప్రాజెక్ట్‌లో, ఏ విధమైన వర్క్‌లో గానీ, అవినీతి జరిగిందనుకుంటే, ఎటువంటి ఫైలు అయినా మీరు రూ. 10 ఫీజు కడితే, వెంటనే ఫైలు రావడానికి అవకాశం వస్తుంది. తెలుగుదేశం పార్టీ వారు మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల్లో రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ క్రింద చాలా విషయాలు అడిగారు. కట్టలు కట్టలు ఫైళ్లు అన్నీ తెప్పించుకున్నారు. ఒక్కటి కూడా ఇర్రెగ్యులారిటీ కనపడలేదు. ఇదంతా రెండు సంవత్సరాల క్రితం జరిగింది. గడచిన రెండు సంవత్సరాలలో ఇన్ఫర్మేషన్ చట్టం ప్రకారం ఇన్ఫర్మేషన్ అడగడం కూడా మానివేశారు. ఇవాళ ఊరికే మాట్లాడతారు మాకు ఆ ఫైల్ పెట్టండి, ఈ ఫైల్ పెట్టండని. ఏ ఫైలు పెట్టవలసిన పని లేదు. దానికి చట్టం ఉంది. ఫైలు కావాలంటే మెంబరే కావల్సిన పని లేదు. Anyone can ask for any file. అటువంటి చట్టాలను తీసుకువచ్చి, అత్యంత పారదర్శకంగా ఉన్న ప్రభుత్వాన్ని మీరు తప్పులు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. మీరు గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి. జాతీయ ఉపాధి హామీ పథకం ఎలా జరుగుతున్నది? మీరు అధికారంలో ఉన్నప్పుడు పనికి ఆహార పథకం ఎలా జరిగింది?

(అంతరాయం)

మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ పడితే అక్కడ దోపిడీ, ఏ మిల్లులో అయినా వరి ధాన్యం బియ్యం అవుతుంది. పాలకొల్లు పోలీస్ స్టేషన్లో బియ్యం వరి ధాన్యం అవుతుంది. ఎవరూ చెప్పాల్సిన పని లేదు. ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు తరలిపోయినాయి. పారదర్శకత గురించి మీ దగ్గర నేర్చుకోవలసిన పని లేదు. ప్రతి విషయంలోనూ అత్యంత పారదర్శకంగా వ్యవహారం చేస్తున్నాం. ఏ ఒక్క చోట, ఏ కొంచెం పొరపాట్లు జరగకుండా, మంచి పరిపాలన ఇవ్వగలిగాం కాబట్టి, ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం, మూడో వైపు పారదర్శకత, నాలుగోవైపు శాంతిభద్రతల పరిరక్షణ. నాలుగైదు సంవత్సరాల వరకు నక్సలైట్ల ప్రభావిత గ్రామాలలోకి ఎంతమంది వెళ్ళే వారు. ఆఖరికి ఆ రోజు ఉన్న ముఖ్యమంత్రికే రక్షణ లేక పోయింది. ఆరోజు మామూలు సాధారణ ప్రజలు కూడా చాలా ఇబ్బంది పడేవారు. నక్సలైట్లు కూడా ప్రజలను మాకు బియ్యం ఇవ్వండి, అన్నం పెట్టండి అని భయపెట్టేవారు. ప్రజలు నక్సలైట్లకి అన్నం పెట్టారు కాబట్టి పోలీసులు వారి మీద కేసులు, వాళ్ళని హెరాస్ చేయడం జరిగేది. ఆరోజున సామాన్య ప్రజలు కూడా చాలా ఇబ్బంది పడేవారు. ఈ రోజు ఆ సమస్య ఉందా? సాంపుల్‌గా అయినా ఒక్క చోట చూపించండి.

(అంతరాయం)

అధ్యక్షా, సాధారణంగా ఆలోచన చెయ్యండి. 8 1/2 కోట్ల ఆంధ్రులకు సంబంధించిన సమస్య ఎక్కడైనా వస్తుంది. నల్గొండలో ఇన్సిడెంట్ జరిగినప్పుడు ఐ కుడ్ అపాలగైజ్. పోలీసులు అతిగా వ్యవహరించారని, మరికొంచెం జాగ్రత్తగా వ్యవహరించవలసిందని నేను చెప్పాను. ఎక్కడన్నా ఒక స్ట్రే ఇన్సిడెంట్ జరిగి ఉండవచ్చు. శాంతిభద్రతల పరిరక్షణలో, నక్సల్స్ సమస్య విషయంలో లేదా రాయలసీమ ప్రాంతాలలో, పలనాడు ప్రాంతాలలో సమస్య ఏదైనా కానివ్వండి, ఇంతకు ముందు కంటే పరిస్థితులు చాలా బాగా ఉన్నాయని అనిపించుకోగలిగాం. ఇన్ని రకాలుగా, ఇంత బాగా ఉన్నాం కాబట్టే ఈరోజు ఎన్నికల ముందు ఇంత ధైర్యంగా ప్రజలలోకి వెళ్ళగలుగుతున్నాం. అటువంటి సమయంలో వచ్చిన గవర్నరు గారి ప్రసంగాన్ని హౌస్‌లో హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఏకగ్రీవమైన తీర్మానం చేయవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. ఈరోజు హౌస్ అంటే శాసన సభలో 294 మంది సభ్యులలో ఎలక్షన్లు జరుగుతాయి కాబట్టి కొంతమంది సభ్యులు తగ్గిపోవచ్చు, కొంతమంది మళ్ళీ వస్తారు, కొంతమంది క్రొత్త వాళ్ళు వస్తారు. చాలా వరకు ఇలాగే కంటిన్యూ అవుతుంది కాబట్టి, మే మాసంలోనో ఎప్పుడో మళ్ళీ ఇక్కడ జరిగే గవర్నరుగారి అడ్రసుకు మనందరం పాల్గొని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా తీసుకువెళ్ళాలని, వచ్చే ఎన్నికలలో ఇప్పుడు ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కన్నా మరింత ఎక్కువ అభివృద్ధి జరగాలని, ఈ సంక్షేమం కంటే మరింత సంక్షేమం, మరింత మెరుగైన శాంతి భద్రతలు, మరింత పారదర్శకమైన ప్రభుత్వం రావాలని, అన్ని వర్గాలకు, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ వర్గాలకే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన ప్రతి వారికి మేలు జరగాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దేదీప్యమానంగా వెలగాని, ఈ రోజు గవర్నర్ గారి అడ్రస్‌ను మీరందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించాలని, ధన్యవాదాలు తెలియజేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

(సభలో సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, బి.సి.లకు ఫీజు రీ-అంబర్స్‌మెంట్ ప్రాబ్లం అయింది. కాలేజీలలో ఇబ్బంది పడేటటువంటి పరిస్థితి ఏర్పడింది. ఈ ఫైనాన్షియల్ సంవత్సరంలో అయినా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి.లకు రీ-అంబర్స్‌మెంట్ ఆఫ్టర్ వెకేషన్స్ అవుతున్నాయి. అది కాకుండా సేం

ఎకడమిక్ ఇయర్‌లో, సేం ఫైనాన్షియల్ ఇయర్‌లో జరిగితే ఉపయోగకరంగా ఉంటుంది. రెండవ విషయం – ట్రాన్స్‌పరెన్సీ అన్నారు గ్రామైక్య సంఘాలు పెట్టారు, కానీ వీటిలో సక్రమంగా జరగడం లేదు. గతంలో హౌసింగ్ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని చెక్స్ ద్వారా ఇష్యూ చేసేవారు. ఇప్పుడు చెక్స్ కాకుండా కాష్ తీసుకు వచ్చి పంచుతున్నారు. పంచేటప్పుడు చాలా మిస్ యూజు అయి కరెక్టుగా ఎవరికీ వెళ్ళడం లేదు. చెక్స్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. అదే విధంగా పావలా వడ్డీకి ఏ సంఘమైతే ఉందో డ్వాక్రా సంఘం కానీ, మరేదైనా వాటికి చెక్స్ సిస్టం పెట్టవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :- ఫీజు రీ-ఎంబర్స్‌మెంట్ గురించి మా దగ్గర ఏమీ ప్రాబ్లం లేదు. గవర్నమెంట్ నుంచి ఫండ్స్ రిలీజు చేశాం ఆ డిపార్ట్‌మెంటుకు. ఆన్ లైన్ మానిటరింగ్‌లో చిన్న చిన్న సమస్యలున్నాయి. The Government has already released money to the department. They are trying to sort it out.

మ.1.50

రెన్యువల్సు అన్నీ అయిపోయాయి. కొత్త వాళ్లకు ఇచ్చే విషయంలో అడ్మినిస్ట్రేటివ్ ప్రాబ్లెమ్సు ఉన్నాయి. అవి కూడా సార్టవుట్ చేసే ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ సిద్ధాంతాల ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. నిన్న కూడా నేను ఈ విషయాన్ని చెప్పాను. సిద్ధాంతాలను పక్కన పెట్టి అవకాశ వాదంగా వ్యవహరిస్తున్నారని చెప్పడం తప్పని నేను భావిస్తున్నాను. ఇది రాష్ట్రం కోసం నిర్ణ యించిన ఎత్తుగడలు కావు. అఖిల భారత స్థాయిలో బీజేపీ, కాంగ్రెసు విధానాలకు వ్యతిరేకంగా మూడవ ప్రత్యా మ్నాయం ఏర్పాటు చేయాలని మా పార్టీ భావించింది. ఆ నిర్ణయంలో భాగంగానే ఈ రాష్ట్రంలో కూడా ప్రయత్నం చేస్తున్నాము. దీనిని మహా కూటమి అన్నారు. మా పార్టీ ఎప్పుడూ దీనికి మహా కూటమి అని పేరు పెట్టలేదు. ఎన్నికల కూటమి అన్నది వాస్తవం. అయితే ప్రత్యేకంగా ఈ రాష్ట్రప్రభుత్వాన్ని దించాలనే కక్షతో అవ కాశ వాదంగా తీసుకున్న నిర్ణయం కాదు. అఖిల భారత స్థాయిలో తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ రాష్ట్రంలో మా ఎత్తుగడలని మేము ఉపయోగించుకుంటున్నాం. నిరంతరం కూటమి, అవకాశం వాదం అనే దాడి తప్ప, గవర్నరు ప్రసంగం మీద గాని, బడ్జెటు ప్రసంగం మీద గాని మాట్లాడిన కాంగ్రెసు పెద్దలెవరూ అసలు గవ ర్నరు ప్రసంగం గురించిన అంశమే మాట్లాడలేదు. మొత్తం చర్చ అంతా మాయాకూటమి, మహా కూటమి అనే. మేము అడుగుతున్నాం, ఒక పద్ధతి ప్రకారం గవర్నరు గారి ప్రసంగం మీద మా అభిప్రాయాలు తెలియజేస్తే ప్రభుత్వానికి ఏమైనా సూచనలు చేస్తే వాటిని సవరించుకుంటే మంచిది. కాని విధానపరంగా, పద్ధతి ప్రకారంగా పోతున్న ఒక పార్టీ మీద అనవసరంగా మాట్లాడుతున్నారు.

అసలు విధానాల గురించి అయితే ఒక డిబేట్ పెడితే చర్చించుకోవచ్చు. 2004 లో ఎన్నికల ముందు అటు కేంద్రంలో గాని, ఇటు రాష్ట్రంలో గాని ఏ అవకాశం కోసం కలిసి పని చేశాం? ఆ రోజు కామన్ మినిమం ప్రోగ్రామ్ రూపొందించుకున్నాం . అది ఒక పద్ధతి ప్రకారం అమలు జరిగిందా? అలా అమలు జరగకపోవడానికి కారణాలేమిటి? ఆనాడు తెలుగుదేశానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, బీజేపి తెలుగుదేశాన్ని బలపరచిన సంద ర్భంలో అందరం కలిసి పని చేశాం. కాని ఒక్కొక్కరూ వెనక్కి పోయారు. టిఆర్ఎస్ ఎందుకు పోయింది? నక్స లైట్సు ఎందుకు పోయారు? సిపిఐ, సిపిఎం ఎందుకు పోయారు? అవేమీ మీరు ఆత్మ విమర్శ చేసుకోరా? మీ

వైపు నుంచి కూడా ఆత్మ విమర్శ చేసుకోవాలని నా విజ్ఞప్తి. అది చేసుకోకుండా మమ్మల్ని విమర్శించే హక్కు మీకు లేదు. ఎందుకు ఆ పక్షాల నుంచి దూరం అయ్యాము, కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఈ పక్షాలకు దూరం కావడానికి మన విధానాలలో లోపం ఉందా లేదా అని ఆత్మ విమర్శ చేసుకోండి.

పోలవరం విషయంలో కూడా గౌరవనీయ ముఖ్యమంత్రి స్థాయి కలిగిన వారు అభూత కల్పనలతో, అభాండాలు వేయడం న్యాయం కాదు. మా పార్టీ సీరియస్‌గా చెప్పింది, పోలవరంకు గాని, ఏ ఇతర ప్రాజెక్టుకు గాని మేము వ్యతిరేకం కాదు. ఎన్నోసార్లు నేను ఈ సభలో చెప్పాను. ప్రాధాన్యతాక్రమంలో చేపట్టండి, సమగ్రాభివృద్ధి కోసం చేపట్టండి, రాజకీయాల కోసం కాదు, అని మంచి సూచనలు చేస్తే కూడా మీరు పట్టించుకోకపోతే మేము చేయగలిగిందేమీ లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : సీతారాములు గారంటే నాకు గౌరవం వుంది. కాని నేను అనేది, వాళ్లది మహా కూటమి అని చంద్రబాబు నాయుడు గారంటారు, కాదు ఎన్నికల కూటమి అని సీతారాములు గారంటారు. అది మహా కూటమా ఎన్నికల కూటమా వాళ్లే తేల్చుకోవాలి. కాని ఒకటి గమనించండి. సిద్ధాంతాలను పక్కన బెట్టి, సిద్ధాంతులను నమ్ముకున్న పరిస్థితి మీ ఎన్నికల కూటమిలో వుందా లేదా? సిద్ధాంతాలను పక్కన బెట్టి, సిద్ధాంతులను నమ్ముకున్న పరిస్థితి మీ ఎన్నికల కూటమిలో కొన్ని పార్టీలకైనా వుందా లేదా? సిద్ధాంతాలను పక్కన బెట్టి, సిద్ధాంతులను నమ్ముకున్నారు వాళ్లు. కాంగ్రెసును ఓడించడం ఒకటే మీకు కావలసింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధికార పార్టీ యొక్క అక్రమాలను నిరోధించడం కోసమే. మీ ప్రభుత్వాన్ని సపోర్టు చేసిన అన్ని పార్టీలూ మిమ్మల్ని ఇపుడు వ్యతిరేకిస్తున్నాయి. దేనికోసమో మీరు ఆలోచించుకోవాలి. ఈవేళ అన్ని పార్టీలూ కలిసి ఈ ప్రభుత్వాన్ని దించాలని ఎందుకు అనుకుంటున్నాయో కూడా మీరు ఆలోచించుకోవాలి. దేనికి భయపడుతున్నారు? మహాకూటమి అంటే భయపడే పరిస్థితి ఎందుకు? మేము సిద్ధాంతులను నమ్మడం లేదు. మాకు సిద్ధాంతాలున్నాయి. మీరు ప్రజలను వదిలేసి, దేవుడి పాలన అని అన్నీ దేవుడి మీదకు వదిలేస్తున్నారు. మేము ప్రజలను విశ్వసిస్తున్నాము. మీరు ఏ స్కీము లైతే అమలు చేస్తున్నారో వాటన్నిటిలో అక్రమాలు జరిగాయి. మీరు పెట్టిన ఇందిరమ్మ స్కీముతోనే మీ ప్రభుత్వం మునిగిపోక తప్పదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, నా కొకటి అర్థమైంది. మీరు చెప్పింది, ఎన్నికల తర్వాత ఏ కూటమిలో ఎవరుంటారో అర్థం కాదు అని. అంతే కదా.

There are no amendments to the Motion of Thanks to Governor's Address.

Now the question is:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this 7th session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Council on 02.02.2009".

(PAUSE)

The motion was addopted and the Resolution was passed.

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 P.M. today ie.,Wednesday, the 11th day of February, 2009.

(The House then adjourned at 1-57 P.M. to meet again at 4.30. P.M. on Wednesday, the 11th of February, 2009.).

సా. 4.30

( The House reassembled at 4.30 pm Mr. Chairman in the Chair)

ప్రభుత్వ బిల్లులు

(i) 2009 ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల సహ వాటా చెల్లింపు ఫించను బిల్లు

(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI G. CHINNA REDDY (MINISTER FOR RURAL DEVELOPMENT) : Sir, I beg to move --

" That the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension Bill, 2009 be taken into consideration."

MR. CHAIRMAN : Motion moved.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఇది ఒక చారిత్రాత్మకమైన బిల్లు. రాష్ట్రంలో 95 లక్షల మంది పేద, నిరుపేద మహిళలు, స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. మరో 25 లక్షల పేద, నిరుపేద మహిళలు పట్టణాల్లో స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 25లక్షల మహిళా సభ్యురాండ్లు ఉన్నారు. 1982వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, 'డ్వాక్రా' పేరుతో ఈ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది. పి.వి. నర్సింహారావు గారు ప్రధాన మంత్రి అయిన తరువాత, ఈ డ్వాక్రా సంఘాలకు స్వయం సహాయక సంఘాల పేరు పెట్టి, మహిళలు ఒక్క రూపాయి ఆదా చేస్తే, మరో రూపాయి దానికి జోడించడం జరిగింది. వారిలో ఈ పొదుపు అలవాటు బాగా కల్పించడానికి ప్రయత్నం చేశారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, వారు ఐదువేల కోట్ల రూపాయలు అప్పు తీసుకోడానికి ప్రపంచ బ్యాంకుని ఒప్పించి దానికి ' వెలుగు' అనే పేరు పెట్టారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఈ కార్యక్రమానికి 'ఇందిరా క్రాంతి పథం' అని పెట్టి ఈ గ్రూపులను కొనసాగించగించడం జరుగుతోంది. గతంలో చాలా తక్కువ డబ్బు బ్యాంకు ద్వారా ఇప్పించడం జరిగేది. వడ్డీ కూడా రూపాయి, రూపాయి పావలాగా ఇచ్చేవారు. బ్యాంకు నుండి మహిళలు తీసుకొన్న ఋణం రికవరి రేటు 90 నుండి 95 శాతం ఉండేది. 2004 ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే పావలా వడ్డీకి ఋణాలు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. గెలిచిన తరువాత, నెలా 15 రోజుల్లో ఈ కార్యక్రమాన్ని అమల్లో పెట్టారు. 23వేల కోట్ల రూపాయలు ఈ ఐదు సంవత్సరాల్లో పావలా వడ్డీకి ఇప్పించడం జరిగింది. ఇప్పుడు తీసుకున్న అప్పుని సకాలంలో కట్టే శాతం 99 కి పెరిగిందని తెలియజేస్తున్నాను. రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో రెండు నెలల క్రితం 25 మహిళా అభ్యుదయ సంఘాల ద్వారా కార్యక్రమాలు ఏ మాదిరిగా జరుగుతున్నాయో సమీక్షించడానికి ఆ సంఘాల నాయకులతో గౌరవ ముఖ్యమంత్రి గారు సమావేశం

కావడం జరిగింది. డిసెంబరు, 7, 2008న ఈ కార్యక్రమాన్ని సమీక్ష చేస్తున్నప్పుడు, వారి అనుభవాలు, విజయగాథలను సంఘాల వారు చెప్పడం జరిగింది. "చిన్న వయస్సులో ఈ సంఘంలో మేము చేరుతున్నాము, ఈ సంఘాల ద్వారా మేము రాష్ట్రంలో పనిచేయడమే కాకుండా, ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి రిసోర్స్ పర్సన్స్‌గా ట్రెయినింగ్‌ని, మిగతా రాష్ట్రాల్లో ఉన్న మహిళలకు నేర్పిస్తున్నాము, మాకు 60 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు, ఈ పనిచేసుకొనే శక్తి క్షీణించినప్పుడు, మా కుటుంబంలో మా కొడుకు మమ్మల్ని చూడాలని అనుకొన్నప్పటికీ, కోడళ్లు చిన్న చూపు చూడడం వల్ల ఇబ్బంది వస్తోందని, మాకు వృద్ధాప్యంలో భద్రత కల్పించాలని" చాలా మంది గౌరవ ముఖ్యమంత్రి గార్ని కోరారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి గారు అప్పటికప్పుడే ఆలోచించి, 'మీరు గతంలో ఏ మాదిరిగా ఒక్క రూపాయి అదా చేస్తే, ప్రభుత్వం మరో రూపాయి జత చేసిందో' అలాగే మీరు సంఘాల్లో చేరిన నాటి నుండి ఒక్కొక్క రూపాయి చొప్పున తీసి ప్రక్కకు పెట్టండి, అలాగే ప్రభుత్వం కూడా మరో రూపాయి జోడిస్తుంది, ఆ ప్రకారంగా మీ పేరుతో బ్యాంకు అకౌంట్‌లో డబ్బు ఉంటుంది. అటువంటి డబ్బుని ఎల్.ఐ.సి. వంటి సంస్థకు మనం అప్పజెప్ప గల్గితే, మీకు 60 సంవత్సరాలు దాటిన మరుసటి నెల నుండి కనీసం రూ.500లు ఇచ్చే విధంగా ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేస్తామని చెప్పారు. ఇది ఏకపక్షంగా నేను చెపుతున్నది కాదు. 1100 మండలాల మహిళా సమాఖ్యా నాయకురాళ్లు 22 జిల్లాల మహిళా సమాఖ్య నాయకురాళ్లు, 125మునిసిపాల్టీల అర్బన్ ఐ.కె.పి. సంఘ నాయకులు రాష్ట్రంలో ఉన్నారు. మీరు ఈ గ్రామ సమాఖ్యల్లో, మండల మహిళా సమాఖ్యలో, అలాగే పట్టణ పురపాలక సంఘ మహిళా సమాఖ్యల్లో చర్చించుకొని, ఈ కార్యక్రమం బాగుందనే మాట నాకు చెపితే, ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి తుది రూపము ఇచ్చి, ప్రభుత్వం తరఫున ప్రకటిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

సా. 4.40

ఆ రాష్ట్ర స్థాయి సమావేశం తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో 6 ప్రాంతీయ మహిళా సదస్సులను నిర్వహించడం జరిగింది. ఆ 6 రాష్ట్ర స్థాయి కూడా విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, కరీం నగర్, మహబూబ్ నగర్‌లలో జరిగాయి. ఆ 6 సదస్సులలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే సందేశాన్ని మహిళలకు యివ్వడం జరిగింది. ఎందుకంటే రాష్ట్ర స్థాయి సమావేశంలో కేవలం మండల స్థాయి వరకే మహిళా సమాఖ్య నాయకులు వుంటారు. కేవలం ప్రాంతీయ సదస్సులలో అక్కడ గ్రామ స్థాయి అంటే గ్రామ మహిళా సమాఖ్య నాయకులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు యిచ్చినటువంటి సందేశం గ్రామ స్థాయి నాయకుల వరకూ కూడా పోవడం జరిగింది. ఆ ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ 6 ప్రాంతీయ సదస్సులు అయిపోయిన తర్వాత , రాష్ట్ర స్థాయి సదస్సులు అయిపోయిన తర్వాత మహిళలు వారి సూచనల మేరకు వారి వారి గ్రామ సమాఖ్యలలో చర్చించుకుని , మండలాలలో, జిల్లాలలో మహిళా సమాఖ్యలలో సమస్యలను చర్చించుకుని, చివరగా పట్టణ మహిళా సమాఖ్యలలో కూడా చర్చించుకుని చివరకు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చి జూబ్లీ హాలులో మొన్న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో అందరూ కూడా ఈ కార్యక్రమం చాలా బాగుంటుంది, మీరు ప్రభుత్వ పరంగా ఈ కార్యక్రమాన్ని మాకు అందించాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరచిన సందర్భంలో మొన్న ఫిబ్రవరి 2 వ తారీకు 2009 న వారు ఎక్కడైతే ఈ కార్యక్రమం గురించి ప్రకటన చేయడం జరిగిందో , రూపకల్పనకు ఆదేశం యివ్వడం జరిగిందో అదే ప్రదేశంలో వారు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వారి చేతుల మీదుగా రేపు మార్చి మాసానికి యివ్వవలసిన రూ. 500 పెన్షన్‌ను జిల్లాకు ఇద్దరు చొప్పున , అలాగే పట్టణాలలో కూడా కొంతమందికి వారు అందించే ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారని కూడా నేను మనవి చేస్తున్నాను.

ఇందులో ప్రధానమైనటువంటి అంశాలు , దీనిలో సభ్యులుగా అర్హులుగా వుండాలంటే, 18 సంవత్సరాల వయసు కలిగి సంఘాలలో సభ్యులుగా తప్పనిసరిగా వుండాలి. వారు కనీసం ఒక్క సంవత్సరమైనా యాక్టివ్ మెంబర్‌గా ఈ సంఘంలో వుండాలి. వారు బ్యాంకు నుంచి లోను పొందడం గాని, లావాదేవీలు నడపడం గాని జరిగి వుండాలి. ఆ ప్రకారంగా 59 సంవత్సరాలు కలిగిన మహిళ ఈ పెన్షన్ స్కీములో చేరాలనుకుంటే , పది సంవత్సరాల ముందుగా కార్పస్ ఫండ్ కడితేనే ఆ విడకు 59 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు వచ్చిన సందర్భంలో ఆ మొదటి నెల నుండి ఆమెకు పెన్షను యిచ్చే కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి గారు రూపకల్పన చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. రోజుకు ఒక రూపాయి చొప్పున నెలకు 30 రూపాయలు, 12 నెలలకు 360 రూపాయలు , 10 సంవత్సరాలకు 3 వేల 600 రూపాయలు కట్టవల్సి వుంటుంది. అయితే, కొంతమంది మహిళలకు ఒకే సారి ఈ 3,600 రూపాయలు కట్టేటువంటి శక్తి లేకపోవడంతో, వారు ఈ అవకాశాన్ని కోల్పోకుండా వారికి గ్రామ మహిళా సమాఖ్య అప్పుగా యిచ్చే విధంగా కూడా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆ విధంగా వారు గ్రామమహిళా సమాఖ్య నుండి ఈ రూ. 3,600 అప్పుగా సేకరించి కార్పొస్ ఫండ్ కట్టిన తర్వాత వారికి ప్రతి నెలా వచ్చేటువంటి రూ. 500 లో ప్రతి నెలా వచ్చే పెన్షన్‌లో ఒక 100 రూపాయలు చొప్పున ఈ కార్పొస్ ఫండ్ కొరకు గ్రామ మహిళా సమాఖ్యల నుండి తీసుకున్న అప్పును తిరిగి వారికి తీర్చే విధంగా కూడా అవకాశం కల్పించడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను. కాబట్టి, ఇందులో పేద, నిరుపేద, చాలా బీద వారైనటువంటి రూ. 3,600 కట్టలేనటువంటి మహిళకు కూడా ఈ విధంగా అప్పు యిచ్చి వారికి స్కీమ్‌లో చేరే అవకాశాలు కల్పించబడుతోందని మనవి చేస్తున్నాను.

ఇందులో కొంతమందికి కొన్ని అనుమానాలున్నాయి. కేవలం 18 సంవత్సరాల నుంచి, 59 సంవత్సరాల వరకే మీరు రిస్ట్రిక్ట్ చేస్తున్నారా? 59 లేక 60 సంవత్సరాల పైబడిన వయసుగల మహిళలు ఇందులో చేరడానికి అవకాశం వుందా లేదా అన్న ఆలోచన కూడా కొందరికి వుంది. ఎందుకంటే ముఖ్యంగా ఇక్కడ మన ప్రతిపక్ష నాయకులు గారు, అసెంబ్లీలో వుండే ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు అభయ హస్తం అని పేరు పెట్టి, కార్యక్రమాన్ని ప్రకటించిన తర్వాత అనేక విషయాలు మాట్లాడటం జరిగింది. ఆ ప్రకారంగా ఈ 60 సంవత్సరాలు దాటి వున్న మహిళలు ఏ వయసులోనైనా వుండనీయండి అంటే 60 కాని, 70 కాని, 80 కాని, 90 కాని చివరకు 100 సంవత్సరాలు కాని నిండు నూరేళ్లు వున్నా కూడా ఈ స్కీంలో చేరడానికి అర్హులు, ప్రొవైడెడ్ వారు ఈ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా వుండాలి, అలాగే అందులో కనీసం ఒక్క సంవత్సరం అయినా యాక్టివ్ మెంబర్‌గా ఈ సంఘంలో పని చేసి వుండాలి. ఆ విధంగా మీరు 50 సంవత్సరాలప్పుడు గనక ఆ సంఘంలో మెంబర్‌గా చేరితే ప్రతి సంవత్సరం లేక ప్రతి రోజు ఒక రూపాయి కట్టడానికి అవకాశం వుంటుంది. 53 సంవత్సరాలు, 54 సంవత్సరాలో లేదా 55 సంవత్సరాలో అయినట్లైతే, మీరు మిగతా 5 సంవత్సరాలు ప్రతి రోజూ ఒక్కొక్క రూపాయి కట్టవచ్చు కాని మిగిలిపోయిన 5 సంవత్సరాలూ కార్పస్ ఫండ్‌గా ఒక్కటే సారి మీరు పే చేయాల్సి వుంటుంది. 60 సంవత్సరాలు పైబడిన తర్వాత చేరిన మహిళలు మాత్రం ఒకటే సారి 10 సంవత్సరాల కార్పస్ ఫండ్ రూ. 3 వేల 600 పే చేయాల్సి వుంటుందన్న మాట నేను మనవి చేస్తున్నాను. ఒక మహిళ తన 18 సంవత్సరాలప్పుడు కనుక సభ్యురాలు అయివుంటే ఆవిడ 60 సంవత్సరాల వరకే రోజుకు రూపాయి చొప్పున కట్టడం జరుగుతుంది. 60 సంవత్సరాల తర్వాత రూపాయి కట్టవలసిన అవసరం లేదు. తర్వాత నుంచి వారికి పెన్షన్ రావడం మొదలవుతుంది. 18 సంవత్సరాలకు ఒక మహిళ ఈ సంఘంలో చేరినట్లైతే

ఆవిడ తనకు 60 సంవత్సరాలు వచ్చే వరకూ అంటే 42 సంవత్సరాలు రోజుకు ఒక రూపాయి చొప్పున డబ్బు కడుతుంది. సంవత్సరానికి రూ. 360 చొప్పున 42 సంవత్సరాలకు ఆవిడ చెల్లిస్తున్న డబ్బు రూ. 15,120 మాత్రమే వుంటుంది. ఈ రోజు కేవలం పెన్షన్ కార్యక్రమమే కాకుండా ఇందులో జీవిత బీమా కూడా ఇందులో భాగంగా వుందనే మాట కూడా తమకు మనవి చేస్తున్నాను. అంటే, 18 సంవత్సరాలకు చేరిన మహిళ 59 సంవత్సరాలలోగా ఏ మహిళైనా సహజ మరణం గాని, లేదా ప్రమాదంలో గానీ మరణిస్తే , సహజ మరణానికి రూ. 30 వేలు, ప్రమాదంలో మరణించినట్లైతే రూ. 75 వేలు ఆ మహిళల కుటుంబాల వారికి బీమా సంస్థ చెల్లించడం జరుగుతుంది. ఒకవేళ ప్రమాదంలో వారికి పూర్తిగా అంగవైకల్యం కలిగితే, అలాంటి వారికి కూడా రూ. 75 వేలు యివ్వడం జరుగుతుంది. అలాకాకుండా, పాక్షికంగా అంగవైకల్యం వస్తే రూ. 37 వేల 500 వారి కుటుంబానికి యివ్వడం జరుగుతుంది. పెన్షన్, బీమా సౌకర్యాలే కాకుండా ఈ మహిళల యొక్క కుటుంబంలో 9, 10, 11, 12 తరగతులు లేకపోతే ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, లేక సెకండ్ ఇయర్ లేదంటే ఐ.టి.ఐ కోర్సులు చదివే పిల్లలకు అందరికీ కూడా నెలకు రూ. 100 చొప్పున సంవత్సరానికి రూ. 1200 చొప్పున నాలుగు సంవత్సరాలకుగాను ఒక్కొక్కరికీ రూ. 4,800 చొప్పున ఇద్దరు పిల్లలకూ రూ. 9,600 ఈ బీమా సంస్థలు చెల్లిస్తాయనే మాట నేను మనవి చేస్తున్నాను. అంటే దాని ప్రకారం 18 సంవత్సరాలకు ఈ సమాఖ్యలో చేరినటువంటి మహిళ 42 సంవత్సరాలలో తాను సమాఖ్యకు కట్టేది రూ. 15,120 అయితే ఇందులో ఆమె పిల్లల చదువు నిమిత్తం 4 సంవత్సరాలకు ఆమె కట్టే డబ్బులోనించి రూ. 9,600 తీసి వేస్తే యిక ఆమె కట్టేది కేవలం రూ. 5,520 మాత్రమేనన్న మాట తమ ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆ ప్రకారంగా మనకు ఈ డబ్బు కట్టినటువంటి మహిళకు వచ్చేటువంటి పెన్షన్ నెలకు రూ. 2,118 వస్తుందనే మాట కూడా మనవి చేస్తున్నాను.

అదే విధంగా వారు 34 సంవత్సరాలకు ఈ సమాఖ్యలో చేరి రోజుకు రూపాయి చొప్పున 59 సంవత్సరాల వరకూ కట్టినా కూడా , వారు కట్టిన డబ్బుపై నెలకు రూ. 500 పెన్షన్ వచ్చే అవకాశం లేదు. కానీ ప్రభుత్వమే తమ డబ్బు జోడించి వారికి మినిమంగా రూ. 500 పెన్షన్ యివ్వడం జరుగుతుంది.

ఇది చాలా చక్కటి కార్యక్రమం. ఎందుకంటే వృద్ధాప్యంలో దాదాపు ఒక కోటీ 25 లక్షల మంది మహిళలకు ఈ రోజు వృద్ధాప్య భద్రత రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నది. కాబట్టి, సభ్యులంతా కూడా ఈ చక్కటి, మంచి బిల్లుకు హృదయ పూర్వకంగా, ఏకగ్రీవంగా తమ మద్దతును తెలపాలని, ఈ బిల్లును పాస్ చేయాలని తమ ద్వారా నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి :అధ్యక్షా, ఈ బిల్లు అభయ హస్తం కాదు. ఇది ఎన్నికల కాంగ్రెసు తాయిలం . ఎందుకంటే ఎన్నికలు వచ్చినప్పుడు నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల్లో ఈ ప్రభుత్వం చేయని, చేయలేని ప్రయత్నాన్ని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టుకుంటే బాగుండేది. ఇది బిల్లు రూపేణా యిక్కడ తీసుకు వచ్చి మా అందరిచేతా మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, కాకపోతే, ఇక్కడ దీని ద్వారా ఒక కోటీ 25 లక్షల మంది మహిళలకు ఉపయోగకరం అని అన్నారు . మరి ఈ కోటీ 25 లక్షల మంది మహిళలలో ఎంతమంది 60 సంవత్సరాల వయసు పైబడిన వారున్నారో తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. రెండవ విషయం అధ్యక్షా, 18

సంవత్సరాల పూర్తి అయిన వారు చేరి, 3600 రూపాయలు సంవత్సరానికి చొప్పున 10 సంవత్సరాలు కట్టుకుంటూ పోతారు. అంటే వారు కట్టిన డబ్బు ప్రభుత్వం దగ్గర వుండిపోతుంది అధ్యక్షా.

సా. 4.50

అది ప్రభుత్వం దగ్గర ఉండి, మల్టిఫై అవుతూవుంటే, 60 సంవత్సరాలు అయిన తరువాత తాయిలాలు ఇస్తామంటున్నారు. కాబట్టి మేము ఏమంటున్నామంటే, ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఈ బిల్లును ఇవ్వదలచుకుంటే, 18 సంవత్సరాలు నిండిన వారందరికీ మెంబర్‌షిప్ ఇచ్చి, ఈ డబ్బులన్నీ తీసుకొని చేసేకంటే, నిజంగా మహిళల మీద ఏమాత్రం అభిమానం ఉన్నా, ఈ బిల్లు సవరించి, 60 సంవత్సరాలు పైబడిన వారందరికి ఏవైతే ఇప్పుడు తాయిలాలు ప్రకటిస్తున్నారో, అవన్నీ కూడా ప్రభుత్వం ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా విన్నవించుకుంటున్నాం.

అదేవిధంగా, ఇక్కడ ఈ డబ్బులు కలెక్షన్ చేసి, వీటన్నింటినీ రూపాయి రూపాయి జమ చేసిన తరువాత, ప్రభుత్వానికే చాలా ఎక్కువ మిగులుబాటు అవుతుంది. ఎందుకంటే, 60 సంవత్సరాలు పైబడిన మహిళలు, ఈ కోటి ఇరవైఅయిదు లక్షల మందిలో చాలా తక్కువ మంది ఉంటారు. కాబట్టి, ఇప్పుడు ప్రభుత్వం ఏమిచేయలేదు. ఇంకా 15 రోజుల్లో ఎలక్షన్ షెడ్యూల్డు ప్రకటిస్తారు. 15 రోజుల్లో దీనిని అమలు చేసే అవకాశం కూడా లేదు. ఇప్పుడు ఈ బిల్లును అప్రూవ్ చేయడం వల్ల కూడా, సామాన్యులకు ఉపయోగపడే అవకాశం లేదు. ఈ అభయ హస్తం పథకం అడ్వర్‌టైస్‌మెంట్ల కొరకు రూ. 10 కోట్లు కేటాయించారు. ఆ రూ. 10 కోట్లను ఆ మహిళలకు నిజంగా ఇచ్చిన కూడా వాళ్లకు ఉపయోగపడి ఉండేది. ఇప్పటికైనా దీనిని ప్రభుత్వం ఇక్కడ విత్‌డ్రా చేసుకొని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో క్రింద పెట్టుకొని వస్తే, మహిళలు ఏమైనా ఆదరించే అవకాశం ఉంది. ఈ పథకం నిజంగా మహిళలకు ఉపయోగపడుతుందని, 60 సంవత్సరాలు నిండిన వారికి ఉపయోగపడుతుందని మహిళలు అనుకుంటే, తప్పకుండా ఆదరిస్తారు. ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం. ప్రభుత్వ నిధులతో అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చి, ఇవన్నీ చేయడం కంటే, ఈ బిల్లును ఇక్కడే విత్‌డ్రాచేసుకోవాల్సిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక రెండవ విషయం, ఇది మహిళల పాలిట అభయ హస్తం అంటున్నారు. కాదు, ఇది మహిళల పాలిట భయంకర భస్మాసుర హస్తం. ఎందుకంటే, వాళ్లు కాస్తోకూస్తో సంపాదించుకున్న దానిని కూడా ......

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఎంత భయంకరమైయ్యిందంటే, వీళ్ల కుట్రకూడా దాంట్లో దాగి ఉన్న , భయంకరమైన భస్మాసుర హస్తం. అంటే చూపిస్తే చాలు కాలిపోయే భస్మాసుర హస్తం. కాంగ్రెస్ పార్టీకి, మంత్రిగారికి, పెద్దలకీ డీటెయిల్‌గా అర్థం కావాలంటే, కాంగ్రెస్ పార్టీ భయంకర భస్మాసుర హస్తం ఇది. చాలా స్పష్టంగా చెప్పాలంటే.....(మైక్ కట్ అయ్యింది)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావుగారు, నాకు వారి ఉపన్యాసాన్ని వింటుంటే, హరిశ్చంద్ర నాటకంలో విశ్వామిత్రుడి వెనుక ఉన్నదెవరో గుర్తుకువస్తున్నారు.

(సభలో నవ్వులు)

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: ఎవరిని పెట్టారు అధ్యక్షా, అది కూడా మీరే చెప్పాలి.

MR.CHAIRMAN: O.K., carry on.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, మీనుండి మేము కోరుకునేది ఒక్కటే, దీంట్లో ఈ 18 సంవత్సరాల నుండి రూ.500 నుండి రూ.2200 నెలవారీ పెన్షన్ ఇస్తామంటున్నారు. ఇవన్నీ బాగానే ఉన్నాయి కాని, ఈ 10 సంవత్సరాలు వాళ్ల ద్వారా కట్టించుకొని, 60 సంవత్సరాల వయస్సు పైబడిన తరువాత ఇస్తాం అనేది చాలా కష్టమైన పని. ప్రభుత్వం ప్రజల నుండి గుంజుకొని, తరువాత ఏదో కొంచెం మిగిల్చే ప్రయత్నం చేస్తుంది. కాబట్టి, ఈ బిల్లును మేము పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నాం. దీనిని ఇప్పుడు విత్‌డ్రా చేసుకొని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టుకుంటే మేము సంతోషిస్తాం.

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, L.A Bill No.1 of 2009ను బలపరుస్తూ, రెండు ముక్కలు మీ ముందు పెట్టే ప్రయత్నం చేస్తాను. మా సోదరులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు, పూర్తిగా చదవకుండా, దేవుడిచ్చిన రెండు కళ్లు, రెండు చెవులు, ఒక ముక్కు, ఒక నోరు, అన్ని అవయవాల యొక్క పనిని నోటికే పెట్టి, కళ్లు మూసుకొని, చెవుల ద్వారా వినకుండా, వారు చెప్పాల్సింది చెప్పారు.

(అంతరాయం)

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా,వారు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు. మీకు (సభ్యులు శ్రీ బి.చంగల్ రాయుడు గారిని ఉద్దేశించి) చిత్తశుద్ధి ఉంటే, బిల్లు గురించి మాట్లాడండి. రెండు నాలుకల వాళ్లు మీరు, రెండు పార్టీల వాళ్లు మీరు.

(అంతరాయం)

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, సభ్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, తాయిలం అన్నారు. చాలా సంతోషం. He is thousand times better them his leader Sri Nara Chandra Babu Naidu. ఆయన ఎత్తుకోవడమే భస్మాసుర హస్తం అన్నారు. ఈయన తాయిలమని ప్రారంభించారు. తాయిలం అనేది something is better than Bhasmasura Hastham. 9 ఏళ్లు అధికారంలో ఉండి, ప్రజల మీద భస్మాసుర హస్తం పెట్టి, పెట్టిచ్చుకొని, ఫైనల్‌గా మీ చెయ్యిని మీమీదనే పెట్టుకొని, అధికారానికి దూరమైపోయి, అభివృద్ధికి దూరమయ్యారని, అధికారానికి దూరమైన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ఇది, ఒక రూపాయి బీద మహిళలు కడుతున్నారు. ఒక రూపాయి ప్రభుత్వం కడుతున్నది. రెండు రూపాయలు కలిపి, వాళ్ల పేరుతోనే ఎకౌంట్‌లో ఉంటాయి. 18 సంవత్సరాలు నిండిన ఒక మహిళ, 60 సంవత్సరాల వరకూ కట్టుకుంటుపోతూవుంటే, ఆయమ్మకు రూ.2,018 ఆరోజుకు పెన్షన్ వస్తుంది. ఆమె యాక్సిడెంటల్‌గా చనిపోతే, రూ.75 వేలు వస్తాయి. వారి వారసులకు రూ.2 లక్షల, 62 వేలు డబ్బు వస్తుంది. వారి బిడ్డలకు 9th, 10th, Inter-I and Inter-II, నాలుగు సంవత్సరాలు ITI చదువుకుంటే, నెలకు రూ.100 చొప్పున ఇద్దరు బిడ్డలకు కలిపి రూ.200 వస్తాయి. ఆ విధంగా చదువు ఖర్చుల కొరకు సంవత్సరానికి రూ.2,400 వస్తుంది. ఇది ఆషామాషి పని కాదు.

మా చిన్నప్పుడు, మా అమ్మను అమ్మా పావలా ఇయ్యంటే, ఉండురా.. నాయన్ని అడిగిస్తా.. అనేది. ఈపొద్దు మా అక్కను ఆమె బిడ్డ ఒక రూపాయి అడిగితే, ఎత్తుకొనిపోరా నాయన ఒక రూపాయికాకపోతే రెండు రూపాయలని చెప్పి, చెబుతున్నది. ఎందుకంటే, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసే పథకంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమజ్ఞమై ఉన్నది. ఈ కాలంలో భర్త ఒక్కడే కష్టపడితే, జరగదు. భార్య కూడా కష్టపడితేగాని జరగని పరిస్థితి ఉంది. అందుకని చెప్పి, మహిళలకు పావలా వడ్డీకి రుణాలిచ్చి వారి యొక్క ఆర్థిక పరిపుష్టిని పెంచే ప్రయత్నం ఒక ప్రక్క చేస్తూ, వయస్సు దాటిన వాళ్లకు అంటే 60 సంవత్సరాలు నిండిన వాళ్లకు, నెలకు రూ.500 పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. తమ బిడ్డలు సక్రమంగా అందించినా, అందించకపోయినా, ఇంట్లో తల్లి దగ్గర లేక అత్తమామల దగ్గర డబ్బున్నదంటే, కొంచెం వారిని బాగా చూసుకునే పరిస్థితి వచ్చింది. Materialistic లోకి వచ్చేసింది. సోషల్ స్టేటస్‌ని పెంచుతున్నాం. ఆర్థికంగా వాళ్ల చేతిలో ఒక ఐదు వందల రూపాయలుంటే, ఒక్క సంవత్సరం సభ్యత్వం కలిగినవాళ్లకు అంటే 1.12.2008 సంవత్సరానికి మునుపు, ఒక్క సంవత్సరం మునుపు వున్న వాళ్లందరూ దీంట్లో అర్హులౌతున్నారు. 60 సంవత్సరాలు వయస్సు నిండినటువంటి వాళ్లకు, పది సంవత్సరాల డబ్బును సంవత్సరానికి రు.360 చొప్పున, 10 సంవత్సరాలది రు. 3,600 గ్రామ సహాయక నిధి నుంచి అప్పుగా తీసుకుని, రు. 360 కడుతూ, నెలకు రూ.100 చొప్పున వారు కట్టింది సంవత్సరానికి రూ.1200 జమైపోయి, రూ.4000 వాళ్లకి వస్తుంది. రూ.6000 సంవత్సరానికి వస్తుంది. రూ.12 వందలు వాళ్లు అప్పు రూపంలో తిరిగి కడతారు. 60 సంవత్సరాలు నిండిన మహిళలకు రూ.4,800 చేతికి వస్తుంది. అప్పు మనమే ఇస్థిమి, ఒక రూపాయి కంట్రిబ్యూషన్ మనమే కట్టి, నెలలో 1వ తారీకునాడు రూ.500 తీసుకోమని చెబితిమి, అప్పు ఇచ్చినదానికి రూ.100 తిరిగి కట్టమని చెపితిమి, ఇంత బృహత్తరమైన, బహుళ ప్రయోజనకారైనటువంటి ఈ పథకాన్ని తప్పుపట్టేదానికి, తప్పుపట్టి వక్రీకరించి చిత్రీకరించేదానికి వారికి నోరెలా వచ్చింది?

ఎలక్షన్లకు ముందు దీపం పథకం పెట్టింది ఎవరు అధ్యక్షా? ఇదిగో దీపం, అదిగో దీపం అని, ఇంటింటికి తిరిగి దీపాలు ఆర్పేసింది ఎవరు? మర్చిపోయారా? కోటి వరాలిచ్చిందెవరు? ఈ రోజు ఎలక్షన్లు వస్తున్నాయని చెప్పి, వీధివీధికీ తిరిగి, ఆయన కాలి నడకన నడిస్తే, హెలిక్యాప్టర్‌లో తిరుగుతూ, రథాన్ని పెట్టుకొని తిరుగుతూ, చెప్పలేని వరాలను ఇస్తూ, కోటి వరాలు ఫ్రీ బాబు, ఏది పెట్టినా ఫ్రీ, ఆల్ ఫ్రీ బాబుగా....

(అంతరాయం)

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, బిల్లు మీద మాట్లాడమని చెప్పండి సార్.

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్ష, 6వ తారీకు నాడు, ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. 7వ తారీకునాడు రెవెన్యూ డివిజన్ స్థాయిలో, మహిళా సభ్యులతో మీటింగులు పెట్టడం జరిగింది. రాజంపేట డివిజన్‌లో నేను కూడా హాజరైయ్యాను. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి మీద నమ్మకంతో, ఎంతమంది మహిళలువచ్చారంటే, ఇస్తారంటే ప్రేమ, కొడతారంటే భయం. ఈరోజు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు మహిళలతో మీటింగు పెడుతున్నారంటే, తండోపతండాలుగా, లక్షలులక్షలుగా మహిళలు వస్తున్నారు. దీంట్లో చిన్న సవరణ చేయమని, గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఏది పట్టినా మహిళలకే, ఏది పట్టినా మహిళలకే, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు మహిళా అభిమానిగా ముందుకుపోతున్నారు. దీంట్లో 60 సంవత్సరాలు దాటిని మగవాళ్లు కూడా ఉన్నారు.

సా. 5.00

వారికి గ్రూపులతో, సంఘాలతో సంబంధం లేకుండా అరవై సంవత్సరాల వయసువారికి కూడా అవకాశం కల్పించి వారిచే కూడా నెలకు ముప్పై రూపాయలు కట్టించి, దానికి మ్యాచింగ్ గ్రాంటు కూడా కలిపి వారికి కూడా నెలకు అయిదు వందల రూపాయలు పెన్షన్‌గా ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ అంశాన్ని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో కూడా పెట్టడం చాలా మంచిది. ఆ కమిటీకి మీరే ఛైర్మన్‌గా ఉన్నారు. మహిళా గ్రూపులకే ఈ అవకాశం కల్పిస్తామన్నారు. గ్రూపులతో సంబంధం లేకుండా ఇండివిడ్యువల్‌గా ఉన్నవారికి, గ్రూపులలో సభ్యత్వం లేనివారికి కూడా ఈ సౌకర్యం కల్పించి నెలకు ముప్పై రూపాయలు కట్టించుకుని మ్యాచింగ్ గ్రాంటు ఇచ్చేలా చేసేందుకు వీలుగా సవరణ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సెర్ప్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించడం చాలా అద్భుతమైనది. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సెర్ప్‌ను నోడల్ ఏజెన్సీగా పెడుతున్నట్లు బడ్జెట్ ప్రసంగ సమయంలో గమనించాను. అందుకోసం బడ్జెట్‌లో మూడు వందల అరవై కోట్ల రూపాయలు కేటాయించారు. నేను కూడా ఒక రైతును. నేను పండించిన పంటను నేను తినేప్పుడు నాకు చాలా తృప్తి ఉంటుంది. కొనుగోలు చేసిన తిండి తినేప్పుడు అటువంటి తృప్తి రాదు. ఈరోజు నేను రూపాయికి రూపాయి మిగిల్చి ప్రభుత్వపరంగా ఇచ్చే ఫలితంగా వచ్చే ఆనంద ఫలాల్ని తినేప్పుడు చాలా తృప్తి ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే రెండు వందల రూపాయలు ఒకటవ తేదీన తీసుకోవడమే కాకుండా, మనం రోజుకొక రూపాయి పొదుపుచేసి, ప్రభుత్వం దానికి తోడుగా మరొక రూపాయి జమచేసి, దానిద్వారా వచ్చే బీమా సౌకర్యాన్ని పొందుతూ, పిల్లల చదువుకు ఆ మొత్తాన్ని ఖర్చు పెట్టుకుంటుంటే ఆ తృప్తి వేరుగా ఉంటుంది. బీమా చేసినవారు సహజంగా మరణిస్తే ముప్పై వేల రూపాయలు, ప్రమాదవశాత్తూ చనిపోతే డెబ్బై అయిదు వేల రూపాయలు అందుతాయి. ప్రభుత్వం అందజేసిన బ్రోచర్ ప్రకారం చూస్తే ఒక్కొక్కరికి రెండు లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు వస్తుంది. పద్దెనిమిది సంవత్సరాలు దాటిన మహిళలు................

(అంతరాయం)

అధ్యక్షా, ప్రిపరేషన్ బాగానే ఉంది కానీ ప్రెజెంటేషన్‌లోనే కొంచెం లోపముంది. అవతలి పక్షంవారు కొంచెం ఆవేశంగా చూస్తున్నారు కాబట్టి అందుకు భయపడాల్సి వస్తుంది. ఉదయమే ఈ సభలో ఒక అంశం చర్చకు వచ్చింది. భూదాన ఉద్యమానికి మన రాష్ట్రంలో మొదట పోచంపల్లి నుంచి రామచంద్రారెడ్డిగారు మూలస్తంభం అయ్యారు కాబట్టి ఆ కార్యక్రమానికి రామచంద్రారెడ్డిగారి పేరుపెట్టాలని పోచంపల్లిగురించి ఉదయమే సభలో చర్చ జరిగింది. డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేయడాన్ని భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారు ప్రారంభించడంతో వారి పేరుమీద ఇందిరా క్రాంతి పథం తీసుకరావడం జరిగింది. వారిగురించి మాకన్నా మీకు బాగా తెలుసు. ఇందిరాగాంధీ గారు గరీబీ హఠావో అనే నినాదంతో ముందుకు వచ్చారు. రాజభరణాలు రద్దుచేశారు, బ్యాంకులను జాతీయంచేశారు. ఐకేపీని అభయ హస్తంలో పెట్టడంలో నిగూఢమైన అర్థముందని తెలియజేసుకుంటూ, ఈ బిల్లును సభ్యులందరం బలపరచాల్సి ఉందని కోరుతున్నాను. ఈ పథకానికి అరవై సంవత్సరాల లిమిట్ పెట్టారు. కానీ ఆ లిమిట్‌ను అరవై ఐదు సంవత్సరాలకు పెంచితే చాలా బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటూ అందుకు అవసరమైన సవరణలు తీసుకరావాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ బిల్లుపైన పెద్ద ఉపన్యాసం ఇవ్వాల్సిన అవసరం లేదు. లేకపోతే అభయ హస్తమని, భస్మాసుర హస్తమని అనడానికి నేను సిద్ధంగా లేను. కారణాలేమైనా గానీ కోటీ పాతిక లక్షల మంది స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు గ్యారంటీ ఏర్పాటుచేసే ఒక పథకం ప్రవేశపెడుతుంటే ప్రతిపక్షాలు ఏదో ఒక విమర్శ చేయడానికి ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయం వచ్చింది. నేను ఆ విషయాలలోకి వెళ్లడంలేదు. ఈ పథకం బాగా అమలుజరిగితే మంచిదే. బిల్లును చూస్తే బాగానే ఉంది కాబట్టి వ్యతిరేకించాల్సిన అవసరంలేదు. అదే సందర్భంగా మంచి ఉద్దేశం ఉండి ఉంటే అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఆలోచిస్తే బాగుండేది. కాంగ్రెస్ పార్టీ అధికారం ముగింపుకు వస్తున్న సమయంలో ఈ బిల్లును తీసుకరావడం ...............

(అంతరాయం)

ఏ బిల్లునైనా తీసుకరావాలనుకుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టాలి. గతంలో కొన్ని బిల్లులు తీసుకొచ్చారు. ఇందిరాగాంధీ పేరుమీద, రాజీవ్‌గాంధీ పేరు మీద కొన్ని పథకాలు తీసుకొచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంవలన కార్పొరేట్ ఆసుపత్రులవారికి మేలు జరిగిందని, ఆ పథకంలో లోటుపాట్లున్నాయని విమర్శలు వచ్చాయి. కానీ ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఉద్దేశం మంచిదైనా బిల్లు తీసుకొచ్చిన సమయం సరికాదు. పూర్తిగా సెల్ఫిష్ ఆలోచనతో ఓట్ల కోసం తేబడింది. మీరు కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఇపుడు మీరే అన్నారు, sometimes, better late then never.

SRI PUVVADA NAGESWARA RAO : I also accept it. Better late than never. అందుకని అభయహస్తమని గానీ భస్మాసుర హస్తమని కానీ, తిట్టడం గానీ నేను చేయలేదు. ఈ బిల్లును ఇపుడు తీసుకొచ్చారు. కానీ ఉద్దేశం నాకు బాగా అనిపించడంలేదు. ప్రభుత్వ కాలపరిమితి ముగియబోతున్న సమయంలో ఈ బిల్లును పెట్టడం నాకు, ప్రజలకు న్యాయంగా కనిపించడంలేదు. మీటింగ్‌లకు జనం వస్తున్నారు, మహిళలంతా వస్తున్నారు అంటే చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ప్రజలు బాగానే వచ్చారు. మహిళలు బాగా వచ్చారు. డ్వాక్రా గ్రూపులను బాగానే మొబిలైజ్ చేశారు. ఈ బిల్లు తీసుకొచ్చిన తరువాత ఎన్నికల సంగ్రామంలో గెలుస్తామని అనుకోవద్దు. ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి చెప్పినప్పుడు కోట్ల విజయభాస్కరరెడ్డిగారు రూపాయి తొంభై పైసలకే కిలో బియ్యం ఇచ్చారు. వీటన్నింటిని ప్రజలు ఏవిధంగా స్వీకరిస్తారని, తీర్పు వెలువరిస్తారనేది చాలా ప్రధానమైన అంశం . మేం వ్యతిరేకించినా బిల్లు పాసవుతుంది. రోశయ్యగారు నావైపు చూస్తున్నారు. వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంత బాగా లేదు. బడ్జెట్‌లో చాలా లోటు కనిపిస్తుంది. వారి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా నాలుగు బడ్జెట్‌లు ప్రవేశపెట్టి అయిదవ సంవత్సరంలో వెనుకబడ్డారు. ఆ బ్యాక్‌గ్రౌండ్‌లో సపోర్ట్ ఇచ్చేందుకు అవకాశముందా లేదా అని ఆర్థికమంత్రిగారు చెప్పాలి. నేను మద్దతిచ్చినా, వ్యతిరేకించినా సభలో బిల్లు తెచ్చిన తరువాత అది పాసవుతుంది. కానీ సాధారణంగా పొలిటికల్ ఎరీనాలో ఇవి న్యాయమైన రాజకీయాలు కావు. ఓట్లకోసం ఈ బిల్లు తీసుకొచ్చారనేది నా అభిప్రాయం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ బిల్లును ఒకరోజు ముందు చదువుకోడానికి ఇస్తే దానిని చదివి సూచనలు, సలహాలు ఇచ్చేవారం . కానీ ఇక్కడికి వచ్చిన తరువాత ఈరోజు బిల్లు తెచ్చి మమ్మల్ని

చెప్పమంటే ఆ బిల్లును ఆమూలాగ్రం చదవకుండా, అధ్యయనం చేయకుండా చెప్పడం చాలా కష్టమైన పని. ఇందులో రెండు, మూడు విషయాలు చెబుతున్నాను. పేజీ నంబరు 17లో నాల్గవ అంశం ఉంది.

సా. 5.10

తెలుగులో పేజీ నెం.17 నాలుగవ అంశంలో విరమణ తర్వాత 'నెలవారీ పింఛను చెల్లింపు కొరకు పింఛను నిధి మేనేజర్ చందాదారు తరఫున మొత్తం పెట్టుబడిగా పెట్టవలెను" అని ఉన్నది. ఇది నాకు అర్థం కాలేదు. మంత్రిగారు దీని మీద వివరణ ఇవ్వడం అవసరం. అంటే దీని మీద మొత్తం పెట్టుబడి పెట్టే మేనేజర్ ఎవరు? దానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తే మంచిది.

అయిదవ అంశంలో చందాదారు మరణించిన యెడల ఖాతాలో ఉన్న చెల్లింపులను మరియు అట్టి చెల్లింపులపై వచ్చిన రాబడులను చందాదారుని యొక్క నామ నిర్దేశితునికి ఏక మొత్తంగా చెల్లించవలెను; అని ఉంది.

ఇంకొక అంశం ఏమిటంటే పింఛను ప్రయోజనం దాంట్లో ''ఈ చందాదారుని వాటా చెల్లింపులు లేదా ప్రభుత్వ సహ వాటా చెల్లింపుల యొక్క పెట్టుబడిపై అంతర్భాగమైన లేదా వ్యక్తపరచిన ఏ విధమైన రాబడుల గురించి ఎట్టి హామీ ఉండదు" అనేది ఉన్నది, ఇది కూడా వివరణ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, జనరల్‌గా ఈ పింఛను స్కీం పది మందికి ఉపయోగపడే స్కీం కాబట్టి మా వైపు నుంచి అభ్యంతరం చెప్పవలసిన అవసరం లేదని భావిస్తున్నాను. ఎందుకంటే ఇది ఎంతో కొంత ఉపయోగం జరిగే స్కీమే. ఆ విధంగా ప్రజలకు ఉపయోగపడటం మంచిది. అయితే పెద్దలు ఇప్పుడే మాట్లాడినట్లుగా రెండు సంవత్సరాల క్రితం ఇది పెట్టుంటే ఎన్నికల కోసం పెట్టారు అనే అపవాదం వచ్చి ఉండేది కాదు. రెండు సంవత్సరాల క్రితం పెట్టి ఉండే ఈ మాటకు, ఈ ప్రచారానికి అవకాశం ఉండకపోయేది. చిత్తశుద్ధితో మేం చేశాం అని చెప్పుకోవడానికి మీకు అవకాశం ఉండేది. కాని ఇప్పుడు పెట్టడం వల్ల సహజంగానే ఆ మాట వస్తుంది, మేం బయటైనా, ఇక్కడైనా అనాల్సిందే, ఎన్నికల కోసమే పెట్టారు అని మనం అనుకోకపోయినా బయట జనం అనుకుంటారు. ఇది మీరు పెట్టింది ఎన్నికల కోసం కాని జనానికి ఉపయోగపడుతుంది, ఇది మా అభిప్రాయం.

ఇంకొక విషయం సభ్యులు చంగళరాయుడు గారు అన్నట్లుగా జనరల్‌గా ఇప్పుడు ఉద్యోగస్థులకు 58 సంవత్సరాలు రిటైర్‌మెంటు వయస్సు. ఇప్పుడు రిటైర్‌మెంటు వయసు 60 అంటున్నారు కదా అందువల్ల దీన్ని కూడా 58 సంవత్సరాలకు కుదిస్తే, 58 సంవత్సరాల వరకు కడితే మిగతా బెనిఫిట్స్ వస్తే ఇంకా మంచిది, ఇది ఒక సిస్టం. ఉదాహరణకు చైనాలో యాభై సంవత్సరాలు దాటిన వారికి పింఛను ఇస్తున్నారు. స్కీం ఆ విధంగా ఉన్నది. ఇంకా మరింత ఉపయోగపడే విధంగా ఆలోచిస్తే ఇంకా మంచిదనేది నాకున్నటువంటి అభిప్రాయం. ఇప్పటికే చేనేత వాళ్లకు యాభై ఏళ్లకు ఇస్తున్నారు. ఆ విధంగా జనరల్‌గా రిటైర్‌మెంటు వయస్సు యాభై ఎనిమిది సంవత్సరాలు. అది కూడా ఆలోచించడం మంచిది. అదే విధంగా పురుషులకు

కూడా పింఛను ఇవ్వమని చంగళరాయుడు గారు చెప్పారు, ఇది చాలా మంచి సూచన. ఆలోచించడం మంచిదని నావైపు నుంచి కూడా తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా పద్దెనిమిది సంవత్సరాల నుంచి అరవై సంవత్సరాలలోపు అంటే సుమారు 10 నుండి 15 % ప్రజలు చనిపోయే అవకాశం ఉంది. ఈ మధ్య చనిపోయిన వారికి తగిన బెనిఫిట్స్ ఇస్తున్నారా లేదా ? ఆ విధంగా చనిపోయిన వారికి తగిన బెనిఫిట్స్ రావడానికి చర్యలు తీసుకోవడం మంచిదనేది నాకున్న అభిప్రాయం.

జనరల్‌గా ఇన్సూరెన్సు వంటివి రకరకాలుగా వస్తున్నాయి. అయినా ఒక బెనిఫిట్ ఏమిటంటే మనం ఒక రూపాయి కడితే ప్రభుత్వం ఒక రూపాయి కడుతున్నది కాబట్టి ఇది అదనంగా బెనిఫిషియరీస్‌కు ఉపయోగకరం అనేది నాకున్న అభిప్రాయం. మొత్తం మీద ఏ ఉద్దేశ్యంతో పెట్టినా కొంత ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యం మాకున్నది.

శ్రీ బి.రాధాకృష్ణయ్య (నామినేటెడ్) :- అధ్యక్షా, ఈరోజు హౌజ్‌లోకి రాగానే మాట్లాడాలని నాకు ఉత్సాహం ఎందుకు కలిగిందంటే ఈ పొదుపు లక్ష్మి, పొదుపు అనే ఉద్యమానికి నాంది మా నెల్లూరు జిల్లా. నెల్లూరు జిల్లాలో మారుమూలనున్న ఒక పల్లెటూరులో ఆనాటి గవర్నమెంటు కాని ఎవ్వరూ కానీ అనుకోని నాడు మహిళల్లోనుంచి వాలెంటరీగా పుట్టింది, కె.రాజు గారు ఆరోజు జిల్లా కలెక్టరుగా ఉన్న టైంలో వారి దగ్గరకు కూడా మహిళలే వాలంటరీగా వెళ్లి రిప్రజెంటేషన్ ఇచ్చి పొదుపు అనేదాన్ని వాళ్లు వాలంటరీగా తీసుకున్నటువంటి ఉద్యమం. అది మారి మారి నెల్లూరు జిల్లాలో ప్రారంభించబడినటువంటి పొదుపు ఉద్యమం ఈరోజు కోట్ల రూపాయలతో బ్యాంకుగా పరిణమించి పని చేస్తున్నారు. అదే ఉద్యమం చివరకు రాష్ట్రమంత కూడా అన్ని ప్రభుత్వాలు, అన్ని కూడా మొత్తం ముందుకు పోయి ఈరోజు ఈ రూపం వచ్చిందంటే చాలా సంతోషం, that credit goes to him. ఒరిజినల్‌గా మారుమూల పల్లెటూరులో వారి ఆధ్వర్యంలోనే ఆనాడు ఇది ప్రారంభించబడింది. ఏది ఏమైనా ఈరోజు ఎవరైనా ఆడపిల్లను పెళ్లి చేసుకోవాలంటే, ఆడపిల్లను బయటకు ఇవ్వాలంటే పది ఎకరాలున్న రైతుకు ఇచ్చేదానికంటే గవర్నమెంటు ఉద్యోగం ఉందా, ఉద్యోగం ఉంటేనే మా పిల్లను ఇస్తాం అంటున్నారు అంటే లైఫ్ సెక్యూరిటీ, జాబ్ గ్యారంటీ అల్టిమేట్‌గా ఏదో పించన్ వస్తుంది, వాళ్లకు ప్రావిడెంట్ ఫండ్ ఉంటుంది, GPFలు ఉంటాయి, వాళ్లకు వృద్ధాప్యంలో మంచి సెక్యూరిటీ ఉంటుందనే అభిప్రాయంతో ఉన్నటువంటి వాతావరణం. ప్రావిడెంట్ ఫండ్ కంటే వాళ్లు ఈరోజు 12% కట్టాలి. 12% ఎంప్లాయీస్ షేర్ కట్టాలి. అంత కడితే చివరగా వచ్చేది రూ.25,000 కంటే ఎక్కువ రాదు. ఇక పెన్షన్ చూస్తే రూ.1600/- నుంచి మొదలవుతుంది. కొన్ని కేసులలో రూ.600/-, 700/- నుంచి వస్తుంది. కేవలం నెలకు రూ.30/- కడుతుంటే దీనికి దాదాపు రూ.2,118/- పింఛను ఫెసిలిటీ అంటే ఇది నభూతో న భవిష్యతి. నిజంగా ఇది పేద ప్రజానీకానికి ఉపయోగం, అయితే మన మిత్రులు కొంత మంది ఎలక్షన్స్ ముందు ఇవన్నీ పథకాలు పెడుతున్నారు అంటున్నారు కాని ఎలక్షన్స్ అవుతూనే ముఖ్యమంత్రి గారు పదవీ స్వీకారం చేసిన వెంటనే తన తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైలుపైననే చేశారు. మన పెద్దలు రోశయ్య గారు సి.ఎల్.పి మీటింగులో చెప్పారు టి.జి.వెంకటేశ్ గారు రూ.లక్ష ఇస్తాను ప్రభుత్వం పెట్టే స్కీమ్స్ కనుక ఎవరైనా చెప్పగలిగితే అన్నాడు. మేము మూడు రోజుల నుంచి ఎక్సర్‌సైజ్ చేసి లెక్కవేస్తే 167 స్కీమ్స్ వచ్చాయండి. This has become 168. ఒకదాని కంటే ఒకటి మించినదిగా స్కీమ్స్ ఇచ్చారు. ఉచిత విద్యుత్ ఇచ్చారు, అబ్బా ఇంతకంటే ఇంకా ఎక్కువ ఏం చేయగలరు అనుకున్నాం, తరువాత పావలా వడ్డీ స్కీమ్ పెట్లారు ఇది దాన్ని మించి పోయింది.

ఒకదానినొకటి మించి మించి ఈరోజు మహిళలకు పించను పథకం అంటే ఈరోజు మిత్రులు ఏదో భస్మాసుర హస్తం, ఆ హస్తం, ఈ హస్తం అంటే మహిళలకు ద్రోహమవుతుంది. మహిళామ తల్లులకు, పేద వర్గాలకు ద్రోహం చేసినట్లు అవుతుంది. ఈ స్కీం ఎన్నికలు వచ్చాయి కాబట్టి పెట్టారు అంటే ఎట్లా? ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఉద్యమాలు పట్టుకుని మాకు ఇళ్ల స్థళాలు ఇవ్వండి, పొలాలు ఇవ్వండి అని విపరీతమైన ఉద్యమాలు నడుస్తున్నాయి. ప్రతి రోజు ధర్నాలు, ప్రతి రోజు దిష్టి బొమ్మలు తగలబెట్టడం ఎందుకండీ, ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి. కాబట్టి ప్రతి పార్టీ కూడా ఎన్నికలలో వాళ్ల వాళ్లకు తగినట్లుగానే చేస్తున్నారు. (*) దాన్ని గురించి నేను ఒకర్ని విమర్శించను. ఇది రొటీన్ క్రమంలో ఈరోజుది కాదు నాలుగు నెలల క్రితమే ముఖ్యమంత్రిగారు దీని గురించి మాట్లాడారు, చాలా సంతోషం.

(టి.డి.పి సభ్యులు శ్రీ అనుముల రేవంత్‌రెడ్డి నుంచి అంతరాయం)

అధ్యక్షా, దయచేసి మీకు మనవి చేసేది ఏమిటంటే ఈ హౌజ్‌లో ప్రతి దానికి అతను ఒక్కడే న్యూసెన్సు చేస్తాడు.

మిస్టర్ ఛైర్మన్:- రాధాక్రిష్ణయ్యగారు సబ్జెక్టు అంతా బాగుంది, బిల్లు బాగానే ఉంది అని చెబుతూనే ఉన్నారు. ఎక్కడికక్కడ మాట్లాడుతూనే ఉన్నారు.

సా. 5.20

(అంతరాయం)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: అధ్యక్షా, ప్రతి దానికి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు అడ్డు తగులుతున్నారు. నేను మాట్లాడుతుంటే, ఆయన ఏదో మాట్లాడుతున్నాడు. గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుముకున్నట్టుగా వుంది ఆయన వ్యవహారం.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : ఒక సభ్యులు మాట్లాడుతూ వుంటే, అడ్డంకిగా ఏదో ఆయన మాట్లాడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్: బూదాటి రాధాకృష్ణయ్య గారు మీరు కూర్చొండి. I will see the record and correct it. No discussion is necessary on this subject. ఒకరు మాట్లాడుతూ వుంటే మరొకరు అడ్డుకుంటారు. ఏమిటిది?

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: అధ్యక్షా, ఈ బిల్లు ద్వారా నేను మంత్రి గారికి మనవి చేసేదేమిటంటే, చేనేత కార్మికునికి పది సంవత్సరాలు మామూలుగా ఇస్తున్న పెన్షన్‌లో కూడా రాయితీ ఇవ్వడం జరిగింది. అదే రాయితీ ప్రకారం, ఈ పథకంలో కూడా మహిళలకు పది సంవత్సరాల రాయితీని కంటిన్యూ చేయాల్సిందిగా నేను మనవి చేస్తూ, ఈ పథకానికి సంబంధించిన బిల్లును మంత్రి గారు సభలో ఆమోదానికై ప్రవేశపెట్టినందుకు వారిని పూర్తిగా సమర్థిస్తూ, మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ రాష్ట్రంలోని యావత్తు మహిళా ప్రపంచం దేశంలోనే ఒక మలుపు తిరిగిందని మనవి చేస్తూ, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, పెద్దలు, రాష్ట్ర మంత్రివర్యులైన డా.జి.చిన్నారెడ్డి గారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లు బీద ప్రజలకు చాలా ఉపయోగపడుతోంది. ఒక్క రూపాయిని రోజు వాళ్లు ఆదా చేసినట్లైతే, వారికి ఎంతో ప్రయోజనం చివరి దశలో కల్గుతుంది.

(అంతరాయం)

---

(*) Expunged as ordered by Chair.

మిస్టర్ ఛైర్మన్: అందరికి అవకాశం ఇస్తాను. కూర్చొండి. ఏమి చేయమంటారు, అందరూ అవకాశం ఇవ్వమని కోరుతున్నారు. మీరే చెప్పండి, దాడి వీరభద్రరావు గారు. గుడిలో తీర్థం, ప్రసాదం అడిగినట్టుగా అందరు అడుగుతున్నారు. పూజారి తీర్థం, ప్రసాదం పంచినట్టుగా అందరికి అవకాశం ఇస్తాను. బి.మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

(సభలో నవ్వులు, చప్పట్లు)

శ్రీ బి.మోహన్‌రెడ్డి: ఈ స్కీము చాలా బాగుంది. ఇంకా చెప్పాలంటే బ్రహ్మాండంగా వుంది. ఈ స్కీము గురించి క్రికెట్ బాషలో చెప్పాలంటే, రాత్రి శ్రీలంక దేశంతో మన దేశం అక్కడ జరిగిన ట్వంటీ ట్వంటీ మ్యాచ్‌లో ఆడి పఠాన్ బ్రదర్స్ ఏ విధంగా నైతే బ్యాటింగ్ చేసి మన దేశాన్ని గెలిపించారో ఆ విధంగా, ఈ స్కీమ్ వుందని చెప్పక తప్పదు. ఎందుకంటే బీద ప్రజలకు, తిండికి నోచుకోని పేద ప్రజలకు, ఏ పద్ధతిలోనైతే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో, సంఘాలు పెట్టుకుని, వాళ్లు డబ్బు ఆదా చేసుకుంటే, ఆపత్కాలంలో అది ఆదుకోవడమే కాకుండా, సామాజికంగా వారికి ఒక స్టేటస్ రావడానికి ఈ బిల్లు దోహదపడుతుంది. రెండవ విషయం, ఇటువంటి ఆలోచన వచ్చినటువంటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని నిజంగా అందరూ అభినందించాల్సిందే. అయితే కొందరు దీన్ని రాజకీయంగా ఎన్నికలు రాబోతున్న తరుణంలో తీసుకువచ్చిన బిల్లు అని వ్యాఖ్యానిస్తున్నారు. ఆ విధంగా అనుకుంటే, గత నాలుగున్నరేళ్లుగా వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు చాలా పథకాలను ప్రజల కొరకు తీసుకువచ్చారు. వాటినన్నింటిని అభినందించకుండా, అనేక రకాలుగా వాటిపై విమర్శలు చేశారు. ఇప్పుడు దీన్ని ఒక విధంగా అభినందిస్తూ, మరల ఎన్నికల ముందు మహిళల ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బిల్లు అని ఒక మైనస్ పాయింట్‌ను సభ్యులు చెబుతున్నారు. అయితే, ఇక్కడ నేను ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఎన్నికల ముందు గానీ, వేరే విధంగానైనా గానీ, బీద ప్రజలకు ప్రయోజనం జరుగుతుందా, లేదా అనేదే ఇక్కడి ముఖ్యమైన అంశం. నిండు హృదయంతో మంత్రి గారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును నేను అభినందిస్తూ, దీని ఆమోదానికి నా మద్దతును తెలుపుతున్నాను.

శ్రీ యం.వి.ఎస్. శర్మ: అధ్యక్షా, ఈ బిల్లు మీద ఒకటి, రెండు విషయాలను నేను గౌరవ మంత్రి గారిని క్లారిఫికేషన్స్ అడుగదలచాను. గతంలో నేను ఇరవై సంవత్సరాలు లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసి వున్నాను. కొన్ని క్వాలిఫైయింగ్ ఎగ్జామినేషన్స్ వ్రాసి,పాసైనాను కాబట్టి ఒకటి, రెండు విషయాలను నేను అడుగగలనని అనుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : కౌన్సిల్ సభ్యునిగా ఎనైనా అడుగవచ్చు.

శ్రీ యం.వి.ఎస్. శర్మ: ఎమ్మెల్సీగా అడుగవచ్చుంటే, అడుగవచ్చు. చాలా మంది మాట్లాడారు. అందరు మాట్లాడినట్టుగానే వుంటుంది. ఇప్పుడు అందులో వాల్యుయేషన్ రిపోర్టు అనేది ఒకటి వుంటుంది. ప్రస్తుతం మన రాష్ట్రంలో సగటు మహిళల జీవన ప్రమాణం సగటు పురుషుని జీవన ప్రమాణం కంటే తక్కువగా వుంది. అందుకని పెన్షన్ పొందేటటువంటి కాలం ఎంత వుంటుందనేది కూడా లెక్కవేస్తారు. అంటే రిస్క్ కవర్ చేసినప్పుడు, వాల్యుయేషన్ రిపోర్టు అనే ఒకదాన్ని తీసుకుంటారు. మన రాష్ట్రంలో ఈ జీవన ప్రమాణాల మీద బేస్డ్‌గా తీసుకున్నారా లేదా అనే విషయం ఆలోచించాలి. ఎందుకంటే గవర్నమెంటు కంట్రిబ్యూషన్ అనేది ఫిక్సడ్ కంట్రిబ్యూషన్ వుండకూడదు. ఒకవేళ వాల్యుయేషన్ రిపోర్టు ఎక్స్‌పీరియన్స్ తేడా వస్తే ఎక్కువ డబ్బులు ప్రభుత్వం తరుపున భరించాల్సినటువంటి అగత్యం వుంటుంది. అటువంటి లేవరేజ్ దానైనా ఏర్పాటు చేసుకోవాలి. అలాగే రెండవ విషయమేమిటంటే, ఇందులో ఇండివిజ్యువల్ విషయానికొస్తే, ఎల్.ఐ.సి.లో ఒక పాలసీని ఎవరైన కట్టినట్లైతే, అది జీవిత కాలపు కమిట్‌మెంట్. ఇప్పుడు గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఈ అభయ హస్తం అనే పథకం చాలా చిన్న స్కీమ్ అని నేను అనుకోవడం లేదు. ఒక లైఫ్ లాంగ్ కమిట్‌మెంట్‌కు సంబంధించినటువంటి పథకం ఇది. మన రాష్ట్రంలో సుమారు ఒక కోటి ఇరవై లక్షల మంది మహిళలకు సంబంధించిన కమిట్‌మెంట్ అది. ఎంత ఎక్కువ మంది వుంటే అంత పెద్ద కమిట్‌మెంట్ అది. It is a greater task than what has actually been presented. బహుశ, దాని లోతుపాతులు అర్థం కావాలంటే ఆ పథకానికి సంబంధించి ఒక పెద్ద యంత్రాంగం అవసరమౌతుంది. ఇప్పుడు స్టేట్ గవర్నమెంటు వారు నడుపుకునేటటువంటి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం లాంటివి కూడా వున్నాయి. క్లైమ్స్ సెటిల్‌మెంట్ల దగ్గర, పేమెంట్ల దగ్గర వస్తున్నటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ఈ పథకంలో రాష్ట్రం మొత్తం మీద ఒక కోటి ఇరవై లక్షల మంది మహిళా లబ్ధిదారులున్నప్పుడు వాళ్లను ఆర్గనైజ్ చేయడానికి పెట్టేటటువంటి నోడల్ ఏజెన్సీస్ మరియు వాటి నిర్వహణ ఇదంతా కూడా ఒక భారీ ప్రయత్నం. చాలామంది ఆందోళన చెందుతున్నట్టుగా ఎన్నికల వ్యవహారంగా ఈ పథకం వుండదు. ఎందుకంటే లబ్ధిదారులకు బెనిఫిట్స్ వచ్చేసరికి క్రొత్త ప్రభుత్వం వస్తుంది. అందుకనీ, ఆ పథకం గురించి ఇప్పుడు చెప్పుకోవడానికి పనికి వస్తుంది. ఎలాగు వాళ్లు ఎన్నికల ప్రచారాల్లో దీని గురించి కూడా చెప్పుకుంటారు. దీనిపైన ఆందోళన పడనక్కర్లేదు. ఒక మంచి పని జరిగితే దాన్ని అందరూ ఆహ్వానించాల్సిందే. అందుకని, ఈ పథకం యొక్క ఇండివిజ్యాల్ అకౌంట్ మెయింటెనెన్స్‌కు సంబంధించిన పద్ధతిని, రూల్స్‌ను, చట్టం తరువాత రూల్స్‌ను ఫ్రేమ్ చేస్తారు కాబట్టి ఆ రూల్స్‌లో ఇండివిజ్యువల్ మహిళకు పట్టా అందించేటటువంటి ఏర్పాటు వుందా? ఇండివిజ్యువల్ అకౌంట్ మెయింటెన్ చేయాలని వుంది. కానీ, ఇండివిజ్యువల్ మహిళకు ఒక పట్టా వుంటే బావుంటుంది. ఉదాహరణకు ఒక మహిళ పుట్టింటి దగ్గర వున్నప్పుడు స్కీమ్‌లో జాయిన్ అవుతుంది. జాయిన్ అయిన తరువాత పెళ్లి అయి, అత్తగారింటికి వెళ్లినప్పుడు ఈ అకౌంట్ ఇక్కడ టర్మినేట్ అయిపోతుంది. ఈ గ్రూప్‌లో ఆవిడ వుండదు. అక్కడికి వెళ్లినాక వేరే క్రొత్త గ్రూప్‌కు మారే పరిస్థితి వస్తుంది. అటువంటి ఛేంజెస్ వచ్చినప్పుడు, అనుకోని మార్పులు సంభవించినప్పుడు వాటికి సంబంధించి కంటిన్యూటి మెయింటెనెన్స్ చేయాలంటే ఇండివిజ్యువల్ అకౌంట్ మెయింటెనెన్స్ చేస్తేనే చాలదు. ఇండివిజ్యువల్ మహిళకు పట్టా కూడా ఇవ్వాలి. ఆ మహిళ ఎక్కడ వున్నాకూడా బెనిఫిట్స్ క్లైమ్ చేయడానికి దాని వల్ల అవకాశం వుంటుంది. అలాగే పర్మనెంట్ అకౌంట్ నెంబరు ఒకదాన్ని ఇండివిజ్యువల్‌గా మహిళలకు ఇవాల్సి వుంటుంది.

అలాగే, ఈ పథకంలో గౌరవ మంత్రి గారు చెప్పేటటువంటి ఒక అంశంతో నేను ఏకీభవించడం లేదు. అది ఏమిటంటే కట్టేటటువంటి మొత్తం పదహేను వేల రూపాయలని చెబుతున్నారు. దాన్ని తక్కువ చేసి వారు చూపిస్తున్నారు. ప్రతి సంవత్సరం మనం కట్టే డబ్బులు ఆరేళ్ల తరువాత రెట్టింపు అవుతాయి. పి.ఎఫ్.

అకౌంట్‌లో గాని, ఇంకా ఇతర స్కీముల్లో గానీ మనం కట్టే డబ్బులు ఆరేళ్లకు రెట్టింపవుతాయి. వారు చెప్పినట్టుగా, ముప్పై వేల రూపాయలను వారికి డెత్ క్లెయిమ్ అందజేస్తారని చెప్పేది ఏదైతే వుందో, ఆ మొత్తాన్ని ఇంకా పెంచవచ్చు. కానీ ప్రాథమిక దశలోనే మొదటి రోజునే ఆ విషయాన్ని చెప్పలేము. అందుకనే నేను వాల్యుయేషన్ రిపోర్టు అనే విషయాన్ని ప్రస్తావించాను. వాల్యుయేషన్ రిపోర్టును తీసుకుని దానిబట్టి సూటబుల్‌గా ఈ మొత్తాన్ని పెంచాలి. ఇందులో, "other than the minimum monthly pension prescribed by the Government, there shall be neither any implicit nor explicit assurance of returns on investment of subscriber contributions or Government contributions" అని అన్నారు. ఇది ఒక నెగటివ్ అర్థాన్ని ఇచ్చే అవకాశం వుంది. పాజిటివ్ అర్థం కూడా, ఈ రోజు గవర్నమెంటు యష్యూరెన్స్ ఇవ్వలేదు. కానీ అదనంగా జనరేట్ అయ్యేటటువంటి వెల్త్, ఆ ఇన్వెస్టిమెంట్ చేసినప్పుడు గానీ, లేదా వీళ్లు కట్టినటువంటి డబ్బులకు మార్కెట్ లో వున్నటువంటి ఇంటరెస్ట్ రేట్ ఫ్లక్చువేషన్స్‌ను బట్టి గానీ, ఆ ఇండివిజ్యువల్ అకౌంట్‌కు ఎక్కువ డబ్బులొస్తే, ఆ ఎక్కువగా వచ్చే డబ్బులు కూడా వారికి చెందేటటువంటి బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందనే పదాన్ని అందులో చేరిస్తే, అది నెగటివ్ మీనింగ్ వచ్చే విధంగా వుండదు. లేకపోతే ఐదు వందల రూపాయలకు మించి మాకేమి బాధ్యత లేదు, మిగితాది మాకేమి సంబంధంలేదని తెలిపే ఒక నెగటివ్ అర్థం ఇందులో వున్నది. ఆ నెగటివ్ అర్థం ఈ పథకాన్ని మొత్తం డిఫీట్ చేస్తుందనేది నా అభిప్రాయం. ఈ చట్టం, ఈ పథకం అమలు జరగాలనే సదుద్దేశంతోటే నేను విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. చివరి పాయింట్ ఏమిటంటే, ఇందులో మనం మోర్టాలిటి రేట్ మన రాష్ట్రానిది దృష్టిలో పెట్టుకుని, అరవై సంవత్సరాల వయస్సు కాకుండా పెన్షనబుల్ వయస్సు 55 సంవత్సరాలకు తగ్గిస్తే సముచితంగా వుంటుందనేది నా అభిప్రాయం. ఆ విషయాన్ని కూడా పరిశీలించాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

సా. 5.30

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కోటిమంది మహిళలకు ఉపయోగపడేటటువంటి ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను. సాధారణంగా ఎల్.ఐ.సి. చేసుకునే వారికి మెడికల్ చెకప్ చేస్తారు. 18 సంవత్సరాలలోనే ఈ పథకంలో చేరవచ్చు అంటారు. స్వయం సహాయక బృందాలలో ఉన్నప్పుడు వాళ్ళకి మెడికల్ చెకప్ లేకుండానే ఈ పథకంలో చేరే దానికి అవకాశం ఉందా అని మంత్రిగారిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ :- అధ్యక్షా, కోటీ ఇరవై ఐదు లక్షల మందికి ఉపయోగపడేటటువంటి ఈ పథకం ఆహ్వానించతగినది. దీనిని ఆర్గనైజ్ చేయడం అనేది పెద్ద సమస్య. ప్రతి ఒక్కరి దగ్గర నుండి రూపాయి తీసుకుని, గవర్నమెంట్ దగ్గర నుండి దీనిని ఆర్గనైజ్ చేసేది చాలా పకడ్బందిగా చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వపాలనలో ఎన్.ఆర్.ఐ.జి.ఎస్.లో వచ్చినటువంటి అనుభవాలన్నీ తీసుకుని, పకడ్బందిగా దీనిని అమలు చేయవలసినటువంటి బాధ్యతాయుతమైన పద్ధతిలో ఉండాలి. ఈ బిల్లులో విరమణ వయస్సు అనేది స్పష్టంగా లేదు, ఇది స్పష్టంగా ఉండాలి. సభ్యులు చెంగళరాయుడు గారు 65 సంవత్సరాల వయస్సు అని పొడిగిస్తున్నారు. కానీ 55 సంవత్సరాలకు చెయ్యాలని శర్మ గారు చెప్పారు. పల్లెటూర్లలో ఉన్నటువంటి కూలీలు, వారి జవసత్వాలు అన్నీ ఉడిగిపోయి ఉంటాయి, పట్టణాలలో స్త్రీలలాగా కాదు కాబట్టి 55 సంవత్సరాలకు తగ్గించి, విరమణ వయసుని క్లారిఫై చేసి, వ్రాత పూర్వకంగా పెట్టడం అవసరమని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల పది నెలలు పూర్తి అయినది. ఈ నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో వీళ్ళకి గుర్తు రాలేదా? హఠాత్తుగా రాత్రికి రాత్రి ...

(అంతరాయం)

ఒకటవ పాయింట్ ఈ పథకం ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. రెండవది రోజుకి ఒక రూపాయి చొప్పున కడితే, సంవత్సరానికి 360 రూపాయలు అవుతుంది. గవర్నమెంట్ రూ. 360 ఇస్తున్నది. మొత్తం రూ. 720 అవుతున్నది. 10 శాతం వడ్డీ వేసుకున్నా దాదాపు 45 సంవత్సరాలు కడతారు కాబట్టి, రూ. 4.04 లక్షలు అవుతుంది. ఈ 4.4 లక్షలకు రూ. 500 ఇచ్చేది చాలా అన్యాయం. దాదాపు రూ. 3,300 రూపాయలు ఇచ్చేలాగా కాలిక్యులేట్ చెయ్యండి, దీనిని పెంచే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. రూ. 500 చాలదు, అది కట్టే అమౌంట్‌కి ఎక్కువ వస్తుంది. తప్పనిసరిగా ఈ అమౌంట్ పెంచవలసిన అవసరం ఉంది. మహిళల మీద ప్రేమ, అభిమానం, గౌరవం మాకు ఉంది, మీకు ఉంది. దీనిని రూ. 500 రూపాయలకు పెంచండి. రెండవ విషయం సభ్యులు చెప్పారు 60 సంవత్సరాలంటే చాలా కష్టం. శక్తి అంతా ఉడిగిపోయి ఉంటుంది కాబట్టి చాలా ఇబ్బంది. 50 సంవత్సరాల తరువాత పనిచేసే అవకాశం లేదు. 50 సంవత్సరాలకే ఈ పథకాన్ని అమలు చేసేటటువంటి ఆలోచన చేస్తున్నారా! ఇన్సూరెన్స్ క్లైములో రూ. 30,000, రూ. 40,000 చేస్తే చాలదు, లక్ష రూపాయలు చేస్తే మహిళ సంతోషపడుతుంది కావున ఇది పెంచే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా, ఇవన్నీ ఆలోచన చేసి, సెలెక్షన్ కమిటీకి పంపిస్తే మా ఆలోచనలు తెలియజేస్తాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం :- అధ్యక్షా, ఈ బిల్లు నూటికి నూరుపాళ్లు ఆహ్వానించతగినది. దీనికి సూక్ష్మ రూపంలో చిత్తూరు జిల్లాలో ఇలాంటి పథకం అమలులో ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లా కలెక్టరు నిర్వహిస్తున్నారు. దీనికి మెకానిజం కావాలని శర్మగారు, విల్సన్ గారు చెప్పారు. ప్రభుత్వ గ్రూపులలో నుంచి ఒక మెకానిజాన్ని డెవలప్ చేసి, ఆ డబ్బు కలెక్ట్ చేసి, జాగ్రత్తగా కట్టడం, చనిపోయినప్పుడు ఆ వివరాలు తెలియజేయడం. కంప్యూటర్ సెంటర్‌ని ఏర్పాటు చేసి, మహిళలే దానిని నిర్వహించేలాగా ఏర్పాటు చేయడం, ఎప్పటికప్పుడు వివరాలన్నీ సేకరిస్తూ, ఆ ప్రమాదంలో వారికి రావలసిన అమౌంట్ ఎల్.ఐ.సి. నుంచి క్లైమ్ వచ్చే లోపల థ్రిఫ్ట్ గ్రూపులో నుంచి డబ్బు ఇచ్చేటటువంటి మెకానిజాన్ని చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేశారు. మొదటిది రెగ్యులర్‌గా వీళ్ళ దగ్గర నుంచి కాంట్రిబ్యూషన్ వసూలు చేసే సెల్ఫ్ మోకానిజం ఎక్కడికక్కడ ఏర్పాటుచేసుకోవడం, రెండవది చనిపోయినప్పుడు ధృవీకరణ డబ్బులు అందచేయడం ఇవన్నీ చేయడానికి కావలసిన మెకానిజం – రెండింటిని చిత్తూరు జిల్లాలో చాలా అద్భుతంగా నిర్వహించారు. ఈ పథకం సక్సెస్‌ఫుల్‌గా జరుగుతున్నది. కేవలం ఎల్.ఐ.సి. వారి యంత్రాంగం మీదనే ఆధారపడకుండా, పొదుపు గ్రూపులకి సంబంధించిన మెకానిజాన్ని వీరికి ఏర్పాటు చేసినట్లయితే ఈ పథకం పకడ్బందీగా అమలవుతుంది. బాధితులకు వెంటనే డబ్బులు అందుతాయి, వారికి నమ్మకం కూడా కలుగుతుంది. మంత్రిగారు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరుతూ ఈ బిల్లుని మేం స్వాగతిస్తున్నాం.

శ్రీ దాచూరి రామిరెడ్డి :- ఇటువంటి సంక్షేమ పథకం మా జిల్లాలో, మా సంఘం తరఫున 1994 సంవత్సరం నుంచి అమలు జరుపుతున్నాం. రూ.150 సంవత్సరానికి కడితే సరిపోయినప్పుడు, రూ. 60,000 వెంటనే మరుసటి రోజుకి ఇస్తున్నాం. చిత్తూరు జిల్లా కలెక్టరుగారు ఇచ్చిన దాంట్లో కేవలం చనిపోయినప్పుడు

పెన్షనే కాకుండా, పిల్లలకి చదువులకి కూడా నెలకి ఇంత ఇస్తున్నామని చెప్పారు. అలాగే మిగులు డబ్బుని ప్రజలకి శక్తి ఉంటే ఇస్తారు, లేకపోతే లేదు అనే ప్రొవిజన్ పెట్టాలని కోరుతున్నాం.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ఊహకందని విధంగా ఒకటి, ఒకటి ఈ 5 సంవత్సరాల కాలంలో చేసుకుంటూ వచ్చారు. వారి చేసినటువంటి ప్లాన్‌లో భాగంగా ఇది చివరకి వచ్చింది తప్ప, ఎన్నికల హామీ కాదని భావిస్తున్నాం. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీంలో ఉన్న పెన్షన్ పథకాన్ని ఇవ్వడం ద్వారా మహిళలకు పొదుపుచేసుకునే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎప్పుడైతే మహిళలు ఈ రకమైన అవగాహనకు వచ్చి ప్రభుత్వ పొదుపు పథకాల గురించి తెలుసుకుంటారో, ఆటోమేటిక్‌గా ఆ కుటుంబం, ఆ గ్రామం, ఆ రాష్ట్రం కూడా అభివృద్ధిలోకి రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ పథకాన్ని ఆలోచించిన వారికి, దీనికి బడ్జెట్ కేటాయించినటువంటి రోశయ్యగారికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) :- అధ్యక్షా, పెద్దలు ఎల్.ఐ.సి.తోనూ, మిగిలిన ఆర్థికవేత్తలతో మాట్లాడి ఈ బిల్లు తీసుకువచ్చి ఉంటారు కాబట్టి, ఇందులో మేము సజెషన్స్ ఇవ్వవలసినవసరం కనపడలేదు. మొట్టమొదటగా ఈ ఐదు సంవత్సరాలలో తీసుకువచ్చిన బిల్లులలో, ఇంత మంచి బిల్లు ముఖ్యమంత్రిగారు, వారి కాబినెట్ పెట్టడం, ఈ అదృష్టం చిన్నారెడ్డికి రావడం వల్ల, చరిత్రలో ఆయన పేరు నిలిచిపోవడానికి మంచి అవకాశం దొరికింది. ఇది ఎన్నికల ముందు పెట్టారనడానికి ఆస్కారం లేదు. పొదుపు అనే పదాన్ని భారతదేశంలో మొట్ట మొదటగా వాడింది శ్రీ పి.వి. నరసింహారావు. ఆ రోజున నెలకి నాలుగు రూపాయలు కట్టమని అన్నారు, భారతదేశంలో ఎలా చేస్తారని నేను అడిగాను. మీరు ఎలా అయితే క్రింద మెకానిజం ఎలా చేస్తున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నారో, అలాగే మేము నరసింహారావుగారిని అడగడం జరిగింది. రెండు నెలల కాలంలో రూ. 600 కోట్ల రూపాయలు మాచింగ్ గ్రాంట్ క్రింద రిలీజ్ చేయవలసిన అవసరం వచ్చింది. భారతదేశంలో ఒక రివల్యూషనరీ యాక్ట్ క్రింద వచ్చింది. మీరు ఎవరూ సంకోచించవలసిన అవసరం లేదు. ఎవరూ కష్టపడకుండానే, అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సుమారు ఆరు నెలల పాటు అన్ని గ్రామాలు కాలినడకన తిరిగి, ఆయన అధికారంలోకి వచ్చాక కూడా నలభై సార్లు అన్ని గ్రామాలు తిరిగారు. సుమారు 30 - 40 శాతం ఆయన హైదరాబాద్‌లో సెక్రటేరియట్‌లో ఉండి ఉంటారు. మిగిలిన కాలం అంతా ప్రజలలో, సమావేశాలలో క్రింద ఉన్న ప్రజలతో, మమేకం అయ్యి అక్కడ నుంచి తీసుకున్న భావాలు ఏవైతే ఉన్నాయో అవి ఒకే రోజు రావాలనే అవసరం లేదుగా.....

సా. 5.40

నేను ఒక స్కీము పెట్టబోతున్నాను, భారతదేశంలో మహిళలకు ఎక్కడా లేనటువంటి స్కీము పెట్టబో తున్నాను, రక్షణ కల్పించేది, మీరు ఆలోచించుకుని చెప్పమని ఒక నెల రోజుల క్రితం టీవీ ఛానల్సులో అనడం నేను చూడటం జరిగింది. దాని తర్వాత వచ్చిన పరిణామం ఏదైతే వున్నదో అది మామూలు పరిణామం కాదు. భారతదేశంలో దీనిని కాదనే ఆస్కారం లేని విధంగా చేసినది. ఈ స్కీములో కింద ఉన్న అధికారులతో కూడా నేను మాట్లాడటం జరిగింది. వాళ్లు నా వద్దకు వచ్చారు. కింద ఎల్‌డిసి స్థాయిలో, మండల్ లెవెల్లో కూడా

అందరికీ యిది అర్థం కావడం జరిగింది. దీనికి కావలసిన కొన్ని చెక్కులు కూడా ఇవ్వడం జరిగింది, తర్వాత కుదరదని. ఇది మహిళలకు సంబంధించి ఒక రివల్యూషన్ గా పరిగణించవలసిన అవసరం ఉంది.

(బెల్)

మీరు బెల్ కొట్టేరు కాబట్టి ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. ఈ ప్రభుత్వం టెర్మ్ ఇంకా రెండు నెలలు కాబట్టి, ఇది ఆఖరు సెషన్ కాబట్టి మాట్లాడదలచుకున్నాను. ఓట్ల కోసం కాదు. భారతదేశంలో స్త్రీలను మరింత ఇన్‌వాల్వ్ చేయాలని, గ్రూప్పు ద్వారా చేయడం వల్ల ఫ్యామిలీ ప్లానింగ్‌కు కూడా కొంత ఉప యోగపడుతుందని చెబుతున్నాను. ఇది నేను చెప్పిన మాట కాదు. ఒక డాక్టరు మిత్రుడు చెప్పాడు. సర్వీస్ సెక్టారు అంతా ఆడపిల్లలతో ఇవ్వండి. ఫ్యామిలీ ప్లానింగ్ అంతా ఇండియాలో కష్టపడకుండా వస్తుంది అని. జనాభా కూడా తగ్గుతుంది అని. ఎట్లా అని అడిగితే, స్త్రీ ఎప్పుడైతే బజారులోకి వెళ్లవలసిన అవసరం వుందో, ఒక ఎల్‌డిసి గా గాని, ఒక కండక్టరు గా గాని వెళ్లాలంటే, తాను ఎట్లా వుండాలో, తోటి సంఘంలో ఎట్లా వుండాలి అనేది అనుకుని ఆరోగ్యంగా వుండటానికి ప్రయత్నం చేస్తారు. పిల్లల్ని కనే విషయంలో ఫ్యామిలీ ప్లానింగ్ ఉండా లని, లేకపోతే ఫ్యామిలీ బాగా వుండటానికి ఆస్కారం లేదని వాళ్లు అనుకుని, ఫ్యామిలీ ప్లానింగ్ భారత దేశంలో అవసరమని వారు భావిస్తారని ఆయన చెప్పిన మాటను నేను నమ్మాను. దానికి ఇవన్నీ తోడ్పడతాయి. రోశయ్య గారు చెప్పారు, ఇప్పుడు వచ్చిన సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్పు ద్వారా – వారి కన్నా నాకు ఎక్కువ తెలుసు అని కాదు – రివల్యూషన్ వచ్చిందని. ఈ వేళ ఏ గ్రామానికైనా వెళ్లండి. ఎక్కడికైనా వెళ్లండి. మిత్రులందరూ సపోర్టు చేశారు కాబట్టి, ఎవరినీ నిందించవలసిన అవసరం లేదు. గ్రామాలలో వారికి కావలసిన చైతన్యం వుంది. సర్వీసు సెక్టారులో ఏ ఉద్యోగం లేకుండా, పెద్దగా డబ్బు లేకుండా, కష్టం అంతా మోయకుండా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ప్రొడక్షను గాని, ఉద్యోగం గాని వాళ్లకు వాళ్లే క్రియేట్ చేసుకుని సెల్ఫ్‌గా బ్రతకడానికి గాని, సాంఘికంగా ముందుకు రావడానికి ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీలకు కావాలని, మొట్టమొదట 60 సంవత్సరాలు 70 సంవత్స రాల నుంచి గాంధీ గారి కాలం నుంచి ఇప్పటి వరకూ అనుకుంటూ వచ్చాము. ఆర్థిక స్వాతంత్ర్యం, సాంఘిక సమానత్వం వీటిలో ఇమిడి వుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును తెచ్చిన ప్రభుత్వాన్ని, రాజశేఖర రెడ్డి గారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లీ) : అధ్యక్షా, భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వానికీ రాని, ఏ ముఖ్యమంత్రికీ రాని ఆలోచన మన ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి ఒక విప్లవాత్మక పథకంగా రావడం చాలా అభినందించదగ్గ విషయం. ఈ ఆలోచన రావడమే కాదు ఈ ఆలోచనను అమలులోకి తీసుకువచ్చి, దానికి సహకరించిన గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి చిన్నారెడ్డి గారికి, ఆర్థిక శాఖామంత్రి రోశయ్య గారికి ధన్యవాదాలు తెలుపుతూ, అధికార యంత్రాంగం, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజు గారికి, స్పెషల్ సిఇవో విజయకుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రెండు క్లారిఫికేషన్లు అడుగుతున్నాను.

ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆమ్‌ఆద్మీ బీమా యోజన, ఇందిరా జీవిత బీమా యోజన వుండేవి. చనిపోయిన వారికి రూ.75 వేలు, పాక్షికంగా గాయపడిన వారికి రూ.37 వేలు వస్తుంది. ఈ పథ కంలో మహిళలకు ఆ ఇందిరా జీవిత బీమా యోజన ద్వారా అది కూడా వర్తిస్తుందా? ఈ పథకం వచ్చిన వారికి అది కూడా వస్తుందా రాదా?

రెండవది, అనంతపురం జిల్లాలో అనంత రక్ష అనే పథకం వుంది. దానిలో పొదుపు చేసుకుంటే రూ.50 వేలు, రూ.75 వేలు ఇస్తున్నారు. ఈ స్కీములో చేరిన వాళ్లకి ఆ అనంత రక్ష ద్వారా వచ్చేవి కూడా వస్తాయా?

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, మహిళా స్వయం సహకార గ్రూపులకు ఈ బిల్లు ఎంతవరకు ఉపయోగకరంగా వుంటుంది? ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాను. ఈ బిల్లులో రెండు అంశాలను మాత్రం ప్రస్తావిస్తున్నాను. ఉద్యోగస్తులకు గతంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఆర్థిక శాఖా మంత్రి గారు అవలంభించారు. ఆ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం మాదిరిగానే మహిళలకు కూడా ఆ స్కీమును వర్తింప జేస్తారా? కాని గతంలో ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ విధానం ద్వారా ప్రభుత్వ వాటా ఎంతైతే వుందో అది సరిగా జమ కావడం లేదు. ఉద్యోగులకే సరిగా జమ కానపుడు ఒక కోటి మంది మహిళలకు ఈ స్కీమును వర్తింప జేస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ వాటా సరిగా జమ అవుతుందన్న నమ్మకం ఆడవాళ్లకు కలగాలి. ఆ విధంగా మీరు సరిగా చేస్తారని ఆశిస్తున్నాము.

రెండవది, చాలా మంది మహిళలు మహిళా గ్రూపులలో లేరు. లేనటువంటి వాళ్లకు కూడా ఈ సౌకర్యం కల్పించాలి. కాబట్టి, గ్రూపులలో లేనివారు ఇందులో జాయిన్ అయ్యేట్లుగా ఇంకా ఎక్కువ ప్రచారం చేయాలి. ఇది మంచి పథకం కాబట్టి మంత్రి గారిని మరీ మరీ కోరుతున్నాను. ఇంతవరకూ ఈ శాసన మండలి సభ్యులకే ఈ విధానం మీద స్పష్టమైన అవగాహన లేదు. మీరు కరపత్రాలను ముద్రించారు గాని, ఇంతవరకూ అవి మాకు అందించలేదు. కాబట్టి, ప్రచారం విస్తృతంగా చేయాలి. మహిళలు అందరూ సభ్యులుగా చేరాలి. సభ్యులుగా చేరాక ఇన్స్యూరెన్సు పథకం వుంది కాబట్టి, ఆ ఇన్స్యూరెన్సు విధానం కూడా సక్రమంగా అమలు అయ్యేట్లు చూడాలి.

మూడవది, ఆఖరుగా, ఈ అకౌంట్సు అన్నీ సరిగా మెయిన్టెయిన్ చేసే మేనేజర్ సక్రమంగా చేయకపోతే వారి మీద ఎటువంటి చర్య తీసుకుంటారు? ఆ చర్య కూడా బిల్లులో స్పష్టంగా చెప్పలేదు. ఆ చర్యలన్నీ బిల్లులో స్పష్టంగా పొందుపరచేటట్లుగా ఈ బిల్లును సవరించాలి. ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు మా మంత్రి చిన్నా రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా . కె రాజ్య లక్ష్మి (నామినేటెడ్) : అధ్యక్షా, మహిళల గురించి ప్రవేశ పెట్టిన ఈ బిల్లును గురించి మహిళల కష్టసుఖాల గురించి చాలా బాగా తెలిసిన పురుషపుంగవులందరూ మాట్లాడాక ఆఖరుసారిగా నాకు అవకాశం యిచ్చినందుకు ఛైర్మన్ గారికి ధన్యవాదాలు.

మిష్టర్ ఛైర్మన్ : మీరు ఆఖరు కాదమ్మా. ఇంకా మాట్లాడే వారున్నారు.

డా. కె. రాజ్య లక్ష్మి : నేను మాట్లాడాలనుకున్నవి చాలా వరకూ కవరయ్యాయి. చాలా మంది మాట్లాడారు. కాని బిల్లులో కొన్ని అంశాలను గురించి మినిష్టరు గారిని అడుగుతున్నాను. ఒకటి, కంట్రిబ్యూషన్ 18 సంవత్సరాల నుంచి మొదలు పెట్టాక కొంత మంది 40 సంవత్సరాలప్పుడు, మరి కొంత మంది 45 సంవత్సరాలపుడు మొదలుపెట్టినపుడు వారు రోజుకు రూపాయి చొప్పున కాకుండా కొంత ఎక్కువగా కంట్రిబ్యూట్ చేసినట్లైతే ప్రభుత్వం రూపాయే యిస్తున్నప్పటికీ కూడా వారు కొంచెం ఎక్కువగా

కంట్రిబ్యూట్ చేసినట్లైతే వాళ్లకు పెన్షన్ ఎక్కువగా వచ్చే అవకాశం వుంది. ఆ విధంగా కూడా బిల్లులో ఏమైనా రూపొందిస్తున్నారా? అంటే వయసు 40 ఏళ్లు వచ్చిన వాళ్లు రూపాయి కాకుండా రెండు లేక మూడు రూపాయలు వారు కట్టగలిసంత కడితే ప్రభుత్వం మాత్రం రూపాయే యిచ్చినట్లైతే వారికి ఎక్కువ పెన్షన్ వచ్చే అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయడానికి ఏమైనా అవకాశం వుంటుందా?

రెండవది, మహిళలకు పొదుపు పథకం . పొదుపు కంట్రిబ్యూటరీ ప్లస్ ఇన్‌ష్యూరెన్సు పథకం అంటున్నప్పటికీ యిది ఒక విధంగా పొదుపు పథకమే. అటువంటప్పుడు మహిళలు వయసు వచ్చిన పిల్లలకు పెళ్లిళ్లు చేయాలనుకుంటే వీటి నుంచి అప్పు ఏమన్నా తీసుకునే అవకాశం వుంటుందా? మళ్లీ తిరిగి వాళ్లు కట్టే విధంగా. అటువంటి సౌకర్యం వుండే విధంగా చేసినట్లైతే ఆ విధంగా కూడా అవసరం వచ్చినప్పుడు కొంత మొత్తం వారు తీసుకోవడానికి అవకాశం వుంటుంది.

సా. 5.50

ఈ విషయాన్ని ఆలోచించాల్సిందిగా మంత్రి గార్ని కోరుతున్నాను. మూడవది, ఈ పొదుపు సంఘాలు నెల్లూరు జిల్లా గురించి చెప్పారు. విజయనగరం జిల్లాలో కూడా పొదుపు సంఘాల వారే యానిమల్ ఇన్స్యూరెన్స్‌ని చక్కగా నడుపుతున్నారు. యానిమల్ చనిపోయిన 18 గంటల్లో వారికి సమాచారం వస్తుంది. First installment గా ఫ్యూనరల్ ఎక్స్‌పెండీచర్ వారు ఇవ్వడం జరుగుతోంది. నేడు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. సంతోషం. దీన్ని డ్వాక్రా గ్రూపుల వారే మెయింటేన్ చేయగలరు. నోడల్ ఏజన్సీ, ఇదంతా స్త్రీల ద్వారానే జరగడం మంచిది. స్త్రీల ద్వారానే దీన్ని నడపాలని కోరుతున్నాను.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : అధ్యక్షా, 'అభయ హస్తం' పథకం మహిళలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు చాలా సహాయకారిగా ఉంటుంది. ఈ స్కీమ్ ద్వారా పిల్లల్ని చదివించుకోడానికి గానీ, మరేదైనా అవసరాలు ఉన్నప్పుడు, వారికి ముందు అప్పులు ఇచ్చే విధంగా సౌకర్యాలు కల్పిస్తే చాలా బాగుంటుంది. దీన్ని నోడల్ వ్యవస్థ ద్వారా కంటే కూడా, ఈ డ్వాక్రా గ్రూప్స్ ద్వారానే మేనేజ్ చేసుకొనే విధంగా ఏర్పాటు చేస్తే మంచింది. లేకపోతే, ఈ పథకం దారితప్పే అవకాశం ఉంటుంది. మహిళలైతే కరెక్టుగా చేస్తారు. అందుకే బ్యాంకుల వారు మహిళలపై నమ్మకం ఉంచి, అన్ని రకాలుగా ఆదుకొంటున్నారు. కాబట్టి, అదే విధంగా మీరూ చేయాలి. గ్రూపులకే కాకుండా, గ్రూప్స్ లో లేని మహిళలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని ఆ విధంగా చేస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ బిల్‌ని మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. బాధ్యత అనేది మహిళలకు తల్లి గర్భం నుండే వస్తుంది. పురుషులకు బాధ్యత తక్కువని నేననడం లేదు. ఈ పొదుపు మహిళలకు వెన్నతో పెట్టిన విద్య. ఈ రకంగా ప్రభుత్వం సహకరిస్తూ, బిల్లు తీసుకురావడాన్ని హర్షిస్తున్నాను. చెంగళరాయుడు గారుచెప్పినట్లు, డజను గాజుల కోసం, మూరెడు పూల కోసం, తండ్రిని, తల్లిని, అన్నను పెళ్లైయ్యాక భర్తను చేయిచాచి అడేగే పరిస్థితి గతం. కానీ నేడు బ్యాంకులోకి వెళ్లి, తలెత్తుకొని లక్షల వరకు అప్పు తెచ్చుకొనే పరిస్థితి మహిళలకు ఉంది. ఈ బిల్‌ని నేను మనసారా ఆహ్వానిస్తున్నాను. ధనవంతులు కూడా పట్టెడన్నం తల్లి దండ్రులకు పెట్టని పరిస్థితులు నేడు వస్తున్నాయి. రూ.500లు, 2500 లు 50, 60 సంవత్సరాలు దాటిన మహిళలకు ప్రభుత్వం ఈ రకంగా ఇస్తున్న సందర్భం, వారిలో మానసిక స్థైర్యం, ధైర్యం పెంచే విధంగా ఉంటుందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. దీన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (ఖమ్మం) : అధ్యక్షా, పితృస్వామ్య వ్యవస్థలో తరతరాలుగా అన్ ఆర్గనైజ్‌డ్‌గా ఉన్న అందరి గురించి ఆలోచించి, 60 సంవత్సరాలపైబడిన మహిళలకు పెన్షన్ వచ్చే విధానాన్ని ప్రవేశపెట్టి, వారు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బిల్‌ని మనసా వాచా స్వాగతిస్తున్నాను. అనార్గనైజ్డ్, అప్రెస్డ్ అండ్ డిప్రెస్డ్ అని ఎందుకు చెపుతున్నానంటే, ఈ సెక్టర్ మొత్తం కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉంది. వీరందరికి 60 సంవత్సరాలు దాటిన తరువాత, వారు వ్యవసాయం, మిగతా కార్యక్రమాలు చేసుకోడానికి ఆసరా లేక, శరీరంలో శక్తి లేక, ఎవరిపైనైనా ఆధారపడాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఇప్పుడు ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ పోయి, న్యూక్లియర్ కుటుంబ వ్యవస్థ వచ్చింది. చాలా ఇబ్బంకరమైన పరిస్థితి ఉన్న మాట వాస్తవం. అనేక సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో, దేశంలో ఉన్న వారంతా, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కావాలని అడుగుతున్న పరిస్థితుల్లో అన్ని పార్టీలు దీన్ని స్వాగతిస్తారని అనుకొంటున్నాను. కానీ కొంత మంది సభ్యులు ఆలస్యంగా, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేశారన్న మాటలు చెప్పడం కాస్త బాధాకరంగా ఉంది. ఈ రోజు రూపాయి కడితే రూపాయి వస్తుందనే భావంతో ప్రభుత్వం వారు ముందుకు వచ్చారు. భవిష్యత్తులో రూపాయి నుండి రెండు, లేక ఐదు రూపాయలు కావచ్చు. అలా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని చిన్న సూచన చేస్తున్నాను. ఈ బిల్‌ని ప్రవేశపెట్టినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

డా. పి.వి. రంగారావు (నామినేటెడ్) : అధ్యక్షా, 1992-93 ప్రాంతంలో నెల్లూరు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి జనారసరెడ్డి గారు, మా నాన్న గారు, కె.రాజు గారు ఈ ముగ్గురి సమక్షంలో ఈ విత్తు నాటబడింది. ఆ విత్తు పెరిగి పెద్దదైంది. దీన్ని యావత్ దేశ మంతా విస్తరించాలన్నది మా నాన్న (పి.వి.నరసింహారావు) గారి కల. చిన్నారెడ్డి గారు, రోశయ్య గారు రాష్ట్ర రథసారథి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజు గారు ఇక్కడే కూర్చున్నారు. వీరంతా కలిసి, వారు పెట్టిన విత్తనానికి ఈ రోజు ఫలాలందిస్తున్నారు మహిళా గ్రూప్స్‌కి చాలా సంతోషకరమైన విషయం ఏమంటే, ఇటువంటి మంచి కార్యక్రమానికి నా హృదయపూర్వకమైన అభినందనలు తెలుపడంతోబాటు రంధ్రాన్వేషణను మాని, ఎవరు ఎందుకు ఇచ్చారో, ఎవరు ఎందుకు మంచి పని చేస్తున్నారో అనికాక విశాలమైన దృక్పథంతో మహిళలకు ఉపయోగించే ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. విరమణ వయస్సు 60కి బదులు 55 చేయాలని చేస్తే బాగుంటుందని మిత్రులు రాధాకృష్ణ గారు చెప్పారు. గ్రామాల్లోని వారి జవసత్వాలు పట్టణాల్లో ఉన్న మహిళల కంటే తొందరగా పోయే అవకాశం ఉంటుంది. అందుకు గాను 55 సంవత్సరాల వయస్సు వరకు మాత్రమే పెడితే బాగుంటుందని భావిస్తున్నాను. ఇది సూచన మాత్రమే. ఈ పథకంలోకి రాని మహిళలు అనేక మంది ఉండి ఉంటారు. ఈ పథకంలో లేని మహి ళలకు కూడా దీన్ని వర్తింపజేయాలి. ఈ రాష్ట్రంలో ఒక కోటి 50 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు, ఇదే మాదిరి పథకం ఒక కోటి 50 లక్షల మంది విద్యార్థులకు విస్తరిస్తే బాగుంటుందని ఆలోచించాను. ప్రతి విద్యార్థికి పొదుపు నేర్పి, ఆ పొదుపులో భాగంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే, యాక్సిడెంట్ అయినప్పుడు రూ.30వేలు, మరణిస్తే 60వేల రూపాయల చొప్పున పేద కుటుంబాలకు ఇస్తే బాగుంటుంది.

సా. 6.00

ఒక చిన్న విషయం మాత్రం చెప్పి విరమిస్తాను. అదేమిటంటే , అధ్యక్షా, మీకు తెలియని విషయం కాదు. గ్రామాలలో ఈ అనార్గనైజేషన్ సెక్టార్సులో వున్న వారికి కూడా మనం యిలాంటి పథకాన్ని ప్రారంభం

చేస్తే బహుశా మనం గాంధీ గారు కన్న కలలను పూర్తిగా నెరవేర్చడానికి అవకాశం వుంటుంది. ఎందుకంటే వృద్ధాప్యంలో ఒక మహా కవి అన్నట్లు ,

'' వాసు దేవా జరా కష్టం
అతి కష్టం దైన్య జీవనం
ఎంతో కష్టం రోగ జీవనం
ధన హీనం వ్యర్థ జీవనం ''

ఇంత మంచి కార్యక్రమాన్ని, ఇంత మంచి చట్టాన్ని తీసుకు వచ్చినందుకు మా రాష్ట్ర ప్రభుత్వాన్ని, చిన్నా రెడ్డి గారిని, రోశయ్య గారిని, సెక్రటరీ రాజు గారిని అందరినీ కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంక ఒక్క సెకండు కూడా ఆలస్యం చేయకుండా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, ముందుగా నేను మీకు కృతజ్ఞత తెలియజేయవలసి వుంది. ఇంత ప్రాముఖ్యత కలిగియున్న ఈ బిల్లు పైన మీరు 21 మందికి మాట్లాడే అవకాశం యిచ్చారు. అందులో మగవాళ్లు ఎక్కువగా శ్రద్ధ తీసుకుని తమ అభిప్రాయాలను చెప్పారు. 18 మంది మగవారు మాట్లాడితే ముగ్గురు ఆడవారు మాట్లాడం జరిగింది. మాట్లాడిన 21 మందిలో మా వాడు ఒక్క రేవంత్ తప్ప మిగిలిన అందరూ కూడా ఈ బిల్లు చాలా చక్కగా వుంది, చాలా బాగుంది అని చెప్పారు. మా జిల్లా వాసి, మా మహబూబ్ నగర్ వాసి అయిన మంత్రి గారు ప్రవేశపెడుతున్నారన్న కనికరం కూడా లేకుండా ఆయన యథావిధిగా తన విమర్శల పరంపర కొనసాగిస్తూ పోయారనే మాట కూడా మనవి చేస్తున్నాను.

ఈ రోజు చాలా మేలు సార్. నిన్నటి రోజున ఈ బిల్లును అసెంబ్లీలో మేం చర్చకు తీసుకుంటే ఈ బిల్లులో చర్చలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు గాని, సలహాలు గాని యివ్వాల్సి వుండగా అక్కడ వారందరూ చర్చలో పాల్గొనకుండా ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా వేరే కారణం చూపించి సభ నుంచి బయటకు వెళ్లి పోవడం జరిగింది. కాని యిక్కడ కనీసం అందరూ ఈ బిల్లుకు సంబంధించిన చర్చలో పాల్గొని చక్కటి సూచనలు, సలహాలు యివ్వడం జరిగింది. వారందరికీ కూడా నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన భారత దేశంలో తల్లికి వుండేటువంటి స్థానం ఎవరికీ కూడా లేదు. మొదట మాతృ దేవో భవ అన్న తర్వాతనే మిగతా వారు అందరూ వస్తున్నారు. అలాంటి ఈ మాతలకు 60 సంవత్సరాలు దాటిన తర్వాత వృద్ధాప్యంలో వారికి జీవిత భద్రత కల్పించాలనే ముఖ్యమైన ఉద్దేశంతో యింత చక్కటి బిల్లును గౌరవ ముఖ్యమంత్రి గారు వారి ఆలోచన మేరకు రూపకల్పన చేయడం జరిగిందనే మాట తమకు సవినయంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు గౌరవనీయులు పి.వి. రంగారావు గారు , ,స్వర్గీయ పి. వి. నరసింహా రావు గారు వారు ప్రధాన మంత్రి గా వున్నప్పుడు ఈ స్వయం సహాయక సంఘాలను దేశ వ్యాప్తంగా చేయాలని రూపకల్పన

చేయడం జరిగిందన్నారు. ఆ నాడు ప్రధాని పి.వి. నరసింహా రావు గారు దానికి రూపకల్పన చేశారు. అలాంటిది ఈ రోజు మన ఒక్క రాష్ట్రంలోనే చాలా ప్రోత్సాహవంతంగా, పటిష్టంగా, గొప్పగా కొనసాగుతున్నది. దేశం మొత్తంలో వుండేటువంటి మొత్తం స్వయం సహాయక సంఘాల సంఖ్యతో కనుక మనం పోల్చుకుంటే అందులో నాలుగవ వంతు సంఘాలు మన ఒక్క రాష్ట్రంలోనే వున్నాయి. మన రాష్ట్రంలో ఈ రోజు 8 లక్షల సంఘాలున్నాయి. మొత్తం దేశంలో 32 లక్షల సంఘాలున్నాయి. అంటే 32 లక్షలలో 8 లక్షల సంఘాలు మన ఆంధ్ర రాష్ట్రంలోనే వున్నాయి. మొట్టమొదటగా, కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాలలోనే ఈ సంఘాలు ప్రారంభించబడ్డాయి.

అదేవిధంగా ఈ రోజు బ్యాంకు లింకేజ్ కూడా చూసుకుంటే, దేశం మొత్తంలో ఈ సంఘాలకిచ్చే బ్యాంకు లింకేజ్‌లో 42 శాతం మన రాష్ట్రంలోనే వుందనే మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను. నేను ఎందుకు చెబుతున్నానంటే యిది కేవలం ఎన్నికల ముందు తీసుకు వచ్చిన బిల్లు అని కొందరు సభ్యులు అంటున్నారు. వాస్తవానికి ఈ బిల్లు కూడా తీసుకు రావలసిన అవసరమే లేదు. నేరుగా క్యాబినేట్‌లో అప్రూవ్ చేసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం కూడా చేయడం జరిగింది. కాని దీనికి ఒక చట్ట భద్రత కల్పించాలి. ఎవరం వున్నా, ఎవరం లేకపోయినా, ఈ కార్యక్రమం సక్రమంగా జరగాలన్న ఒక సదుద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకు రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా చాలా మంది చాలా సలహాలు చెప్పారు.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, అంటే మీకు. మీరు రాబోయే ఎలక్షన్స్‌లో రామనే అనుమానంగా వుంది.

శ్రీ జి. చిన్నా రెడ్డి : అంటే నేను అనేది మంచి వుద్దేశ్యంతో ఎవరు వున్నా లేకపోయినా, దీనికి ఒక చట్ట భద్రత వుండాలనే ఉద్దేశ్యంతో దీనిని తీసుకు రావడం జరిగింది.

ముఖ్యంగా సభ్యులు సీతారాములు గారు ఒక మాట చెప్పారు. ఈ ఫండు మేనేజర్ ఎవరో డిఫైన్ మీరు చేయమని కోరుతున్నారు? నేను దీనిని తెలుగు కన్నా ఇంగ్లీషులో చూడమని కోరుతున్నాను. "Pension fund manager" means the Life Insurance Corporation of India or any other Public Sector undertaking, regulated by an authority as may be prescribed by the Government. యిక్కడ ఎల్.ఐ.సి. ఫండ్ మేనేజర్ అనే మాట కూడా నేను మనవి చేస్తున్నాను. ప్రతి రోజూ మనం ఒక రూపాయి పెట్టాలనే మాట చెబుతున్నామో, అది నెలకు రూ. 30 చొప్పున గ్రామాలలో వుండే మహిళా సంఘాలే అక్కడ వుండే మహిళా సంఘాల సభ్యుల నుంచి తీసుకోవడం జరుగుతుంది. ఈ తీసుకున్న డబ్బును వారి పేరు మీదనే ఏర్పాటుగా పెట్టడం జరుగుతుంది. అదేఅకౌంటుకు ప్రభుత్వం కూడా మరో 30 రూపాయలు జోడించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఆ ఇండివిడ్యువల్ మహిళ పేరిట అకౌంటులో వున్న డబ్బును కొంత కాలం తర్వాత ఎల్.ఐ.సి. కి యివ్వడం జరుగుతుంది. ఎల్.ఐ.సి. ఈ ఫండును మేనేజ్ చేసి దాని మీద వచ్చే వడ్డీ డబ్బును వారు ఈ పెన్షన్ రూపకంగా మహిళలకు యివ్వడం జరుగుతుంది.

తర్వాత డా. రాజ్య లక్ష్మి గారు ఒక మాట చెప్పారు. ఒక రూపాయి మహిళలు కడుతూ వుంటే, మరో రూపాయి ప్రభుత్వం కడుతున్నది . ప్రభుత్వం కడుతున్న ఆ ఒక్క రూపాయి చొప్పున యిచ్చే డబ్బు అలా వుండనీయండి. కాని మహిళలు వారి శక్తి మేరకు రెండో మూడో రూపాయలు కట్టే అవకాశం వుందని అన్నారు. ఆ అవకాశం కల్పించామధ్యక్షా. ఆ ప్రకారం ఒక్క రూపాయి కట్టే మహిళలకు 42 సంవత్సరాలు

గడచే సరికి , ఆవిడకు 60 వ సంవత్సరం గడచిన మొదటి నెల నుంచీ నెలకు రూ. 2,018 పెన్షన్ వస్తుంది. ఒకవేళ ఆవిడ రెండు రూపాయలు కట్టి , ప్రభుత్వం ఒక రూపాయి కడితే, ఆవిడకు 60 వ సంవత్సరం గడచిన మొదటి నెల నుంచీ రూ. 3, 297 వస్తుంది . అలాగే ఆవిడ 3 రూపాయలు కనుక కట్టినట్లైతే 60 సంవత్సరాలు గడచిన తర్వాత మొదటి నెల నుంచి ఆమెకు రూ. 4,476 నెలకు పెన్షన్ వస్తుంది. ఆ విధంగా 18 సంవత్సరాల మహిళ తన 60 వ సంవత్సరం గడచే వరకూ ఆ విధంగా కడితే ఆ విధంగా డబ్బు వస్తుందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం డబ్బు కేటాయించకుండా పెద్ద మాటలు చెబుతున్నారని వారనుకుంటున్నారు. కాని వాస్తవం అది కాదు. ఈ సంవత్సరం గౌరవనీయులు రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 365 కోట్లు కేటాయించడం జరిగింది. ఎందుకంటే కోటి మంది మహిళలు అని అనుకుంటున్నాము. ఒక్కొక్క మహిళ ఒక రూపాయి కడితే దినానికి కోటి రూపాయలు అవుతుంది. 365 రోజులకు వారు 365 కోట్ల రూపాయలు వారు కడుతున్నారు. దానికి ప్రభుత్వం కో కాంట్రిబ్యూషన్ మరో రూ. 365 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది.

ఇది కాకుండా ఎంతమంది ఈ కోటీ 25 లక్షల మంది మహిళలలో 60 సంవత్సరాల వయసు పై బడిన వారున్నారని సభ్యులు అడుగుతున్నారు. మా లెక్క ప్రకారం లక్షా 20 వేల నుంచి లక్షా 50 వేల వరకూ ఆ వయసు కలిగిన మహిళలున్నారని మనవి చేస్తున్నాను. వాళ్లు 60 ఏళ్ల వారు కాని, 70 ఏళ్ల వారు గాని, 75 లేక 80 లేదూ వంద సంవత్సరాల వారు, అంటే నిండు నూరేళ్లు వున్న వారు కూడా వుండవచ్చు. కానీ రేవంత్ కోరుకున్నట్లుగా ఈ కోటీ 25 లక్షలలో అందరూ 60 సంవత్సరాల వయసు దాటిన వారే వుండాలని మేం అనుకోవడం లేదు. దానిలో 60 సంవత్సరాలు దాటిని డిఫరెంట్ వయసుల వారు వుండి వుంటారు. కాలక్రమేణా దానిలో కొంత మంది చనిపోతూ వుంటారు. కొందరు 60 సంవత్సరాలు దాటి వస్తూ వుంటారు. ఇది నిరంతర ప్రక్రియ అని మనవి చేస్తూ, ఆ ప్రకారంగా ఈ రూ. 365 కోట్లు బడ్జెటులో పెట్టడమే కాకుండా ఈ సంవత్సరమే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం కాబట్టి, వారు ఈ 10 సంవత్సరాల కార్పస్ ఫండ్‌ను కట్టి ఇందులో జాయిన్ అవుతున్న వారున్నారు. 50 సంవత్సరాల వారు, దానిని దాటిన వారు, 55 సంవత్సరాల వారు, ఇంకా 60 సంవత్సరాలలోకి ఎంటరయ్యే వారు కూడా ఇందులో జాయిన్ అవుతున్నారు. ఒక వేల 50 సంవత్సరాల వారు యిప్పటి నుంచీ రోజుకి ఈ రూపాయి చొప్పున కడుతూ పోతే 10 సంవత్సరాల తర్వాత వారికి పెన్షన్ వస్తుంది. అందువల్ల వీరదరికీ రూ. 500 చొప్పున పెన్షన్ యివ్వడానికి అదనంగా యింకో 50 వేల కోట్ల రూపాయలు అవసరం పడుతుందని కూడా నేను మనవి చేస్తున్నాను.

సా. 6.10

వచ్చే సంవత్సరం అంటే 2010కి ఇంకో రూ.62 కోట్లు అదనంగా ప్రభుత్వం మీద భారం పడబోతుంది. 2011వ సంవత్సరంలో ఇంకో రూ.99 కోట్లు అదనంగా భారం ఉండబోతుంది. 2012కు రూ.143 కోట్లు అదనంగా భారం ఉండబోతుంది. 2013కు రూ.158 కోట్లు అదనంగా భారం ఉండబోతుంది. ఆ ప్రకార ంగా రాబోయే అయిదు సంవత్సరాలలో ఈ సంవత్సరానికి రూ.365 కోట్లే కాకుండా, ఇంకొక రూ.518 కోట్లు కూడా ప్రభుత్వంపై భారం ఉండబోతుందనే విషయం కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

అంతేగాక, గౌరవ సభ్యులు మరొక మంచి విషయం చెప్పారు. ఏదైతే డబ్బు రూ.2,62,595-00 ఈ 42 సంవత్సరాలలో నిధిగా వారికి ఉంటుందో, ఆ డబ్బు నుంచి కొంత అప్పుగా తీసుకొని, అమ్మాయి పెళ్లికో లేక అబ్బాయి చదువులకో వాడుకోవడానికి అవకాశం ఉందనే మాట చెప్పినారు. ఆ అవకాశం లేకపోయినా, ఈ డబ్బుని ఆమె ఎవరి పేరును నామినిగా చూపిస్తే, వారికి చెల్లించడం జరుగుతుంది. ఒక వేళ్ల ఆమె నామినీగా ఎవరికీ ఇవ్వడం ఇష్టం లేకపోతే, అటువంటప్పుడు, ఈ పెన్షన్‌తోబాటుగా ఈ జనరేటయిన ప్రభుత్వం ఇచ్చిన డబ్బుగాని, ఆమె కంట్రిబ్యూట్ చేసిన డబ్బుగాని, దీని పైన వచ్చిన వడ్డీ అంతా కలుపుకుంటే, వాటిని ఈక్వల్ పార్ట్స్‌గా పెన్షన్‌తోబాటుగా, ఈ డబ్బును కూడా అదనంగా ఆమెకు అందించడానికి కూడా అవకాశం ఉంది. అంటే నెలనెల కేవలం రూ.2,118 మాత్రమే పొందడమేకాకుండా, ఆమె ఎకౌంట్లో జమైన డబ్బుని ఆమె చనిపోయేంతవరకూ, ఇంత ఈక్వల్ అమౌంట్‌గా, నెలనెల ఇవ్వడమంటే కూడా, ఆ మాదిరిగా ఇవ్వడానికి అవకాశం ఉంది.

కాని, ఒకటేసారి పెళ్లికని ఒక లక్షా, లేక లక్షన్నర రూపాయలు తీసుకునే విషయం గురించి మేము ఇంకా ఆలోచన చేయలేదు. అలాంటి అవకాశం ఏమైన ఉంటే కూడా, తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సెల్ఫ్ సంస్థనే, రాష్ట్ర స్థాయిలో నిర్వహించబోతుంది. జిల్లా స్థాయిలో, జిల్లా మహిళా సమాఖ్య, మండల స్థాయిలో మండల మహిళా సమాఖ్య, గ్రామ స్థాయిలో గ్రామ మహిళా సమఖ్య నిర్వహించబోతుంది. మనకు ఇండివిడ్యువల్ గ్రూప్స్‌లలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపే ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతావుంది. ఈ నిర్వహించే కార్యక్రమం ద్వారా వచ్చిన డబ్బును మనం ఎల్.ఐ.సికి హ్యాండ్ ఓవర్ చేయబోతున్నాం. ఎల్.ఐ.సి ఫండ్ మేనేజర్‌గా ఉండబోతుందనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

పెన్షన్ కార్యక్రమం గురించి, 10 శాతం రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ గురించి గౌరవ సభ్యులు పల్లె రఘునాథ రెడ్డిగారే వారి నాయకులైన నారా చంద్రబాబు నాయుడు గారికి చెప్పినట్లు ఉన్నారు. అందుకనే నారా చంద్రబాబు నాయుడు గారు కూడా తప్పుగా మాట్లాడినారు. వాస్తవంగా బ్యాంకు ఇంట్రస్ట్ 8.5 శాతం కంటే ఎక్కువ రాదు. దానిని గౌరవ సభ్యులు 10 శాతం క్యాలిక్యులేట్ చేసుకొని, మహిళలను మీరు మోసం చేస్తున్నారు. రూ.2,62,595 ఎక్కడ, వారి యొక్క అమౌంట్ రూ.4 లక్షల అవుతాయని, కొంచెం తప్పుడు సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం చేసినారు. కాబట్టి 8.5 శాతం కంటే ఎక్కువ ఇంట్రస్ట్ వచ్చే అవకాశం లేదనే మాటకూడా నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, రేట్ అఫ్ ఇంట్రస్ట్ టైం టు టైం మారుతుంది కాదా, 11 శాతం, 12 శాతం కూడా వస్తుంది.

శ్రీ జి.చిన్నారెడ్డి: ఆ విధంగా ఉంటే తప్పకుండా మార్పులు చేసుకుంటాం. మన మార్కెట్‌ను బట్టి తప్పకుండా మార్చుకుంటాం. తరువాత గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పారు. ఈ సంఘాలలోనే వీళ్లను పూర్తిగా ఇన్వాల్వ్ చేస్తే బాగుంటుందనే మాట చెప్పినారు. ఆ ప్రకారంగా సంఘాల ద్వారానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఎందుకంటే, ఇంత గొప్ప నెట్‌వర్క్ దేశంలో ఎవరికి కూడా లేదు. వాస్తవంగా, We are very proud of our Mahila Sanghalu. ప్రపంచంలోని ఏ దేశంలో కూడా దాదాపు కోటీ ఇరవై అయిదు లక్షల సభ్యత్వం ఉండే సంఘాలు ఎక్కడాలేవనే మాట కూడా నేను

సవినయంగా మనవిచేస్తున్నాను. ఇవ్వాళ వారి capability గాని, వారి capacity గాని చాలా గొప్పగా ఉంది. ఏ కార్యక్రమం అప్పజెప్పినా చాలా సక్రమంగా చేస్తున్నారు. విజయనగరం జిల్లా మహిళా సమాఖ్యకు గురించి గౌరవ సభ్యులు మాట్లాడినారు. ఈరోజు విజయనగరం జిల్లా మహిళా సమాఖ్యకు, కేవలం Animal Insurance ద్వారా కోటిన్నర రూపాయలు మిగిలినది. అంటే ఇన్సూరెన్స్‌లో అంత డబ్బు ఉన్నదనే మాట, ఆ ఒక్క విజయనగరాన్ని చూస్తే తెలుస్తుంది. ఎందుకు ఎల్.ఐ.సికి ఇస్తారు, విజయనగరాన్ని చూడండి ఎంత లాభపడుతున్నారో అని, ఈ సంఘాల ద్వారా నడిపించండని కొంతమంది మాకు సలహా కూడా ఇవ్వడం జరిగింది. కాని మేము భయపడ్డాం. ఎందుకంటే, ఒక వ్యక్తి చేతిలో దీనిని పెడితే బాగుండదని, పబ్లిక్‌కి సంబంధించిన సంస్థ చేతిలో ఉంటేనే బాగుంటుందనే ఉద్దేశంతో ఎల్.ఐ.సికి ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా, చిత్తూరు ప్రాంతంలోని మహిళా సంఘాలు కూడా ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని చాలా బాగా చేస్తున్నారు. అంటే ఎవరైన వ్యక్తి గనుక చనిపోతే, ఆ శవాన్ని ఎత్తుకెళ్లేలోపుగా, వారికి రూ.5 వేలు ఇవ్వడం జరుగుతోంది. తిరిగి ఒక వారం రోజుల లోపల, సహజ మరణమైతే రూ. 30 వేలు, యాక్సిడెంటల్‌గా చనిపోతే రూ. 75 వేలు వారి ఇంటికెళ్లి ఈ సంఘాలు ఇవ్వడం జరుగుతోంది. అంత చక్కగా వారు మేనేజ్ చేయగలుగుతున్నారనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

చాలా మంది గౌరవ సభ్యులు 65 సంవత్సరాలు కాకుండా, దీనిని 55 సంవత్సరాలకు తగ్గిస్తే బాగుంటుందనే మాట చెప్పడం జరిగింది. దాని గురించి మేమైతే ఇంకా ఆలోచన చేయలేదు. ఎందుకంటే, ఈరోజు ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్, 65 సంవత్సరాల దాటిన వాళ్లకే రూ. 200 ఇస్తున్నాం. అందుకనే, అక్కడ 65 సంవత్సరాలు పెట్టి, ఇక్కడ 55 సంవత్సరాలు పెడితే, గ్యాప్ ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశంతోనే, మేము 60 సంవత్సరాలు పెట్టడం జరిగిందనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అలాంటి ఆలోచన ఏమైనా ఉంటే మరొకసారి రెవ్యూ చేసుకోవడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: చేనేత కార్మికులకు 10 సంవత్సరాలు ఎగ్జెమ్షన్ ఇచ్చారు సార్.

శ్రీ జి.చిన్నారెడ్డి: గౌరవ సభ్యులు శ్రీ పల్లె రఘునాథ రెడ్డిగారు చెప్పినట్లుగా, ఎప్పుడైనా ఇంట్రస్ట్ రేట్స్ గనుక మార్కెట్లో పెరిగితే, తప్పకుండా పెరిగిన ఇంట్రస్ట్ రేటును, ఆ మహిళా సంఘాల అకౌంట్లకే చేర్చడం జరుగుతుంది తప్పా, ప్రభుత్వం ఒక నయాపైసా కూడా తీసుకునే ఉద్దేశం గాని, అవకాశం గాని లేదనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

ఎల్.ఐ.సి భీమా సౌకర్యం కలిగించేటప్పుడు మెడికల్ చెక్-అప్ చేస్తారనే మాట కూడా గౌరవ సభ్యులు చెప్పారు. కాని ఇక్కడ మాత్రం మెడికల్ చెక్-అప్ అవసరం లేదనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ స్కీములో చేరిన ప్రతి మహిళకు కూడా ఈ సౌకర్యం కల్పించడం జరుగుతుందనే విషయాన్ని నేను మనవిచేస్తూ, ఈరోజు పొందుపరచుకున్న చట్టం గాని, తరువాత ఇచ్చే మార్గదర్శకాలలో గాని, ఏవైనా మార్పులుచేర్పులు అవసరం ఉంటే, ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేసుకునే అవకాశం కూడా మేము దీంట్లో కల్పించడం జరిగిందనే విషయం కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

దాని తరువాత ఈ స్కీము యొక్క ఇంకొక గొప్పతనమేమంటే, కేవలం 10 సంవత్సరాలు కార్పస్‌ఫండ్ కట్టినట్లయితే, ఈ పెన్షన్‌కి అర్హులవుతారనే మాట కూడా మనవిచేస్తున్నాము. కాని, సాధారణంగా, ఈ కో-కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీములో, ప్రస్తుతం ఉండే పద్ధతి ప్రకారంగా, 24 సంవత్సరాలు ప్రీమియం కట్టినవారే పెన్షన్‌కి అర్హులౌతారు. కాని దానిని కూడా గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న అధికారులు, ఎల్.ఐ.సి సంస్థతో మరియు మిగతా వారితో మాట్లాడి, దానిని 10 ఏళ్లకు ఒప్పించడం జరిగిందని, దానివల్ల, చాలా గొప్ప వెసులబాటు ఈ మహిళలకు కలిగిందనే విషయం కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా, ఈ సంఘాల యొక్క పనితీరును చూస్తే, మనకు చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది. ఎందుకంటే, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఈ సంఘాలు మొట్టమొదటిగా యు.ఎన్.డి.పి ప్రోగ్రాంగా, కర్నూలు, మహబూబ్ నగర్, అనంతపురం లాంటి చాలా బీద వెనుక బడిన 5 జిల్లాల్లో మొదలుపెట్టడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకూ చూస్తే, మరిముఖ్యంగా ఈ 4 సంవత్సరాల 9 మాసాలలో మహిళల యొక్క ఆర్థిక ప్రగతి చాలా గొప్పగా పెరిగిందనే మాట గర్వంగా మీముందు చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇంకొక్క 5 సంవత్సరాలు ఈ యొక్క ప్రభుత్వానికి మీరు అవకాశమివ్వండి. ఈ మహిళా సంఘాల ద్వారా రాబోయే 5 సంవత్సరాలలో ఒక లక్ష కోట్ల రూపాయలు పావలా వడ్డీకి, వారికి రుణాలిప్పించి, ప్రతి మహిళా ఒక లక్షాధికారిగా రూపుదిద్దుకునేవిధంగా, ఈ రాష్ట్రంలో బీదరికమనేదే లేకుండా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

భారత రాష్ట్రపతి, శ్రీమతి ప్రతిభా పాటిల్ గారు, పోయిన నెలలో మన రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఆమె రెండు వారాలు మన రాష్ట్రంలో ఉండి, చుట్టుప్రక్కల రాష్ట్రాలను పర్యటించి వచ్చిన సందర్భంలో, మన రాష్ట్రంలో అమలవుతున్నటువంటి, ఈ మహిళా కార్యక్రమాల గురించి చాలా క్షుణ్ణంగా ఆమె తెలుసుకోవడం జరిగింది. తెలుసుకోవడమే కాకుండా ఈ కార్యక్రమం పట్ల ఆసక్తిని చూపించి, ఆమె ఈ కార్యక్రమాలను పూర్తిగా స్టడీ చేయడానికి ఒక గవర్నర్స్ కమిటీని కూడా ఏర్పాటుచేయడం జరిగింది.

గవర్నర్స్ కమిటీ వారియొక్క రిపోర్టును సబ్‌మిట్ చేసారు. ఆమె ఆ రిపోర్టును కేంద్ర క్యాబినెట్‌కి పంపించి, మన ప్రధాన మంత్రిగారిని ఇంకొక క్యాబినెట్ సబ్ కమిటీని వేసేవిధంగా, చెప్పడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ కూడా వారి యొక్క రిపోర్టును సబ్‌మిట్ చేసారు. మన రాష్ట్రంలో జరిగినటువంటి ప్రగతిని, మహిళా సాధికారితను చూసి, దేశ వ్యాప్తంగా పావలా వడ్డీ పథకాన్ని అమలుచేసే నిర్ణయానికి, ఈరోజు భారత ప్రభుత్వం రాబోతుందనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అతి త్వరలో, ఇది భారత ప్రభుత్వం యొక్క అజెండాగా, ఒక కార్యక్రమంగా దీనిని ప్రకటించబోతున్నారు. తిరిగి ఈ కార్యక్రమం ద్వారానే పేదరికాన్ని పూర్తిగా రూపుమాపగలుగుతాం అనే ధృడనమ్మకంతో, ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కాదు, భారత ప్రభుత్వం కూడా ఆ దిశగా చూస్తుందనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

అందుకనే, అలాంటి సాధికారితలో ఇంకొక భాగంగా, ఈ మహిళలు, మహిళా సంఘాలు వారి యొక్క పాత్రను నిర్వహించి, వృద్ధాప్యంలో వారు అవమానపడవద్దు, వారు గౌరవప్రదంగా బ్రతకాలనేదే, గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ప్రధాన ఉద్దేశం. వారు 60 సంవత్సరాలు బ్రతికినా, 90 సంవత్సరాలు బ్రతికినా, నిండు నూరేళ్లు బ్రతికినా, 40 సంవత్సరాలు పెన్షన్ ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వం వెనుకాడదనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రిగారు మహిళల విషయంలో మంచి ఆలోచన

కలిగి ఉన్నారు. అందుకనే ఇలాంటి మంచి బిల్లును ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇలాంటి మంచి బిల్లుకు గౌరవ సభ్యులందరు కూడా ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలిపి, ఈ బిల్లును పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

సా.6.20

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ ఇవ్వాలి. అరవై సంవత్సరాలు పూర్తి అయినవారికి ఇస్తున్న వృద్ధాప్య ఫించనును ఈ ఫించనుతోబాటు ఇస్తారా, లేక రద్దు చేస్తారా?

డా.జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, ఒక మహిళ 59 సంవత్సరాలవరకు ఈ పథకానికి చెల్లించే మొత్తం 3885 రూపాయలుంటుంది. దానిపై వచ్చే వడ్డీ సుమారు 31 రూపాయలుంటుంది. కానీ పది సంవత్సరాలు ఆ మహిళ డబ్బు కట్టినా వచ్చిన వడ్డీ అంతే ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫించనుగా కనీసం అయిదు వందల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది కాబట్టి 470 రూపాయలిస్తుంది. కానీ మహిళలకు అరవై అయిదు సంవత్సరాలు దాటిన తర్వాతనే పెన్షన్ వస్తుంది. ఈ ఫించను పొందుతున్నవారికి వృద్ధాప్య ఫించను ఇవ్వబడదు. వృద్ధాప్య ఫించనును కుల, మత, వర్గ, పార్టీ బేధం లేకుండా అరవై సంవత్సరాలు దాటినవారందరికీ వస్తుంది. వృద్ధాప్య ఫించనుగా కేవలం రెండు వందల రూపాయలు మాత్రమే వస్తుంది. మహిళా సంఘాలలో ఉన్నవారికి వారి వయస్సును బట్టి అయిదు వందల రూపాయలనుంచి 2100 రూపాయలవరకు గరిష్టంగా వస్తుంది. రెండూ పెన్షన్లు ప్యారలల్‌గా తీసుకోలేరు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, అరవై అయిదు సంవత్సరాల తర్వాత మీరిచ్చే వృద్ధాప్య ఫించను వస్తుంది. కేవలం ఒక పెన్షన్ మాత్రమే వస్తుంది.

DR. G.CHINNA REDDY: Only one pension would be given after 65 years.

MR. CHAIRMAN: Now, the question is:

" That the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension Bill, 2009" be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. CHAIRMAN : Now, I will put the clauses to vote.

There are no amendments to Clauses 2 to 13, Caluse-1, Enacting formula and Long Title and they are before the House.

Now, the question is :

"Clauses 2 to 13, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 13, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. CHAIRMAN: Now, I would request the Minister to move the motion for passing the bill.

DR. G. CHINNA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension Bill, 2009" be passed".

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension Bill, 2009 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

(ii ) 2009 ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ)బిల్లు
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

డా.జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, మంత్రిగా నేను ప్రవేశపెట్టిన మొదటి బిల్లు ఇది. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు, ఈ బిల్లు పాసైనందుకు తమరికి, సభ్యులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2009

SRI KONATALA RAMAKRISHNA (Minister for Commercial Taxes) : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2009 be taken into consideration".

MR. CHAIRMAN: Motion moved. Now, discussion on the consideration of the Bill. The Minister will explain the salient features of the bill.

శ్రీ కొణతల రామకృష్ణ : అధ్యక్షా, క్షేత్ర స్థాయిలో వచ్చిన కొన్ని ఇబ్బందులవల్ల అటు శాఖాపరంగానూ, ఇటు డీలర్స్ పరంగానూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలనే ఈ చట్టంలో కొన్ని మార్పులు తీసుకరావాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకరావడం జరిగింది.

(అంతరాయం)

ముఖ్యంగా వ్యాట్ చట్టం వచ్చాక అయిదు లక్షల టర్నోవర్‌వరకు ఎటువంటి ట్యాక్స్ లేకుండా ఉండాలనే నిబంధన, అయిదు లక్షల నుంచి నలభై లక్షలవరకు టర్నోవర్ ఉన్నవారికి ఒక శాతం టర్నోవర్ ట్యాక్స్‌గా వ్యాట్ చట్టంలో ఉంది. ఇపుడు ప్రతి మూడు మాసాలకు వారి టర్నోవర్ పది లక్షలు దాటితే తప్పకుండా రిజిస్ట్రేషన్ తీసుకోవాలనే నిబంధన ఉంది. ఆ విధంగా కాకుండా సంవత్సరంలో నలభై లక్షల టర్నోవర్ దాటినవారు వ్యాట్ రిజిస్ట్రేషన్ తీసుకోవాలనే మార్పు చేయడంవల్ల సామాన్య వ్యాపారులకు ఇబ్బంది లేకుండా టెలిస్కోపిక్ సిస్టం చేయాలని ఆదేశాలు ఇవ్వడానికి ఒక సవరణ తీసుకరావడం జరిగింది.

రెండో సవరణ చిత్ర నిర్మాతలు చిత్ర నిర్మాణంలో ఉపయోగించే ఫిల్మ్‌పై ప్రస్తుతం పన్ను 12.5 శాతం ఉంది. వాటిమీద ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కూడా ఉంది. కానీ దానివలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి అందరి కోరికమేరకు దీనిని సులభతరం చేయాలనే ఆలోచనతో కంపోజిషన్ స్కీం ప్రవేశపెట్టి వారు ఎన్ని ప్రింటులు తీస్తారో ఆ ప్రింట్ల సంఖ్యనుబట్టి శ్లాబ్ సిస్టం పెట్టుకొని పన్ను విధించాలని మార్పు చేయడం వలన అందరికీ సులభంగా ఉంటుందని, ట్యాక్స్ వసూలు విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సవరణ తీసుకరావడం జరిగింది.

మరొక సవరణ హోటల్స్‌కు సంబంధించి ఇపుడున్న సిస్టంలో అయిదు లక్షల టర్నోవర్‌పై 12.5 శాతం పన్ను ఉంది. దీనికి కూడా కంపోజిషన్ పెట్టి అరవై శాతం టర్నోవర్ మీద 12.5 శాతం పన్ను వసూలు చేసే వెసులుబాటు కల్పించాం . ఈ వెసులుబాటు దుర్వినియోగమవుతూ హోటల్స్ వంద శాతం టర్నోవర్ మీద 12.5 శాతం ట్యాక్స్ వసూలు చేస్తే ప్రభుత్వానికి కేవలం 7.5 శాతం మాత్రమే కడుతున్నారు. దానివల్ల సామాన్యుడిమీద భారం పడడం, ప్రభుత్వానికి రెవిన్యూ రావడం లేదనే ఉద్దేశంతో దీనిని కూడా సులభతరం చేయాలనే ఆలోచనతో త్రీ స్టార్ హోటల్స్ అన్నింటికి 12.5 శాతం విధించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఇచ్చి , త్రీ స్టార్ కేటగిరీలోపు ఉన్నవాటికి నాలుగు శాతం ట్యాక్స్ వేయాలనే ఆలోచనతో ఈ సవరణ తీసుకరావడం జరిగింది. హోటళ్లు, రెస్టారెంట్లకు సంబంధించి కోటీ యాభై లక్షలవరకు టర్నోవర్ దాటినవాటికి 12.5 శాతం, కోటీ యాభై లక్షల టర్నోవర్ లోపు రెస్టారెంట్లకు నాలుగు శాతం పన్ను విధించాలనే ఉద్దేశంవల్ల సామాన్య మానవులు వెళ్లే హోటల్స్‌కు తక్కువ ట్యాక్స్ ఉండే విధంగా సవరణ చేయడం జరిగింది. దీనితోబాటు ట్యాక్స్ ట్రిబ్యునల్స్‌కు వెళ్లేటప్పుడు డిస్ప్యూటెడ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ అమౌంట్‌మీద పెనాల్టీకి గానీ, వడ్డీకిగానీ సంబంధించి కోర్టు ఆదేశాలు వీటికి కూడా వర్తించే విధంగా క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ విత్తన సంస్థలకు గతంలో మినహాయింపు ఇవ్వడం జరిగింది. గతంలో నాఫెడ్ లేదు. ఇప్పుడు నాఫెడ్‌ను కూడా కలపడం జరిగింది. సేంద్రీయ ఎరువులకు ట్యాక్స్ మినహాయింపు ఉంది. నూనె తీసిన కేక్‌కు ఇప్పటివరకు నాలుగు శాతం ఉంది, దానిని అలానే కొనసాగించాలి. విదేశాల్లో తయారై, అక్కడే బాట్లింగ్ అవుతున్న మద్యం మన దేశానికి వచ్చిన తరువాత మన దేశంలో తయారయ్యే ఐఎంఎఫ్ఎల్‌కు ఏవిధంగా పన్ను విధిస్తున్నామో అదే ప్రాతిపదికన వాటికి కూడా ట్యాక్స్ వేయాలని సవరణ తీసుకరావడం జరిగింది. దీనితోబాటు ముడి ఓట్స్ మీద గతంలో 12.5 శాతం పన్ను ఉండేది, దానిని నాలుగు శాతానికి తగ్గించేందుకు ప్రతిపాదన తీసుకొచ్చాం. మన రాష్ట్రంలో తయారయ్యే రైల్వే బ్యాటరీలకు ఇతర రాష్ట్రాలలో నాలుగు శాతం పన్ను విధించడంవలన ఇతర రాష్ట్రాలలో అమ్మడానికి ఇబ్బంది జరుగుతుంది కాబట్టి మన రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను రక్షించాలనే ఉద్దేశంతో ఆ పన్నును నాలుగు శాతానికి తగ్గించడానికి ప్రతిపాదించడం జరిగింది. ప్రాసెస్డ్ అండ్ ప్రిజర్వ్‌డ్ ఫుడ్‌కు సంబంధించిన ఒక క్లారిఫికేషన్ కూడా ఈ సవరణలో తీసుకరావడం జరిగింది. అదనంగా విధిస్తున్న ట్యాక్స్

ఏమీ లేదు కాబట్టి, సవరణలన్నీ సామాన్య మానవునికి వెసులుబాటు కలిగే సవరణలే కాబట్టి చర్చ లేకుండా ఈ సవరణలను ఆమోదించవలసిందిగా మీద్వారా గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

సా. 6.30

(అధికార, ప్రతిపక్ష సభ్యులు " మేమందరం దీనిని ఆమోదిస్తున్నాము" అని అన్నారు.)

అధ్యక్షా, గౌరవ సభ్యులందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదించడానికి అంగీకరించినందుకు మరొక్కసారి మీ ద్వారా వారందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN:- The question is.

"That the Andhra Pradesh value added tax (Amendment) BILL, 2009 (as passed by APLA) be taken into consideration."

(Pause)

The motion was carried and the Bill was considered.

Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title.

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title.

The question is :

"Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

( Pause)

The motion was adopted and Clauses 2 to 9, Clause1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATALA RAMA KRISHNA: Sir, I beg to move :

"Thant the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2009 (as passed by APLA) be passed."

MR. CHAIRMAN : Motion moved. The question is :

"The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2009 (as passed by APLA) be passed."

( Pause )

The motion was adopted and the Bill was passed.

(iii) **2009 ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్దీకరణ మరియు సిబ్బంది తీరును వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (సవరణ) బిల్లు.**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K. ROSAIAH (Minister for Finance) :- Sir, I beg to move..

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill 2009, (as passed by APLA) be taken into consideration."

MR. CHAIRMAN : Motion moved. Now Discussion.

శ్రీ కె. రోశయ్య :- ఇది చాలా చిన్న బిల్లు. మామూలుగా మిత్రులందరు కూడా చూచి అంగీకరిస్తే బాగుంటుంది. మేం అంగీకరిస్తున్నాం అంటే బిల్లును చూచాము అనేది చెప్పకుండానే అర్థం అవుతుంది కనుక అభినందిస్తున్నాను. బిల్లు చూశారు but still యాదగిరి గారు ఏవో రెండు సూచనలు చేస్తామంటున్నారు మాకు వినటానికి అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్:- వీరభద్రరావు గారు, రోశయ్య గారికి యాదగిరి గారి సూచనలు.

శ్రీ పి. యాదగిరి:- అధ్యక్షా, ఈరోజు మూడు బిల్లులు ప్రవేశపెట్టారు, అందులో ఇది చాలా చిన్న బిల్లు. కాని చాలా పెద్ద మనిషి గారు ప్రవేశపెట్టారు కాబట్టి రెండు సూచనలు చేయదల్చుకున్నాను. వాస్తవంగా ఈ బిల్లు మన రాష్ట్రంలోని నిరుద్యోగులు, విద్యావంతులు ఎవరైతే ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్నారో వారి జీవితాలతో ముడిపడి ఉంది. అయితే ప్రభుత్వ సర్వీసులలో ఉద్యోగాల నియామకానికి గాని, వాటి రెగ్యులరైజేషన్‌కు గాని జీత భత్యాల విషయంలో గాని కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. అవి ఇప్పుడు ఈ బిల్లులో కాస్త మార్పులు చేర్పులు చేశారేమో కాని అవి మొదటి నుంచి కూడా ఉన్నాయి.

ఎవరికైనా ఉద్యోగం ఇవ్వాలనుకుంటే దానికి ఒక పద్ధతి ఉంది. ప్రభుత్వ పరంగా ఎంప్లాయ్‌మెంటు ఎక్చేంజీలు ఉంటాయి, అవి ఇప్పుడు కూడా ఉన్నాయి. ఏ ఉద్యోగం కావాలన్నా ముందు మనం ఎంప్లాయ్‌మెంటు ఎక్చేంజీలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవాళ్లం. పదవ తరగతి, పన్నెండవ తరగతి ,గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ ఏది చదివినా ఎంప్లాయ్‌మెంటులో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అనేది ఒక భాగం. తర్వాత ఈ ఉద్యోగాల నియామకం ఉన్నదని పత్రికల ద్వారా గాని, రేడియోల ద్వారా గాని, టెలివిజన్‌ల ద్వారా గాని ప్రకటనలు చేయాలి, అంతే కాకుండా ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా బాగా డెవలప్ అయింది. కంప్యూటర్స్, ఇంటర్నెట్ ద్వారా కూడా ప్రకటనలు ప్రచారం చేయాలని ఉంది. ఉద్యోగావకాశాలు ఎన్ని ఉన్నాయి, విద్యార్హతలు ఏమిటి, ఎప్పుడు ఆ నియామకాలు జరుగుతాయి, దరఖాస్తులు ఎప్పుడు స్వీకరిస్తారు, ఎప్పుడు ఇంటర్వ్యూలు ఉంటాయి, ఏ విధంగా నియమిస్తారు, వాటి జీత భత్యాలు ఏంటి అన్నది అన్ని వివరణలతో ప్రకటన ఇవ్వాలి.

ప్రకటనలు ఏ విధంగా ఇవ్వాలి అనే దానికి ఉద్యోగాలు ఇచ్చే డిపార్టుమెంటు ఏదైతే ఉంటుందో ఆ డిపార్టుమెంటు హెడ్‌క్వార్టర్‌లో, ఆ డిపార్టుమెంటులో కూడా ఒకటి నోటీసు బోర్డులో వేయాలి. తర్వాత పేపర్లో ప్రకటన ఇవ్వాలి, రేడియోలో ప్రకటన ఇవ్వాలి, అంతే కాకుండా ఎంప్లాయ్‌మెంటు ఎక్చేంజీ ద్వారా కూడా అర్హులైన అభ్యర్థుల లిస్టును వాళ్లు కాల్‌ఫర్ చేయాలి. ఈ రకంగా అన్ని రకాలుగా వాళ్లను పిలిచి అప్పుడు న్యాయంగా రిటన్ టెస్టులే గాని, ఓరల్ టెస్టులే గాని ఆ పద్ధతుల ద్వారా వాళ్లకు ఉద్యోగావకాశాలు ఇవ్వవలసి ఉంటుంది. కాని నైజాం ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా అప్పుడు ముఖ్యంగా ఫారెస్ట్, ఎక్సైజ్ మరియు పోలీసు ఈ మూడు డిపార్టుమెంటులలోనే ఉద్యోగావకాశాలు ఉండేవి.

ఉద్యోగాలు చేసేవారు మధ్య తరగతి కుటుంబీకులు, హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారి పిల్లలు. నా కొడుకు పదవ తరగతి చదివాడు, ఏదో ఒక నౌకరీ వస్తుంది అని ఆశ పడేవారు. అయితే ఆ రోజుల్లో ఈ పద్ధతి ఏ విధంగా ఉండేదంటే అక్కడ గ్రామాల్లో, జిల్లాల్లో పోలీస్ పటేల్, పట్వారీలు ఉంటారు, జాగీర్దార్లు, తహసీల్దార్లు ఉంటారు వాళ్లు డప్పు కొట్టి ప్రచారం చేసేవారు. డప్పుతో ప్రచారం అంటే ఊరేగింపు ద్వారా చెప్పేవారు. ఈరోజు ఫారెస్ట్ వాళు, ఆప్కారీలు, ఎక్సైజ్ వాళ్లు వస్తున్నారు ఎక్కడ ఏ అవసరాలు ఉంటే ఆ విధంగా మీరు రండి ఉద్యోగాలలో చేరండని అదొక రకమైన ప్రకటన. అయితే రాను రాను డెమోక్రసీ వచ్చిన తర్వాత మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరిగింది, అన్ని రకాలుగా మనం విద్యావంతులయ్యాం, మన ఆర్థిక వ్యవస్థ పెరిగింది, ప్రచార సాధనాలు పెరిగాయి, దానికి బడ్జెట్ కూడా బ్రహ్మాండంగా కేటాయిస్తున్నారు, అవకాశాలు పెరిగాయి, కాబట్టి మరి ఇప్పుడు ఈ రకంగా ప్రకటనలు చేస్తున్నారా అంటే చాలా తక్కువ. వీళ్లు రాజకీయ ప్రకటనలు చేసుకోవడానికి కోట్ల రూపాయలు ఖర్చు పెడతారు. కాని నిరుద్యోగ యువకుల గురించి వారికి కావలసిన అవసరాల గురించి, ఆ ఉద్యోగాల తేదీ గురించి, ఆ నియామకాల గురించి పట్టించుకోవడం లేదు.

పెద్దలు రోశయ్యగారు ఉన్నారు కాబట్టి వారికి సవినయంగా నా సూచన ఏమిటంటే నేను బిల్లును వ్యతిరేకించడం లేదు అది కూడా ముందే చెబుతున్నాను. ఎందుకంటే రోశయ్యగారు పెద్ద మనిషి, వారు బిల్లు పెట్టినప్పుడు నేను వ్యతిరేకించడం బాగుండదు. అయితే బిల్లు బాగానే ఉంది కాని ఆ పద్ధతులు అనేవి తప్పకుండా పాటించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వ యంత్రాంగం మీద ఉందని నేను మనవి చేస్తున్నాను.

నాయకులు బాగానే ఉంటారు, నినాదాలు బాగానే ఉంటాయి, బిల్లులు బాగానే ఉంటాయి, చట్టాలు బాగానే ఉంటాయి కాని వాటిని అమలు పరచే విధానం సరిగా అమలు కావడం లేదు అనేది నా బాధ. అధ్యక్షా, నా సూచన ఏమిటంటే ఎవరికైతే విద్యార్హతలు ఉంటాయో వారు ఉద్యోగ నియామకాలకు సరిగా వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలి, ఈ ప్రకటనలు తప్పకుండా ఇవ్వాలి. లేకపోతే చాలా అన్యాయం జరుగుతోంది. నేను ఈ మధ్య ఒకసారి చెప్పాను రక రకాల పేర్లతో టెంపరరీగా తీసుకుందామని. కొందరు మ్యాచ్ ఫిక్సింగు అవుతారు. ఈ అధికారులు మరియు అక్కడ ఉండే కొంత మంది నాయకులు మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యి వాళ్లు వాళ్లే అపాయింట్‌మెంటు చేసుకుంటారు. ఇదేమిటంటే టెంపరరీ ఉద్యోగం అంటారు, కాంట్రాక్టు ఉద్యోగం అంటారు, క్యాజువల్ లేబర్ అంటారు వాళ్లకు జీత భత్యాలు కూడా సరిగా ఉండవు, ఏళ్ల తరబడి పని చేస్తుంటారు కాని పర్మినెంటు కారు. ఇప్పటికి వేలాది, లక్షలాది మంది పర్మినెంట్ కానివాళ్లు, రెగ్యులరైజ్ కానివాళ్లు ఈ రాష్ట్రంలో ఉన్నారు, నామ మాత్రం జీతాలు ఇస్తూ వాళ్లతో పని చేయించుకుంటున్నారు. కాబట్టి ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే న్యాయంగా అపాయింట్‌మెంట్సు జరగాలి. న్యాయంగా అపాయింట్‌మెంట్సు జరగాలంటే న్యాయంగా ప్రకటనలు ఇవ్వాలి.

మీరు రాజకీయాలకు, అడ్వర్టైజ్మెంట్లకు ఎంత ఖర్చు పెడుతున్నారో అదే విధంగా ఎక్కడ ఏ ఉద్యోగావకాశం ఉన్నా వాళ్లందరికీ తెలియజేసే విధంగా మీరు ప్రకటనలు రేడియోల ద్వారా, టి.విల ద్వారా, పత్రికల ద్వారా తప్పకుండా చేసి ఆ సంబంధిత డిపార్టుమెంటులలో కూడా నోటీస్ బోర్డులో పెట్టాలి. ఆ ఉద్యోగం పేరేంటి, జీతమెంత, అది పర్మినెంట్ ఏ విధంగా అవుతుంది, దాని యొక్క స్కేల్ ఏమిటి అన్న వివరాలతో క్లుప్తంగా వివరణ పెట్టి వాళ్లకు న్యాయం చేయాలి. చట్టంలో ఇదివరకున్నాయి, ఇప్పుడున్నాయి, మార్చారు, అవన్నీ సక్రమంగా అమలు చేయాలని మీ ద్వారా పెద్దలు రోశయ్య గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 6.40

మిస్టర్ ఛైర్మన్ : రోశయ్యగారు ఈ బిల్లు పెట్టిందే అందుకోసం.

(సభలో నవ్వులు, చప్పట్లు)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రి, డా.జి.చిన్నారెడ్డి గారు ఎంతసేపు మాట్లాడారో, అంత సేపు మాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలి కదా

(సభలో నవ్వులు, చప్పట్లు)

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, యాదగిరి గారు మాట్లాడిన విషయంలోని సారాంశాన్ని మాకు చెప్పండి. మాకేమి అర్థం కావడం లేదు.

(సభలో నవ్వులు, చప్పట్లు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, actually, యాదగిరి గారు చెప్పిన మాటల్లో నాకు రెండు సందేహాలు వస్తున్నాయి. యాదగిరి గారు బిల్లు చదివి వుండే, మరల రిపీట్ చేశాడా, లేకపోతే చదవకుండానే చెబుతున్నాడా అని.

శ్రీ పి.యాదగిరి: సార్, నన్ను ఎవరూ విమర్శించాల్సిన అవసరం లేదు. చదివే మాట్లాడాను. కావాల్సి వస్తే ఎవరెవరికి అన్యాయం జరిగిందో, ఏ విధంగా జరిగిందో ఉదాహరణలతో సహా చెబుతాను.

శ్రీ కె.రోశయ్య : కాదు, యాదగిరి గారు, నిన్ను అందరం సంతోషంగా అభినందిస్తుంటే, యాదగిరి గారు ఇక్కడే వేదికగా చేసుకుని, రేపు రాబోయే ఎన్నికలకు రెడీ అవుతున్నాడని, అందరూ అనుకుంటుంటే, నిన్ను మేము విమర్శించడమేమిటయ్యా?

శ్రీ పి.యాదగిరి : నాకు ఎన్నికలు అక్కర్లేదు. నేను కూడా మీ లాగే ఇక్కడే వుంటాను.

(సభలో నవ్వులు, చప్పట్లు)

శ్రీ కె. రోశయ్య: అక్కర్లేదా యాదగిరి గారు. నేను ఇక్కడ వున్నా, పార్టీ తరుపున, ఎన్నికల్లో పార్టీ కార్యకర్తగా ప్రచారం చేయవచ్చు. మరి మీరు కార్యకర్తగా వుండకుండా మీరు మీ నాయకుడి ఆదేశాలను కూడా దిక్కరిస్తారేమో నాకు తెలియదు.

అధ్యక్షా, యాదగిరి గారిని ఒకసారి ఈ ప్రపోజ్డ్ అమెండ్‌మెంట్‌ను చూడమని నేను కోరుతున్నాను. ఈ యాక్ట్ 1994వ సంవత్సరంలో చేసింది. Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure).Act, 1994, అయితే ప్రధానంగా ఇది వరకు ఉద్యోగాలు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీల ద్వారా వస్తూ వుండేవి. అట్లా కాకుండా కొన్ని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా, లేకపోతే స్పెషల్ రిక్రూట్‌మెంట్ ద్వారా జరిగేవి. ఉదాహరణకు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటి అలాంటివి. రకరకాలైనటువంటి మెథడ్స్ వున్నాయి. ఏమైనా కూడా వీటికి తగినటువంటి పబ్లిసిటి వుండాలి. విషయాలు అందరికి తెలియాలి. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో కూడా ఉద్యోగాలకై కేవలం పేర్లు పంపడమే కాదు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీకి తోడుగా, " 2(i) (c) from the candidates having the requisite qualification either sponsored by the Employment Exchange or applied in response to the wide publicity of vacancy position through daily newspapers having wider circulation or employment news bulletin and also display on the Office Notice Boards or announcement through Radio or Television in other cases, where recruitment otherwise than in accordance with clauses (a) and (b) is permissible." అంటే తెచ్చినటువంటి అమెండ్‌మెంట్ స్పిరిటే అది. వైడ్ పబ్లిసిటి ఇవ్వాలని, అభ్యర్థులకు అన్ని విషయాలు వివరంగా తెలియాలని, అర్హత కల్గినటువంటి అభ్యర్థులందరికి సమాచారం అందాలనేటటువంటి సదుద్దేశంతో దీన్ని తెచ్చింది. అలాగే మరొక అమెండ్‌మెంట్ కూడా దీంట్లో చేశాం. ఏమింటంటే ఇదివరకు వున్నటువంటి నిబంధనైన, " 2 (ii) (b) to the appointments made in favour of a son or daughter or spouse or a grand son (son's son) or a grand daughter (son's daughter) or a grand son (dependent daughter's son) or a grand daughter (dependent daughter's daughter) of any married person or a brother or a sister or parent of any unmarried person killed or totally incapacitated in extremist violence or in police firing or bomb-blast or in communal violence irrespective of the age of the killed who is not accused of an offence, made in accordance with the relevant orders issued from to time". నేరం చేయకుండానే, కొన్ని సందర్భాల్లో పోలీస్ ఫైరింగ్‌లో కానివ్వండి, ఎక్స్‌ట్రిమిస్ట్ చేతుల్లో కానివ్వండి దారుణంగా ప్రాణాలు కోల్పోతున్నటువంటి వారున్నారు. వారికి ఉద్యోగాలు ఇచ్చేటటువంటి సందర్భంలోనే, కానీ వారు మరణిస్తేనే ఉద్యోగం ఇవ్వాలనేటటువంటి నిబంధనను మార్చాము. ఎందుకంటే వాళ్లు టోటల్‌గా ఇన్‌కెపాసిటి అయిపోతారు, మనిషి బ్రతికి వుంటాడు, తనకు తాను ఉపయోగించుకోలేడు, తన కుటుంబానికి భారం అవుతాడు, కేవలం ప్రాణం వున్నది, పని ఏమి చేయలేడు. అలాంటి వాడు నిర్వీర్యం అయిపోయి వుంటాడు. అలాంటి వారికి కూడా చనిపోయినటువంటి మనిషిని మనం ఏ క్యాటగిరిలోనైతే ఉద్యోగాలు ఇవ్వవలసి వస్తుందో, అలాగనే ఇవ్వాలనేటటువంటి అమెండ్‌మెంట్‌ను కూడా తీసుకుని వచ్చాం. దీన్ని కేబినెట్ సబ్ కమిటి చూసి, కేబినెట్ చూసి, థరోగా ఎగ్జామిన్ చేసిన తరువాత, ఈ రకమైనటువంటి సదుపాయం పర్మనెంట్ ఇన్‌కెపాసిటి, ఆ ఇన్‌కెపాసిటి విషయంలో కూడా, దానికి సపరేట్‌గా కమిటి ఆఫ్ డాక్టర్స్ వుంటారు. వాళ్లు ఇంత పర్సెంటేజ్ అని క్యాలికులేషన్స్ వేసి చెబుతారు. ఇతని ఆరోగ్య పరిస్థితి ఏమి బాగోలేదని, ఉద్యోగం చేయడానికి కుదరదని కమిటీ ఆఫ్ డాక్టర్సు చెప్పినప్పుడు, వారికి కూడా ఉద్యోగ వసతి కల్పించాలనే సదుద్దేశంతో ఈ బిల్లులో రెండు అమెండ్‌మెంట్స్‌ని సభకు తీసుకురావడం జరిగింది. ఇప్పుడు చెప్పుకున్నటువంటి రెండు అమెండ్‌మెంట్స్ ప్రధానంగా ఇందులో వున్నాయి. ఇవి, సుప్రీమ్ కోర్టు ఇచ్చినటువంటి తీర్పులోని స్పిరిట్‌ను కూడా దృష్టిలో

పెట్టుకుని, మనకు అమలులో వున్న చట్టాల్ని మెరుగుపర్చాలనేటటువంటి సదుద్దేశంతో దీన్ని తీసుకురావడం జరిగింది. కనుక ఈ చట్టాన్ని మీరందరు కూడా అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆమోదించవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is –

“That The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2009 be taken into consideration.”

(Pause)

The motion was adopted carried and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title.**

MR. CHAIRMAN : There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House the question is :

"That caluse 2, clause 1, Enacting Formula and Long Title do stand part of the bill".

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. CHAIRMAN : I shall now request the Minister for Finance and Legislative Affairs to move the motion for passing the Bill.

SHRI K. ROSAIAH : - Sir, I beg to move :

“That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Act, 2009 be passed.”

MR.CHAIRMAN: Motion moved. The Question is:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalization of Staff Pattern and Pay Structure) (Amendment) Act, 2009 be passed.”

(Pause)

"The motion was adopted and the Bill was passed.

శ్రీ బి.మోహన్ రెడ్డి : సార్, రేపు ఉ. 11.00 గంటలకు గ్రూప్ ఫోటో విషయమై గౌరవ సభ్యులందరికి తెలియజేయండి.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్‌రెడ్డి గారు మీకు ఎప్పుడూ ఫోటో గుర్తుకు వుంటుంది. దాన్ని మళ్లీ నాకు గుర్తుకు తెస్తున్నారు. అది కాదు, మోహన్‌రెడ్డి గారు నాకు కరెక్టుగా చెబుతావు. ఆఫీసర్లుకూడా చెప్పరు. అక్కడ మీరు, ఇటువైపు ఇంద్రసేన్ రెడ్డి గారు.

(సభలో నవ్వులు )

**2009-2010 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (ఓట్ ఆన్ అకౌంటు)**
**(కొనసాగింపు)**

మిస్టర్ ఛైర్మన్ : రఘునాథరెడ్డి గారు, మీకు రెండు నిమిషాల సమయం ఇస్తాను. General Discussion on Vote On Account అంశాన్ని కంక్లూడ్ చేస్తారా ? ఇంతకు ముందు మధ్యాహ్నం మీరు 25 నిమిషాల సమయాన్ని తీసుకున్నారు. కావాలంటే ఐదు నిమిషాల సమయం ఇస్తాను.

శ్రీ పల్లె ర ఘునాథరెడ్డి : సార్, రేపు ఉదయం క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేసి డిస్‌కషన్ పెట్టండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఒక విషయం తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమిటంటే మామూలుగా బడ్జెట్ ఆ సభలో ఆమోదం పొందింది. ఇక్కడ కూడా సభకు గౌరవం ఇచ్చి తీసుకురావడం జరిగింది. ఇక్కడ కూడా ఆమోదం పొందాల్సి వుంది. అయిన తరువాత మాత్రమే రేపటి దినం అప్రాప్రియేషన్ బిల్లు పెట్టుకోవాల్సి వుంటుంది. ఇక్కడ ఆ బిల్లును మీ ముందు ప్రవేశపెట్టి, మీ ఆమోదం కూడా పొందటం టెక్నికల్‌గా అవసరమా లేదా అనేది కాదు ప్రధానం. ఒక మంచి పద్ధతి అనేటటువంటి ఉద్దేశంతో ఇక్కడికి కూడా తీసుకువచ్చాం. రేపు అక్కడ అప్రాప్రియేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి కాబట్టి, అక్కడ ఆ బిల్లు పాస్ కావాలి చాలా సింపుల్. సప్లిమెంటరి ఎస్టిమేట్స్‌గానీ, బడ్జెట్‌గానీ మీరు అందరు విన్నవే, మరొకసారి చూసి, సభ్యులెవరైనా ఒకటి, రెండు సూచనలు, సలహాలు ఇస్తే, మరీ ఎక్కువ సమయం కాకుండా ఒక అరగంట సమయంలో కార్యక్రమాన్ని ముగించుకుని వెళ్లినట్లైతే, రేపు అక్కడి సభలో అప్రాప్రియేషన్ బిల్లును ఆమోదానికై ప్రవేశపెట్టడానికి వీలవుతుంది. అందుకని, please cooperate with us.

సా. 6.50

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి :- అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పూర్తిగా విఫలమైందని చెప్పి ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలో పరిటాల రవీంద్రతో సహా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 150 మంది తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రాణాలు బలిగొన్నారంటే, ఈ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతున్నది. అదే విధంగా జైళ్ళ నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉంది. జైళ్ళలో ఉన్నవారికి సెల్‌ఫోన్లు, మందులు, బిర్యానీలు సప్లై చేయడమే కాకుండా, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పి మీకు గుర్తు చేస్తున్నాను. కర్మాగారాలలో ఉన్నవారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అంతేగాకుండా మొద్దు శీనుని హత్య చేయడాన్ని బట్టి చూస్తూ ఉంటే, ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యానికి, అసమర్థతకు ప్రతీక అని గుర్తు చేస్తున్నాను. దాదాపు బ్రిటీష్ పాలనలో ఉండే పోలీసు స్టేషన్లే ఉన్నాయి. క్రైం రేటింగ్ పెరిగింది. దానికి తగ్గ స్టాఫ్ పెరగలేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల ఆయుధాలు వారికి ఇవ్వలేదు, వాహనాలు ఇవ్వలేదు. దీనిని బడ్జెట్‌లో కేటాయించి

పోలీసు వ్యవస్థను పటిష్టపరచి, ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించవలసిందిగా ఈ ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం మంచి ఆలోచనతో, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు, ఇండ్లు, పెన్షన్లు ఇస్తున్నదని, ఉపాధి హామీ పథకం భేషుగ్గా జరుగుతోందని ముఖ్యమంత్రిగారు ఉదయం చెప్పారు. కానీ వారు కలలు కంటున్నారు. ఏవైతే ఇళ్లు, ఉపాధి హామీలు, పెన్షన్లు మిమ్మలిన గట్టెక్కిస్తాయని అంటున్నారో, భ్రమపడుతున్నారో, కలలుగంటున్నారో, ఆశపడుతున్నారో, అవి తప్పకుండా ఎలెక్షన్లలో మీ కొంపలు ముంచబోతున్నాయని, ఇది ముమ్మాటికి సత్యమని ఈ సందర్భంగా మీకు గుర్తుజేస్తున్నాను. ఇవన్నీ ఫ్యాక్చువల్ ఫిగర్స్, ఫోటోలు అన్నీ జాగ్రత్తగా ఉన్నాయి. వాస్తవాలని గమనించి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. కొన్ని చోట్ల ఇళ్లు కట్టలేదు, బిల్లులు కోకొల్లలు చేశారు. చనిపోయిన వారి పేర్లతో, ఊర్లో లేని వారి పేర్లతో బిల్లులు చేశారు. ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త, సానుభూతిపరుడు 4,5 ఇళ్లు, బంగ్లాలు కట్టుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. కొన్ని చోట్ల ఇండ్లే కట్టుకోకుండా పాత ఇండ్లకే పెయింట్లు వేసి బిల్లులు తీసుకోవడం జరిగింది. నిజమైన తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు, పీడిత, తాడిత ప్రజానీకానికి, పేదలకు చాలా చోట్ల ఇండ్లు రాలేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇండ్లకి సంబంధించిన బిల్లులు కూడా ఎక్కడా రావడం లేదు. సిమెంటు, ఇటుకలు ఇచ్చేటప్పుడు బిల్లుల విషయంలో దళారులు బాగా స్వాహా చేస్తున్నారు, ప్రజలు చెప్పులు అరిగేటట్లు తిరిగినా, బిల్లులు సరిగా ఇవ్వడం లేదు. ఇచ్చినా ఇండ్లకు పూర్తిగా చాలడం లేదు. దాదాపు 50 శాతం ఇండ్లు, పై కప్పులు లేకుండా ఆకాశంలో చుక్కలు చూస్తున్నారు. ఇది తప్పకుండా మీకు గుదిబండగా మారబోతోంది. ఇందిరమ్మ గ్రామాలలోని ప్రజల ఆత్మహత్యలు కూడా ప్రారంభమవబోతున్నాయి. ఇది ఒక శాపంగా మారబోతున్నది. ఎవరూ ఇండ్లు కట్టుకోలేకపోతున్నారు. ప్రస్తుతం మీరు ఇచ్చే బడ్జెట్‌లో ఇండ్లకు రూ. 30,000 ఇస్తున్నారు. దానిని రూ. 40,000 – 50,000 కి పెంచితే ప్రజలు ఇళ్లు కట్టుకుని, ఆనందిస్తారని మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ ఫోటోలో పూరి గుడిసెలో ఒక మహిళ నిలబడి ఉంది. అధికార పక్షం వారు మేము గుడిసే లేకుండా అన్నీ ఇళ్లు కడతామన్నారు.

(సభలో ఫోటోలు చూపించారు.)

ఫోటోలు చూస్తే కడుపు తరుక్కుపోతోంది. వృద్ధులు, ముసలి వారు, ఆడవాళ్లు, వీరికి పట్టాలున్నాయి. ఇండ్లు లేవు. ఇవన్నీ ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్. ఎవరైనా, ఎక్కడైనా, ఎప్పుడైనా, ఈ రోజయినా, రేపైనా, ఏ పల్లెకు అయినా పులివెందులకైనా, ఏ నియోజక వర్గానికి అయినా వెడితే తప్పకుండా ఇవన్నీ కనపడతాయి. వీటికి ఎవిడెన్స్‌లు ఉన్నాయి. ఊరు పేరు, అడ్రస్ అన్నీ ఉన్నాయి. అధ్యక్షా ఇవన్నీ మీకు పంపిస్తున్నాను. ఇవి మళ్ళీ నాకు దొరకవు. ఒకసారి మీరు చూసి నాకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

(కొన్ని ఫోటోలు, కాగితాలను గౌ. ఛైర్మన్ గారికి పంపించడం జరిగింది)

మిస్టర్ ఛైర్మన్ :– ఇది క్రొత్త ప్రొసీజర్. They can't be returned.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :– అధ్యక్షా, పెన్షన్ల గురించి. ఇందిరమ్మ గ్రామాలలో బాగా చదువుకున్నవారికి పెన్షన్లు ఇచ్చారు. నలభై సంవత్సరాలకు పెన్షన్లు ఇస్తూ వచ్చారు. పెండ్లి కాని వారికి, ఒకే ఇంట్లో నలుగురైదుగురికి పెన్షన్లు ఇచ్చారు. నిజమైన పేదవారికి పెన్షన్లు రాని సంఘటనలు, సందర్భాలు కోకొల్లలున్నాయి. నేను మీకు పంపించిన వాటిలో అన్ని ఆధారాలు వయస్సు, వారి వివరాలు అన్నీ పొందుపరచి ఉన్నాయి. కావున ఇందిరమ్మ పెన్షన్లలో కూడా చాలా అన్యాయం జరుగుతోంది, కావాలంటే మీరు వెరిఫై చేయించండి. ఉపాధి హామీ పథకం గురించి – తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకువస్తే, ఈ రాష్ట్రంలో రోడ్డు పనో, చెరువు పనో, వంక పనో, బోరు పనో చేసి ప్రతి ఒక్క ఇంట్లో 5 కిలోల, 10 కిలోల బియ్యంతో ప్రజలు కడుపు నిండా తిండి తిని నిద్రపోయారు. ఈ రోజు ఉపాధి హామీ పథకంలో కోట్లాది రూపాయల సొమ్ము ...

(అంతరాయం)

అధ్యక్షా, ఒక మండలంలో ఆడిట్ రిపోర్ట్ ఇచ్చాం, దీనిలో కోటి రూపాయలు స్వాహా అయినట్లు రిపోర్టులో ఉంది. ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాం, మీకు చిత్త శుద్ధి, ధైర్యం, అంకిత భావం ఉంటే, పేద ప్రజల పట్ల గౌరవం ఉంటే సోషల్ ఆడిట్ జరపండి. ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నది. ఇంతకన్న అన్యాయం, ఇంతకంటే కుంభకోణం యావత్ భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదని ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను.

(అంతరాయం)

ఏ వ్యవస్థ అయినా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే, అందరికీ విద్య అవసరం. భారత రాజ్యాంగ అధికరణ 45 ప్రకారం 10 – 15 సంవత్సరములలోపు బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యావశాలు కల్పించి, అమలు చేయవలసిన అవసరం ఉంది. 2006–07 సంవత్సరంలో 1,022 స్కూళ్లు మూసివేశారు. 20 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నారని 6,600 పైగా స్కూళ్లు మూసివేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉండే మాట వాస్తవమేనా? దీనివలన 1,32,000 మంది విద్యార్థులు ఇంటిబాట పట్టే అవకాశం ఉంది. అంతేగాక స్కూళ్ళలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. మా ప్రభుత్వ హయాంలో 1,75,000 టీచర్ల ఖాళీలను భర్తీ చేశాము, 1,25,000 స్కూల్ బిల్డింగులు కట్టించాము. ఈ ఐదు సంవత్సరాలలో ఆ బిల్డింగులకి కనీసం సున్నం కొట్టించడానికి కానీ, రిపేర్లు చేయించడానికి గానీ ఏమైనా చర్యలు తీసుకున్నారా అని సభా ముఖంగా అడుగుతున్నాను. అదే విధంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలలో కానీ, ఎయిడెడ్ కాలేజీలలో కానీ చాలా ఖాళీలు ఉన్నాయి. ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2,551 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎయిడెడ్ కళాశాలలో 4,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4,945 ఖాళీలు ఉన్నాయి. మొత్తం ఇన్ని వేల పోస్టులు ఖాళీలు పెట్టుకుని ఏ విధంగా కళాశాలలు నిర్వహిస్తారు? ఏ విధంగా విద్యను అందరికీ అందజేయగలరో ప్రభుత్వం సమాధానం చెప్పవలసియున్నది. యూనివర్శిటీలు చాలా పెట్టారు. మా అందరికీ చాలా సంతోషం. కానీ ఆ యూనివర్శిటీలకి లాండ్ ఎంత? డెవలప్‌మెంట్‌కి ఎంత ఫండ్స్ ఇచ్చారు? వీటన్నింటికి దాదాపు ఆరు లక్షల రూపాయల కార్పస్ ఫండ్ కావాలి. ఐదు ఎకరాల స్థలం కావాలి. 8,000 స్క్వేర్ ఫీట్ బిల్డింగ్ ఉండాలి. ఒక చిన్న ఆఫీస్ బిల్డింగ్ చూపించి దానినే యూనివర్శిటీ అని చెపుతున్నారు. తమరు యూనివర్శిటీలకు అదనంగా

డబ్బులు కేటాయించడమే కాకుండా, మంచి బిల్డింగ్‌లు, స్టాఫ్‌ని కేటాయించవలసిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా గతంలో చంద్రబాబు నాయుడుగారు ఇంజనీరింగ్ కళాశాలలు ఇవ్వడం వలన దేశంలో, విదేశాలలో కోట్లాది మంది మన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ గౌరవాన్ని పెంచుతున్నారని ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను.

రా. 7.00

అదే విధంగా అక్షరాస్యతా శాతం 60.74 వుంది. దీనిని పెంచవలసిన అవసరం వుంది.

MR. CHAIRMAN: Kindly conclude the speech. There is a long list of speakers. You should understand the limitations.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం సంక్షేమంలో మాత్రం చాలా వెనుకబడి వుంది. నేతి బీర కాయలో నెయ్యి వుండటం ఎంత నిజమో కాంగ్రెసు ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమం అంత నిజం . కేవలం 84 శాతం మాత్రమే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు రూ. 4,825 కోట్లు కేటాయించారంటే పేద వర్గాల పట్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల పట్ల వీరికి ఎంత ఆప్యాయత వున్నదో తెలుస్తుంది. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాని క్రితం ధనబలం, కండబలం, కులబలం కలిగిన వాళ్లే అధికారాన్ని అనుభవించే వాళ్లు. ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని , ఆత్మ విశ్వాసాన్ని యావద్భారత దేశంలో చాటి చెప్పిన ఘనత మహోన్నత నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికే చెల్లుతుంది. ఆ తర్వాతనే కులమత, వర్గ, వర్ణ వివక్షతలు లేకుండా ఎస్‌సి,ఎస్‌టి,బిసిలు, మహిళలు, మైనారిటీలు ప్రతి ఒక్కరూ ఈ రోజు ఎమ్‌పి సీటు నుంచి సాక్షాత్తూ మంత్రి వరకూ పదవులు అనుభవించారంటే, బిసిలలో మంచి అవగాహననూ , చైతన్యాన్ని, స్ఫూర్తిని కలిగించిన ఘనత తెలుగు దేశం పార్టీకే దక్కుతుంది. చేనేత, వడ్డెర, మత్స్య, వడ్రంగి, కుమ్మరి, నాయీ బ్రాహ్మణులు, రజకులు వంటి వారికి ఆదరణ కార్యక్రమాన్ని ఆ రోజున ప్రవేశపెడితే ఈ రోజున ఈ ప్రభుత్వం వచ్చాక దానిని రద్దు చేసి రాజీవ్ అభ్యుదయ పథకాన్ని అమలు చేస్తామని చెప్పి రూ. 1300 కోట్లతో 10 లక్షల మందికి 5 ఏళ్లలో అమలు చేస్తామని చెప్పారు. మరి ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పాలి ఎంత మందికి రాజీవ్ అభ్యుదయ పథకం కింద యిచ్చారు? ఎంత మంది బిసిలను ఆదుకున్నారు?

SRI B KAMALAKER RAO (Nominated) : Mr. Chairman Sir, first of all, I would like to thank you for giving me this opportunity.

Sir, we all know the saying that empty vessel makes much noise and a full vessel does not make noise at all. Therefore Sir, I do not want to make noise and finish my speech within five to ten minutes, because a lot has already been stated about the budget by my friends in this House.

Sir, I would only like to confine my speech to the aims, objectives, policies and programmes included in the budget.

Sir, when our party contested in the previous elections held in the year 2004, we have gone to the people with a well thought out and definite manifesto. Now, my question is, had we not fulfilled each and every promise made to the people through our manifesto? Had we left anything to be fulfilled? Had we not kept up our promises? Beyond that, one could also take note of the number of programmes being implemented. Sir, did any person think that such a great number of programmes will be introduced and implemented with generous budget supporting?

(Dr. Masala Padmaja in the Chair)

Madam Chairperson, when we acquired the reins of administration during 2004, we have inherited a cumulative revenue deficit to the tune of Rs.22,000 crores from the previous regime, which had run the administration of this State for 10 long years. This was the inheritance we got, i.e., a deficit budget with great amount of backlog.

Madam Chairperson, our party got principles, aims and definite policies at the national level, through which the respective States will get their impetus. We can’t take decision for ourselves, because we got a national policy. The Central Government follows certain policies relating to UNDP Programmes. We, at the State Level, follow similar policy and ultimately at the grass root level, the benefits are being delivered to the people, thus contributing to our alround GDP growth. Madam Chairperson, all these things result in our respect being grown at the international level. To that extent what have we done in our State? Madam, it is amazing. It every parameter, we excelled all other States.

Take for example, the GDP growth. In our National Minimum Programme, the aim was to have 7.8% during the sustained period. But here in our State, we have surpassed that and registered an average growth rate of around 9% every year. That is the growth that we have achieved in our State and it is worth emulation by other States.

Madam Chairperson, the ultimate objective of good governance is to empower each and every section of the society, so that they will lead decent lives. We have done everything related to that. As per the statement of RBI for the year 2008-2009 AP stood first among all other States, in terms of allocations on planned expenditure, developmental expenditure, social expenditure and capital expenditure. Madam, my question is, is it not a thing to be appreciated? RBI is being respected all over the world and now it is respecting our State Government for its financial performance in all these spheres.

Madam Chairperson, with regard to implementation of UNDP programme in our State, it has contributed for inclusive growth. Madam, with regard to inclusive growth, I would like inform that from day one of this Government, we have planned for inclusive growth. Every section of the society was taken cognizance of. Poorest of poor were given preference. But we have not neglected the growth areas related to industrialists. Therefore, one can confidently say that it is an inclusive growth. Rural Development and Empowerment of Women were also given the needed impetus. With the best of wisdom and experience, the Government has made its planning aiming at inclusive growth. The dynamic energies of our Chief Minister and the able energies of our Finance Minister were perfectly blended and were instrumental in bringing the State Government to this higher level.

So, we can proudly stand and tell others that here is a State, which is a perfect example for other States and in terms of fiscal policies and financial planning. Madam, at the end, I would commend this budget and appreciate the manner in which it has been presented.

Once again, I thank you giving me this opportunity.

రా. 7.10

శ్రీ జెల్లి విల్సన్ : అధ్యక్షా, 2009-10 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ని ఆమోదించక తప్పదు కాబట్టి మేము దీన్ని ఆమోదిస్తున్నాం. గత సంవత్సరం బడ్జెటే ఎన్నికలకు పునాది అని మేము ఆరోజే చెప్పడం జరిగింది. ఆ కోవలోనే ఈ Vote on Account Budgetని ఎన్నికల కోసం, ఓట్ల కోసం తయారుచేశారని మేము భావిస్తున్నాం. గత సంవత్సరం ఒక లక్షా436 కోట్ల రూపాయలు కాగా, ఈ సంవత్సరం ఒక లక్షా, 5వేల144 కోట్లతో, 4608 కోట్ల రూపాయలు అదనంగా చేర్చి, ఈ బడ్జెట్‌ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో గత సంవత్సరం ఆరోగ్యశ్రీకిగాను రూ.3369కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.3543కోట్లు ఎక్కువ భాగం కేటాయించడం జరిగింది. ఇది మంచి పథకమే, కాదని మేము అనడం లేదు. దీనిని కార్పోరేటు ఆసుపత్రులకు కేటాయించకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల సౌకర్యాలను మెరుగుపరచడానికి, తగినంత సిబ్బందిని నియమించడానికి, మందులు పుష్కలంగా లభింపజేయడానికి, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలని కోరుతున్నాము. గతంలో రోశయ్య గారి సమక్షంలో కోరడం జరిగింది. విజయవాడలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. వారు ఆమోదించడం జరిగింది. అయితే పురోగతనేది లేదు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, గత సంవత్సరం రూ.5850 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. ఐదు వేల కోట్లు మాత్రమే Vote on account Budget లో కేటాయించారు. ఎస్.సి. ఎస్.టి.లకు సంబంధించిన ఇళ్ల నిర్మాణం అసలు పూర్తి కావడం లేదు. ఇళ్లు పీకి పందిరి వేసుకొనే పరిస్థితి ఉంది. ప్రతి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం లక్ష రూపాయలు కేటాయిస్తున్నట్లు చెపుతోంది. దాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ఈ నిధులను వినియోగించాలని కోరుతున్నాం. ఇందిరమ్మ గ్రామాలంటే ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాదు, రోడ్లు, లైట్లు మంచినీరు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ఈ నిధులు ఉపయోగించాలని మరీ మరీ కోరుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో భూ పంపిణీ గురించి

గతంలో తప్పక ఉండేది. ఈసారి గవర్నర్ గారి ప్రసంగంలో భూ పంపిణీ గురించిన ప్రస్తావన లేదు. బడ్జెట్‌లో కూడా లేదు. 'భూ భారతి' ఆగిపోయింది. దాని పురోగమనం లేకుండా పోయింది. కోనేరు రంగారావు కమిటి చేసిన 90 సిఫార్సులకు గాను, 60 సిఫార్సులకు సంబంధించి మాత్రమే జీ.ఓ. రావడం జరిగింది. 38లక్షల భూమిలేని కుటుంబాలు ఉన్నాయని మనం చెపుతున్నాము. ఇవి అసైన్ చేసిన భూమి లేని కుటుంబాలు. పేద ప్రజలకు అసైన్ చేసిన సెజ్‌ల కోసం, కోస్టల్ కారిడార్స్ కోసం ఈ అసైన్డ్ భూములను తీసుకొన్నారు. ఈ 38 లక్షల కుటుంబాలతోబాటు ఈ అసైన్డ్ భూములు కోల్పోయిన పేద ప్రజలను కూడా చేర్చాలని కోరుతున్నాను. ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల వల్ల భూమి లేని కుటుంబాల సంఖ్య పెరిగిపోతోందని తెలియజేస్తున్నాను. భూ పంపిణీ విషయమై, గతంలో ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్ని సక్రమంగా నెరవేర్చాలని కోరుతున్నాను. ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.3500కోట్లు అదనంగా చేర్చారు. కానీ గత సంవత్సరం ఉపాధి హామీ పథకం ఈ వ్యవసాయ సీజన్ వచ్చిందని చెప్పేసి అనధికారికంగా దాన్ని నిద్ర పుచ్చడం జరిగింది. ఇప్పటి వరకు ఆ పథకం సక్రమంగా అమలుకు నోచుకో లేదు. వ్యవసాయ సీజన్ ముగిసింది. వలసలు పెరుగుతున్నాయి. రైతులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, ఈ పథకాన్ని ఖచ్చితంగా పకడ్బందిగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నాయి. పది శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పెట్టేది. కాబట్టి, దీనిని ఎక్కువగా మనం ఉపయోగించుకొంటే మన రాష్ట్రంలో ఉన్న గ్రామీణ కష్ట జీవులకు ఉపాధి కల్పించడానికి వీలౌతుందని తెలియజేస్తున్నాను. వ్యవసాయ కూలీల కనీస వేతనం రూ.120లుగా మన ప్రభుత్వం చేసింది.

(అంతరాయం)

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఉపాధి హామీ పథకం విషయంలో, మన రాష్ట్రంలో మొట్ట మొదట సంవత్సరం 13 జిల్లాల్లో అమలు చేయడం జరిగింది. దీనికి రూ.700కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగాము. రెండవ సంవత్సరం మరో ఆరు జిల్లాలకు వర్తింపజేసి రెండు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయగలిగాం. ఈ సంవత్సరం 22 జిల్లాల్లో ఈ కార్యక్రమం అమలౌతోంది. హైదరాబాద్ తప్ప మిగిలిన జిల్లాల్లో ఈ కార్యక్రమం అమలౌతోంది. ఇప్పటి వరకు రెండు వేల కోట్లు ఖర్చు చేశాము. రాబోయే మూడు నెలల్లో మరో 2వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని మా ప్రణాళిక. ఏమాత్రం ఈ కార్యక్రమాన్ని కుంటుపరచాలని లేదు. ఎంత ఎక్కువైతే అంత ఈ కార్యక్రమానికి ఉపయోగించుకోవాలని అనుకొన్నాము. కనీస వేతన చట్ట ప్రకారం, రోజుకి రూ. 80లు కూలీ పడే విధంగా ఆ పనులు చేయించడం జరుగుతోంది. ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం వంద రూపాయలు పెంచాలన్న ఆలోచనను చేసింది. ఇంకా అధికారికంగా ప్రకటన రాలేదు. ఆ ప్రకటన వస్తే ఖచ్చితంగా వంద రూపాయలను తప్పకుండా అమలు చేస్తాము. ఎండాకాలంలో ఫిబ్రవరి ఒకటవ తారీకు నుండి వారికి వచ్చే కూలీకి 20శాతం అదనంగా కలిపి ఇస్తున్నాము. ఎందుకంటే భూమి బాగా గట్టిపడుతుంది. కూలీ గిట్టుబాటు రావడం లేదని గుర్తించి వారికి వచ్చే కూలీకి అదనంగా 20 శాతం కలిపి ఇస్తున్నాం. ఇది ఫిబ్రవరి నుండి జూన్ ఫస్ట్ వరకు కొనసాగుతుంది.

(అంతరాయం)

శ్రీ పి. యాదగిరి : అవినీతి ఎంత జరిగింది? మంత్రి గారే ఒప్పుకొన్నారు. ఎంత మందిని సస్పెండ్ చేశారో చెప్పాలి. (మైక్ లేకుండా మాట్లాడారు)

ప్యానల్ వైస్ ఛైర్మెన్ : ఇంకా మాట్లాడాల్సిన సభ్యులు చాలా మంది ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ జల్లి విల్సన్ : ఉపాధి హామీ పథకం క్రింద అవినీతి జరిగిందా, లేదా అన్నది ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ బృందాలు ఇచ్చిన నిర్వహణా రిపోర్టు ఉంది. ఆ రిపోర్టు మంత్రి గారు తెప్పించుకొని చదువుకొని సూచనలు పాటించాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, పనికి ఆహార పథకాన్ని గత ప్రభుత్వం అమలు చేసింది. రూ.5వేల కోట్ల విలువైన బియ్యం రాష్ట్రానికి వస్తే , కనీసం 20 నుండి 25 శాతం అవినీతి జరిగిందని శాసనసభలో ఆనాడు ఉన్న గౌరవ ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రి గారు ఒప్పుకొన్నారు. ఫీల్డ్‌లో చూస్తే సగానికి సగం మిస్ యూజ్ అయిందనే మాట మన ముందు ఉంది. కానీ ఈ రోజు ఇంతవరకు ఖర్చు చేసింది రెండు వేల కోట్లు. ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం రెండు వేల కోట్లు, మొన్నటి సంవత్సరం రెండు వేల ఏడు వందల కోట్లు. మొత్తం రూ.4700 కోట్లు .ఈ రోజు సామాజిక తనిఖీ నిర్వహిస్తే రూ.14 కోట్లు మాత్రమే దుర్వినియోగం జరిగిందన్న సమాచారం ఉంది. దీంట్లో పర్సంటేజీ లెక్కిస్తే, మీరు ఐదు వేల కోట్లలో 2500 కోట్లు తినేస్తే, ఈ రోజు రూ.4700 కోట్లలో రూ.14 కోట్లు దుర్వినియోగం జరిగిందని తెలిసింది. ఈ 14 కోట్లలో మేము ఏడు కోట్లు రికవరీ చేశాము. మిగిలిన వాటిపై కేసులు పెట్టాము. ఆర్.ఆర్.యాక్ట్ యింప్లిమెంట్ చేస్తున్నాము. ఈ సంబంధిత అధికారులపై చర్య తీసుకొంటున్నాము.

(అంతరాయం)

రా. 7.20

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఎన్ని మండలాలలో తనిఖీ పూర్తి అయింది ? కాని అనంతపురం జిల్లాలో మాత్రం జరగలేదు.

డా. జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, వారడుగుతున్నారు, ఎన్ని జిల్లాలలో తనిఖీ చేయడం పూర్తి అయిందని. 1100 మండలాలలో ఇప్పుడు 700 మండలాలలో సామాజిక తనిఖీ పూర్తి అయింది. సామాజిక తనిఖీ యిప్పుడు కూడా చేయడం జరుగుతోంది.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, వ్యవసాయ రంగానికి అనుబంధ పరిశ్రమలకు గత సంవత్సరం 2 వేల 723 కోట్ల రూపాయలు కేటాయించారు. కాని ఈ సంవత్సరం రూ. 2,927 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం రైతులకు జరిగిన ఇబ్బందులేమిటో మనం ఆలోచించాలి. రైతులకు విత్తనాలు అందలేదు. విత్తనాల కోసం పరుగులు, ఎరువులు లేక, వారు పండించిన పంటకు మార్కెట్ సౌకర్యాలు లేక వారు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అన్ని చోట్లా కూడా యివి వున్నాయి.

అలాగే వరి, పత్తి, పొగాకు, మొక్కజొన్న, వేరుశనగ, టమోటో పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఈ సందర్భంగా నేను మరీ మరీ కోరుతున్నాను. అలాగే ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన

బడ్జెట్ కేటాయింపులు, ఆర్‌డిఎఫ్‌ల ఖర్చులు, వాటి మీద వేసిన నోడల్ ఏజెన్సీలను ప్రభుత్వం ప్రకటించి దాని మీద వేయడం జరిగింది. కాబట్టి ఆ నోడల్ ఏజెన్సీలు యిచ్చిన రిపోర్టులు వుండాల్సిన అవసరం ఎంతైనా వుంది. అలాగే ఈ 5 సంవత్సరాల కాలంలో ఈ నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 37 వేల కోట్ల కేటాయించడం జరిగింది, మేం ఖర్చు పెట్టామని ప్రభుత్వం చెబుతున్నది. దీని వల్ల ఎంత ఆయకట్టు స్థిరీకరణ జరిగింది? కొత్త ఆయకట్టు ఎంత వచ్చింది? వాటన్నింటినీ పరిశీలన చేసి , ఈ నిధులు సద్వినియోగం అయ్యాయా లేదా? దానిని మెయిన్ ప్రాజెక్టుల కోసం పెట్టామా, కాల్వల కోసం పెట్టామా లేక దేనికోసం పెట్టాము మంత్రి గారు చెప్పాలని కోరుతూ, మీరు యిచ్చిన సమయం తక్కువ అయినప్పటికీ ఓటాన్ అకౌంటు కాబట్టి, ఎక్కువ సమయం కాకుండా తక్కువ సమయంలోనే నేను ముగిస్తున్నాను.

ప్యానల్ వైస్ ఛైర్మన్ : దయచేసి సభ్యులకు మనవి చేసేదేమంటే ప్రతి ఒక్కరూ 5 నిమిషాలకు మించి మాట్లాడకుండా, 5 నిమిషాలలోపు మీ స్పీచ్‌ని ముగించుకుంటే బాగుంటుంది. పెద్దలు రోశయ్య గారు కూడా అన్నారు ఈ చర్చను ఇంతటితో ముగిద్దాము అన్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నేను తొందరగా ముగించడానికి ప్రయత్నం చేస్తాను. ఈ సంవత్సరం ఓట్ ఆన్ అకౌంటు బడ్జెటులో రూ. 1 లక్షా 5 వేల 144 కోట్లు ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో కొన్ని రంగాలకు తగ్గించారు. వ్యవసాయ అనుబంధ రంగం 2008-09 బడ్జెట్ అంచనాకి యిప్పుడు తగ్గించడం జరిగింది. గ్రామీణ అభివృద్ధికి కూడా తగ్గించడం జరిగింది. యువజన క్రీడలకు తగ్గించారు., గృహ నిర్మాణానికి తగ్గించారు. కార్మిక ఉపాధి రంగాలకు తగ్గించారు. అంటే ముఖ్యమైన రంగాలకు ఈ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తగ్గించడం జరిగింది. ఇది ఆ రంగాలకు నష్టమని నేను అభిప్రాయపడుతున్నాను ఇందులో రెండు మూడు విషయాలు నేను తమ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

ముఖ్యంగా నీటి పారుదల రంగానికి సంబంధించిన అంశం తమ దృష్టికి తీసుకురా దలచుకున్నాను. 2008-09 రూ. 21 వేయి 086.11 కోట్లు. ఇప్పుడు రూ. 18 వేల 617.99 కోట్లు. అప్పటికీ యిప్పటికీ బడ్జెటు కేటాయింపు తగ్గింది. సుమారు రూ. 795 కోట్లు తగ్గింది. అయితే, పోయినసారి ఖర్చును బట్టి ఈ సారి బడ్జెటును అంచనా రూపొందించడం జరుగుతుందని నేను పత్రికలలో చూశాను. కాని నాకున్న అభిప్రాయంలో యిన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పుడే ఇంకా మనం అనుకున్నటువంటి ప్రాజెక్టులు పూర్తి కాకుండా పోయాయి, మరి యిప్పుడు బడ్జెటు తగ్గిస్తే ఈ ప్రాజెక్టులు ఎలా పూర్తి అవుతాయని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. దానితోబాటు కొత్త ప్రాజెక్టులకు శంకు స్థాపన చేశారు. ఉదాహరణకు ప్రాణహిత – చేవెళ్ల రూ. 38,500 కోట్ల విలువ గలిగిన ప్రాజెక్టుకు యిప్పుడు శంకుస్థాపన చేశారు. అంటే శంకు స్థాపనలు జరిగాయి, బడ్జెట్ తగ్గింది. యివి ఎలా పూర్తి అవుతాయి? వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాకు ఏవిధంగా న్యాయం జరుగుతుందనే విషయాన్ని మంత్రి గారు తెలియజేయాలి. వీటికి మరిన్ని బడ్జెటు కేటాయింపులు చేసి, సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా నేను కోరేది ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు పెట్టి ఫలితాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని.

పెద్దలు రోశయ్య గారు సభలో వున్నారు కాబట్టి వారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. నిన్న గవర్నరు గారి ప్రసంగం సందర్భంలో చర్చ జరిగింది. 2008-09 సంవత్సరంలో రూ. 71.70 లక్షల హెక్టార్ను

స్గధ్యం అయితే, ఉత్పత్తి 179. 01 లక్షల టన్నులని గవర్నరు గారి ప్రసంగంలో వుంది. 2007-08 లో 73.87 లక్షల హెక్టార్సు, ఉత్పత్తి 198.17 లక్షల టన్నులు , ధాన్యం 2008-09 లో 131.13 లక్షల టన్నులు, అదే విధంగా 2007-08 లో 133.24 లక్షల టన్నులు. అంటే 2007-08 లో ఎక్కువ వుత్పత్తి వుంది, ఎక్కువ సేద్యం వుంది. అదే సందర్భంలో 12 ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు. వీటికి తోడు 13 ప్రాజెక్టులకు నీటిని విడదుల చేసి పాక్షికంగా సాగునీటి సామర్ధ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అంటున్నారు. 42 భారీ ప్రాజెక్టులు చేపట్టి రూ. 37,539.66 కోట్లు ఖర్చు పెడితే కూడా మన సేద్యం పెరగలేదు. ధాన్యం ఉత్పత్తి పెరగలేదన్నది గవర్నరు గారి ప్రసంగంలో వున్నటువంటి పరిస్థితి. అంతేకాదు అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి, బడ్జెట్ ప్రసంగానికి కొన్ని తేడాలున్నాయధ్యక్షా. ఆ విషయంలో తమరు దీనికి సంబంధించిన వివరణ యివ్వాలి. మరొక విషయం గృహనిర్మాణానికి సంబంధించినది. ఈ విషయంలో బడ్జెట్ ప్రసంగంలో 80 లక్షల కుటుంబాలకు లబ్ధికలిగిందని అంచనా వుందని వుంది. గవర్నరు గారి ప్రసంగంలో 67.27 లక్షల గృహాలు మంజూరు చేయగా 19.45 లక్షల గృహాలు పూర్తి చేయడం జరిగిందని వుంది. గవర్నరు గారి ప్రసంగానికి, బడ్జెట్ ప్రసంగానికి చాలా వ్యత్యాసం వుంది. ఇందులో యింత గ్యాప్ వుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో బృహత్తరమైన కార్యక్రమంగా చెప్పుకుంటున్న , గొప్పగా చెప్పుకుంటున్న ఈ పథకానికి ఇప్పటి దాకా యిచ్చిన ప్రాధాన్యత యిప్పుడు తగ్గింది. మరి దీనిని ఏ విధంగా పూర్తి చేస్తారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

విద్యుత్ సంస్థ , దీనికి ఈ సంవత్సరం రూ. 5,673 కోట్లు కేటాయించారు. ట్రాన్స్‌కో, జెన్కో లెక్కల ప్రకారంగా రూ. 17,181 వేల కోట్లు యిప్పటికే అప్పుల్లో వుందని చెబుతున్నారు. మరి ఈ రూ. 5,673 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించడం వల్ల మిగతా రూ. 12,104 వేల కోట్లను ఎలా భరిస్తారు? దీనికి సంబంధించి గవర్నమెంటు ప్లాన్ ఏమిటో కూడా తెలియజేయాలని తమ దృష్టికి తెస్తున్నాను.

అదే విధంగా ఈ వృత్తిదారులకు సంబంధించిన బడ్జెట్‌లో కూడా కేటాయించిన దానికి, ఖర్చు పెట్టిన దానికి సంబంధించిన తేడాలు, ఎస్‌సి, ఎస్‌టి ల కాంపొనెంట్ ఫండ్ యిచ్చిన దానికి ఖర్చు పెట్టిన దానికి చాలా తేడాలు, వ్యత్యాసాలున్నాయి. ఈ విధంగా తేడాలు వ్యత్యాసాలు లేకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

రా. 7.30

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగం చేసే సమయంలో నేను లేను. కేవలం మాకు సప్లై చేసిన రికార్డులను బట్టి మాట్లాడాల్సివస్తుంది. అందులో టైం కూడా తక్కువగా ఉంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆ పార్టీలు ఈ పార్టీలని, అవి చేసుకున్నవి చెప్పుకుంటే బాగానే ఉంటుందిగాని, బడ్జెట్ స్పీచ్‌లో మన గవర్నమెంట్ ఏమిచేసిందనేది చెప్పుకోవడం వరకే పరిమితం చేస్తే, మంచి సాంప్రదాయంగా ఉంటుంది. కాని ప్రతి చిన్న అంశానికి, గత ప్రభుత్వం ఏమి చేసింది, ఈ ప్రభుత్వం ఏమి చేసింది అని పోల్చే సాంప్రదాయం మంచిది కాదు. ఏ ప్రభుత్వం వచ్చినా దానిని పాటించాలని కోరుతున్నాను.

అట్లాగే జలయజ్ఞానికి బాగా కేటాయించారు, మంచిదే, దానిని అభినందిస్తున్నాను. విద్యా, వైద్య రంగాల దగ్గరకు వచ్చేసరికి మంత్రివర్యులు రోశయ్య గారు డబ్బులేదంటారు. జలయజ్ఞానికి

సంబంధించినంతవరకూ అప్పుచేసైనా సరే, దొంగిలించైనా సరే, ఎట్లచేసైనా, ఎంత డబ్బైనా ఖర్చుపెడుతుంటారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా విద్యా, ఆరోగ్యం తరువాతనే, జలయజ్ఞం, వ్యవసాయానికి ప్రధాన్యతనిచ్చారు. ముందు వ్యవసాయం తరువాత విద్యకు, ప్రపంచంలో ఏ దేశంలో కూడా ప్రాముఖ్యతనివ్వలేదు. అందుకనే అవి అభివృద్ధి చెందినవి. మీరు 2015 నాటికి అందరినీ అక్షరాస్యులుగా చేస్తామని చెప్పి, హామీ ఇచ్చారు. 2015 అంటే ఇంకా 7 సంవత్సరాలు మాత్రమే ఉంది. అందరినీ విద్యావంతులను చేయాలంటే, బడ్జెట్‌లో ఎన్ని కేటాయింపులు పెంచాలో, మీరు అర్థంచేసుకోండి. ప్రాథమిక పాఠశాలల్లో ఆ రకమైన స్థితి రావాలంటే, కచ్చితంగా ప్రతి పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఉండాలి, భవనం ఉండాలి, ఉపాధ్యాయులు ఉండాలి. విద్యార్థుల నిష్పత్తి సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఈ రంగానికి కేటాయింపులు బాగా పెంచాలని నేను మిమ్మల్ని రిక్వెస్ట్‌చేస్తున్నాను. మీరు ఏ స్కూళ్లకైనా వెళ్లండి, హైస్కూళ్లు బాగానే ఉన్నాయంటారు కాని, వాచ్‌మెన్లు లేరు. కంప్యూటర్లను ఇచ్చారు, వాచ్‌మెన్లు లేరు.

ఉచిత కరెంట్ అందరికీ ఇస్తున్నారు. మంచిదే అవసరమైన వాళ్లకు ఉచిత కరెంట్ ఇవ్వండి. తక్కినవాళ్లకు తీసేయండి. కాని, కరెంట్ లేదనే పేరుతో, నిన్న నేను ఒక హాస్టల్‌కి వెళ్లితే 10 రోజుల నుండి హాస్టల్‌కి తలుపులు వేసారు. ఏమిటంటే, కరెంట్ లేదు. అంటే ఆఫీసులకు, పంచాయితీలకు కూడా కరెంట్‌కి సంబంధించిన సౌకర్యాలు సక్రమంగా కల్పించవలసిన అవసరం ఉంది. అలాగే, ఇంకో ముఖ్యమైన విషయం, ఎన్నికల ఖర్చుకు కూడా మీరు కొంత డబ్బు కేటాయించాలి. ఇప్పుడు కోటీశ్వరులు తప్పా, మామూలు వాళ్లు అసెంబ్లీలకు వచ్చే పరిస్థితి లేకుండా ఉంది. ఎన్నికల ఖర్చు మీరే పెట్టుకోండి. ఆ పరిమితుల్లోనే ఖర్చుపెట్టేటట్లుగా, క్రొత్త ప్రతిపాధన కూడా చేయలని చెప్పి, నేను మిమ్మలను కోరుతున్నాను.

అలాగే ఎడ్యుకేషన్‌లో కుంభకోణాలు చాలా జరిగినాయి. ఆ కుంభకోణాల మీద, మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో, ఎక్కడ రికవరీ చేసారో, ఒక ముక్క కూడా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పలేదు. చెబితే బాగుండేది. అట్లాగే, మీరు ఏ గవర్నమెంట్ అయినా సరే, చాలా సహాయ పథకాలు చెబుతున్నారు, బాగానే ఉంది. మనిషికి నడక నేర్పాలిగాని, ఎప్పుడూ మనమీదనే ఆధారపడేటట్లు పెరాలసిస్ పేషెంట్ మాదిరిగా ఉండేటట్లు చేస్తే, ఎన్ని సహాయ పథకాలను ప్రవేశపెట్టినా కూడా వాడు తింటుంటాడు కాని నడవలేడు. మనమే మోస్తూ ఉండాలి. అందుకని, మీరు పేద వాళ్లకు కొంత పొలాన్నిచ్చి, ఆ పొలాన్ని సాగుచేసుకొని, వాడు సొంతంగా బ్రతికే విధంగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. తద్వారా సంక్షేమ పథకాలను సగం తగ్గించవచ్చు. అది మీరు చేసి భూ-సంస్కరణలను అమలు జరపండి. అటాగే, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఈ మధ్య బాగా భ్రష్టుపట్టిపోయింది. సరే ప్రమోషన్ సంబంధించిన వాటి జోలికి నేను పోవడంలేదు.

మీరు బేసిక్‌గా ఆలోచించాల్సింది, ఇప్పుడు ఉన్న పాఠశాలల సంఖ్యకు సరిపోయినంతమంది ఎం.ఇ.వోలు ఉన్నారా? ఒక ఎం.ఇ.వోకి ఒక క్లర్కు కూడా లేడు. ఎట్లా పనిచేస్తాడు? అకడమిక్ డి.ఇ.వో ఒకరుండాలి. అడ్మినిస్ట్రేటివ్ డి.ఇ.వో ఒకరుండాలి. వాళ్ల స్టేటస్‌ని పెంచాలనే ప్రతిపాధన ఎన్నో రోజుల నుండి ఉంది? మీరు బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా దానికి కేటాయించలేదు. అర్జెంట్‌గా మీరు సప్లిమెంటరీ బడ్జెట్‌లోనైనా సరే, కేటాయించి ప్రతి జిల్లాలో అడ్మినిస్ట్రేషన్‌కి, అకడమిక్‌కి సప్రేట్ కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టారు, చాలా చోట్ల కంప్యూటర్లు పనిచేయడం లేదు. దానికి కావలసిన రిపేర్లు కూడా చేయడం లేదు.

మధ్యాహ్న భోజన పథకాన్ని సీరియస్‌గానన్నా చేయండి, మూసన్నా వేయండి. మద్రాస్ రాష్ట్రంలో సప్రేట్ శాఖ, సప్రేట్‌గా దానికి కావలసిన ఏర్పాటుచేస్తుంటే, మన రాష్ట్రంలో మొన్న మేము కొన్ని స్కూళ్లకు వెళ్లితే, ఇంతవరకూ ఒక గిన్నె కొనుక్కోవడానికి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హైస్కూళ్లలో 3 నెలల నుండి ఈ పథకం అసలు జరుగుతోంది. అందుకనే, చిత్తశుద్ధితో ఆ పథకానికి కావలసిన డబ్బుని కేటాయించాలని, అసలు మీరు కేటాయించినవి కూడా ఖర్చు పెడుతున్నారా లేదా అని నాకు డౌటొస్తుంది. చాలా పద్దుల గురించి చెప్పాలి. కాని టైం లేకపోవడం వలన చెప్పలేక పోతున్నాను. కేటాయింపులు బాగానే ఉంటున్నాయి. కాని, ఖర్చులు పెట్టడం లేదు. ఇది చాలా కీలకమైన అంశం.

తెలుగుకు ప్రాచీన భాషా హోదా ఇస్తూ, గుర్తించినందుకు చాలా ఆనందపడుతూ, బడ్జెట్ స్పీచ్‌లో కూడా ప్రస్తావించారు. కాని తెలుగు నాశనమవుతుంది. హైస్కూళ్లన్నింటిలో తెలుగుబోధనే ప్రవేశపెడుతున్నాం, సక్సెస్ స్కూళ్లు పెడుతున్నాం. సక్సెస్‌ఫుల్‌గా ఇంగ్లీషు ప్రవేశపెడుతున్నామని అంటారే, ఆంధ్రరాష్ట్రంలో తెలుగును అభివృద్ధి చేస్తున్నామని, ఒక్క మాట కూడా చెప్పలేదు. ఇంగ్లీషును ఎట్లా అభివృద్ధి చేస్తారో చెప్పారు. దీనికి మేము కచ్చితంగా ఆక్షేపణతెలియజేస్తున్నాం. ఇప్పుడైనా సరే తెలుగు భాషను అభివృద్ధి చేస్తూ, పేరలల్‌గా మీరు ఇంగ్లీషు నేర్పండి, ఫ్రెంచ్ నేర్పండి, అరవం నేర్పండని కోరుతున్నాను. కాని, తెలుగును నాశనం చేయవద్దని చెప్పి, నేను మిమ్ములను కోరుతున్నాను.

అలాగే, గ్రంథాలయాలకు కూడా డబ్బు పెంచండి. క్రీడల మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. ఒక్క రూపాయి కూడా క్రీడలకు పెంచలేదు. చైనా దేశంలో అంత సొమ్ము పెంచారంటే, మన దగ్గర క్రీడలకు నిధులు పెంచకుండా ఏవిధంగా అవి అభివృద్ధి చెందుతాయి? అలాగే విచ్చలవిడిగా బి.ఇ.డి కాలేజీలను ఇస్తున్నారు. ఎకడమిక్ ఇయర్‌ను తీసుకునే పనిలేదా? నవంబర్ అంటే నవంబర్, డిసెంబర్ అంటే డిసెంబర్ ఎప్పుడంటే అప్పుడిచ్చి, ఎకడమిక్ ఇయర్‌ను రెగ్యులేట్ చేయడం లేదు. అందువల్ల వీటన్నింటిని చేస్తూ, డిప్లమా డాక్టర్లను కూడా పెట్టి, గ్రామాలలో ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలి. దానికి కావలసిన నిధులను కూడా కేటాయించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి :అధ్యక్షా, ఈ ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను పూర్తిగా సమర్థిస్తూ, ఆమోదిస్తున్నాను. ముఖ్యంగా, గౌరవ ఆర్థిక శాఖ మంత్రివర్యులు రోశయ్యగారు చాలాసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వారికి చాలా అనుభవం ఉంది. రికార్డులలో కూడా బహుశా వారిని అధిగమించే ఫైనాన్స్ మినిష్టర్ వస్తారని నేను అనుకోవడం లేదు. అంత వయస్సులో ఉండికూడా వారు అంత ఓపికగా చేస్తున్నారంటే, చాలా గొప్పవిషయం. వారంటే మాకు చాలా గౌరముంది. వారిని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నాను, గర్వపడుతున్నాను.

నేను యూనియన్ లీడర్‌గా చాలా సేవలను వారినుండి తీసుకున్నాను. మేము వారిని మరచిపోలేము. ముఖ్యంగా, స్కూల్ ఎడ్యుకేషన్‌కు రూ. 9,047 కోట్లను మాత్రమే కేటాయించడం జరిగింది. మనం మాట్లాడితే లక్ష కోట్లకు పైగా బడ్జెట్ ఉంది. స్కూల్ ఎడ్యుకేషన్‌కు, హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు చాలా తక్కువ బడ్జెట్ కేటాయించడం జరిగింది. ఏది ఏమైనా, ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ. 30,200 మరియు వెనుకబడిన కులాలకు చెందిన మెడిసిన్ చదువుతున్న విద్యార్థులకు రూ.2 లక్షల వరకూ ఫీజు రియాంబర్స్‌మెంట్ చేయడమనేది, చాలా గొప్పవిషయం. నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదేవిధంగా, రెండు

మూడు మండలాలకు కలిపి, డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, కార్పోరేట్ కాలేజీల సంస్కృతిని కొంతవరకైనా మనం అపగలుగుతాం. బీద ప్రజల పిల్లలు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. మరి, జూనియర్ కాలేజీలలో లెక్చరర్స్ లేరు. స్కూల్ అసిస్టెంట్ నుంచి ప్రమోషన్‌పొంది వెళ్లే, జూనియర్ లెక్చరర్స్‌కు, ఏకీకృత సర్వీసు రూల్స్ రాకపోవడం, తద్వారా జి.ఓ.నెం. 302 అమలు కాకపోవడం. దానిని ఉదహరిస్తూ, జి.ఓ.నెం. 223 ను తీసుకువస్తూ, అందులో, స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్ తీసివేయడం చాలా ఘోరమైన పని. దాని గురించి మేము 8 మంది టీచర్స్ ఎమ్మెల్సీలము గౌరవ ముఖ్యమంత్రిగారికి వినతిపత్రాన్ని సమర్పించాం. వెంటనే స్టే ఇచ్చారు. స్టే ఇచ్చి బహుశా 2 నెలలు అవుతుంది. ఇంతవరకూ జి.ఓ. జారీకాలేదు. దయచేసి, ఇక్కడ గౌరవ ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు ఉన్నారు. జూనియర్ కాలేజీలపైన గౌరవ ముఖ్యమంత్రిగారు స్టే ఇచ్చినా, జి.ఓ ఎందుకు రావడంలేదు? ఆ స్టే రాకపోతే చాలా చెడుపరిణామాలు విద్యారంగంలో జరుగుతాయని, ముందుగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి, ముఖ్యమంత్రిగారు జి.ఓ.నెం. 223 ను స్టే చేసిన దాని పైన స్టే వస్తే తప్పా, లేకపోతే చాలా నష్టం జరిగే అవకాశం ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసారు. మరి నిధులను, లెక్చరర్స్‌ను, మౌలిక సదుపాయాలు, ఇవన్నీ కూడా కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. చాలా విశ్వవిద్యాలయాలు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో ప్రారంభించడం సంతోషకరమైన విషయంగా నేను అంగీకరిస్తున్నాను. తెలుగు దేశంలో, తెలుగు రాష్ట్రంలో 6500 సక్సెస్ స్కూళ్లకు తెలుగు పండితులు, మొదటి గ్రేడు భాషా పండితులు శాంక్షన్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం.

రా. 7.40

మేం ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకవెళితే ప్రథమ భాషా పండితుల పోస్టులు నాలుగు వందలు, హిందీ పండితుల పోస్టులు వంద మరియు ఉర్దూ పండితుల పోస్టులు మంజూరు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటికీ మంజూరు జీవో విడుదల కాలేదు. అయినప్పటికీ ప్రతి ఒక్క సక్సెస్ స్కూలుకు భాషా పండితుల పోస్టులు, ఫిజికల్ డైరక్టర్ పోస్టులతోబాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాల్సిన అవసరముంది. పాఠశాలల్లో ఫిజికల్ డైరక్టర్ లేకపోతే పిల్లలు ఆటలు ఎలా ఆడతారు? మనం ఎప్పుడూ కూడా ఒలంపిక్స్‌లో పతకాల గురించి మాట్లాడతాం . పాఠశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు లేకపోతే వారికి కావలసిన ప్రాథమిక శిక్షణ ఎలా వస్తుంది? ఈ విషయాన్ని సభలో ఉన్న క్రీడా శాఖామంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. కింది స్థాయిలోని పాఠశాలల్లో పీఈటీలు లేకపోతే ఒలంపిక్స్‌లోకి ప్రవేశం దొరకాలంటే ఎలా దొరకుతుంది?

(బెల్)

పాఠశాల స్థాయినుంచి పిల్లలకు సరైన శిక్షణ ఇస్తే వారు ఒలంపిక్స్ స్థాయికి వెళ్లడానికి అవకాశముంటుంది కావున దయచేసి ప్రతి ఉన్నత పాఠశాలకు పీఈటీ పోస్టులను భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్ : తొందరగా ముగించండి.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, నేను ఫ్లోర్ లీడర్‌ను. మీరు కూర్చోమంటే కూర్చుంటాను. ఈ సభలో సీతారాములుగారు పద్దెనిమిది నిమిషాల సమయం మాట్లాడారు. వారికంటె రెండు రెట్ల సమయమివ్వాలి. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్యక్రమం చాలా బ్రహ్మాండంగా అమలు జరుగుతున్నది. ఉపాధ్యాయులకు కూడా ఈ పథకం వర్తింప జేయాలని కోరుతున్నాను. ఉపాధ్యాయులు మెడికల్ బిల్స్ రీయింబర్స్‌మెంట్ పొందడం చాలా ఇబ్బందిగా ఉందనే విషయాన్ని ఆర్థిక శాఖామంత్రి శ్రీ రోశయ్యగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వలన చాలా రిలీఫ్ వచ్చింది. ఆ పథకాన్ని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు వర్తింపజేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా వర్తింపజేసినట్లయితే ఉద్యోగులందరూ బ్రహ్మాండంగా ఓట్లు వేసి ఈ ప్రభుత్వాన్ని మరలా గెలిపిస్తారు. ఇప్పటికే ప్రభుత్వం పట్ల ఉద్యోగులు మంచి అభిప్రాయంతో ఉన్నారు, పాలన పట్ల సంతోషంగా ఉన్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం అమలును నేను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించినపుడు గమనించాను. పాఠశాల ఆవరణలో వంట చేయడం వలన పొగ తరగతి గదుల్లోకి వస్తున్నది. పాఠశాల ఆవరణ వెలుపల కిచెన్ రూంలు నిర్మించే విధంగా పథకాలు తయారుచేయాలని కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకం చాలా కీలకమైనది. ఈ పథకం ప్రారంభించిన తరువాత పాఠశాల విద్య మానివేసిన పన్నెండు లక్షల మంది పిల్లలు తిరిగి పాఠశాలల్లో చేరారని నేను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ పథకానికి అదనంగా నిధులు అందించాలని కోరుతున్నాను. ముఖ్యంగా జాక్టోతో ఒప్పందం అయింది.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లి): అధ్యక్షా, 2009-10 సంవత్సరానికి ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను సంతృప్తిపరచే అమోఘమైన బడ్జెట్. పేదలకు అత్యంత ఉపయోగకరంగా వారి హృదయాలను దోచుకొనే సద్గుణాల సమాహారం ఈ బడ్జెట్. ఆర్థిక శాఖమంత్రి రోశయ్యగారు యావత్ భారతదేశంలోనే ఎక్కువ బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా రికార్డు సృష్టించిన మహోన్నత వ్యక్తి. వారు అత్యధికంగా పద్నాలుగు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టడమే కాకుండా భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనటువంటి అత్యంత భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కూడా వారికే దక్కింది. ఈ సందర్భంగా సభాముఖంగా వారికి నా హృదయపూర్వక నమస్కారాలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర స్థాయిలో 1,05,144 కోట్ల రూపాయల బడ్జెట్ మనమెన్నడూ కనీవినీ ఎరుగనిది. మన రాష్ట్ర అవతరణ సమయంలో దేశంలోనే అతి తక్కువ ఆర్థిక మానవాభివృద్ధి సూచికలు మన రాష్ట్రంలో ఉన్నాయనే విషయం మీకు తెలుసు. కానీ చిత్తశుద్ధి, అంకిత భావంతో గత అయిదు సంవత్సరాలుగా మా ప్రభుత్వం తీసుకున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల వలన 2007-08లో 10.64 శాతం ఆర్థికాభివృద్ధిని నమోదుచేసి ఈరోజు దేశంలోనే అతి శీఘ్రంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటిగా నిలవడం మనందరికీ గర్వ కారణం. గత ప్రభుత్వ హయాంలో అనగా 1994 నుంచి 2004 మధ్య కాలంలో మన రాష్ట్రంలో ఆర్థిక వృద్ధి రేటు 5.79 శాతంగా ఉంది. మేం అధికారం చేపట్టిన తరువాత మేం చిత్తశుద్ధితో, అంకితభావంతో, క్రమశిక్షణతో ఆర్థికవృద్ధికి ఎంత దోహదపడ్డామో వారికి చెప్పాల్సిన అవసరంలేదు.

ఈ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2008వరకు సగటున చూసినట్లయితే తొమ్మిది శాతం అభివృద్ధి రేటు ఉంది. ఇది రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. ఈ అయిదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క

పైసా కూడా ఎలాంటి అదనపు పన్నులు వేయకుండా, ప్రజలపై పన్ను భారం మోపకుండా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కింది. 1994 నుంచి 2004 మధ్య కాలంలో పన్నెండు శాతం ఉంటే 2004 నుంచి 2008 మధ్య కాలంలో ఇరవై శాతానికి పైగా ఆర్థిక వద్ధి రేటు పెరగడం అభినందనీయం. ముఖ్యంగా మేం అధికారంలోకి రాకముందు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రమాణం చేశాం. ఆ అంశాన్ని మా పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టాం. మేం అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించాం. ఈనాడు చూసినట్లయితే 1500 కోట్ల యూనిట్ల విద్యుత్ రైతాంగానికి ఉచితంగా ఇచ్చాం. 27 లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో ఎంతో ఆనందంగా వ్యవసాయాన్ని సాగుచేసుకుంటూ, ఆర్థిక పరిపుష్టి చెందుతున్నారని గర్వంగా చెబుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ పది సంవత్సరాల హయాంలో అనగా 1994 నుంచి 2004వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూసినట్లయితే మొత్తం ఇరవై రెండు వేల రూపాయల రెవిన్యూ లోటు ఏర్పడి అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉంది. మేం అధికారంలోకి వచ్చిన తరువాత క్రమశిక్షణతో పట్టాలు తప్పిన ఆర్థిక పరిస్థితిని పట్టాలమీదకు తీసుకొచ్చి క్రమశిక్షణతో, అంకిత భావంతో, చిత్తశుద్ధితో ఆర్థిక శాఖామంత్రి రోశయ్యగారు, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ఒక యజ్ఞం చేసినట్లు చేయడం ద్వారా ఆర్థిక పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో పద్ధతిగా ఉంది.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ పొగాకు యాదగిరినుంచి అంతరాయం)

మీ హయాంలో ఆర్థిక వృద్ధి రేటును ఒకసారి చూసుకోండి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రిగారి, ఆర్థిక శాఖామంత్రిగారి ఆధ్వర్యంలో ఎప్పుడూ వేస్ అండ్ మీన్స్‌కు, ఓవర్‌డ్రాఫ్టుకు వెళ్లకుండా ఆర్థిక క్రమశిక్షణతో సాధ్యమైందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఏపీఎఫ్ఆర్‌బిఎం 2005వ సంవత్సర చట్టం ఉంది. ద్రవ్యలోటుగానీ, రెవిన్యూ మిగులును నిర్దేశించిన లక్ష్యాలను చాలా ముందుగానే ఈ రాష్ట్రం సాధించడం మన అందరికీ సంతోషం కలిగించే విషయం. ఆర్థిక క్రమశిక్షణ ఇవ్వకుండా దానిని ఏవిధంగా ఈ ప్రజానీకానికి అందించడానికి ప్రయత్నం చేశామో చెబుతున్నాం. బలహీనవర్గాలకు గృహ నిర్మాణం గురించి చెప్పాల్సిన అవసరముంది. ఇదివరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు ఉన్న ప్రభుత్వాలు ఆ పార్టీలకు సంబంధించిన వారికే ఆ పథకాలను పరిమితం చేస్తున్న ఆనవాయితీ ఇస్తూ, ఇతర పార్టీలవారి పట్ల విచక్షణ చూపించేవారు. నేను ప్రత్యేకంగా ఆ పార్టీ పేరును ప్రస్తావించదలచుకోలేదు. ఈనాడు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నాం. 2003-04వ ఆర్థిక సంవత్సరంలో గృహనిర్మాణానికి బడ్జెట్‌లో ఎంత కేటాయించారో ఒకసారి చూస్తే నవ్వు వస్తుంది. వారు కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. కానీ 2009-10 ఆర్థిక సంవత్సరంలో మా ప్రభుత్వం అయిదు వేల కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా ఎనభై లక్షల మంది దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలకందరికీ, అనగా తెల్లకార్డుదారులందరికీ పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా ఎనభై లక్షలఇండ్లు నిర్మించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంగా ప్రారంభించడం జరిగింది. ఇక పింఛన్ల విషయానికొస్తే వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, చేనేత కార్మికులందరికీ కూడా పింఛన్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాం. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 18.5 లక్షల మందికి మాత్రమే కేవలం నెలకు డెబ్బై అయిదు రూపాయలు పింఛనుగా అందించేవారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా ఆ మొత్తాన్ని రెండు వందల రూపాయలకు పెంచి డెబ్బై రెండు లక్షలమందికి ఇస్తున్నాం.

రా.7.50

ప్రతి నెల ఒకటవ తారీఖున వారికి అందే విధంగా మేం చూస్తున్నాం. ఈనాడు పింఛనుదారులందరు కూడా కాంగ్రెస్ ను, మా నాయకుణ్ని వేనోళ్లా పొగుడుతుంటే మాకందరికి కూడా ఆనందంగా ఉందని మనవి చేస్తున్నాను. అదే విధంగా 2003-2004 సంవత్సరంలో రూ.171/- కోట్లు కేటాయిస్తే 2008-2009 సంవత్సరంలో రూ.1390 కోట్ల రూపాయలు దీనికి కేటాయించడం జరిగిందని గర్వంగా చెప్పుకుంటున్నాను.

వికలాంగుల ఫించను రూ.200/- నుంచి రూ.500/- లకు పెంచిన ఘన త కూడా మా ప్రభుత్వానికే దక్కింది. ఈ బడ్జెట్‌లో వికలాంగులకు సంబంధించి సాంఘిక భద్రత పించన్లను రూ.2004/-కోట్లకు పెంచిన ఘన త కూడా మాదేనని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి 80% పైగా జనాభాను ప్రజా పంపిణీ వ్యవస్థలో తెల్ల రేషన్ కార్డు పరిధిలోకి తీసుకువచ్చిన ఘన త ఈ ప్రభుత్వానికే దక్కింది.

రెండు రూపాయలకు కిలో బియ్యం, రూ.30/-కే కిలో కందిపప్పు, రూ.35/-కే వంటనూనె ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేపట్టిన ఘనత మా ప్రభుత్వానిదే, దానికి సంబంధించి రూ.3000/- కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టిన ఘన త కూడా మాకే దక్కింది.

ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం గురించి చెప్పాలి. రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకం ఒక వినూత్నమైన, విశిష్టమైన, విప్లవాత్మకమైన, చారిత్రాత్మకమైనటువంటి పథకం. ఏ రాష్ట్రంలో గాని ఏ దేశంలో గాని ఇటువంటి పథకం లేదని ధైర్యంగా నేను చెబుతున్నాను. మీకు తెలుసు అధ్యక్షా, ఇది నిరుపేదల పాలిట కల్ప వృక్షం, నిరుపేదల పాలిట సంజీవిని. నిరుపేదల జీవితానికి ధీమా రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా. ఇటువంటి పథకాన్ని ప్రవేశపెట్టి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదవారందరికి కూడా రూ.రెండు లక్షల విలువైనటువంటి, నాణ్యమైనటువంటి ఆరోగ్యాన్ని కల్పించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుంది. దీనికి పెద్ద యెత్తున ఖర్చు పెడుతుంది.

అదే విధంగా మహిళా సాధికారత గురించి కూడా మాట్లాడారు. మహిళా సాధికారత స్త్రీలలోని శక్తి సామర్థ్యాలను వెలికి తీయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం. గ్రామీణ ప్రాంతాలలో 96,46,000 మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వాళ్లు ఉన్నారు. అదే విధంగా 124 పట్టణాలలో 20 లక్షల మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లో ఉన్నారు. వీరందరికి కూడా 3% కే వడ్డీ కల్పించడం ద్వారా వారి యొక్క ఆర్థిక పరిపుష్టికి, వారి ఆర్థిక స్వావలంబనకు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుంది.

ముఖ్యంగా BC, SC, ST, Minorities వాళ్లందరికి కూడా సంతృప్తి స్థాయిలో స్కాలర్‌షిప్స్ అందజేయడం ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. ప్రజల సాధికారత సాధించడంలో విద్య శక్తివంతమైన సాధనం అని నమ్మేవారిలో మేము మొదటి వాళ్లం అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకే SC,ST,BC, Minorities కే పరిమితమైనటువంటి స్కాలర్‌షిప్స్ కాని, ఫీజు రీయింబర్స్‌మెంట్లు గాని ఈ వర్గాల వారికి కూడా చేయడం ద్వారా విద్యను ప్రోత్సహించిన వాళ్లం అవుతామని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా బలహీన వర్గాలకు చెందినటువంటి 44 లక్షల మందికి రూ.18 వందల 20 కోట్ల రూపాయలు ఋణ మాఫీ చేసిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూరు, కర్నూలు):- అధ్యక్షా, గౌరవనీయులు పెద్దలు రోశయ్యగారి బడ్జెట్ ప్రసంగం మరియు గవర్నర్ గారి ప్రసంగాలలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిగా పయనిస్తోంది, సర్వతోముఖాభివృద్ధిని సాధించిందని చెప్పుకోవడం జరిగింది. ఇందులో ఎంత వాస్తవం ఉందో విజ్ఞులైన పెద్దల సభ నుంచి వచ్చిన మీరందరు కూడా ఒక్కసారి ఆలోచించవలసిందిగా ప్రార్థిస్తూ నా మటుకు వాస్తవాలను పరిశీలిస్తే అనేక రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్ర అభివృద్ధి తిరోగమన దిశలో పయనిస్తోందని చెప్పాల్సి వస్తోంది. అభివృద్ధి లేకపోగా అవినీతి పెచ్చరిల్లి పోయిన విషయం మనమంతా గ్రహించాల్సిన అవసరం ఎంతైనా వుంది. మాటల్లో అభివృద్ధి, చేతల్లో అవినీతి మనకు స్పష్టంగా కనబడుతుంది. రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన వివిధ కుంభకోణాల్లో ప్రభుత్వ ప్రమేయం లేదంటే ఎవరన్నా నమ్ముతారా అన్నది ఒక్కసారి మనం ఆలోచించాలి. ఈ తిరోగమనానికి, అభివృద్ధికి, అవినీతికి అవినాభావ సంబంధం వుంది. ఇది ఎవరూ కొట్టి వేయలేని వాస్తవం. ఎందుకంటే ప్రాధాన్యత క్రమంలో నిధులు వెచ్చించకపోవడం, అస్మదీయులకు మేలు చేకూర్చే విధంగా అశాస్త్రీయ పద్ధతిలో నిధులు ఖర్చు చేయడం సజావుగా నడుస్తున్న సంస్థలను కమీషన్ ఏజంట్లుగా మార్చుకుని వేల, కోట్ల టెండర్లు కట్టబెట్టి ఆర్థిక లబ్ది పొందడం సర్వ సాధారణమైన విషయం.

ఇది బడ్జెట్‌కు సంబంధించిన విషయం కనుక అవినీతిని గురించి ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. మా రఘునాథరెడ్డిగారు దాని గురించి కట్టలు కట్టలు ఇవ్వడం జరిగింది. పెద్దలు, కవులు ఉండే సభలో ఒక చిన్న కవిత అవినీతి మీద వినిపిస్తాను. దాని సారాంశాన్ని పెద్దలు అర్థం చేసుకుని నన్ను అభినందిస్తారని ఆశిస్తున్నాను.

"కాంగ్రెస్ రాజ్యం అవినీతి భోజ్యం
ప్రాజెక్టులు, గనులు, భూములు కావేవి అవినీతికి అనర్హం
ఉండాలని దోచుకునే తత్వం
ఇదేనోయ్ కాంగ్రెస్ మనస్తత్వం
విద్య, వైద్యం, రవాణా మీవైపే చూస్తుంటాయ్
తమ లోతు కనుక్కోమంటాయ్, తమ అంతు చూడమంటాయ్
ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ, సంక్షేమం, హీనంగా చూడకు దేన్నీ
అవినీతి మయమేనోయ్ అన్నీ
దమ్ముంటే దోచి, వాక్ ఉంటే దాచి, ఇదేనోయ్ కాంగ్రెస్ హస్తవాసి
ప్రపంచం ఒక పద్మవ్యూహం అన్నాడు శ్రీ శ్రీ
ఈరోజు నేను చెబుతున్నాను కాంగ్రెస్ అవినీతి ఆశ ఒక తీరని దాహం.

సోదరులారా ఇక బడ్జెట్ విషయానికొద్దాం. ప్రత్యక్ష పన్నులు పెంచలేదని ఈ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. మరి పరోక్ష పన్నులు పెద్ద యెత్తున వసూలు చేయడం లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. మిగతా రాష్ట్రాలపై స్థూల ఉత్పత్తిపై సగటున 6.2% టాక్సెస్ వసూలు చేస్తుంటే మన రాష్ట్రం 10% వసూలు చేయడం గమనించదగ్గ విషయం కాదా, గమనార్హం కాదా అని ప్రశ్నిస్తున్నాను. 1993-1994 లో రాష్ట్ర ఆదాయం రూ.8,250 కోట్లు, 2003-2004 లో రూ.26,868 కోట్లు అదే 2008-2009 లో రూ.70,928 కోట్లకు పెరిగింది. అంటే ఆదాయం పెరుగుతుంది, మనకు ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయి, ఆదాయం పెరిగే కొద్దీ మీరు వనరులు పెంచుతున్నారు. అంత మాత్రాన అది మీ ఘనతగా భావించాల్సిన అవసరం లేదని

ప్రార్థిస్తున్నాను. వచ్చిన ఆదాయం, పెంచిన నిధులు, కేటాయించిన వనరులు ఉద్దేశించిన సామాజిక వర్గాలకు, లబ్దిదారులకు సమగ్ర ప్రయోజనాలన్ని చేకూర్చే విధంగా ఉండాలి మరియు దీర్ఘకాలిక ఉపాధి కల్పన, ఆదాయ సృజన, వ్యవసాయం, పారిశ్రామిక ఇతర రంగాల ఉత్పత్తుల స్థిరీకరణకు ఉపయోగపడే విధంగా వుండాలి. తద్వారా రాష్ట్ర అభివృద్దికి తోడ్పడాలి. అప్పుడే పెంచిన నిధులకు అర్థం, పరమార్థమని నేను భావిస్తున్నాను. లేకపోతే అవినీతి మయంలో బూడిదలో పోసిన పన్నీరవుతుందని నేను భావిస్తున్నాను.

ఎందుకంటే ఈ ప్రభుత్వం ఆఖరకు నిధులు గనం, అభివద్ది అస్థవ్యస్తం అనే దిశగా పయనించకూడదు అనే ఉద్దేశ్యంతో ఈరోజు చెబుతున్నాను. ఇంతగా ఆదాయం పెరిగిందని కీలకమైన వైద్య విద్యా రంగాలలో ఎందుకు ఖర్చు తగ్గించారో పెద్దలు ఒకసారి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎడ్యుకేషన్‌లో ఇతర రాష్ట్రాలలో 14.2% ఖర్చు చేస్తుంటే 2000-2001 లో మన రాష్ట్రంలో 13.3% చేశారు. దయచేసి ఒక్కసారి మీరు రికార్డ్స్ చూసుకోవలసిందిగా కోరుతున్నాను. 2004-2008 కి వచ్చే సరికి అది 11% తగ్గిపోవడం జరిగింది. అలాగే వైద్యంలో కూడా 2001 లో అది 4.7% ఉంటే ఈరోజు అది 3.3% కి రావడం ఒకసారి మీరు ఆలోచించాలి.

ప్రాథమిక ఆరోగ్యం బాధ్యత గురించి ప్రభుత్వం తప్పించుకోవడం కాదా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. అందరికీ విద్య, అందుబాటులో విద్య, నూరు శాతం విద్య అని మనం ఘనంగా చెప్పుకుంటున్నాం, ఆ లక్ష్యంగా పయనిస్తున్నామని ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈరోజు ఒకసారి ఆలోచించాల్సిన అవసరం లేదా? మన రాష్ట్రం నిరక్షరాస్యతలో దేశంలో 23వ స్థానంలో వున్నది మీకు తెలియని విషయం కాదు. అలాగే బాల కార్మిక వ్యవస్థలో ప్రథమ స్థానంలో వున్నాం, HIV దాంట్లో రెండవ స్థానంలో వున్నాం, మానవాభివృద్ధి సూచికలో తొమ్మిది, పదవ స్థానంలో ఉన్నామనడం సిగ్గుచేటు కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను.

ఎంప్లాయ్‌మెంటు విషయానికొస్తే గత నాలుగు సంవత్సరాలలో మేం ఒక లక్ష యాభై వేల మందికి ప్రైవేటు రంగ సంస్థలలో ఉద్యోగాలు ఇచ్చాం అని చెప్పుకున్నారు. మీరు ఎనభై అయిదు వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని చెబుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదా? నెహ్రూ ఫిలాసఫీ అయిన మిక్స్‌డు ఎకానమీ గురించి దానికి తిలోదకాలు ఇవ్వాల్సిన అవసరం ఎందుకొచ్చిందని మేం అడుగుతున్నాం. ఎందుకంటే ఈరోజు ప్రభుత్వ రంగ సంస్థలలో 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు పదకొండు లక్షల తొంబై ఎనిమిది వేల ఉద్యోగాలు వుంటే ఈరోజు ఆ పరిస్థితి సుమారు పదకొండు లక్షల నలభై వేలకు తగ్గిపోవడం వాస్తవం కాదా అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

ఇకపోతే అనామతు బడ్జెట్‌లో సేద్యానికి 3.61% నుంచి 2.78% కు తగ్గించడం జరిగింది. గ్రామీణాభివృద్దికి రూ. 6,272 కోట్ల నుంచి రూ.5, 913 కోట్లకు తగ్గించడం జరిగింది.

రా. 8.00

రవాణా రంగానికి రూ.3,006.00 కోట్ల నుండి రూ. 2,652.00 కోట్లకు తగ్గించడం జరిగింది. అలాగే క్రీడలు, యువజన సర్వీసులకు సంబంధించి రూ.154.00 కోట్ల నుండి రూ. 87.00 కోట్లకు తగ్గించడం జరిగింది. ఇకపోతే ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే, గృహ నిర్మాణ పద్దులో సవరించిన అంచనాలు రూ.5990.00 కోట్లు కాగ అది ఈ రోజున రూ.5,001.00 కోటికి తగ్గించడమైనది. అంటే 14.3% పోయిన సంవత్సరంలో

వున్న దానిని ఈ రోజు 4.76%కు ప్రభుత్వం తగ్గించిందంటే నిజంగా చిత్తశుద్ధితో నిరుపేదలకు రాష్ట్రంలో గృహాలు ఇచ్చే అవకాశం ఉందా అని ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలని చెప్పి నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే ప్రభుత్వం రాష్ట్రం మొత్తంలో ఇరవై లక్షల ఇళ్లను నిర్మించాలని టార్గెట్ పెట్టుకున్నది. ఇప్పటికి పూర్తి చేసిన గృహాల సంఖ్య ముప్పై ఆరు లక్షలు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రభుత్వం టార్గెట్‌ను పూర్తి చేయలేదని చెప్పి నేను భావిస్తూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. పోయిన బడ్జెట్‌లో సుమారు రూ. 48,500 కోట్లు పైబడి ప్రణాళికా వ్యయంగా (plan expenditure) ప్రతిపాదనలు చేస్తే, మొత్తం మదింపుల్లో సుమారు ఏడు వేల కోట్ల రూపాయల కోత విధించారే?, ఇది వాస్తవం కాదా? దీనివల్ల నష్టం జరగదా అని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. బడ్జెట్‌లో అగ్రికల్చర్ సంపద సృష్టికి దిక్కులేదు కానీ, సర్కారీ భూముల విక్రయాన్ని ఆర్జిత వనరులుగా చూపించే సంప్రదాయాన్ని మాత్రం కొనసాగించారంటే, ఒకసారి మీరు ఆలోచించాల్సిందిగా నేను సభకు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రం చేబదులు తీసుకోలేదని మిత్రులు చెబుతున్నారు. దేశంలో మనకంటే చిన్న రాష్ట్రమైన ఒరిస్సా 2004వ సంవత్సరం నుండి ఇంతవరకు ఒకసారి కూడా చేబదులు తీసుకోలేదనేది గమనించాలి. సెంట్రల్ ఫండ్ వాటాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కంటే తక్కువగా వున్నటువంటి రాష్ట్రాలైన గుజరాత్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ మరియు హర్యాన రాష్ట్రాలు వినూత్న పథకాల రూపకల్పనలో జనాకర్షణగా పెద్ద పీట వేయలేదా అని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అందుకు విరుద్ధంగా ఇక్కడ లక్షల కోట్ల బడ్జెట్ పెద్దగా పెట్టామని చెప్పుకుంటూ, యేడాది చివరికి వచ్చే సరికి శాఖలకు కేటాయించిన బడ్జెట్‌లో తెగకోతలు కోస్తూ, ముఖ్యమైన శాఖలు కేటాయించిన నిధులను ఖర్చుపెట్టలేక ఈరోజు లెక్కలు తేలుతున్న మిగుళ్లను చూస్తుంటే ఇది ఖచ్చితంగా "అంకెల కనికట్టు లేదా ఎన్నికల వ్యూహంలో మరో మెట్టు " లాగ కనబడుతుంది తప్పితే, పరిమితంగా వున్న వనరులను పోటీపడుతున్న అవసరాలకు మధ్య సక్రమంగా కేటాయింపులు జరిపి తలసరి ఆదాయాన్ని మానవాభివృద్ధికి సూచికలను సూచించే విధంగా ఈ బడ్జెట్ కనబడడం లేదని చెప్పి ఈ సందర్భంగా పెద్దలకు నేను సవినయంగా తెలియజేసుకుంటున్నాను. అలాగే ఈ బడ్జెట్‌లో గడచిన కార్మికుల సంక్షేమ ప్రస్తావనే గొడ్డుపోయింది. గడచిన యేడాది చతికిల పడిన ఆహారధాన్యాల ఉత్పత్తి ఊసెత్తని ఈ ఓటాన్ అకౌంట్ బడ్జెట్, రాబోయే సంవత్సరంలో అంచనాలు ఊతకెక్కాయని చెప్పి తెలియజేసుకుంటున్నాను. ఆంగ్ల మాధ్యమం, సి.బి.యస్.ఇ. పాఠ్యాంశాలు ముచ్చట్లేగాని, మూతబడిన స్కూళ్లు తెరిపిస్తామనే ఆలోచనే ప్రభుత్వానికి లేదని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో సుమారు డెబ్బై వేల మంది ఉపాధ్యాయులు పదవి విరమణ చేస్తే, తక్షణమే ఖాళీలను పూరించకుండా, ఈరోజు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 52,000 ఉపాధ్యాయ పోస్టులకు డి.యస్.సి. నోటిఫికేషన్ ఇచ్చి మెగా డి.యస్.సి. అని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం కాదా అని ఈ సందర్భంగా చెబుతున్నాను. ఇవన్నీ కాకుండా పురుషులతో సమానంగా వున్నటువంటి మహిళలకు భద్రత కల్పించడంలో లా అండ్ ఆర్డర్ ఫ్యైలూర్ అయింది. వారికి పూర్తి స్థాయిలో రక్షణ ప్రభుత్వం కల్పించలేకపోతోంది. ఇది వాస్తవంగా ఆలోచించాల్సిన విషయం. స్త్రీలకు సాధికారత అంటే కేవలం వారికి పావలా వడ్డీకి ఋణాలివ్వడానికి మాత్రమే పరిమితం కాకుండా వారి కొరకై రూపొందించిన చట్టాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి, దానికి క్రొత్తగా ప్రత్యేకమైనటువంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుని అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా వుంది. ఎందుకంటే ఈ రోజు మహిళలపై జరుగుతున్న అత్యాచారాల్లో దేశంలోనే 13.03%తో రాష్ట్రం అగ్రస్థానంలో వుంది. అలాగే అసభ్య ప్రవర్తనలో రెండవ స్థానంలో వున్నాం. ఆ విషయమై 4,406 కేసులు నమోదైనాయి. భర్త, బంధువుల వేదింపుల్లో ఒకటవ స్థానంలో వున్నాం. మొత్తం ఆ విషయమై 11,355 కేసులు రిజిష్టరైనాయి. అలాగే కిడ్నాప్‌లు, అపహరణల్లో రాష్ట్రం నాలుగవ స్థానంలో వున్నది. అటువంటి కేసుల సంఖ్య 2,927. ఇవన్నీ మనం సిగ్గుతో తలవంచుకునే విషయాలు కావా ? వీటన్నింటిని

అధిగమించేందుకు, సంక్షేమంలో నైనా, బడ్జెట్‌లో నైనా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా వుందని చెప్పి నేను ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం ఏమిటంటే - ఇది బడ్జెట్‌కు సంబంధించిన అంశం కాకపోయినప్పటికీ, ప్రస్తావిస్తున్నాను. పెద్దలు, కొంత మంది సభ్యులు, మహాకూటమి గురించి పదే, పదే విమర్శలు చేయడం జరుగుతోంది. ఇన్ని రోజులు మీకు చేదోడు, వాదోడుగా వుంటూ తెలంగాణ రాష్ట్ర సమితి కానివ్వండి, సి.పి.యం. కానివ్వండి, సి.పి.ఐ. కానివ్వండి, ఇవన్నీ ప్రజాసామ్యంలో ఏర్పడినటువంటి మహాకూటములు. కాబట్టి మహాకూటమిని విమర్శించడం తగదని నేను తెలియజేస్తున్నాను. ఈరోజు యం.ఆర్.పి.యస్. నాయకులు, కార్యకర్తలు పోరాటం, తిరుగుబాటు చేస్తున్నారు. అలాగే ఎంతో మంది ప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తున్నారు. వాటిపై ఆత్మ విమర్శ చేసుకోవాల్సిందిగా ప్రజాస్వామ్య విలువలకు గౌరవం ఇచ్చి, ఇతర రాజకీయ పార్టీలను గౌరవించి, ఎన్నికలకు సిద్ధంకావాలని చెప్పి ప్రభుత్వానికి పిలుపునిస్తూ, నాకు ఉపన్యసించే అవకాశం ఇచ్చినటువంటి పెద్దలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను నా ఈ ప్రసంగాన్ని ముగిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: తదుపరి మంత్రి గారు రిప్లై ఇస్తారు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, మాకు మూడు నిమిషాలు ప్రసంగించే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్: క్లారిఫికేషన్‌లో అవకాశం ఇస్తాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి సంబంధించి నాలుగు మాటలు సభకు చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ బి.మోహన్ రెడ్డి: టీచర్లకు ఇంత అవమానం గతంలో ఎప్పుడు జరగలేదు. మేము నాలుగు జిల్లాలకు సంబంధించినటువంటి ఎమ్మెల్సీలం. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఫ్లోర్ లీడర్లు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. ఇంకేమి కావాలి? సభ సమయాన్ని ఇష్టమొచ్చినట్టుగా వాడుకుంటారు. కానివ్వండి, గాదె శ్రీనివాసులు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, పద్నాల్గు సార్లు వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనుభవంతో, 12వ శాసన సభలో ఐదు పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్లను సమర్పించి, అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను గౌరవనీయులు, మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులైన, రోశయ్య గారు ప్రవేశపెట్టారు. అందుకు వారిని నేను ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అయితే ఈ బడ్జెట్‌పై మాట్లాడడానికి నాకు తక్కువ సమయం వచ్చిన కారణాన ముఖ్యమైన విషయాలనే నేను ప్రస్తావించదలచాను.

ప్రభుత్వం '010' అకాంట్ పద్దు ట్రెజరీస్ ద్వారా పంచాయితీ రాజ్ మరియు పురపాలక శాఖ ఉద్యోగస్థులకు జీతభత్యాలు ఇస్తున్నట్టుగా పేర్కొన్నారు. అయితే, పంచాయితీ రాజ్ ఉద్యోగస్థుల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ వున్నారా? లేరా? అనే సందేహం వస్తోంది. అదే విధంగా మునిసిపల్ స్కూళ్లలో ఉద్యోగస్థులని అన్నారు. అందులో టీచర్స్ వున్నారా లేరా అనే సందేహం కూడా వున్నది. వారు ఆ అకౌంట్ పద్దు క్రింద ట్రెజరీస్ ద్వారా జీతం పొందే అవకాశం కల్పించినట్లైతే ఏమి సమస్య లేదు. ఒకవేళ అందులో వారిని చేర్చకుండా వుండినట్లైతే, వారిని ఆందులో చేర్చాలని సభాముఖంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వం 22% మధ్యంతర భృతి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చి అందరిని మెప్పించి, అందరిని సంతోషపరచింది. అదే విధంగా రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి మొత్తం 1,71,000 మంది అప్రెంటిస్‌షిప్ ఉపాధ్యాయులకు మరియు క్రొత్తగా రాబోయే 52,000 మంది ఉపాధ్యాయులకు జి.ఓ.యం.యస్. నెంబరు. 2 ద్వారా రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు పొందే అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఆర్థిక శాఖామాత్యుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అయితే రాష్ట్రంలో విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన "మధ్యాహ్న భోజన పథకం'' వారికి ఎంతో అనువుగా వున్నది. ఆ పథకం ద్వారా ఎలిమెంటరి మరియు హైస్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్నం పూట ఉపవాసం వుండే పరిస్థితి లేకుండా, అందరూ చక్కటి భోజనాన్ని భుజిస్తూ విద్య నభ్యసిస్తున్నారు. కానీ అక్కడ కల్పిస్తున్నటువంటి వసతుల విషయంలో కొద్దిగా లోపాలున్నాయి. ముఖ్యంగా నీటి వసతి మరియు మధ్యాహ్న భోజన పథకానికి కావలిసినటువంటి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా, పదవ తరగతి చదువుతున్న బి.సి. విద్యార్థులకు వారు చెల్లించే ఫీజు రూ. 80/-లు, రూ. 90/-లను పన్నెండు వేల రూపాయల సంవత్సర ఆదాయం లోపువున్నవారికి కూడా ఉచితంగా ఇస్తున్నారు. కానీ ఆ పన్నెండు వేల లోపు సంవత్సర ఆదాయం అనేటటువంటి పరిమితి ఎప్పటి నుంచో వుండే నిబంధన. పన్నెండు వేల రూపాయల సంవత్సర ఆదాయం ప్రతి ఒక్కరు కల్గి వుంటారు కాబట్టి ఆ పన్నెండు వేల సంవత్సర ఆదాయ పరిమితిని పెంచినట్లైతే, బి.సి. విద్యార్థులకు న్యాయం జరుగుతుందని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతేగాకుండా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వున్నటువంటి ప్రభుత్వోద్యోగులు ఒకరోజు పెద్ద యెత్తున ధర్నా చేసిన కారణాన ప్రభుత్వం వారికి 30% ఇంటి అద్దె అలవెన్సును పెంచుతూ జి.ఓ.ను విడుదల చేసింది. ఆరు వేల రూపాయల వరకు హెచ్.ఆర్.ఏ.కు సంబంధించి గరిష్ఠ పరిమితి. అదే విధంగా ప్రొఫెసర్స్‌కు, టీచర్లకు కూడా 30% హెచ్.ఆర్.ఏ. ఇచ్చారు. అదే విధంగా విశాఖపట్టణం కూడా గ్రేటర్ విశాఖ అయింది. ఆ విషయంలో నేను గత పన్నెండు పర్యాయాలు ప్రభుత్వానికి రెప్రజెంట్ చేస్తే, ఫైనాన్స్, మునిసిపల్ శాఖలు మరియు గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్యాలయ అధికారులు అక్కడుందని, ఇక్కడుందని, వివరాలు సరిగా లేవనే నెపంతో గ్రేటర్ విశాఖ పరిధిలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయుల విషయంలో 30% హెచ్.ఆర్.ఏ. ఇవ్వడానికి సంబంధించిన జి.ఓ.ను విడుదల చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోంది. ఆ జి.ఓ. విడుదల అక్కడి ప్రభుత్వోద్యోగులకు చాలా అవసరం. కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, గ్రేటర్ విశాఖ పరిధిలోని ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు 30% హెచ్.ఆర్.ఏ.కు సంబంధించిన జి.ఓ.ను ప్రభుత్వం ఇస్తూ, అదే విధంగా విశాఖ కలెక్టరు గారు కూడా ఆ జి.ఓ.ను ఆమోదించే విధంగా ఉత్తర్వులివ్వవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విజయనగరం కూడా స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటి అయినప్పుడు, అక్కడ పనిచేస్తున్నటువంటి ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు జి.ఓ. ప్రకారంగా 20% హెచ్.ఆర్.ఏ. ఇవ్వాల్సిన పరిస్థితి వుంది. విజయనగరం స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటి అయి

కూడా దాదాపు పది సంవత్సరాలవుతోంది. ఇప్పటి వరకు వారికి కూడా ఆ ప్రయోజనం కల్పించలేదు కాబట్టి, ఆర్థిక శాఖ మంత్రి గారు ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా నిబంధనల ప్రకారం చట్టపరంగా రావల్సిన హెచ్.ఆర్.ఏ.కు సంబంధించిన జి.ఓ.లను విడుదల చేయించి విశాఖపట్టణం, విజయనగరం మునిసిపల్ పరిధిలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆ ప్రయోజనం కల్పించాలని ఈ సందర్భంగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా ఈరోజు విద్యార్థుల కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కంప్యూటర్లు కానివ్వండి, ఎలక్ట్రికల్ పరికరాలు కానివ్వండి చాలా రకాల వస్తువులను ప్రభుత్వం కల్పిస్తోంది. కానీ, కరెంటు బిల్లుకు స్లాబ్ లేకపోవడం కారణాన నెల, నెల కరెంటు బిల్లులు చెల్లించే పరిస్థితి ఇబ్బందిగా వుండి, వాటిని ఉపయోగించక, వినియోగంలోకి రావడం లేదు. అందువలన రాష్ట్రంలో వున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు విద్యుత్తు విషయంలో ప్రత్యేక టారీఫ్ పెట్టి, తక్కువ రేటుకు విద్యుత్తు సౌకర్యం కల్పించే విధంగా, కరెంటు బిల్లులను ప్రభుత్వానికి చెల్లించే విధంగా ఎందుకంటే వాటిల్లో పేద ప్రజలు చదువుకుంటున్నారు కాబట్టి, ఆ అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని నేను కోరుతున్నాను. అలాగే చివరన ఇంకొక విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను. ఏమిటంటే, రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల పిల్లలు టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో విద్యనభ్యసించడం కొరకు వారికి ప్రత్యేకంగా కోటా ఇచ్చి, ఉపాధ్యాయుల పిల్లలకు అందులో ఉచితంగా విద్యనభ్యసించే ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాను.

రా. 8.10

టీచర్ల పిల్లలకి టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి వాటా ఇచ్చి, వారికి ఉచితంగా ఎడ్యుకేషన్ ఇప్పించాలని మీ ద్వారా కోరుతున్నాం. ఎం.ఐ.ఎం. విధులు ప్రత్యేకించి మాకు కూడా ఇచ్చినట్లయితే ఏ ఏరియాకన్నా వెళ్ళి అక్కడ ఏమన్నా లోపాలున్నట్లయితే ఏమన్నా చేయడానికి వీలుంటుంది. శాసన మండలి గౌరవం పెరగడానికి అవకాశం ఉంటుంది. అలాగే నిధుల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. చివరగా మా ఉపాధ్యాయులకు జోన్ – 1, జోన్ – 2కి హై స్కూల్స్‌కి సంబంధించి ఆర్.జే.డి. కార్యాలయం కాకినాడలో ఉంది. కానీ జోన్ – 1, జోన్ – 2 కి ఒకే అధికారం ఉండడం వలన మేం కాకినాడ వెళ్ళడం చాలా వ్యయ ప్రయాసలకు లోను కావలసి వస్తోంది. ఇక్కడ డెవలప్‌మెంట్ అవుతోంది కాబట్టి విశాఖపట్నంలో జోన్ – 1 మూడు జిల్లాలకి కూడా ఆర్.జే.డి. కార్యాలయాన్ని పెట్టి ఒక అధికారిని నియమించి, మాకు వెసులుబాటు కల్పించవలసిందిగా పెద్దలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి :- అధ్యక్షా, 2009 – 10 సంవత్సరానికి బడ్జెట్ ఎస్టిమేట్ అంశాలకు సంబంధించి ఆర్థిక మంత్రి రోశయ్యగారు ప్రవేశపెట్టినటువంటి పత్రం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సమయం తక్కువగా ఉండడం వలన కేవలం పాఠశాల విద్య గురించే మాట్లాడతాను. నేను ఇన్ని సంవత్సరములు సర్వీసు టీచర్‌గా పని చేశాను. సుమారు 35 సంవత్సరములు టీచర్‌గా సర్వీసు చేసి, రిటైర్ అయిన తరువాత ఇన్ని సంవత్సరములలో రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా మొత్తం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు సుమారు 6,000 ఉంటే, ఈ సంవత్సరం "నభూతో నభవిష్యతి" అన్న రీతిగా 10,000 పోస్టుల వరకు పెంచిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది. టీచర్లు కూడా ఎప్పుడు ఊహించని రీతిగా, ఇంత ఏకమొత్తంగా ఈ సంవత్సరం అందరికీ సంతోషం కల్గించే విధంగా ఇన్ని ప్రమోషన్లు వస్తాయని మాత్రం కలలో కూడా ఊహించలేదు. అంతేగాక 6,400 సక్సెస్

పాఠశాలలు. ఒక్కొక్క పాఠశాలకు కోటి రూపాయలు నిధులు విడుదల చేస్తూ, 6,500 పాఠశాలలు సమర్ధమైనవిగా, నాణ్యమైన విద్య అందించే పాఠశాలలుగా రూపకల్పన చేస్తున్నది ప్రభుత్వం. ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఉన్నత పాఠశాలలో ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక స్కూల్ సబ్జెక్ట్ టీచర్ ఉండేటట్లుగా, అదనంగా సుమారు 15,000 పోస్టులు స్కూలు అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేశాం, అదనంగా 12,000 పోస్టులు మంజూరు చేసి, రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగనటువంటి రీతిగా అన్ని సబ్జెక్టులకు అనగా ఇంగ్లీషు, లెక్కలు, సైన్స్, తెలుగు, హిందీ, సోషల్ సబ్జెక్టులకు టీచర్లు ఇచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది. ఉన్నత పాఠశాలలను అభివృద్ధి పరచడంలో మా రామిరెడ్డి గారు అన్నట్లుగా, భాషల మీద మాత్రం తగు రీతిగా పదోన్నతి అవకాశాలు కల్పించలేదు. తెలుగు, హిందీ, ఉర్దూ భాషలకు సంబంధించి ఆ విధమైన పదోన్నతులు జరగలేదు. ఇతర భాషలకు ఏ విధంగా అప్‌గ్రెడేషన్ జరిగిందో, ఆ విధంగా మిగిలిన భాషలకు కూడా అప్‌గ్రెడేషన్ జరగాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. బడ్జెట్‌లో మీరు ఇన్ని నిధులు మంజూరు చేసిన తరువాత కేవలం భాషల మీద మాత్రం అభిమానం కలగలేదనేటటువంటి అపప్రద రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది. ఈ రోజు భాషా పండితులందరూ ఘోషిస్తున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం – తెలుగు పండితులకు అవమానం జరుగుతున్నదనే ఒక అపప్రద వస్తున్నది. ఆ విధంగా జరగకుండా రోశయ్యగారిని మరీ మరీ కోరేదేమంటే – తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, తమిళ అన్ని భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి, భాషలకు సముచిత న్యాయం కల్పించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రాథమిక విద్య గురించి మంత్రి గారు లేరు, అయినప్పటికీ సెకండరీ గ్రేడ్ విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, ప్రాథమిక విద్యకు అంత ప్రాధాన్యత ఇవ్వడం లేదు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా వేల కోట్ల నిధులు వస్తున్నప్పటికీ కూడా ఆ శాఖను సమర్ధవంతంగా నిర్వహించలేకపోతున్నాం. ఇన్ని వేల పోస్టులు రద్దయిపోయి, ఇన్ని స్కూళ్లు మూతపడే పరిస్థితి వస్తున్నది. ప్రైమరీ స్కూళ్ళలో ఇంకా 10 సంవత్సరాల తరువాత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంటుందా అనే విషయం చరిత్ర పుటలలో చదువుకోవలసి వస్తుంది. అలా జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే, ఈ రోజు ప్రైవేటు యాజమాన్యంలో 30 శాతం పాఠశాలలు వచ్చేసినాయి. దానికి ప్రధాన కారణం ప్రైవేటు పాఠశాలలో రెండున్నర సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకి ప్రవేశం కల్పిస్తారు. గవర్నమెంట్ స్కూళ్ళలో 5 సంవత్సరాల వయస్సు నిండిన వారిని మాత్రమే అడ్మిషన్ చేసుకోవలసి వస్తోంది. అలా జరగకుండా గవర్నమెంట్ స్కూళ్ళలో ప్రీ ప్రైమరీ స్కూళ్ళను నిర్వహించవలసిందిగా మీరు చర్యలు తీసుకోవాలి. మీరు ఇతర రాష్ట్రాలలో చూసినట్లయితే కేంద్ర ప్రభుత్వం ప్లే స్కూల్స్ నిర్వహిస్తుంటే, మన రాష్ట్ర ప్రభుత్వం ప్లే స్కూల్స్, ప్రీ ప్రైమరీ స్కూల్సు కాదుకదా. కేవలం ప్రైమరీ స్కూళ్ళలో చేర్చమంటే ఈ రోజు రిక్షా కార్మికుడు కూడా వాళ్ళ పిల్లలను గవర్నమెంట్ స్కూళ్ళకు పంపడానికి ఇష్టపడడం లేదు. కావున ప్రైమరీ స్కూళ్లు ఎఫెక్టివ్‌గా పనిచేయాలంటే, మానిటరింగ్ సరిగా జరగాలంటే తప్పకుండా సూపర్‌వైజరీ కాడర్ ఏర్పాటు కావాలి. ఈ రోజు మండల విద్యాధికారి లేరు, చూసే నాథుడు లేడు. తద్వారా ప్రైమరీ పాఠశాలలన్నీ నిర్వీర్యం అయిపోతున్నాయి. పాఠశాలల పాఠ్య ప్రణాళిక సిలబస్ ఏదైతే ఉన్నదో, అందులో గణనీయమైన మార్పులు రావాలి. 30 సంవత్సరాల క్రితం ఏదైతే సిలబస్ ఉన్నదో ఇప్పుడు కూడా అదే ఉంటోంది. మేం చదువుకున్నప్పుడు పెద్ద బాలశిక్ష చదివితే, దానివలన అంక గణితం, భాషా, అన్ని రకాల విషయాలపై అవగాహన వచ్చేది, మోరల్ ఎడ్యుకేషన్ ఉండేది. ఈ రోజు నీతి శాస్త్రం కనుమరుగైపోయింది. కావున ఎస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా సమర్ధవంతమైన సిలబస్ రూపకల్పన జరిగి, తల్లిదండ్రులకు నమ్మకం కలిగేట్లుగా, నాణ్యమైన విద్యకు రూపకల్పన జరిగేట్లుగా, బడ్జెట్‌లో అలాట్‌మెంట్ జరగాలని ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నాను. మంత్రివర్యులందరూ ఆలోచించాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్వహిస్తుందనడానికి నిదర్శనం, ప్రభుత్వ పాఠశాలలన్నీ సమర్ధవంతంగా నిర్వహించబడుతున్నాయి, ప్రైవేటు పాఠశాలలు అన్నీ కూడా

మూతపడుతున్నాయి అనేటటువంటి మాట రావాలి. ఈ రోజు ఎస్.సి.ఇ.ఆర్.టి. గానీ, క్రీడల పాఠశాలలు కానీ, వీటిలో పి.ఇ.టీ.ల పోస్టులు లేవు. ఈ పోస్టులను అప్‌గ్రేడ్ చేసినట్లయితే వారు సమర్ధవంతంగా పని చేయడానికి అవకాశం ఉంటుంది. క్రీడల మంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేశాను. వీరిని సమర్ధవంతంగా అజమాయిషీ చేయాలంటే, సరైనటువంటి డిపార్ట్‌మెంట్ ఉండాలి.

(అంతరాయం)

పాఠశాల విద్య మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి సమస్యల మీద బడ్జెట్‌లో మంచి కేటాయింపులు జరిగాయి. సుమారు 1,70,000 మంది టీచర్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గత 10 సంవత్సరముల నుంచి మేమందరం పోరాటం చేసినప్పటికీ కూడా పరిష్కారం కాలేదు. ఇప్పుడు మాత్రం ఆ రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు అవుతూ వచ్చాయి. ఆ సర్వీసు అంతా పెన్షన్‌కు పరిగణిస్తున్నట్లుగా బడ్జెట్ ప్రసంగంలో రోశయ్యగారు హామీ ఇచ్చారు. ఎటువంటి సమస్యలు లేకుండా చేసేటటువంటి చరిత్ర మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. సరైన విధంగా సిలబస్ రూపకల్పన చేసి, తదనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపకల్పన జరిగి, సమర్ధవంతంగా నిర్వహణ జరగాలంటే మాత్రం సూపర్ వైజరీ స్టాఫ్ పెరగాలి. అలా పెరిగేటట్లుగా బడ్జెట్‌లో రూపకల్పన జరగాలని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

రా. 8.20

శ్రీ యం.వి.యస్.శర్మ:- అధ్యక్షా, నేను ఒక విషయం అడుగుతాను, గత బడ్జెట్ లక్ష కోట్ల రూపాయలకు ప్రవేశపెట్టాం, పెట్టినప్పుడు వున్న ఆర్థిక వాతావరణం వేరు. ఈ సంవత్సరం ప్రపంచం, దేశం, రాష్ట్రంలో ఒక ఆర్థిక సంక్షోభం తీవ్రంగా నెలకొన్న నేపథ్యంలో మళ్లీ లక్షా అయిదు కోట్ల రూపాయలతో బడ్జెట్ పెట్టడం వాస్తవ పరిస్థితిని పరిగణనలోనికి తీసుకుని పెట్టిందా అనే అనుమానం కలుగుతోంది. ప్రపంచమంతా సంక్షోభంలో మునిగి పోతోంది. మన రాష్ట్రంలో కూడా ఆ ఎఫెక్ట్ వుంది. మనం ఎక్స్‌పెక్ట్ చేసిన ఆదాయాలు రావడం లేదు. ఐ.టి లో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాం, ఉద్యోగాలు పోతున్నాయి, భూముల రిజిస్ట్రేషన్స్ మీద మనం ఎక్స్‌పెక్ట్ చేసిన ఆదాయం రావడం లేదు. రియల్ ఎస్టేట్ స్థంభించిపోయింది. వ్యాట్ మీద వచ్చే ఆదాయం తగ్గు ముఖం పట్టే అవకాశం వుంది. ఇన్ని రకాల సంక్షోభాలు మన చుట్టూ ఆవరించి వుండగా దాని ఎఫెక్ట్ ఏమీ లేనట్టు బడ్జెట్ ప్రసంగంలో మన ఆదాయం కేవలం రూ.70 వేల కోట్ల నుంచి రూ.69 వేల కోట్లకు మాత్రమే తగ్గుతున్నట్లు చెప్పారు. అంటే మన రాష్ట్రంలో ప్రపంచ సంక్షోభం తాలూకు, దేశం సంక్షోభం తాలూకు ప్రభావం ఏమీ లేదని ఈ ప్రభుత్వం భావిస్తున్నదా? ఆ సంక్షోభం ఎఫెక్టును పరిగణనలోనికి తీసుకోవాలని నేను ఎందుకు చెబుతున్నానంటే లక్ష కోట్ల బడ్జెట్ పెట్టిన రోశయ్య గారే గత శీతాకాల సమావేశాలలో ఎఫ్.ఆర్.బి.యం చట్టాన్ని సవరిస్తూ మళ్లీ అప్పు చేయడానికి వీలుగా పర్మిషన్ కోరుతూ ఒక బిల్లు ప్రవేశపెట్టారు అంటే గత ఫైనాన్షియల్ ఇయర్ స్టార్టింగులో వేసిన అంచనాలకు, శీతాకాలం వచ్చే నాటికి వేసిన అంచనాలకు తేడా వచ్చినట్లు కనిపిస్తుంది. ఆ తేడాలు ఈ బడ్జెట్ స్పీచ్ వచ్చే సరికి ఏమీ కనబడకుండా, ఏమీ తేడా లేదని, అంతా సజావుగా వుందని చెప్పడం వల్ల వాస్తవ పరిస్థితి కప్పిపుచ్చుతున్నారనే అభిప్రాయానికి దారి తీస్తోంది.

ఈ సంవత్సరం ఆందోళన కల్గించే మరో విషయం ఏమిటంటే వ్యవసాయ ఉత్పత్తులలో అనేక ఉత్పత్తుల క్వాంటిటీ తగ్గింది, దిగుబడి తగ్గింది, వాటి ధరలు కూడా తగ్గు ముఖం పట్టాయి. దీని వల్ల

ప్రధానంగా వ్యవసాయిక ఆధారితమైన మన గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక సంక్షోభం మరింత పెరుగుతుంది. దాని వల్ల ఆదాయం తగ్గే ప్రమాదం వుంది. ఈ విషయాన్ని బడ్జెట్ స్పీచ్‌లో కాని గవర్నర్ ప్రసంగంలో గాని గుర్తించకపోవడం చాలా విచారకరం. భవిష్యత్తులో ఎవరైనా అధికారంలోకి రానీయండి, ఇప్పుడు చేసిన హామీలను అమలు చేయడం అంటే తల ప్రాణం తోకకు వచ్చినట్లే. ఇది నాకున్న అభిప్రాయం. వాస్తవాలను కనీసం బాధ్యత కలిగిన ఈ సభలో అయినా చర్చిస్తే బాగుంటుందని, దాని ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెడితే ప్రజలకు వాస్తవాలను చెప్పిన వాళ్లం అవుతామని నా ఉద్దేశ్యం. వాటి ఆధారంగా వాస్తవ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని నిపుణులు చెబుతున్న దాని ప్రకారం ఈ రాష్ట్రంలో రూ.30 వేల కోట్లు ప్రొజెక్టెడ్ ఆదాయం తగ్గుతుందని కనబడుతున్నప్పుడు మనం ఏమీ ఇబ్బంది లేకుండా అదే స్వర్గంలో వున్నామని భ్రమలో వుండడం రాష్ట్ర ప్రజలకు, ఎవరికీ మంచిది కాదు. కాబట్టి మంత్రిగారు దీని మీద స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య:- గౌరవ సభ్యులు పదకొండు మంది మాట్లాడారు. చివరగా గౌరవనీయులైన శర్మగారు వారికి వున్న సందేహాన్ని వ్యక్తం చేశారు. బహుశా నా బడ్జెట్ స్పీచ్‌ని వారు చదివితే, పోనీ మరొకసారి తిరగవేస్తే బాగుంటుంది. నేను మీకు చదివి వినిపిస్తాను. The recent observations of Sri Paul Krugman, Nobel Laureate in economics that developed nations should immediately step up public expenditure on infrastructure to combat the ongoing recession and slow down in their economics, indicate the economic strategy adopted by our State. ఇంకా నేను ఇంతకంటే ఎక్కువ చెప్పనవసరం లేదు. మాకు చూపు లేకనో, సరైన అంచనా లేకనో, చెప్పామని దయచేసి అనుకోకండి. ఉన్నది. ఎకనామిక్ రెసిషన్ వుండబట్టే గత సంవత్సరం రూ.1 కోటి 436 లక్షలతో కూడుకున్న బడ్జెట్ పెడితే నార్మల్‌గా 20% హెచ్చుగా ఈ సంవత్సరం బడ్జెట్ వుండి తీరాలి. కాని, అలాంటిది లేకుండా రూ.1 లక్ష 5 వేల కోట్లకు పరిమితం కావడం అంటే ఎకనామిక్ రెసిషన్ ప్రభావం పడ్డదని చెప్పకనే చెబుతుంది. నేను అనేక సార్లు చెప్పాను. అంతే కాదు తమరు అన్నారు, లాస్ట్ టైం సెషన్‌లో నేను బారోయింగ్ ఎక్కువ తీసుకురావాలని అడిగానని. నేను సభలో మీకు చెప్పాను. గతంలో ఎఫ్.ఆర్.బి.యం చట్టాన్ని అమలు చేయడం ప్రారంభించిన తర్వాత ప్రతి సంవత్సరం మనకున్న పరిస్థితులను బట్టి లెక్కవేసి, ఇంత వరకు ఋణం తీసుకోవచ్చు అని నిర్ణయిస్తారు. అయితే, అంత అవసరం లేకుండానే తక్కువ ఋణంతో కార్యక్రమాలు నడిపాము. అక్కడ కొంత లెఫ్ట్ ఓవర్ వుంది. అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభం తలయెత్తిన కారణంగా గత మూడు సంవత్సరాలలో ఏదైతే తెచ్చుకోవచ్చునని చెప్పి తెచ్చుకోకుండా నడిపామో ఆ బ్యాలెన్సు ఇవ్వమని అడిగాం. అడిగినప్పుడు వారు దానికి మొత్తం అంగీకరించకుండా 0.5 కి అంగీకరించారు. వాటిని దృష్టిలో వుంచుకునే చాలా ప్రాక్టికల్‌గా ఆలోచించి తీసుకువచ్చిన బడ్జెట్ ఇది.

ఒక్క మాట మనవి చేస్తున్నాను, జనరల్‌గా లెజిస్లేటివ్ అసెంబ్లీలో గాని కౌన్సిల్‌లో గాని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మీద ఇంత సుదీర్ఘమైన చర్చ జరగడం మీ శ్రద్ధను వ్యక్తం చేస్తోంది. ఒకసారి చర్చ లేకుండానే ఆమోదించడం జరిగింది. నేను అలా ఆమోదించమని కోరడం లేదు. నేను ఓపికగా ఇక్కడ కూర్చుని వినడానికి ప్రధాన ఉద్దేశ్యం కనీసం ఒకరో ఇద్దరో అయినా ఇదిగో మీ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే మార్గం వుంది అని చెబుతారని. వెనకటికి కమ్యూనిస్టు పార్టీ వాళ్లు డబ్బున్న ధనికుల నుంచి డబ్బును అంతా పంచిపెట్టి పేదవాళ్లను బాగుచేయమని చెప్పేవాళ్లు. లేకపోతే వాళ్ల భూములను లాక్కుని పంచమనేవాళ్లు. కనీసం వాళ్లు కూడా ఈసారి ఏమీ చెప్పలేదంటే బహుశా స్నేహం మహత్యమో ఏమో తెలియదు. రూపాయి కాదు కనీసం ఒక పైసా ఆదాయం పెంచడానికి మార్గాలు ఈ సభలో ఎవరైనా చెప్పారా చెప్పండి?

(శ్రీ పి. యాదగిరి నుంచి అంతరాయం)

యాదగిరి గారు నాన్ సీరియస్‌గా వుండి నవ్వులాటగా వద్దు. మీరు మాట్లాడినప్పుడు శ్రద్ధగా విన్నాను. నేను చెప్పేటప్పుడు కాస్త మనసు పెట్టి వినండి.

శ్రీ పి. యాదగిరిః- నేను నాన్ సీరియస్‌గా వున్నానని ఎలా అనుకుంటారు? సీరియస్‌గా వింటున్నాను కాబట్టే సమయస్ఫూర్తిగా స్పందించాను. అప్పుడు ల్యాండ్సు అమ్మాము. తర్వాత ఎక్సైజ్ మీద ఆధారపడ్డాం. ప్రజలు తాగి తాగి చస్తున్నారు. ఇక భూములు అమ్మడానికి లేవు. ఇక మార్గాలేమున్నాయి? I am fully serious.

శ్రీ కె. రోశయ్యః- ఇది అగ్లియెస్ట్ బిహేవియర్. వీరభద్రరావు గారు చెప్పండి ఇదా పద్ధతి? నీకు ఎంతో గౌరవం ఇస్తుంటే ఎందుకయ్యా గౌరవాన్ని కాపాడుకోవు? నువ్వు మాట్లాడినప్పుడు సలహాలు చెప్పావు కదా? బడ్జెట్ కాకుండానే ఇందాక మాట్లాడావా? నువ్వు ఏదైనా మాట్లాడగలవు. భూములు అమ్ముకున్నావు అంటున్నారు. Yes. మేము పబ్లిక్‌గా ట్రాన్స్‌పరెంట్‌గా బడ్జెట్‌లో పెట్టి భూముల అమ్మకం ద్వారా ఇంత వస్తుంది అని చెప్పాము. దానికి ప్రాతిపదిక ఏమిటి? 1995 లో ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఒక జి.ఓ జారీ చేసింది. ఇక్కడ భూములను కాపాడలేకపోతున్నాం, చెదురు మదురుగా వున్న భూములన్నీ కూడా అన్యాక్రాంతం అయిపోతున్నాయి, వీటిని విక్రయించాలి అని 1995 లో ప్రభుత్వం జి.ఓ జారీ చేసింది. ఆనాడు ప్రభుత్వంలో ఎవరున్నారు? 2002లో దానిని బలపరుస్తూ మరో జి.ఓ ఇచ్చారు. ఆనాడు ప్రభుత్వంలో ఎవరున్నారు? మేం కొత్త జి.ఓ ఇవ్వలేదే. గతంలో జారీ చేసిన జి.ఓలను దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు మంచివి, ప్రొటెక్టివ్ చేసుకోదగినవి, భవిష్యత్ అవసరాలకు కావలసినవి వుంచుకుని ఆర్థికంగా కూడా ప్రజల మీద కొత్త పన్నులు వేసి వాళ్ల నడ్డి విరవడం మంచిది కాదు అని. ఇప్పటికే గతంలో వాళ్లు వెయ్యగల్గినన్ని పన్నులు వేశారు. నెత్తిన బరువులు పెట్టారు. ఇక మనం కూడా పెడితే ఎట్లా అని ప్రజల తాలూకు భూములే ఖజానాకు వచ్చే మార్గాన్ని పెట్టాం. అంతకు ముందున్న సంగతులు ఏమిటి అధ్యక్షా ఈ రాష్ట్రంలో? వీళ్లకు స్పోర్ట్స్‌మెన్ లేరట. నలుగురు స్పోర్ట్స్‌మెన్‌ను తయారు చేయడానికి, గచ్చిబౌలి లాంటి చోట 500 ఎకరాల భూమిని ఎకరం రూ.50 వేల చొప్పున, మామిళ్లపల్లిలో మరో 500 లేక 400 ఎకరాలను ఎకరం రూ.25 వేల చొప్పున అమ్మారు. ఎప్పుడది? వాళ్లు ప్రభుత్వంలో లేనప్పుడు, శాసనసభ రద్దయినప్పుడు, కేర్ టేకర్ గవర్నమెంటుగా వున్నవాళ్లు కోట్లాది విలువైన భూములను అమ్ముకున్నారు.

రా. 8.30

వివాదమేమైనా వస్తే లండన్ కోర్టుకి వెళ్లి చూసుకోవాలిట. ఇది రాష్ట్రమా? బాధ్యత కల ప్రభుత్వమా? ఇది అమ్మకమా? మేము చేస్తున్నది అమ్మకమా? మీరు ఆనాడు బడ్జెట్‌లో పెట్టారా? మీరు కోట్లాది రూపాయల విలువైన భూముల్ని 'ఐ.ఎమ్.జి. భారత్'కి ధారాదత్తం చేశారే. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నింపడానికి వీటిని మేము చేస్తున్నాము. ప్రజలపై భారం పడకుండా చూస్తున్నాము. ఊరకే నన్ను రెచ్చకొట్టి అదీ ఇదీ మాట్లాడేట్లు చేయకండి.

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : మేము ఎన్నో ఎకరాలు కేటాయించాము. ప్రభుత్వం ఎన్ని.... (మైక్ లేకుండా మాట్లాడారు)

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : మేమేంటున్నామంటే, ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో ఆ కాలేజీకి ఎంత బడ్జెట్ ఇచ్చారు. మీ కాలేజీకి ఎంత ఇచ్చారు, మీ ఊళ్లో ఎన్ని అడుగుల రోడ్డు ఉంది, మా ఊళ్లో ఎన్ని అడుగుల రోడ్డు ఉందని అడిగితే వాటికి సమాధానం రాదు. ఇది ఆరు మాసాల నిమిత్తం వస్తున్న డిమాండ్. రాబోయే ఎన్నికలకు అందరం సమాయత్తమౌతున్నాం. ఈ సమయంలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టడానికి ఎవరికీ మూడ్ ఉండదు. ప్రతి పర్యాయం, మార్చి నెలలో పూర్తి స్థాయి బడ్జెట్‌ని పెట్టుకొనే వారం. కానీ, నేడు ఏ పార్టీకైనా పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టుకొనే మూడ్ ఉందా అని అడుగుతున్నాను. అందుకే మనం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ పెట్టుకొన్నాం. ఇది కొత్త కాదు. ఇది శాస్త్రీయమైన పద్ధతే. చాలా మంది సభ్యులు చక్కని సలహాలు ఇచ్చారు. వాటిని నోట్ చేసుకొని బేసిక్‌గా కొన్ని అంశాలను ప్రస్తావించాలనుకొన్నాను. విద్యకు సంబంధించి పలు అంశాలు చాలా మంది సభ్యులు ప్రస్తావించారు. మాట్లాడిన వారంతా అభినందన పూర్వకంగా మాట్లాడారు. ప్రభుత్వ కృషి, ప్రభుత్వ ఆలోచన, ప్రభుత్వ దృక్పథం అన్ని బాగున్నాయని చెప్పారు. 2003-04వ సంవత్సరంలో జనరల్ ఎడ్యుకేషన్‌కి రూ.4316 కోట్లు కేటాయించారు. 2009-10 సంవత్సరంలో రూ.11,137 కోట్లు కేటాయించారు. అంటే ఎన్ని రెట్లు అధికంగా కేటాయిస్తున్నామో ఒకసారి ఆలోచించాలి. మెడికల్ అండ్ హెల్త్ శాఖ పరిధిలో ఆరోగ్యానికి ఎక్కువగా సొమ్ము కేటాయించాలని కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. ఆ దృక్పథం ఉంది కాబట్టే, 2003-04వ సంవత్సరంలో రూ.1452 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.3544 కోట్లు కేటాయించాము. అదే కాకుండా, 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' అనే ఒక మహత్తర కార్యక్రమాన్ని కూడా ప్రారంభించాము. ఇది దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని నడుపుతున్నాము. ప్రీమియం తీసుకొని, చేసే విధంగా కొన్ని స్కీమ్స్ ఉన్నాయి. మన ప్రక్క రాష్ట్రమైన కర్నాటకలో లిమిటెడ్ టు కో-ఆపరేటీవ్ సొసైటీ మెంబర్ గా ఒక స్కీమ్ ఉంది. మన రాష్ట్రంలో లబ్దిదారుడు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా, వైట్ రేషన్ కార్డ్ ఉండడమే అర్హతగా తీసుకొని, రెండు లక్షల రూపాయలు ఖర్చు అయ్యే వైద్యాన్ని, పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే, ప్రభుత్వ వైద్యశాలల్లో కనుక సదుపాయాలు ఉంటే అక్కడ, వైద్య సదుపాయాలు లేని చోట కార్పోరేట్ ఆసుపత్రుల్లో, మరీ ప్రధానంగా ఎవరైతే రోగపీడితులు ఉంటారో, వారి ఇచ్ఛ ప్రకారంగా వెళ్లి ఆసుపత్రుల్లో అడ్మిటై, ఒక సంపన్నుడి ప్రక్కనే, వీరు కూడా వైద్యం చేయించుకొనే అవకాశాన్ని కల్పించాము. రాష్ట్రం మొత్తం మీద అత్యంత ప్రశంసనీయమైన సంస్థ ద్వారా 108 సర్వీసులు నడుపబడుతున్నాయి. భారతదేశంలోని మిగతా రాష్ట్రాల వారు, మన రాష్ట్రంలో అమలౌతున్న కార్యక్రమాన్ని చూసి, మాకు కూడా ఈ సర్వీసు కావాలని అడగ్గా, ఇప్పటికి ఏడు రాష్ట్రాల్లో ఆ సర్వీసులను ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతోంది. 104 అనే మరో సర్వీస్‌ని రాష్ట్రంలో పెట్టాము. It is a mini hospital on wheels. మండల కేంద్రానికి మూడున్నర కిలో మీటర్లు అవతలగా ఉన్న ప్రాంతాల్లో, నెలకు ఒకసారి ఒక గ్రామానికి వెళ్లి, దీని ద్వారా సేవలందిస్తున్నాము. ఈ సేవలకు సంబంధించిన ప్రోగ్రామ్ ముందుగానే ఆ గ్రామవాసులకు ఇస్తాము. బ్లడ్ టెస్ట్, యూరిన్ టెస్ట్, ఇ.సి.జి. వంటి కొన్ని ప్రిలిమినరీ టెస్ట్స్‌ని అక్కడికక్కడే చేస్తారు. వైద్యం కూడా వెంటనే అందిస్తారు. రోగి జబ్బు తీవ్రతను బట్టి, ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేయడం వంటి సేవలు ఈ 104 సర్వీసు ద్వారా అందుతాయి. అంతేకాకుండా, టోల్‌ఫ్రీ నెంబరు 104 కి డయల్ చేస్తే, హాస్పిటల్‌కి వెళ్లాల్సిన పని లేకుండానే, ఆ మినీ

హాస్పిటల్ 104కి వెళ్లకుండానే, రోగి తనకు తలనొప్పి, డయేరియా తదితర సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేసిన వెంటనే, అక్కడ ఉన్న క్వాలిఫైడ్ డాక్టర్ గానీ, లేదా క్వాలిఫైడ్ స్టాఫ్ నర్సు కానీ వెంటనే ఫోన్ కాల్‌కి రెస్పాండై, కావాల్సిన వైద్యాన్ని అందిస్తారు. ఇది అద్భుతమైన ఇన్నోవేటీవ్ ప్రోగ్రామ్. గుజరాత్ ముఖ్యమంత్రి మోడీ గారు రాష్ట్రంలో సాగుతున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం గురించి తెలుసుకొన్నారు. ఆయన భారతీయ జనతా పార్టీకి చెందిన వారు. ఆయన కాంగ్రెస్ వాది కాదు. వారి టీమ్ ఆఫ్ డాక్టర్స్, వారి మంత్రి వచ్చి కార్యక్రమం అమలు చూసి, ఇదే కార్యక్రమాన్ని వారి రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీకెవరికైనా అనుమానం ఉంటే విద్యాసాగర్ రావు గార్ని అడగండి.

MR. CHAIRMAN: Gujarat Legislative Assembly Speaker came to my Chamber in December 2008.

శ్రీ కె. రోశయ్య : భారతీయ జనతా పార్టీకి సంబంధించిన వెంకయ్యనాయుడు గారు ఈ ప్రోగ్రాం మంచి ప్రోగ్రామని ప్రసంశించారు. అయితే, ఎక్కడా లోపాలు లేవని చెప్పడం లేదు. అంతా పరిశుద్ధ ఆత్మలే అని నేను చెప్పడం లేదు. ఎక్కడైనా ఉంటారు. వీరిని ఉదాహరణగా తీసుకొని, ఈ కార్యక్రమానే పనికి రాని కార్యక్రమమని, ప్రైవేటు ఆసుపత్రులకు దోపిడీ చేసి పెట్టే కార్యక్రమని అన్నారు. ఆమాటలు ఎట్లా వస్తాయో నాకైతే అర్థం కాదు. అది సభ్యత, సంస్కారం ఉన్న వాళ్లు మాట్లాడేవేనా? ఒకాయన మాట్లాడుతూ, దోపిడీ చేస్తున్నారు, ప్రైవేటు ఆసుపత్రులకు దోచిపెడుతున్నారని అన్నారు. నేను ఒక పర్టిక్యులర్ ఆసుపత్రి పేరు చెప్పి రూ.24 కోట్లు ఈ ఆసుపత్రికి ఇచ్చాము, ఇది దోపిడీనా అని అడిగాము. ఆ! అద్దైతే మా హాస్పటల్, దాంట్లో దోపిడీ ఉండదు అన్నారు. అంటే, మిగతా హాస్పిటల్స్ అన్నీ దోపిడీవా? ఈ విధంగా మాట్లాడడం పద్ధతి కాదు. ఈ ప్రభుత్వ ధ్యేయం ఒకటే. నిర్మాణాత్మకమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే విధంగా చేయాలి. ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ రకంగా తయారు చేసిన బడ్జెట్ ఇది. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యుడు 'భూ భారతి' గురించి బడ్జెట్‌లో ప్రస్తావించలేదని అన్నారు. 'భూ భారతి' కార్యక్రమం కోసం 2009-10 సంవత్సరంలో రూ.20వేల కోట్లు కేటాయించాము. అలాగే విద్యకు సంబంధించి మాట్లాడుతూ, రిక్రూట్‌మెంట్ విషయాలు చెప్పారు. 50వేల టీచర్లపోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించి, ప్రకటించింది. మీ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2000-04 సంవత్సరాల మధ్య ఎప్పుడైనా సర్వీస్ కమీషన్ తలుపులను తీసిన పాపాన పోయారా? అసలు ఈ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఈ రాష్ట్రంలో ఉందనే విషయాన్నే మర్చే పోయారు. తలుపులు మూసేశారు. రిక్రూట్‌మెంట్స్ లేవు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, తలుపులు బాగు చేయించి, సున్నాలు వేసి అన్నీ చేసి కావాల్సినంత మేరకు గ్రూప్ వన్, గ్రూప్ టు, వంటి క్యాటగిరిల్లో వేలాది మందికి ఎ.పి.పి.యస్.సి. ద్వారా ఉద్యోగాలు కల్పించాము. 57వేల మందికి పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా అవకాశం కల్పిస్తున్నాము. రాజీవ్ ఉద్యోగ శ్రీ అనే ఒక మహత్తరమైన ప్రోగ్రామ్‌ని ప్రవేశపెట్టాము. పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకొన్న వారికి... ఇది అంత పెద్ద చదువు కాదు. వారికి ఉద్యోగ అవకాశాలు లేవు. వారికి కష్టపడి పొలంలో పనిచేయడానికి మనస్సు రాదు. మధ్యలో చదువు ఆపేసి దిక్కులు చూస్తున్న ఇటువంటి వారిని దృష్టిలో పెట్టుకొని, ఉద్యోగమంటే అది కూడా ప్రభుత్వ ఉద్యోగం కాదు....

రా. 8.40

ఉపాధి అవకాశాలు కల్పించాలన్న పేరుతో వారికి ట్రైనింగ్ పెట్టడం జరిగింది. ఆ ట్రైనింగ్ పీరియడ్‌లో వారికి స్టైఫండ్స్ యివ్వడం జరిగింది. ఆ ట్రైనింగ్ పీరియడ్ మూడు నెలలో లేక ఆరు నెలలో వాళ్ల యాటిట్యూడ్స్‌ని బట్టి, వాళ్లకు ఏ కోర్సులో ఇంట్రస్ట్ వుందో అందులో వారికి ట్రైనింగ్ యివ్వాలని ఒక

ప్రయత్నం చేసి, 10 లక్షల టార్గెట్ పెట్టుకున్నాము. ఇప్పటి వరకూ దాదాపు 5 లక్షల 53 వేల మందికి దీనిలో ప్లేస్‌మెంట్స్ కూడా వచ్చాయి. ఇది మన రాష్ట్రంలో ప్రభుత్వం చేసినటువంటి ఒక కార్యక్రమంగా నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. అలాగే, ఎన్నో కార్యక్రమాలు మేం టేకప్ చేస్తున్నాము. అలా చేసినప్పటికీ యింకా అవసరాలు ఎన్నో వుంటాయి. నేను అవసరాలుండవని అనను. మీ అందరికీ కూడా తెలుసు. ఈ గ్లోబల్ క్రిటిసిజం ఏదయితే వుంది దాని గురించి కూడా నేను ఒక మాట చెప్పాలి. మన ఆదాయం లేకపోతే, యిలాంటి సిచ్యుయేషనే లేకుండా వుండేది. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం అన్ని సోర్సెస్ నుంచి కనీసం రూ. ఒక లక్షా 25 వేల కోట్లు లేక పోతే రూ. ఒక లక్షా 30 వేల కోట్ల వరకూ వచ్చేది. కాని ఎకనమిక్ రెసిషన్ ఆల్ ఓవర్‌ది వరల్డ్ వుంది. మన మన్మోహన్ సింగ్ గారు అత్యంత శ్లాఘనీయమైనటువంటి ఎకనమిస్ట్ వారికి తోడుగా మాన్‌టెక్స్ అహుల్ వాలియా గారు గానీయండి, చిందబరం గారు గానీయండి, రంగరాజన్ గారు గానీయండి అందరు ఎకానమిస్ట్‌లూ వున్నారు. వారందరూ కలసి ఈ గ్లోబల్ మెల్ట్ డౌన్ భారత దేశం మీద పడకుండా వుండటానికి కావలసిన ఎన్నో ఆలోచనలు చేశారు. ఎన్ని చేసినా కూడా, కోస్టల్ తీరంలో తుఫాను వస్తుంది, సముద్ర తీరంలో తుఫాను వస్తుంది. మరి యిక్కడ తుఫాను రాకపోయినా దాని ఛాయలు మబ్బు పట్టడం, తుంపరలు పడటం జరుగుతుందా లేదా? అలాగే ఎంత చేసినా కూడా ఆ గ్లోబల్ మెల్ట్ డౌన్‌లో వచ్చిన దుష్పరిణామాలు భారత దేశం మీద వచ్చిపడ్డాయి. భారత దేశంలో ఒక భాగమైనటువంటి మన రాష్ట్రం మీద కూడా పడ్డాయనేటువంటి మాట నేను వినయ పూర్వకంగా మనవి చేసుకుంటున్నాను.

అలాగే , సార్, దీనిలో ఈ సారి కొంచెం ప్లాన్ సైజు మిత్రులెవరూ మాట్లాడకపోయినా, నేనే చెబుతున్నాను. లాస్ట్ ఇయర్‌తో పోలిస్తే ఈ సారి ప్లాన్ సైజ్ తగ్గింది. అది తగ్గటానికి నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్, అంటే మనం కర్టెయిల్ చేయడానికి వీలున్న చోట కర్టెయిల్ చేశాం. కాని కొన్ని చోట్ల స్టాటజీలు, ప్రభుత్వోద్యోగులకు జీతాలు యివ్వాలి. కొత్తగా రిక్రుట్‌మెంట్ చేసుకున్నాం . ఒకటవ తారీకున ఉద్యోగులకు జీతం యివ్వకుండా ఆగడం ఎవరికైనా సాధ్యమేనా? ఇలాంటివి కొన్ని కమిటెడ్ ప్రోగ్రామ్స్ వుండి It is due to salaries component and sanction of interim relief of 22% of PRC. .యిక్కడ మిత్రులందరూ వున్నారు, ఉపాధ్యాయ ప్రతినిధులున్నారు. రాజకీయ పార్టీల పెద్దలున్నారు. ఇంటీరియం రిలీఫ్ 22 శాతం యివ్వడం అనేది మన రాష్ట్రంలోనే కాదు, భారత దేశంలో ఏ రాష్ట్రంలో నైనా ఎప్పుడైనా పి.ఆర్.సి. వేసిన నెల రోజుల లోపల ఇంటీరియం రిలీఫ్ యిచ్చిన సందర్భం వుందా? దయచేసి చెప్పండి ఎవరైనా? 22 శాతం ఇంటీరియం రిలీఫ్ యిచ్చాం . సంవత్సరానికి రూ. 2,904 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది. ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్. అలాగే రైస్ సబ్సిడీ. గత సంవత్సరం రూ. 1980 కోట్లు పెట్టారు. ఈ సంవత్సరం రూ. 3 వేల కోట్లు పెట్టాం . కానీ సివిల్ సప్లైస్ వారు ఇంకా మాకు ఏదో పాత బాకీలు, ఇప్పటివి కాదు ఎప్పటివో పాత బాకీలు మిగిలి పోయాయి అవి కూడా మీరివ్వాలి , అవి ఇవ్వలేక పోతే యిబ్బందులు పడతామండీ అని రూ. 600 కోట్లు యివ్వాలని అడిగారు. మేం సరే నయ్యా ప్రస్తుతం కానీయండి , పాత బాకీల సంగతి చూద్దామని చెప్పడం జరిగింది. అందరం కూడా ఆశావాహంగా వుండాలి కాని, నిరాశతో వుండకూడదు.

సార్ యాక్చ్యువల్లీ యిన్ని యిబ్బందికర పరిస్థితులలో కూడా we have done a very good exercise. నేను మా ఆర్థిక శాఖా అధికారులందరినీ, మా పిఎస్ ల దగ్గర నుండి సెక్రటరీల వరకూ వున్న వారం దరినీ అభినందిస్తున్నాను. ఎందుకంటే పరిస్థితులు ఊహకు అందని విధంగా మార్పులు చెందుతూ వున్నా , సర్దుబాటు చేసి, మిత్రులు యిందాక చెప్పినట్లుగా 5 సంవత్సరాల కాలంలో ఒక్కరోజు కూడా రిజర్వు

బ్యాంకు వద్దకు వెళ్లి వేస్ అండ్ మీన్స్ కింద , స్పెషల్ వేస్ అండ్ మీన్స్ కింద , ఓ.డి. కింద ఎంత అవకాశాలున్నా ఒక్క రోజు కాదు కదా, ఒక్క నిమిషం కూడా ఒక్క రూపాయి కూడా తెచ్చుకోకుండా ఆర్థిక వ్యవహారాలు నిర్వహించిన మా అధికారులందరినీ మన:పూర్వకంగా అభినందిస్తున్నాను.

ఇది మామూలు వ్యవహారం కాదు. ఖర్చు పెరుగుతోంది. ఆదాయం అనుకున్నంత మేర రావడం లేదు. ఈ సిచ్యుయేషన్‌లో ఎక్కడ కోత పెట్టాలి, ఎక్కడ అధికంగా నిధులు కావాలి, ఎక్కడ సర్దుబాటు ఎలా చేయాలి అన్న ప్రయత్నాలు ఒక వైపున, మరి కొన్ని ఈ సంవత్సర కాలంలో బడ్జెటరీ ప్రొవిజన్ లేకుండానే సుమారుగా రూ. 6 వేల కోట్ల పైచిలుకు కమిట్‌మెంట్ వున్నటువంటి కొత్త కొత్త ప్రోగ్రామ్స్ ఎన్నో టేకప్ చేయడం జరిగింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చాలా బ్యాలెన్స్‌డ్‌గా చేశారు. సంవత్సరానికి అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా సరే 365 రోజులుంటాయి. 2003-04 లో అ నాటి ప్రభుత్వం 336 రోజులు ఓ.డి. మీదున్నారు. ఔట్ ఆఫ్ 365 డేస్ 336 డేస్ ఓ.డి.లో వున్నారు. మేం ఆ విధంగా వెళ్లక పోతే ఒకాయనన్నారు. రిజర్వు బ్యాంకు అదొక సౌకర్యం యిస్తే, మీరు ఓ.డీ. తీసుకోవచ్చు అంటే, మీకు వేస్ అండ్ మీన్స్ యిస్తే వాడుకోవడం చేతకాదా, స్పెషల్ వేస్ అండ్ మీన్స్ యిస్తే వాడుకోవడం చేతకాదా, ఓ.డి. మిమ్మల్ని చూసి ఎవడిస్తాడసలు, మీ ముఖారవిందాలను చూసి యిస్తారా, మమ్మల్ని చూసి యిచ్చారు, మీరీ సదుపాయాన్ని తెచ్చుకోలేదని అన్నారు. అంటే నేను చెప్పాను, అయ్యా ప్రతి ఊరూ నిర్మాణం చేసేప్పుడే , కొన్ని చోట్ల దేవాలయానికి స్థలం వదిలి పెడతారు, కొన్ని చోట్ల దేవాలయం కట్ట లేక పోయినా కూడా శ్మశానానికి మాత్రం స్థలం ఖచ్చితంగా స్థలం వదలి పెడతారు. ఎందుకంటే శవాన్ని ఇంట్లో వుంచుకోలేరు కదా? ప్రతి గ్రామానికీ శ్మశానం వుంటుంది. శ్మశానంలోకి ఎవరిని తీసుకెడతాం చచ్చిపోయిన వారిని కదా? బ్రతికున్న వారిని తీసుకెళ్లం కదా? శ్మశానం ఖాళీగా వుంది కాబట్టి బ్రతికున్న వారిని తీసుకెళ్లి పడేద్దాం అని పడేయం కదా? అలాగే వేస్ అండ్ మీన్స్ గాని, స్పెషల్ వేస్ అండ్ మీన్స్ గానీ, ఓ.డీ గానీ తెచ్చుకొని గర్వపడాల్సిన పని కాదు. తప్పక తెచ్చాము, ఈ పరిస్థితిలో తెచ్చామని చెప్పి, నమ్రతతో చెప్పాలి తప్ప, అది ఏదో ఎచ్యీవ్‌మెంట్ కింద మీసాలు మెలివేసి మమ్మల్ని చూసి యిచ్చారనడం కాదు. మిమ్మల్ని చూసి యివ్వలేదు రాష్ట్ర సౌభాగాన్ని చూసి రిజర్వు బ్యాంకు యిస్తుంది తప్ప ఇంకొకరిని చూసి యివ్వదు.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఇక్కడ అనేది....

శ్రీ కె. రోశయ్య : యాదగిరీ నీవు చాలా బుద్ధిమంతుడివయ్యా..... నీవు అలాంటి మాటలు మాట్లాడవు. మీ పార్టీ వారు మాట్లాడుతున్నా నీవు వూరుకోవు. కాని ఎవరు మాట్లాడారో తెలుసుకుని వారికి ఒకసారి చెప్పు యిలా మాట్లాడటం మంచిది కాదని.

శ్రీ పి. యాదగిరి : అన్ని విషయాలూ యిక్కడ చెబుతున్నారు కదా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, యిది చట్ట సభ . ఇది కాన్సిన్‌స్టిట్యూషనల్‌గా ఏర్పడిన బాడీ. ఇందులో బడ్జెటు మీద మాట్లాడేప్పుడు ఎన్ని మాట్లాడారు ఇతరత్రామాటలు? కనుక మాట్లాడే వారికి స్వేచ్ఛ వున్నట్లుగానే , నాకు కూడా కొంత స్వేచ్ఛ, నీ అంత స్వేచ్ఛ కోరుకోలేదు, కాని కొంచెం నేను ఎక్స్‌ప్లైన్ చేయడానికి అయినా నాకు అవకాశం వుండాలి కదా? గత ప్రభుత్వం పరిపాలన చేసిన రోజులలో అప్పు తీసుకుని పప్పు కూడు తినడానికి అలవాటు పడ్డారు. అంటే రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ పెట్టుకునే వారు. ప్రపంచ వ్యాపితంగా

ఎవరైనానా, ఏ ఎకానమిస్టునైనా మీరు అడగండి, ప్రపంచ వ్యాపితంగా అన్ని దేశాలూ అంగీకరించిన సూత్రం ఏమిటంటే అభివృద్ధి చెందే దేశాలు అప్పు తెచ్చుకోవచ్చు. కాని తెచ్చుకున్న అప్పుతో పప్పు బెల్లాలు, స్నోలు, పౌడర్లు, పర్ఫ్యూమ్స్ కొట్టుకో కూడదు. ఆస్తులు ఏర్పాటు చేయాలనేటువంటి సిద్ధాంతం వుంది. ఆలాంటి సిద్ధాంతానికి లోబడే మేం తీసుకు వచ్చినటువంటి అప్పు ప్రతి పైసానూ కూడా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద పెట్టాము. మీరడిగారు కాబట్టి చెబుతున్నాను. 1999–2000 నెట్ బారోయింగ్స్ రూ. 5 వేల 2 వందల 9 కోట్ల 2 లక్షలు, రఘు నాథ రెడ్డి గారూ నోట్ చేసుకోండి. అన్ని వివరాలూ వున్నాయి కాబట్టి చెబుతాను. 5,209 కోట్ల 2 లక్షలు బారోయింగ్ చేస్తే దానిలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అయితే, అందులో రూ. 1992 కోట్లు అంటే 38.25 శాతం , రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌కు రూ. 1233 కోట్లు పెట్టారు. అలాగే, 2000–01 లో రూ. 6,536 కోట్ల 92 లక్షలు అప్పు తెచ్చారు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్. దురదృష్టవశాత్తూ , రూ. 2,723 కోట్ల 53 లక్షలు , అలాగే 2001–02 లో రూ.68 వందల 41 కోటి 26 లక్షలు అప్పు తెచ్చారు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 3 వేల 90 కోట్ల 96 లక్షలు. 2002–03 లో రూ. 7 వేల 590 కోట్ల 98 లక్షలు అప్పు తెచ్చారు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ. 3 వేల 7 వందల 96 కోట్ల 7 లక్షలు.

రా. 8.50

2003-04వ సంవత్సరంలో రూ.8,686 కోట్ల 93 లక్షలు అప్పు తెచ్చారు. Capital Expenditure is only Rs.4,250 Crores 87 lakhs. 2004-05లో, రూ.7,622 కోట్ల 93 లక్షలు అప్పు తీసుకువచ్చాం. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.5,414 కోట్ల 23 లక్షలు. అంటే, 71.03 పెర్సెంట్. అది కూడా ఎందుకు అయ్యిందంటే, అప్పటికే మీరు మొదలు పెట్టిన, un-finished కార్యక్రమాలు ఉన్నాయి. మీరంటే మీరు కాదు. ఆ నాటి గవర్నమెంట్ చేసిన కార్యక్రమాలు అన్–ఫినిష్డ్‌గా ఉంటే, ఆ కార్యక్రమాలను పూర్తి చేయడం కోసం, వినియోగించాము. 2005-06వ సంవత్సరంలో రూ.4,014 కోట్ల 34 లక్షలు అప్పు తెచ్చాం. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.7,661 కోట్ల 68 లక్షలు. అంటే, 190.86 పర్సెంట్. 2006-07వ సంవత్సరంలో రూ.5,013 కోట్ల 88 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.9,904 కోట్లు. పర్సెంటేజ్ వైజ్‌గా 197.53 పర్సెంట్. 2007-08 Revised Estimatesలో బారోయింగ్స్ రూ.8,466 కోట్ల 54 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.12,912 కోట్ల రూ.33 లక్షలు. పర్సెంటేజ్ వైజ్‌గా 152.51 పెర్సెంట్. 2008-09 బారోయింగ్స్ రూ.9,705 కోట్ల 14 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.17,851 కోట్ల, 84 లక్షలు. పర్సెంటేజ్ వైజ్‌గా 183.94. కుమిలేటివ్‌గా లెక్కవేస్తే మా పీరియడ్‌లో అంటే 2004-05 నుంచి 2008-09 వరకూ కూడా మొత్తం బారోయింగ్స్ రూ. 34,822 కోట్ల 83 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.53,744 కోట్ల 8 లక్షలు. పర్సెంటేజ్ వైజ్‌గా on an average రూ.154.34 పర్సెంట్. అంటే వ్యత్యాసం చెబుతున్నాను. పర్సెంటేజ్ వైజ్‌గా 154.34 పర్సెంట్. ఇవి మేము తీసుకువచ్చే అంకెలు కాదు. నేను మార్చేవాడిని కాదు. ముందు సంవత్సరాలవి కూడా చెప్పాలి, కుములేటీవ్‌గా చెపుతాను. మొత్తానికి, 1999-2000 నుండి 2003-04 వరకు 5 సంవత్సరాల కాలంలో కుమిలేటీవ్‌గా మేము అప్పుతెచ్చింది, రూ. 34,822 కోట్ల 83 లక్షలు. వారు అప్పుతెచ్చింది రూ. 34,865 కోట్ల 11 లక్షలు. మాకంటే ఒక అంగుళం ఎక్కువ ఉండాలి కాదా. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంతంటే, మేము రూ. 53,744 కోట్ల, రూ.8 లక్షలు, వారు రూ. 15,853 కోట్ల 60 లక్షలు. పర్సెంటేజ్ వైజ్‌గా 45.47 పర్సెంట్. ఇక దీని గురించి ఏమి మాట్లాడతారు?

శ్రీ పొగాకు యాదగిరి: ఆనాడు ఆర్థిక పరిస్థితి అలా ఉంది సార్.

శ్రీ కె.రోశయ్య: ఎందుకు కదిలిస్తారంటున్నాను. నేనేమంటున్నానంటే, Let us confine to the present issue. అప్పుడు అప్పు ఎంత ఉంది, ఇప్పుడు ఎంత ఉందని మీరే (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) అడిగారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా,ఆర్థిక శాఖ మంత్రిగారు అంకెల గారడీతో, మమ్మల్ని తికమకపెడుతున్నారు. ఎందుచేతనంటే, కాకి లెక్కలని నేను అనడం లేదు. వారు కాకికాదు, హంసే. అందుచేతను, కాకి లెక్కలనే ఛీప్ ల్యాంగ్వేజ్‌ని నేను వాడదలచుకోలేదు. చాలాసార్లు ఇది సభ దృష్టికి వచ్చింది. గతంలో కూడా నేను చెప్పడం జరిగింది. మేము ప్రపంచ బ్యాంకు తాలుకు అప్పులుగాని, ఇతర అప్పులుగాని, మేము తేము, తేబోయే ప్రసక్తే లేదని, ఎన్నికలముందు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు అనేక ప్రసంగాలు చేసారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఎవరి దగ్గరా అప్పు తేము అని చెప్పిన మాట, ఆ స్ట్యాండు కరెక్ట్, I am responsible to give reply. నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, రాష్ట్రం అప్పులు పాలైపోతుంది. యావరేజ్‌గా ప్రతి మనిషికి ఇది బర్డెన్ అయిపోతుంది కాబట్టి, ఈ అప్పుల తాలుకు ప్రభుత్వం ఉండటానికి వీలులేదనే ప్రచారం, మా మీద చాలా ఎక్కువగా చేసారు. ఆదేవిధంగా, స్కోలకు, పౌడర్లకు వాడారని, చాలా రిపీటెడ్‌గా చెబుతున్నారు. గతంలో కూడా ఒక సభలో నేను చెప్పడం జరిగింది. అప్పులుగా తీసుకువచ్చిన డబ్బును ఏ ప్రాజెక్టులకు, ఏ పనుల కోసం ఖర్చు పెట్టడం జరిగిందో, మేము వాటి వివరాలను ఇవ్వడం జరిగింది. నేను అడుగుతున్నాను, ఈ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో అప్పులు లేకుండా, ప్రభుత్వ భూములను అమ్మకుండా, ప్రభుత్వాన్ని ఎందుకు నడిపించలేకపోయారు? మీరు నిజంగా మీ తాలుకు పాత ఉపన్యాసాలు, ముఖ్యమంత్రిగారి ఎన్నికల హడావుడిలో ఉపన్యాసాలు చేసినప్పుడు చాలా exploit చేసారు. ఈ తెలుగు దేశం ప్రభుత్వమంతా అప్పుల మీద ఆధారపడి, అప్పులపాలై పోతున్నారంటే, నిజంగా గ్రామీణ ప్రజలు కూడా మమ్మలను అడగడం మొదలుపెట్టారు. మీరు అప్పులు చేస్తున్నారంట బాబు అని, ప్రజలు అడగటం మొదలు పెట్టారు. ఆనాడు, ఇంత ఇంపాక్ట్ ఉందేమిటని మేము అనుకున్నాం. అయితే, ఇవ్వాళ, గమత్తు ఏమిటంటే, మీరు మాకంటే, ఎక్కువగా అప్పులు చేసారు. మాకంటే ముందు కూడా డా.మర్రి చెన్నారెడ్డిగారు అప్పులు తీసుకువచ్చారు. మేము తీసుకువచ్చింది క్రొత్తదిఏమిలేదు. అంతకుముందు ఫ్లడ్స్ కొరకు అవసరమై, డా.మర్రి చెన్నారెడ్డిగారు అప్పు తీసుకువచ్చారు. ఆ రిజిస్ట్రేషన్ వర్క్స్ అన్నీ కూడా టేకప్‌చేయడం జరిగింది. ఆ తరువాత మేము వచ్చాము. ఆ తరువాత మీరు వచ్చారు.

అయితే, ఈరోజు నేను మిమ్మలను క్వశ్చన్ చేస్తున్నాను. ఏవైతే మీరు ఫిగర్స్ చెప్పారో. రెవెన్యూ ఎక్స్‌పెండీచరని, వేస్ట్ ఎక్స్‌పెండీచరని, మీరు బాగా ఖర్చులు పెట్టినట్లుగా చెబుతున్నారు. మీరు ఒక వైట్ పేపర్ పబ్లిష్ చేయమని నేను మొన్ననే చెప్పాను. ఎందుచేతనంటే, మీరు మాట్లాడితే, మేము ఏ స్కోల కోసమో, ఏ పాండ్స్ కంపెనీకో మేము ఎంత డబ్బు చెల్లించాం, ఎవరు స్కోలు పెట్టుకున్నారు, ఏ స్కోల కంపెనీకిచ్చాం, ఏ సెంట్ల కంపెనీకిచ్చాం. చెప్పాలి కాదా మీరు? బాధ్యత కలిగిన ప్రభుత్వం ఊరికే మాట్లాడి, స్కోలకు ఖర్చు పెట్టారు, దీనిని ఎందుకు ఖర్చుపెట్టారని అనకూడదు. మీరు దేనికి ఖర్చుపెట్టారో, తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో తీసుకువచ్చిన అప్పులు ఎంత, వాటికి ఎక్స్‌పెండీచర్‌ను ఏ రకంగా చేయడమైనది, వివరంగా

హెడ్స్‌తోసహా, అందులో ఆ లెక్కలన్నీ రాయండి. మీరు తెచ్చేటువంటి అప్పులన్నింటినీ కూడా ఏ హెడ్స్‌కి మీరు ఖర్చు పెట్టారు? మీరు ఊరికే అంకెలు చెప్పేసి, మమ్ములను తికమకపెట్టేస్తే, మేమేమి చేయలేము, సమాధానం చెప్పలేము. ఎందుకంటే, మీరు ప్రిపేర్డ్‌గా వస్తారు. మేము ప్రిపేర్డ్‌గా రాలేదు. There is some difference. అందుచేతను, this is the time రేపు ఎలక్షన్స్‌కు వెళ్లుతున్నాం. కాబట్టి, మీరు, మేము సమాధానం చెప్పాలి.

మీరు ఖచ్చితంగా మమ్ములను బ్లేం చేయదలచుకున్నప్పుడు ఈ రకంగా వాడారు. మేము క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఇంత పెట్టాము. ఇవిగో ఈ ఐటమ్స్‌కి మేము వాడాము. ఈ ఐటమ్స్ అంతా కూడా కాంక్రీట్‌గా మేము ఖర్చు పెట్టామని చెప్పండి. మా అభిప్రాయమైతే, మీరు కూడా ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన డబ్బంతటినీ, ఎందులోనో పెట్టి, కమీషన్ల క్రింద మీ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ నొక్కేసారనే అభిప్రాయంతో, ఈవేళ్లకు కూడా ప్రాబ్లం చెబుతున్నాం. మీరు సెంట్లుకు రాసుకున్నారని మమ్ములను అంటున్నారు. మీరు సెంట్లుకి లేదు, ఏమిలేదు స్వార్థానికి ఉపయోగించుకున్న డబ్బు చాలా ఉందని మా ఆరోపణ.

ఈవేళకు కూడా మేము చెబుతున్నాం. అన్ని రకాలుగా ఈ గవర్నమెంట్లో కమీషన్లు ఎక్కువ అయిపోయాయని ప్రపంచ వ్యాప్తంగా ఆరోపణలు వస్తున్న విషయం. కాబట్టి, ఆర్థిక శాఖ మంత్రిగారిని నేను కోరుతున్నాను, టోటల్‌గా హెడ్ మొత్తం, ఒక లిస్ట్ చేయండి. మమ్ములను పాయింట్ అవుట్ చేయండి, తప్పులేదు. మేము దేనికి ఖర్చు పెట్టాము. ప్రతి ఎక్స్‌పెండీచర్‌ను కూడా మీరు రాయండి. అందులో ఎంత రెవెన్యూ ఎక్స్‌పెండీచర్, ఎంత క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అయ్యింది. అలాగే మీరు ఖర్చుపెట్టిన దాంట్లో ఎంత రెవెన్యూ ఎక్స్‌పెండీచర్, ఎంత క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అయ్యింది. ఐటమ్ వైజ్‌గా తెలియపరచి, మీరు మమ్ములను అడగిండి. దానిని ప్రజలు నిర్ణయిస్తారు. దీని మీద మేము సమాధానం చెప్పడానికి కూడా, అవకాశం ఉంటుంది. అందుచేత, ప్రతి దానికి ఊరికే, ఆరోపణలు, ఎంతసేపు ఇదే చెప్పుకుంటూపోవడం వల్ల, మేము సమాధానం చెప్పలేనటువంటి పరిస్థితి ఉంది. అందుచేత, మీరు దానిని గమనించి, ఆ విధమైన ఒక వైట్ పేపర్‌ను పబ్లిష్‌చేయాల్సిందిగా, అధ్యక్షుల వారి ద్వారా గౌరవ మంత్రిగారిని విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు విద్యాధికులు, నేను అంకెలు రాస్తే, ఆ వైట్ పేపర్లో నిజమో, అబద్ధమో ఉంటుందని అనుకోవచ్చు. ఇక్కడ లైబ్రరీ ఉంది. మీరు మీ అయిదేళ్లో, 9 ఏళ్లో మీ పీరియడ్‌లో, ఏ సంవత్సరం ఎంత తీసుకువచ్చారు. దేనికెంత కేటాయించారన్నది అక్కడ ఉంది. It is a matter of one day for you. మీరు పోయి కూర్చుంటే, అన్నీ ఇస్తారు. నేను ఇచ్చేది స్థూలంగా చెప్పాను. ఇది కూడా ఎందుకంటే, మిత్రులు ఏదో కవిత్వం కూడా చదివారు. కవిత్వం నాకు రాదు, నేను ఏమి చెప్పాలి. కనుక జవాబు చెప్పడానికి, నేను with facts, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్లో ఏమేమి పెట్టారు, సెంటు ఎంత కొన్నాం, పాండ్స్ కంపెనీకి ఎంత ఇచ్చాం, ఆ వివరాలు నా దగ్గర ఉండవు. ఎందుకంటే, I am the Finance Minister of the State. నేను ఈ పరిస్థితులలో ఉండి, నా దగ్గర ఉండే, స్థూలమైన అథెంటిక్ ఇన్ఫర్మేషన్ మీకు ఇవ్వగలను. ఎక్స్‌పెండీచర్ ఎవరైనా సరే, మీరు చాలా కాలంగా ఉపాధ్యాయ వృత్తిగాని, లేకపోతే మరొకటి గాని మరొకటిగాని నిర్వహించి, మీరు ఆస్థిని ఏమాత్రం పెంచారు?

రా. 9.00

అప్పు ఏమాత్రం పెంచారు? కుటుంబంలోని పిల్లలు, బంధువుల గురించి గానీ ఆలోచిస్తారా, లేదా? అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా 2005లో ప్రత్యేకంగా ఎఫ్ఆర్బిఎం తీసుకొచ్చిన తరువాత వరల్డ్ బ్యాంకు నుంచి కావచ్చు మరొక సంస్థనుంచి కావచ్చు మనం ఆ సంవత్సరం అప్పు ఎంత తెచ్చామని చూసుకోవాలి. మీరందరూ బాగా చదువుకున్నవారు, మీకు బాగా తెలుసు. మనం పూర్తిగా ఎంత అప్పు తెచ్చామనేది ప్రణాళికా సంఘం నిర్ణయిస్తుంది. ఎఫ్ఆర్బిఎం నిబంధలకులోబడి వారు అనుమతించిన దానికంటె గత మూడు సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా ఎక్కువ తేలేదని చెప్పాను. వారు అనుమతించినదానికంటె చాలా తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవడం జరిగింది. వరల్డ్ బ్యాంకుని గానీ, మరొక సంస్థను గానీ మేం భుజాలపై పెట్టుకుని తిరగాల్సిన అవసరం, కర్మ మాకు పట్టలేదు. వారు రుణమిచ్చేవారు, మనం తీసుకొనేవారం . ఇచ్చేవారి కండిషన్లకు లోబడి ఆత్మగౌరవంతో ఇస్తే తీసుకుంటాం . వరల్డ్ బ్యాంకునుంచి రుణం తీసుకోమని మేం చెప్పలేదే? వరల్డ్ బ్యాంకుకి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడానికి మేం ఏమాత్రం అంగీకరించం. మేం ప్రభుత్వం ఏర్పరచగానే వరల్డ్ బ్యాంకు మా ప్రభుత్వాన్ని పనికిరానిదని భావించి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వమని అన్నారు. మేం వారిని దేబిరించలేదు. ఒక సంవత్సరం గడచిన తరువాత వారి ప్రతినిధి వచ్చి మాతో మాట్లాడాలన్నారు. మంచిదే, వస్తే మాట్లాడతామన్నాం . ఢిల్లీలో నేను, ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ భవన్‌లో ఉండగా వరల్డ్ బ్యాంకు ప్రతినిధి అక్కడకు వచ్చి మేం మీపట్ల వేరే అభిప్రాయంతో ఉన్నాం, తరువాత అభిప్రాయం మార్చుకున్నామని చెప్పి మరలా రుణం ఇస్తామన్నారు. రాష్ట్రంలోని నీటిపారుదల రంగానికి, ఇతర రంగాలకు ఏమి కావాలని అడిగారు. వారు మా దగ్గరకు వచ్చినపుడు మేం వారిని అగౌరవపరచలేదు, వారు రాకుంటే వారిని దేబిరించడంగానీ చేయలేదు. అది మా పద్ధతి కాదు. మేం రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామంటే వరల్డ్ బ్యాంక్ ఇవ్వవద్దని చెప్పింది. వారు వద్దని చెబితే మేం ఆగామా?

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా మేం అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెబితే ఎంత విడ్డూరంగా మాట్లాడారు? తీగలమీద గుడ్డలు ఆరవేసుకోవచ్చని, ఉయ్యాలలు కట్టుకోవచ్చునని అన్నారు. ఉచిత విద్యుత్ ప్రపంచంలో ఎక్కడా సాధ్యం కాదన్నారు. కానీ వారేమి చెబుతున్నారంటే ఏడు గంటలు కాదు, తొమ్మిది గంటలు అంటూ, ఇపుడు పన్నెండు గంటలు పట్ట పగలు, క్వాలిటీ పవర్ కేవలం రైతులకే కాకుండా మిగిలిన అన్ని వర్గాలవారికి ఇస్తామన్నారు. ఎన్నికలకోసం వారు వారి పద్ధతులను అనుసరిస్తున్నారు. వారి సిద్ధాంతపరమైన ఆలోచన ఏమిటి? వీరభద్రరావుగారూ, ఒకటి మీకు తెలుసు. నేను గానీ, రాజశేఖరరెడ్డిగారు గానీ, మా మిత్రులు ఎవరికీ మాకు పుస్తకాలు రాసే తెలివి లేదు. కానీ, మీ నాయకుడు అలా కాదు. మీ నాయకుడు మేధావి, నాకంటె బాగా చదువుకున్నవారు. వారు ఒక పుస్తకం రాశారు. ప్రపంచ నాయకులు ఏమన్నారంటే చంద్రబాబు నాయుడుగారూ, మీరు రాష్ట్రానికే పరిమితం కావడం బాగాలేదు, ప్రస్తుతం ప్రపంచ పోకడ సరిగాలేదు నీవు కూడా వస్తే బిల్ క్లింటన్, టోనీబ్లెయిర్ ముగ్గురం కలిసి ప్రపంచాన్ని మార్చాలన్నారు. పాపం ఆయన బిజీగా ఉన్నాను, తరువాత వస్తానన్నారు. వారేమో వీరి ఆలోచనలు ప్రపంచానికి తెలియాలన్నారు.

(శ్రీ పొగాకు యాదగిరి అవాస్తవాలు చెబుతున్నారని అన్నారు)

యాదగిరీ, వ్యాఖ్యలు, రన్నింగ్ కామెంట్రీ ఎందుకు? మీరు మాట్లాడినపుడు నేను ఎంత ప్రశాంతంగా విన్నాను? అది నేర్చుకో. మీకు సమయం వచ్చినపుడు మీరు ఛైర్‌నుండి అనుమతి తీసుకుని మాట్లాడండి.

మరొకరు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో ఇలా రావడం బాగుండదు. అప్పుడు ఆయన తనకు ఖాళీలేదు, ఇపుడు రానన్నారు. అప్పుడు ఆయన పుస్తకం రాస్తున్నారు. ఆ పుస్తకాన్ని తెలుగులో కాదు, ఇంగ్లీష్‌లో రాస్తే ప్రపంచంలోని అన్ని దేశాలకు పంపించాలన్నారు. ఆంధ్ర ప్రజల కోరికమేరకు దానిని తెలుగులోకి కూడా అనువదించారు. ఆ పుస్తకం అలాగే ఉన్నది. పంచాంగాలు పోతాయి కానీ, నక్షత్రాలు పోతాయా? ఆ పుస్తకాన్ని ఎక్కడైనా లైబ్రరీలో కూడా పెడితే కదా కనిపించేది. ఆ పుస్తకంలో ఉచిత విద్యుత్ ఇవ్వడం ఈ రాష్ట్రానికి, దేశానికి, సమాజానికి అనర్థమనే మాట ఉందా, లేదా? దానిని మార్చారా? ఆ రోజులో ఒక ఆలోచన ఉంది, ఆ పరంపరలో రాశారు. తర్వాత కాలంలో మార్పు వచ్చింది. మార్పులను దృష్టిలో పెట్టుకొని దానిని మార్చేందుకు కూడా స్వేచ్ఛ ఉంది. మారకపోతే మనిషే కాదు. మారితే ఆ రాసిన పుస్తకంలో ఉన్న మాట రద్దే . కొత్త పుస్తకం రాస్తున్నానని చెప్పాలి. అప్పుడు ఎవరూ నోరు విప్పడానికి వీలు లేదు కదా! ఇలా మాట్లాడితే అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారు, అసలు వారి ఆలోచన ఏమిటి? రెండు రూపాయలకు కిలో బియ్యం ఉంటే తరువాత మూడున్నర రూపాయలకు చేసిందెవరు? చంద్రబాబు నాయుడే. మూడున్నర నుంచి అయిదు రూపాయలా ఇరవై ఐదు పైసలకు పెంచిందెవరు? వారే. అంతేకాదు బియ్యం క్వాంటిటీని తగ్గించారు. ఎందుకంటే ఎక్కువగా తిని అజీర్తి రోగంతో బాధపడతారని వారి ఆరోగ్యంకోసం తగ్గిస్తున్నామని చెప్పారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వాలనేది రాజశేఖరరెడ్డిగారి ఎన్నికల వాగ్దానం కాదు. కానీ గతంలో ఎన్టీ రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం 1983లో ప్రారంభించినపుడు మార్కెట్ లో బియ్యం ధర రెండు రూపాయల డెబ్బై అయిదు పైసలు ఉండేది. ఆ పథకంకోసం 1983-84 బడ్జెట్‌లో 88 కోట్ల రూపాయలు మాత్రమే సబ్సిడీగా పెట్టారు. ఆ పథకం ప్రవేశపెట్టినందుకు ఆయనను ఆనాటికీ, ఈనాటికీ ప్రజలెవరూ మరచిపోరు, గుర్తు పెట్టుకుంటారు. కానీ తరువాత వచ్చిన ప్రజ్ఞాపరులు ఆ పథకాన్ని ఎత్తేశారు. ఇపుడు మరలా కొత్తగా రాజశేఖరరెడ్డిగారు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నారు. అందుకోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. ఇంత సబ్సిడీని ప్రభుత్వం భరించి ఇస్తుంటే, మొన్నటివరకు ఈ సబ్సిడీలను వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడుగారు తన గ్రంథంలో నేను కూడా రెండు రూపాయలకు ఇస్తామన్నారు, కానీ ఎవరు రియాక్ట్ కాలేదు. ఎవరూ రియాక్ట్ కాలేదు కాబట్టి నేను ఉచితంగా బియ్యం ఇస్తామన్నారు. మేం రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడానికి సబ్సిడీని 3500 కోట్ల రూపాయలు కేటాయించాం. వారు ఉచితంగా ఇస్తే ఎంత ఖర్చు అవుతుందో వారికి లెక్క తెలియక కాదు. ఆయన ట్రయల్ వేస్తున్నాడు, దారం కట్టివేశారు, వస్తే వస్తుంది, పోతే పోతుందనుకుంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కాలానుగుణంగా విధానాలు మారవలసిన అవసరముంది. ఆ విధంగా గతంలో ఆర్థిక పరిస్థితిని బట్టి, ఆర్థిక ఇబ్బందులను బట్టి విద్యుత్ అందుబాటులో లేని పరిస్థితుల్లో అప్పటి ప్రభుత్వం కొన్ని కఠినమైన నిర్ణయాలను తీసుకోవలసిన పరిస్థితి, విద్యుత్ రేట్లు పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడు మేమంతా పార్టీ నష్టపోతుందని, దెబ్బ తింటుందని మేం చెప్పి ఆ ప్రతిపాదనను వ్యతిరేకించాం, పార్టీ దెబ్బ తింటుందని చెప్పాం . మేం ఎన్ని చెప్పినా కూడా రాష్ట్ర ప్రయోజనాలకోసం, రాష్ట్రం చీకటిమయం అవుతుందని, పెంచక తప్పదని చెప్పారు. ఇప్పటి పరిస్థితులను చూసినట్లయితే మీరందరూ కూడా రాష్ట్ర ఆదాయం పెరిగిందని, అన్ని రకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందిందని అంటున్నారు. ఇపుడు మీరు మాట్లాడుతూ పావర్టీ తగ్గిందంటున్నారు. పావర్టీ తగ్గితే రెండు రూపాయలకు కిలో బియ్యం ఎందుకు ఇవ్వవలసి వస్తున్నది? మీరు తీసుకున్న చర్యలవల్ల పేదరికాన్ని తగ్గించినట్లయితే మీరు అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో లేనిది ఈ సంవత్సరంలోనే రెండు రూపాయలకు కిలో బియ్యం పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది? అంటే, పావర్టీ పెరిగిందని మీరు ఒప్పుకున్నారు. మీరు ఇప్పటివరకు చేపట్టిన సంక్షేమ

కార్యక్రమాలవల్ల రాష్ట్రంలోని పేదలు బాగుపడలేదు. ఈ రాష్ట్రంలోని పెద్దలే బాగుపడ్డారు తప్ప పేదలు ఏమాత్రం బాగుపడలేదు. మా అభిప్రాయం ఏమంటే మీరు ఇపుడు రెండు రూపాయలకు కిలో బియ్యం తక్కువ పరిమాణంలో ఇవ్వడం పేదలకు చాలని పరిస్థితిలో వచ్చింది.

రా. 9.10

వీళ్లు ఎక్కువ తిని పడిపోతారు అనే ఉద్దేశ్యంతో మీరు కూడా తక్కువగానే ఇస్తున్నారు. అజీర్తితో ఇస్తున్నటువంటిది కాదు. మీరు ఎక్కువ తినవలసిన అవసరం లేదని, ఈ మాత్రం చాలులే అని కొంత పడేస్తున్నారు. చాలినంత బియ్యాన్ని కూడా మీరు ఇచ్చే పరిస్థితులలో లేరు. అయితే ఇవ్వాళ మేం ఏం నిర్ణయానికి వచ్చామంటే పావర్టీ పెరిగి పోయింది కాబట్టి రెండు రూపాయలకు కిలో బియ్యం కొనుక్కునే పరిస్థితిలో కూడా ప్రజలను పెట్టకుండా కాంగ్రెస్ పార్టీ దోపిడీ చేసింది కాబట్టి ఉచితంగా బియ్యం ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని మేము భావించాల్సిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. ఎందుచేతనంటే పరిపాలనలో కాలానుగుణంగా మార్పులు చేయాలి.

ఇవ్వాళ రాజశేఖర్ రెడ్డి గారు బ్రహ్మాండమైన పుస్తకం వ్రాయవచ్చు. ఎందుచేతనంటే పైసా పెట్టుబడి పెట్టకుండా డబ్బు సంపాదించడం ఎలాగా, భూముల్ని అమ్మడం ఎలాగా, ఏ విధంగా భూముల్ని కొంత మంది తాకట్టు పెట్టవచ్చు, ఈ రాష్ట్ర సంపదను యాభై, అరవై మందికి ఏ రకంగా అమ్మి పారెయ్యవచ్చు అనేది ఇవ్వాళ ఒక పుస్తకం బ్రహ్మాండంగా వ్రాస్తే.................

బిల్ క్లింటన్ చాలా పెద్దవారు. అమెరికా మరియు మిగిలిన దేశాల ప్రసిడెంట్లు అందరు కూడా రాజశేఖర్‌రెడ్డి గారు వ్రాసినటువంటి ఎక్స్‌పీరియెన్సెస్‌ను చూసి ఆ దేశాన్ని ఎలా అమ్మేయవచ్చు అన్నది వారు తెలుసుకోవలసిన అవసరం కూడా వున్నది.

శ్రీ కె. రోశయ్య:- వీరభద్రరావు గారు నేనేమో జరిగిన చరిత్ర చెబుతున్నాను. మీరేమో ఊహతో ఎలా అయితే బాగుంటుంది, ఆయన ఒక పుస్తకం వ్రాస్తే బాగుంటుంది అన్నది ఇదేమిటండి. నేను జరిగిన సత్యం చెబుతున్నాను. మీరు దీన్ని కాదనగలరా? నేను మూర్ఖంగా మాట్లాడలేదే. ఒక పుస్తకం వ్రాశాడు. ఆనాటి కాలం ప్రకారంగా ఆలోచనలతో పెట్టాడు, తప్పు లేదు. కాలం మారింది, ఆలోచనలు మారాయి. పుస్తకం రద్దు, ..............

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య:- ఇంత చిన్న విషయానికి ఇంత ఎక్స్‌ప్లనేషన్ కావాలా? ఒక దిన పత్రికలో ఒక చిన్న వార్త వస్తే ...............................................

(అంతరాయం)

వీరభద్రరావు గారు మీ పట్ల వున్న గౌరవ భావంతో మీరు మాట్లాడతానంటే కూర్చున్నాను. నేను మాట్లాడేటప్పుడు దయచేసి మీరు కూర్చోవాలి. మీరే కాకుండా మీ వాళ్లకు కూడా చెప్పాలి, వాళ్లు కూడా కూర్చోవాలి. మీరందరు కలిపి మాట్లాడిన దానికి జవాబు చెప్పాలా లేదా?

శ్రీ దాడి వీరభద్రరావు:- మీరు చేసిందేమిటో చెప్పండి. అయిదు సంవత్సరాలు అయిపోయినా ఇంకా మమ్మల్ని విమర్శించడానికి, ఇంకా మా మీద బతికే పరిస్థితి వస్తుంది. ఈనాడు కూడా చంద్రబాబునాయుడు గారి పేరు చెప్పే బ్రతుకుదాం అనే సిద్ధాంతం మంచిది కాదు. It is shameful on the part of the government.

Sri K. Rosaiah :- Please listen to me. చచ్చిన శవాల మీద పేర్లు వెతుక్కునే దిక్కుమాలిన పార్టీ కదా కాంగ్రెస్ పార్టీ. చంద్రబాబు మరియు టి.డి.పి గురించి మేం ఆలోచించాలా? మీకు వీలు లేకనే ప్రొద్దున ఒక గదికి, మధ్యాహ్నం ఒక గదికి, నీ ఇంటికి వస్తాను, నీ ఇంటికి వస్తాను, నువ్వు కలుస్తావా అని అడగడం ఇదేం పార్టీనండి? చంద్రబాబుగారు ఒక నాయకుడు, ఆయనను చూచి మేం మాట్లాడుతున్నాం అనడం ఇవేం మాటలండి? బడ్జెట్‌కు పరిమితమై మాట్లాడితే ఏం లేదు. మీరు కొన్ని అడిగారు, మీరు అడిగిన వాటికి నేను గౌరవ భావంతో జవాబు చెప్పాలి. అలాగే మిగతా సభ్యులు అడిగినటువంటి వాటికి కూడా ముండ్ల వెంకట శివారెడ్డి గారు కవిత్వం చదివారు. యాక్చువల్‌గా వారు ఇది వరకు నాకు పరిచయం లేరు. వారు చెప్పిన కవితను విన్నాను, నోట్ చేసుకున్నాను, ఎప్పుడైనా మనం కూడా attempt చేద్దామంటే ఈ వయసులో మనవళ్ల అయి చచ్చేదా, పెట్టేదా. అది ఆయనకు భగవంతుడు ఇచ్చినటువంటి విద్య. ఆ కవిత్వం వుంది. నేను ఒక్కటే మాట అంటున్నాను అది ఏమిటంటే చంద్రబాబునాయుడు గార్కి ఆలోచన మారకూడదు అని వాదించే మనిషిని కాదు. ఆలోచనలు మారుతాయి, తప్పు లేదు. మనుషులం కాబట్టి మారుతాయి. నేను ఇందాకే చెప్పాను. కాని మారినప్పుడు ఇదివరకటి ఆలోచనలు మార్చుకున్నాను, సర్క్యులేషన్‌లో వున్నటువంటి గ్రంధాలను సర్క్యులేషన్ నుంచి విత్‌డ్రా చేసిన సందర్భాలు అనేకం వున్నాయి.

రెండవది ఒక దిన పత్రికలో ఒక వార్త వస్తే, అది తప్పు అనుకుంటే మరుసటినాడు దానికి సవరణ వేస్తారు. అదే విధంగా నేను అన్నదేమిటంటే వారి ఆలోచన మారితే ఎందుకు మారిందలా? మార్చుకునే దానికి సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నది. మనిషి కాబట్టి మారుతాడు. సమాజంలోని పరిస్థితులను చూసి ప్రతి ఒక్కరు స్పందిస్తారు, వారు కూడా స్పందించారు, తప్పేముంది? కాకపోతే ప్రపంచ భాషలలో సర్క్యులేట్ చేసిన పుస్తకం అలాగే వుంటే ఇక్కడ ఈ కబుర్లు ఈ విధంగా చెబితే ఎవరు నమ్ముతారు? అందుకని ప్రజలను ఇక్కడనే కాదు రాష్ట్రాలలో కూడా చెప్పడం కోసం చెప్పాను కాని ఒకటి ఇక మిగతా వాటన్నింటి జోలికి వెళితే సమయం చాలా పడుతుంది. రేపు ఉదయం నాకు అక్కడి హౌజ్‌లో బిజినెస్ వుంది. లేకపోతే మా మిత్రులతో చాలా సేపు మాట్లాడవచ్చు.

అధ్యక్షా, వీరభద్రరావు గార్కి తెలుసు పావర్టీ పెరిగింది, పావర్టీ పెరిగింది అంటున్నారు. పావర్టీ పెరిగిందా లేదా, పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగిందా లేదా అనేది ఈ డేటా మీ దగ్గర వుంటుంది కదా మీకు తెలియదా? ఆరోగ్యం బాగా వున్న వాడికి ఏదైనా ఒక ఫ్రూట్ యిస్తే ఎందుకిస్తావు, వాడికి ఆరోగ్యం బాగానే వుంది కదా అంటారు మీరు, చెప్పండి. అంటే జబ్బుతో పడితేనే ఫ్రూట్ ఇవ్వాలా? కాదండీ, అన్నీ బాగున్నటువంటి వారికి మంచి గుడ్డ ఇస్తాము. నువ్వు వాడికి గుడ్డ ఎందుకిస్తానన్నావంటే ఇదెక్కడి పద్ధతండీ? స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం, ఇందాక మిత్రుడు మోహన్‌రెడ్డి అనుకుంటాను చెప్పారు రూ.రెండు లక్షల లోపు ఆదాయం కలిగినటువంటి కుటుంబీకులందరికి సంవత్సరానికి రూ.యాభై అయిదు వేలు ఎంతో ఇస్తున్నాం. ఆ ఫిగర్సన్నీ నా దగ్గర వున్నాయి. ఇవన్నీ కూడా మీరు ఎందుకిస్తారు, పావర్టీ పెరుగలేదు కదా, పావర్టీ తగ్గిందంటున్నారు కదా, ఈ వెల్ఫేర్ స్కీమ్స్ మీకు ఎందుకంటే నేను మీతో వాదించలేను. ఈ ప్రభుత్వం స్థూలంగా రాష్ట్రంలో వున్నటువంటి స్టాటిస్టిక్స్ ఎప్పటికప్పుడు మీరూ యిచ్చారు, మేమూ ఇస్తున్నాం, ఒకసారి తిరగేయండి.

మన సర్వేస్‌లో సోషియో ఎకనామిక్ సర్వే చదివితే రాష్ట్ర స్థూల ఆదాయం పెరిగిందా లేదా, పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగిందా లేదా ఆ ఇండికేటర్స్ వుంటాయి. వీరభద్రరావు గారు 'పిడతలో కూడు పిడతలో వుండాలి, అబ్బాయి దుడ్డుగా వుండాలంటే' ఎట్లా అవుతాడండి? వారికి ఏమన్నా రెండు మెతుకులు పెడితే కదా?

శ్రీ దాడి వీరభద్రరావు:- పెరిగిన ధరలను కంట్రోల్ చేయకపోవడం వల్ల సాధారణ మానవుడు బ్రతికే పరిస్థితి రాకుండా పోయింది. కాబట్టి ఎంత రాబడి వచ్చినా ఖర్చులకు సరిపోని పరిస్థితి వచ్చింది. సాధారణ మధ్య తరగతి ప్రజలు విత్‌స్టాండ్ అయ్యే పరిస్థితి కూడా కనబడటం లేదు, అది కూడా మీరు గమనించాలి.

శ్రీ కె. రోశయ్య:- వీరభద్రరావు గారు విమ్మల్ని మీరే కాంట్రడిక్ట్ చేసుకుంటున్నారు. ఎందుకంటే రెండు రూపాయలకు కిలో బియ్యం ఎందుకిస్తున్నారు అని ఒక వైపున ప్రశ్న వేసి పావర్టీ పెరిగింది అంటున్నారు. మరొక వైపున మీరు బాగా వుంటే ఇవన్నీ ఎందుకిస్తున్నారు అంటున్నారు. బాగున్న వాడికి కూడ ఇతోధికమైన సౌకర్యాలు యివ్వడం కోసం. ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టడం నదుల మీద ప్రాజెక్టులు లేవనా? ఇంకా ఒక కోటి ఎకరాల భూమి సస్యశ్యామలం కావాలనే దీక్షతో. ఇవన్నీ మనకెందుకు, మనకు సరిపోను పంట పండుతుంది కదా, ఇంకెందుకు మీకు ల్యాండు, ఇంకెందుకు మీకు ప్రాజెక్టులు అంటే ఎట్లా? అది కరెక్ట్ కాదు. ఎప్పుడు కూడా మనిషి వున్నటువంటి పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితికి వెళ్లే దానికి ప్రయత్నం చేయడం మనిషి యొక్క ధర్మం, ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహం ఇవ్వడం ధర్మం, ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కూడా తగినటువంటి ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి ప్రయోజనాలు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే కార్యక్రమాలకు కూడా ప్రయోజనం కల్గిస్తున్నాం కాబట్టే ఇందాక మిత్రులు చదివి వినిపించినటువంటి-రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అది ఒక ప్రైవేటు వ్యక్తికి సంబంధించినది కాదు, దేశానికి తలమానికం అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వాళ్ల డేటా చూడండి. ఆంధ్రప్రదేశ్ ఇండెక్స్ ఎట్లా వుంది, ఏ రంగంలో ఎట్లా వుంది అవి ఆధారం చేసుకోవాలి కాని మామూలుగా ఇక్కడ మనకేదైనా ఒకటో రెండో పేపర్లు వ్రాస్తే వాటిని మనం బేసిస్‌గా తీసుకుని మన ఊహలు అట్లా ఉండకూడదనే మాట మనవి చేస్తూ చాలా కాలాతీతమైంది I am sorry, ఎక్కువ మందిని చాలా సేపు కూర్చోబెట్టినందుకు మన్నించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN:- Now the House is adjourned to meet again at 10.00 A.M. tomorrow i.e Thursday the 12th of February,2009.

**(The House then adjourned at 9.20 P.M to meet again at 10.00 A.M on Thursday the 12th of February, 2009).**

* * * * *